# అభ్యుదయ కవిత్వం-తెలుగు-హిందీ తులనాత్మక పరిశీలన


పరిశీలన

ఎం. నరసింహ

పర్యవేక్షణ

డా॥ నడుపల్లి శ్రీరామరాజు

డా॥ వి. కృష్ణ



తులనాత్మక అధ్యయన శాఖ హైదరాబాద్ విశ్వవిద్యాలయం

వారి

పి.హెచ్.డి పట్టానికై సమర్పింపబడిన

సిద్ధాంత వ్యాసం

2000

## DECLARATION

I hereby declare that this thesis entitled '**A Comparative Study of Progressive Poetry in Telugu, and Hindi**' has been written by me during 1993-2000 under the Supervisions of Dr. N.S. Raju, Reader in Telugu, Department of Telugu, University of Hyderabad and Dr. V. Krishna, Reader in Hindi, Department of Hindi, University of Hyderabad, in partial fulfillment of the requirements for Ph.D. degree.

I also declare that this thesis is the result of my own effort and has not been submitted to any other University before for any degree or diploma.

*Place: Hyderabad*

Date: 31-07-2000

*M. NARASIMHA*
*Research Scholar*

*Supervisor*

*DR. N.S. RAJU* 31/7/2k
*Department of Telugu*

*Jt.Supervisor*

*DR. V. KRISHNA* 31
*Department of Hindi*

31/7
*Professor-In-Charge*
**Centre for Comparative Literature**
**University of Hyderabad,**
**Central University P.O.**
**Hyderabad-500 134.**

31/7
**DEAN**
**SCHOOL OF HUMANITIES**
**University of Hyderabad.**
**Hyderabad-500 134.**

# కృతజ్ఞతలు

నా పరిశోధన రంగాన్ని ప్రోత్సహించిన మానవీయ శాస్త్రాల పీఠాధిపతి ఆచార్య వెంకట రమణారావు గారికి -----

నా యీ పరిశోధనకు పర్యవేక్షణ వహించి అనుక్షణం నన్నెంతో ప్రోత్సహించి ఉత్సాహపరిచిన డా|| నడుపల్లి శ్రీరామరాజు గారికి ------ డా|| వి. కృష్ణ గారికి ------

నా పరిశోధనకు అవసరమగు కొన్ని గ్రంథాలను అందించి ప్రోత్సహించిన ఆచార్య కె.కె. రంగనాథాచార్యుల గారికి ---- ఎలుకూరి ప్రసాద్ గారికి ---- డా|| కె.వి. సత్యనారాయణ గారికి ----

శోధించి సాధించమని ప్రోత్సహించిన ఆచార్య రవ్వా శ్రీహరి గారికి ---- డా|| రామ నరసింహం గారికి ------ డా|| ముదిగొండ వీరభద్రయ్య గారికి ---- డా|| బల్రామ్ ఘనోకర్ గారికి ---- డా|| మృణాళిని గారికి ---- ఇతర పెద్దలకూ ------.

తెలుగు శాఖ కార్యాలయ సిబ్బందికి -----
పీఠాధిపతి కార్యాలయ సిబ్బందికి -----

నా పరిశోధనను త్వరగా పూర్తి చేయమని ప్రోత్సహించిన నా పాఠశాల ఉపాధ్యాయ వర్గానికి ---- దళిత మిత్రులకూ ---- ఇతర మిత్రులకూ -----

# అనుక్రమణిక


ముందుమాట

1. తులనాత్మక సాహిత్యం i - ii

1.1 పరిచయం 1 - 4

1.2 నిర్వచనాలు 5 - 7

1.3 పరిధి 8 - 9

1.4 ప్రయోజనం 9 - 11

1.5 తెలుగు - హిందీలలో జరిగిన పరిశోధన 12 - 17

2. అభ్యుదయ పద సాదృశ్యం

2.1 తెలుగు 'అభ్యుదయం' 18 - 0

2.2 పద ప్రయోగం 18 - 20

2.3 హిందీ 'ప్రగతి' 21 - 0

2.4 ప్రగతివాదం - ప్రగతి కాలం 22 - 27

2.5 'ప్రోగ్రెస్' 27 - 28

2.6 అభ్యుదయ కవిత్వ తత్త్వం 29 - 34

2.7 అభ్యుదయ కవిత్వ నిర్వచనాలు 35 - 38

2.8 ప్రగతివాద కవిత్వ నిర్వచనాలు 39 - 42

3. అభ్యుదయ భావ సాపత్యం 43 - 45

3.1 అభ్యుదయ కవిత్వ సాపత్యం 46 - 49

3.2 ప్రగతివాద కవిత్వ సాపత్యం 49 - 51

3.3 చారిత్రక సాపత్యం 52 - 54

3.4 తెలంగాణా సాయుధ పోరాటం 54-56

3.5 అభ్యుదయ కవిత్వంపై ప్రముఖుల అభిప్రాయాలు 57-62

3.6 ప్రగతివాద కవిత్వంపై ప్రముఖుల అభిప్రాయాలు 63-67

4. అభ్యుదయ కవిత్వం – తిరుగుబాటు సాహిత్యం 68-79

4.1 ప్రగతివాద కవిత్వం – తిరుగుబాటు సాహిత్యం 80-85

5. అభ్యుదయ – ప్రగతివాద కవిత్వాలు – విశ్లేషణ 86-87

5.1 వర్గ సంఘర్షణ – తెలుగు

5.1.1 పరిచయం 87-89

5.1.2 కవితానుశీలన 89-93

5.1. వర్గ చైతన్యం – హిందీ

5.1.1 పరిచయం 94-0

5.1.2 కవితానుశీలన 94-99

5.2 విప్లవ ప్రభావం – తెలుగు

5.2.1 పరిచయం 100-102

5.2.2 కవితానుశీలన 102-106

5.2 విప్లవ చైతన్యం – హిందీ

5.2.1 పరిచయం 106-0

5.2.2 కవితానుశీలన 106-110

5.3 వీరగాథా కథనం - తెలుగు

5.3.1 పరిచయం 110 - 112

5.3.2 కవితానుశీలన 112 - 117

5.4 సమ సమాజ నిర్మాణం - తెలుగు

5.4.1 పరిచయం 118 - 120

5.4.2 కవితానుశీలన 120 - 121

5.4 సమ సమాజ నిర్మాణం - హిందీ

5.4.1 పరిచయం 122 - 123

5.4.2 కవితానుశీలన 123 - 125

5.5 యుద్ధ విముఖత - శాంతి ప్రియత - తెలుగు

5.5.1 పరిచయం 126 - 127

5.5.2 కవితానుశీలన 128 - 130

5.6 తెలంగాణా విముక్తి - తెలుగు

5.6.1 పరిచయం 131 - 133

5.6.2 కవితానుశీలన 133 - 135

5.6 తెలంగాణా విముక్తి - హిందీ

5.6.1 పరిచయం 136 - 0

5.6.2 కవితానుశీలన 136 - 138

| | | |
|---|---|---|
| 5.7 | ఆంధ్ర రాష్ట్రోద్యమం | |
| 5.7.1 | పరిచయం | 139 - 143 |
| 5.7.2 | కవితానుశీలన | 144 - 145 |
| 5.7 | సమకాలీన సమస్యల చిత్రణ - హిందీ | 146 - 0 |
| 5.7.1 | మత కలహాలు - పరిచయం | 146 - 0 |
| 5.7.2 | కవితానుశీలన | 147 - 149 |
| 5.7.3 | గాంధీ హత్య - పరిచయం | 149 - 0 |
| 5.7.4 | కవితానుశీలన | 149 - 150 |
| 5.7.5 | బెంగాల్ కరువు కాటకం - పరిచయం | 150 - 151 |
| 5.7.6 | కవితానుశీలన | 151 - 152 |
| 5.8 | హేతువాద దృష్టి - తెలుగు | |
| 5.8.1 | పరిచయం | 153 - 158 |
| 5.8.2 | కవితానుశీలన | 158 - 163 |
| 5.8 | హేతువాద దృష్టి - హిందీ | |
| 5.8.1 | పరిచయం | 164 - 165 |
| 5.8.2 | కవితానుశీలన | 165 - 166 |
| 5.9 | నాయకులపట్ల వాస్తవికత - తెలుగు | |
| 5.9.1 | పరిచయం | 167 - 172 |

5.9.2 కవితానుశీలన 173 - 175

5.9 సోషలిస్టు వాస్తవికత - హిందీ

5.9.1 పరిచయం 175 - 176

5.9.2 కవితానుశీలన 177 - 179

5.10 స్త్రీ - విముక్తి పోరాటం - తెలుగు

5.10.1 పరిచయం 180 - 183

5.10.2 కవితానుశీలన 184 - 187

5.10 స్త్రీ - విముక్తి పోరాటం - హిందీ

5.10.1 పరిచయం 187 - 0

5.10.2 కవితానుశీలన 188 - 189

6. అభ్యుదయ కవిత్వం లో వస్తువు 190 - 197

6.1 సామాజిక వ్యవస్థ వాస్తవిక చిత్రణ - తెలుగు

6.1.1 పరిచయం 198 - 0

6.1.2 కవితానుశీలన 198 - 205

6.1 సామాజిక వ్యవస్థ వాస్తవిక చిత్రణ - హిందీ

6.1.1 కవితానుశీలన 205 - 208

6.2 ఆర్థిక - సాంఘిక సమానత్వం - తెలుగు

6.2.1 పరిచయం 208 - 0

6.2.2 కవితానుశీలన 208 - 215

6.2 ఆర్థిక - సాంఘిక సమానత్వం - హిందీ

6.2.1 పరిచయం 216 - 0

6.2.2 కవితానుశీలన 217 - 219

6.3 జాతీయ - అంతర్జాతీయ భావన - తెలుగు

6.3.1 పరిచయం 220 - 221

6.3.2 కవితానుశీలన 221 - 224

6.3 జాతీయ - అంతర్జాతీయ భావన - హిందీ

6.3.1 పరిచయం 224 - 227

6.3.2 కవితానుశీలన 228 - 231

7. అభ్యుదయ కవిత్వ ప్రభావం - విభిన్న మార్పులు 232-234

7.1 దిగంబర కవిత్వం 234-236

7.2 అకవిత ఆందోళన్ 236-239

7.3 చౌతూసా వర్త కవిత్వం 239-240

7.4 నకేన్ వర్గ కవిత్వం 240-242

7.5 విప్లవ కవిత్వం 243-246

7.6 జన సంస్కృతి మంచ్ 246-248

7.7 దళిత సాహిత్యం 249-252

| | | |
|---|---|---|
| 7.8 | దళిత సాహిత్య | 253 - 254 |
| 7.9 | స్త్రీ వాద కవిత్వం | 255 - 258 |
| 7.10 | నారీ వాదం | 259 - 260 |
| 8. | సింహావలోకనం | 261 - 262 |
| 9. | జ్ఞాపికలు | 263 - 269 |
| 10. | ఉపయుక్త గ్రంథ సూచి | 270 - 279 |

# ముందు మాట

# ముందు మాట

భిన్న వర్గాల మధ్య సంఘర్షణలో చరిత్ర పురోగ-మించి. ఈ చరిత్ర ఉన్నంత కాలం వర్గ సంఘర్షణ అనివార్యమే. పాలక - పాలిత వర్గాల మధ్య, పెట్టుబడి - శ్రామిక వర్గాల మధ్య పోరాటాలు జరుగుతూనే ఉంటాయి. ఈ సిద్ధాంత నేపథ్యంలో సామాజిక ఉద్యమాలు, సాయుధ పోరాటాలు, సాహిత్య ఉద్యమాలు వెలువడు-తునే ఉంటాయి. పెట్టుబడిదారులు, యజమానులు, భూస్వాముల ఆధీనంలోని శ్రామికులు, కూలీలు, నిరుపేదలు, దళితులు, మహిళలు దోపిడికి గురి అవుతునే ఉన్నారు. ఈ దోపిడి దొంగలను అంత-మొందించడానికి బలహీన వర్గాలు ఏకమై పోరాడవలెను. అడుగడుగునా మృత్యువు వాటేసినా, రక్తపుటేరులు పారినా, కదం తొక్కుతూ, పదం పాడుతూ, మృదంగ రావం గర్జిస్తూ మరో ప్రపంచ నిర్మాణానికి సాయుధులై తరలండని అభ్యుదయ కవిత్వం ప్రబోధిస్తుంది. సంప్రదాయ సాహిత్యంలో లేని సామాజిక వాస్తవికత అభ్యుదయ కవిత్వానికి ఆయువు పట్టు. పీడితులు, తాడితులు, కార్మికులు, కర్షకులు, సామాన్యులు, అవిద్యా-వంతులు సహితం ఈ కవిత్వ స్ఫూర్తితో ఎంతో చైతన్యవంతులు అయ్యారు. ఆర్థిక, సాంఘిక అసమానతలను నిర్మూలించు ధ్యేయాలనేది అభ్యుదయ కవిత్వ లక్ష్యం. ఆ విధంగా మార్క్సిస్టు దృక్పథంతో

వివిధ భాషలలో సాహిత్యోద్యమాలు పుట్టాయి. భిన్న భాషలలోని కవుల సృజనాత్మకతలోని భేద - సాదృశ్యాలను సమీక్షించడం కోసం తులనాత్మక పరిశోధనలు మొదలయ్యాయి. ఆ విధంగా తెలుగులోను, హిందీలోను వెలువడిన అభ్యుదయ, ప్రగతివాద కవిత్వాలను తులనాత్మకంగా పరిశీలించడం ఈ సిద్ధాంత గ్రంథంలో ఉద్దేశింపబడింది.

# మొదటి అధ్యాయం

- **తులనాత్మక సాహిత్యం**
  - పరిచయం
  - నిర్వచనాలు
  - పరిధి
  - ప్రయోజనం
  - తెలుగు - హిందీలలో జరిగిన పరిశోధన

# 1. తులనాత్మక సాహిత్యం

1.1 **పరిచయం**: ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా అనేక రంగాలు ప్రగతి పథంలో ఉన్నాయంటే దానికి కారణం 'తులనాత్మక పరిశీలన' ద్వారా వచ్చిన పోటీ దృక్పథమే. దీనిని ఇంగ్లీషులో 'A comparison observation' అంటాం. మానవ జీవన ప్రస్థానంలో అనేక భేదాలు, పోలికలు ఉంటాయి. ఆ జీవన విధానంలో కొన్ని వస్తువులలో తప్పని సరైన సంబంధం ఏర్పడుతుంది. అందువల్ల మనుష్యుల మధ్య సంబంధం మరింత దృఢంగా ఏర్పడుతుంది. ఆ సంబంధాలు సాహిత్యంలో చిత్రించబడతాయి. ఒక వ్యక్తిగాని సంస్థగాని అభివృద్ధి చెందుతున్న వాటితో పోల్చుకొని అందరికంటే ఎక్కువగా అభివృద్ధిని సాధించాలని పోటీ పడుతుంటారు. నేటి సమాజాలు ఒకదానితో మరొకటి పోలికలను, వ్యత్యాసాలను అంచనా వేసుకొని అందరికంటే అధికమైనదిగా వృద్ధి చెందాలని కృషి చేస్తుంటాయి. ఆ విధంగా ప్రపంచ సాహిత్యాలలో కూడ పోలికలు, వ్యత్యాసాలను ఎత్తి చూపాలనే ప్రయత్నమే 'తులనాత్మక సాహిత్య ప్రక్రియ'. కాలాన్ని, దూరాన్ని జయించడానికి ఆలోచనల్లో కొత్తదనాన్ని గ్రహించడానికి తులనాత్మక సాహిత్యం అమోఘమైన అస్త్రం. ఆధునిక మానవుడికి ఈ రోజులలో

మన భాషా సాహిత్యాల అధ్యయనం ప్రాచీనం అవుతుంది. సామాజిక సంఘర్షణాలలో నుంచి వస్తున్న మార్పులకు అనుగుణంగా సాహిత్యంలో కొత్తదనం ఆవిర్భవిస్తుంది. దాదాపు అన్ని భాషా సాహిత్యాలలో వివిధ కాలాలలో పరిణామాలు కనిపిస్తున్నాయి. ఆ విధంగా కొన్ని భాషా-సాహిత్యాలలో పరస్పర ప్రభావం [illegible]. ఆ సంబంధాలను పరిశీలించి భేద-సాదృశ్యాలను ఎత్తి చూపడం తులనాత్మక సాహిత్యంలో ఉంటుంది. భారతదేశంలోని వేదాలు, పురాణాలు, ఇతిహాసాలలోని విషయాలకు ఇతర దేశాలలోని విషయాలతో సంబంధాలు కలిగి ఉన్నాయని పరిశోధనల ద్వారా తెలుసుకుంటున్నాం. ప్రపంచంలోని అన్ని సమాజాలలోనూ ఉన్న సాహిత్యాన్ని, లలితకళలను తులనాత్మకంగా పరిశీలించినట్లయితే కొన్ని పోలికలు, భేదాలు కనిపిస్తాయి. ఇటువంటి పోలికలు, భేదాలు తులనాత్మక అధ్యయనానికి [illegible] వస్తువులు అవుతాయి. నేడు ఎదుగుతున్న తులనాత్మక సాహిత్యం భారతదేశంలో ప్రాచీన కావ్య శాస్త్రాల్లో ఉండేదని దండి, వామన, రాజశేఖరాదుల గ్రంథాల వల్ల తెలుసుకోవచ్చు. అదే విధంగా 'అభిజ్ఞాన శాకుంతలం'లో సంస్కృతం, ప్రాకృత భాషలు ఉన్నాయని, 'మృచ్ఛకటికం'లో ఏడు భాషలు ప్రయోగించబడ్డాయని తెలుసుకున్నాం.

"మన పురాణాల్లో ఉన్న వామనావతార కథ, ఫిన్లాండు దేశపు పురాణం కాలెవాలాలో కుల్లెర్వో అనే అంగుష్ఠమాత్ర పురుషుడి కథగా కనిపిస్తుంది. హంగరీ దేశపు హొగన్ అనే ఆదిమ జాతి వారి కథలో ఉండే ఓ అద్భుత శిశువుకీ మన మహాయాన బౌద్ధ అవలోకితేశ్వరుడికీ సంపూర్ణ పోలికలున్నాయని తెలుస్తుంది. అలాగే మన వేదోపనిషత్తుల్లో ఉన్న హిరణ్యగర్భుడికీ ఫిన్లాండు పురాణం చెప్పే గ్రుడ్డులో నుంచి పుట్టిన బాలుడికీ సాదృశ్యం చూపబడింది" [గుంటూరు శేషేంద్ర శర్మ: 1990 : 42] పై అంశాలన్నింటినీ పోల్చి చూస్తే తులనాత్మక పరిశీలన అవశ్యం అర్థమవుతుందని ఆయన అన్నారు.

'Literature comparee' అన్న పదాన్ని 1829 లో విల్లెమన్ ప్రవేశపెట్టారు. కాని ఆ పదం సాహిత్య ప్రపంచంలో స్థిరపడలేదు. 1848 లో మాథ్యూ ఆర్నాల్డ్ 'Hostoree comparee' అన్న ఫ్రెంచి గ్రంథాన్ని ఇంగ్లీషులోకి అనువదిస్తూ 'comparative – literature' అన్న పదాన్ని ప్రవేశపెట్టాడు. ఈ పదమే స్థిరపడింది.

తులనాత్మక సాహిత్యాన్ని ఫ్రెంచిలో 'comparative-literature' అని, అమెరికాలో 'General literature' అని, ఈస్ట్ యూరోపియన్ లో 'National literature' అని, జర్మనీలో 'World literature' అని, భారత దేశంలో 'Universal literature'

అని తులనాత్మక సాహిత్యాన్ని అనేక పేర్లతో పిలిచారు.

ఫ్రాన్సిస్ మేయర్స్ 1598 లో 'A comparative discourse of our english poets with the greek latin and indian poets' అనే గ్రంథాన్ని వెలువరించారు. గోథె [Goethe] అను జర్మన్ కవి 'world-literature' అనే పేరుతో ప్రపంచ సాహిత్యాలను తులనాత్మకంగా పరిశీలించారు. ఫ్రేజర్ - 'గోల్డెన్ బౌ' గ్రంథంలో ప్రపంచ పురాణగాథలను తులనాత్మకంగా పరిశీలించారు. భారత దేశంలో అరవిందులు 1919లో 'Indian literature' పేరుతో వ్యాసాలను ప్రచురించారు. ఆవిధంగా 'Indian literature' అనే పేరుతో కూడ తులనాత్మక సాహిత్యాన్ని పిలవవచ్చు.

1.2 <u>నిర్వచనాలు</u>: " సమానార్థ వృత్తములు గల కావ్యములను, సమాన ధర్మములు గల కవులను, సమకాలికులయిన కవులను పరస్పరం పోల్చి కవితా తారతమ్య నిరూపణము చేయుట తులనాత్మక పద్ధతి" [డా|| జి. నాగయ్య: 1983: 7] కొన్ని భాషా ప్రాంతాలలో ఒకే ఉద్యమం వేర్వేరు కాలాలలో వచ్చి. ఉదాహరణకు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ లలో దళిత సాహిత్యోద్యమం భిన్న కాలాలలో వచ్చింది. అలాంటి సమయంలో కూడ సమకాలికులు కాని కవులను, వారి సాహిత్య సంబంధ-బాంధవ్యాలను పరిశీలించ వచ్చునని అన్నారు.

" ఇరుగు పొరుగు భాషల్లో, వేరు భిన్న దేశాల్లో వెలసిన సాహిత్యాలను సరిపోల్చి, వాటిలోని సామ్య వైషమ్యాలను పరస్పర ప్రభావాదులను, ప్రత్యేక లక్షణాలను పరిశీలించడమే తులనాత్మక పద్ధతి" [డా|| జి. నాగయ్య: 1983: 8] ఆచార్య జి. యస్. రెడ్డి అభిప్రాయం ప్రకారం తులనాత్మక సాహిత్యం వల్ల జాతీయ భావాన్ని పెంపొందించుకోవచ్చని స్పష్టమవుతుంది.

" తులనాత్మక సాహిత్యం అంటే కంపారెటివ్ లిటరేచర్. కంపారెటివ్ లిటరేచర్ అంటే — ఒకటి కంటే ఎక్కువ భాషల సాహిత్యాన్ని కలిపి పోలుస్తూ పరిశీలించే సాహిత్య విమర్శ ప్రక్రియ" [గుంటూరు-శేషేంద్ర శర్మ: 1990: 39] రెండు భాషా సాహిత్యాల కంటే ఎక్కువగా

పరిగణించవచ్చని అన్నారు.

“ సాహిత్యాల సమన్వయనం లో ఇతర సాహిత్యాలన్నిటి విశిష్టాం-శాల క్రోడీకరణలో ఏర్పడుతున్న సమిష్టి విమర్శ సూత్రాల వ్యాఖ్యానమే తులనాత్మక సాహిత్యం” [డా॥ సి. ఆనందారామం: 1990: 3] విశాల భావాన్ని సర్వజనులకు అందించడం, వివిధ సాహిత్యాలను విమర్శించడం తులనాత్మక సాహిత్యంగా చెప్పవచ్చు అన్నారు.

‘ తులనాత్మక సాహిత్య అధ్యయనం సామాజిక, సాంస్కృతిక రంగాలను కలుపుతూ ప్రాచీన, నవీన భావాల కలయికను భిన్నమైన దృక్కోణం లో దర్శింపజేయడం’ (1) భిన్న సాహిత్యాలు స్పష్టతను కలిగి ఉండి సమన్వయాన్ని సాధించాలని నాగేంద్ర అభిప్రాయం.

‘ఒక జాతికి చెందిన సాహిత్యం, సంస్కృతులకూ, మరొక జాతికి చెందిన సాహిత్యం సంస్కృతులతో గల సంబంధమే తులనాత్మక సాహిత్యం’ (2) అని నరేష్ గుహ అభిప్రాయం.

---

(1) "comparative literature as is evident from the expression it self, is a study of literature in comparison, it is obviously an elliptical usage and stands for comparative study of literature" [Nagendra: 1977:13]

(2) "comparative literature relates one's own literature and culture to the literatures and cultures of other nations" [Naresh Guha | page: 33]

' తులనాత్మక సాహిత్య అధ్యయనం అన్నది ఒక ప్రత్యేక దేశ సరిహద్దులకు అవతలగా సాహిత్య సంబంధాలను చూస్తూ విజ్ఞాన శాస్త్రాలు [భౌతిక, రసాయన-గణిత, జీవ, భూగర్భ, వృక్ష శాస్త్రాలు మొదలైనవి] కళలు [చిత్రం, శిల్పం, శిల్ప సంగీతం] సామాజిక శాస్త్రాలు [రాజనీతి, ఆర్థిక, సాంఘిక శాస్త్రాలు మొదలైనవి] తత్త్వం, చరిత్ర, మతం వంటి వాటికి మధ్యగల అవినాభావ సంబంధాలను తెలియజేయడం' ① తులనాత్మకత అన్నది కేవలం సాహిత్య శాస్త్రాలానే కాకుండ ఇతర శాస్త్రాలను సహితం పరిగణించవలసిన అవసరాన్ని హెన్రీ హెచ్. హెచ్ రిమాక్ విశ్లేషించారు.

---

① " comparative literature is the study of literature beyond the confines of one particular country and the study of the relationships between literature on the one hand. other areas of knowledge and belief, such as the arts, [1e9, painting, sculpture, architecture music] phylosophy, history, the social sciences [1e9, politics, economics, sociology] the sciences religion etc.-- on the other, in brief it is the comparisom of one literature with another or others and the comparison of literature with other spheres of human expressions " [Henry H. H Remak : 1961 : 3]

3 **పరిధి:** భిన్న ప్రాంతాలలో నివసించే ప్రజలకు ప్రత్యేకంగా సంస్కృతి, సాంప్రదాయాలు ఉంటాయి. వాటి మధ్య పరస్పర సంబంధాలు ఉంటాయి. పరిశోధనల ద్వారా పలు భాషల మధ్య సంబంధాలు ఉన్నట్లు రూఢి అయింది. భాషలోను, సంస్కృతులోను, సాంప్రదాయంలోను సంబంధ-బాంధవ్యాలు గల సమాజం కనిపిస్తుంది. సాహిత్యం సమాజాన్ని ప్రతిఫలిస్తుంది. సమాజాభ్యుదయానికి మార్గదర్శకత్వం కూడా వహిస్తుంది. ఇలా సమాజ సాహిత్యాలలో సంబంధం తప్పకుండ ఉండి తీరుతుంది. అందువల్ల సాహిత్య ప్రక్రియలలో వికాసాన్ని తెలుసుకోవడం ఎంతైనా విలువైంది. భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడానికి తులనాత్మక సాహిత్యం మూలాధారం. ఇది భారతీయ సాహిత్యంలో ఎక్కువగా సాధ్యమవుతుంది.

తులనాత్మక పరిశోధన చేయబోయే ముందు ఎంచుకున్న అంశం భిన్న భాషలలోని ఒకే ప్రక్రియకు సంబంధించినదై ఉండాలి. ఆ సాహిత్యం ఒకే కాలంలో గాని, భిన్న కాలాలలో గాని సృజించబడింది కావచ్చు. తులనాత్మక పరిశోధన స్థాయిలో సమకాలీనులను, సమకాలీనులు కాని రచయితలను, వారి సాహిత్య సంబంధాలను పరిశీలించవచ్చు. తులనాత్మక సాహిత్యాన్ని పరిశోధన కోసం ప్రధానంగా తొమ్మిది రకాలుగా విభజించే అవకాశం ఉంది.

1. ఒక భాషకు చెందినవి  2. భిన్న భాషలకు చెందినవి.

3. ఒక కాలంనాటి రచనలు  4. భిన్న కాలాలనాటి రచనలు

5. వస్తువు  6. ఇతివృత్తం  7. పాత్రలు  8. శైలి మొదలైన

ఈ అంశాలపై ప్రధానంగా అధ్యయనం జరుగుతుంది.

4. <u>ప్రయోజనం</u> : భిన్న సాహిత్యాలు వివిధ ప్రాంతాలలో రకరకాల ప్రయోజనాలను సాధించి ఉండవచ్చు. భిన్న భాషా సాహిత్యాల సమాహారంగా ఏర్పడిన తులనాత్మక సాహిత్యం సామ్యాన్ని, భేదాన్ని తెలియజేస్తుంది. ఆయా రచనలను మనం అర్థం చేసుకుంటే ఆప్రజల జీవన సారాంశాన్ని మన ప్రజల జీవన సారాంశంతో మిళితం చేసుకున్నట్లే. ఇలా ఎన్ని సాహిత్యాల్ని తులనాత్మకంగా అధ్యయనం చేస్తే అన్ని మానవీయ అనుభూతి విశేషాల్ని, నాగరికతల్ని, కాలాల్ని, దూరాల్ని మనం అవగతం చేసుకుంటాం. అది మనకు మరింత జ్ఞానాన్ని కల్గిస్తుంది. అయితే తులనాత్మక సాహిత్యానికి స్వతంత్ర రచనగా తయారైనవి.

" మనుషులు ఈ భూగోళం మీద ఎక్కడున్నా సరే వాళ్ళ భావాత్మక సంఘటనలు, సుఖ-దుఃఖాలు, సామాజిక స్థితిగతులు, వాళ్ళ చరిత్ర ఇతిహాస పురాణావళి ఇత్యాది మానవీయతా జన్య జీవన చిత్రాలు, సందర్భాలు ఎన్ని భేదాలున్నప్పటికీ, సాధారణతః సమానంగా ఉంటాయి. ఆ సమాన లక్షణాల్ని, ఆ సూక్ష్మ భేదాల్ని అన్వేషించడంలోను

ఆవిష్కరించబడం లోనూ ఉంటుంది. సాహిత్య పరమైన ఆనందము, జ్ఞాన పరమైన సాఫల్యము. తులనాత్మక సాహిత్యంలో మనిషి పొందే ప్రయోజనం ఇదే" [గుంటూరు శేషేంద్ర శర్మ: 1990: 40] అని అన్నారు.

"తులనాత్మక పరిశీలనము పైననే ఉన్నత విజ్ఞానము ఆధారపడి యుండు"నని మాక్స్ ముల్లర్ అభిప్రాయం [ఆర్. నాగయ్య: 1983: 7] తులనాత్మకతలో ఒక సాహిత్యం లోనే కాదు. అన్ని శాస్త్రాలలో జరిగినట్లే విజ్ఞానం అభివృద్ధి చెందుతుంది. ఒక భాషా సాహిత్య పరిణామానికి మరొక భాషా సాహిత్యం సహకరిస్తుంది. ఈ విధంగా ఒకదానితో మరొకటి అల్లుకొని ఉంటాయి. జన జీవన విధానంలో వస్తున్న అనేక రకాల మార్పులను బట్టి సాహిత్యంలో మార్పు అనివార్యం అవుతుంది. భిన్న భాషా సాహిత్యాల మధ్య ఒక సాధారణ సిద్ధాంతాన్ని నిర్మించడం తులనాత్మక సాహిత్య ధ్యేయం.

నేటి సాహిత్యం దాదాపు అన్ని భాషలలోనూ ప్రజా ఉద్యమాలను స్ఫురింపజేస్తుంది. ఈ సాహిత్యాన్ని తులనాత్మకంగా పరిశీలించినప్పుడు పరస్పరం జరిగిన భావ వినిమయం తెలుస్తుంది. కాని బహు భాషల సమ్మేళనంగా తులనాత్మక సాహిత్యం ప్రాచుర్యంలోకి వస్తే విలక్షణమైన సాంస్కృతిక వికాసాన్ని సాధించవచ్చు. ఆ దృష్టిలోనే తులనాత్మక పరిశోధనలు ఈ మధ్య ఎక్కువగా

జరుగుతున్నాయి. భారతీయ భాషా సాహిత్యాలలో తులనాత్మక పరిశీలనకు సాంకేతాని ఇతరత్రా లభిస్తుంది. తులనాత్మక పద్ధతిలో భారతీయ సాహిత్యాలను అధ్యయనం చేయడం వల్ల జాతి సమైక్యం, భావ సమగ్రతను నిలుపుకోవచ్చు. దేశాన్ని సుసంపన్నమైనదిగా మార్చుకోవచ్చు.

"భారతదేశం భిన్న సాహిత్యాలకు - సంస్కృతులకు నిలయాలమని, ఏక భాషను బట్టి, జాతిని బట్టి సాహిత్యాన్ని బట్టి భారతీయులగా ముద్ర వేయవచ్చునన్న" నిర్మలా జైన్ అభిప్రాయం. [డా॥ సి. ఆనందారామం: 1990: 15-16] భారతీయ సాహిత్యానికి బలం చేకూర్చుంది. అందువల్ల బహుభాషలున్న భారతదేశంలో తులనాత్మక అధ్యయనం కొనసాగవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## 1.5 తెలుగు - హిందీలలో జరిగిన పరిశోధన:

ప్రపంచం లోనే మొదటిసారి యూరప్ దేశాలలో తులనాత్మక సాహిత్యం 1816 లో ప్రారంభమైంది. 1816-1825 మధ్య కాలంలో నాల్లే, లాప్లేస్ అనువారు 'సార్బొన్నె' ప్రాంతంలో తులనాత్మక సాహిత్యం పై మొదటిసారి ఉపన్యాసాలు ఇచ్చారు. దీనికి గ్రీకు, రోమన్ సాహిత్య సమ్మేళనం లోనే తులనాత్మక సాహిత్యం మొదలైందని కొందరు పరిశోధకులు అభిప్రాయ పడుతున్నారు.

**తెలుగు**: తెలుగులో సాహిత్య ఆరంభం నుండి తులనాత్మక పరిశీలన ఉందని చెప్పవచ్చు. ఆచార్య దివాకర్ల వెంకటావధాని 'నన్నయపై కాళిదాసు ప్రభావం' ఉందని తులనాత్మకంగా పరిశీలించి చెప్పారు. ఆచార్య జి.వి. సుబ్రమణ్యం '(ప్రథమాంధ్ర) పురాణం' అనే తన పరిశీలన గ్రంథంలో సంస్కృత పురాణ లక్షణాలను, తెలుగు పురాణ నిర్మాణాన్ని తులనాత్మకంగా చెప్పారు. ఆధునిక యుగం పై పాశ్చాత్య సాహిత్యాల ప్రభావం ఎక్కువగా ఉంది. ముఖ్యంగా ఆంగ్ల ప్రభావం ఉన్నట్లుగా పరిశోధకుల అభిప్రాయం. ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావు. 'తెలుగు సాహిత్యం పై ఆంగ్ల ప్రభావం' శీర్షికన ఆంధ్ర, ఆంగ్ల భాషా సాహిత్యాలను తులనాత్మకంగా పరిశీలించిన వారిలో అగ్రగణ్యులు. ఆచార్య జి.వి. సుబ్రమణ్యం 'ఆంధ్ర సాహిత్య-

విమర్శ ఇంగ్ల ప్రభావం' [1983] అనే పరిశీలన గ్రంథాన్ని వెలువరించారు. భారత దేశంలో సంస్కృతాన్ని తల్లి భాషగా చెప్పుకుంటారు. అదే విధంగా ప్రాకృత భాషా ప్రభావం మన భాషల పైన ఉన్నది. బేతవోలు రామబ్రహ్మం 'తెలుగు వ్యాకరణాలపై సంస్కృత ప్రాకృత వ్యాకరణాల ప్రభావం' [1983] ను ప్రకటించారు. సంస్కృత కవులను అను-కరిస్తూ తెలుగు కవులు ఎందరో సాహిత్యసృష్టి చేయగలరు. ఆచార్య రవ్వా శ్రీహరి 'తెలుగు కవుల సంస్కృతానుకరణాలు' [1987] నిరూపించారు. తెలుగు - కన్నడం సోదర భాషలు. కాబట్టి పరస్పరం ప్రభావిత మయ్యాయి. డా॥ ఆదవాని హనుమంతప్ప 'తెలుగు మీద కన్నడ భాషా ప్రభావం' [1989] ఉందని ప్రకటించారు. ఆ గ్రంథంలో తెలుగు, కన్నడ భాషల వ్యాకరణ విశేషాలను, సంబంధ బాంధవ్యాలను, భాష - సాదృశ్యాలను తులనాత్మకంగా పరిశీలించారు. డా॥ బి.వి.ఎస్.-మూర్తి 'తెలుగు కన్నడ భారతములు తులనాత్మక పరిశీలనము' [1991] చేశారు. మన దేశాన్ని కొంత కాలం నవాబులు పరిపాలించారు. అందువల్ల తెలుగు భాషపై ఉర్దూ, పారశీక భాషల ప్రభావం పడింది. డా॥ కె. గోపాల కృష్ణారావు 'తెలుగుపై ఉర్దూ పారశీకముల ప్రభావము' [1968] ను పరిశీలించి చెప్పారు.

**హిందీ** : హిందీ సాహిత్యంలో తులనాత్మక పరిశోధన విస్తృతంగా జరిగింది. ఆధునిక హిందీ సాహిత్యం పై గల ఆంగ్ల ప్రభావాన్ని పరిచయాత్మకంగా చెప్పవలసి వస్తే డా॥ సురేష్ చంద్ర పాండేయ 'ఆధునిక్ హిందీ-కవితా పర్ అంగ్రేజీ కవితా కా ప్రభావ్' [1983] అనే గ్రంథాన్ని పేర్కొనవచ్చు. హిందీ, ఆంగ్ల భాషా సాహిత్యాలలోని అలంకారాలను తులనాత్మకంగా డా॥ జగదీశ్ దత్త్ శర్మ 'హిందీ తథా ఆంగ్ల్ భాషాకే అలంకారోంకా తులనాత్మక్ అధ్యయన్' [1975] అనే పరిశోధన గ్రంథంలో తెలియచెప్పారు. అలాగే డా॥ కైలాస్ చంద్ర భాటియా 'అంగ్రేజీ-హిందీ శబ్దోంకా ఠీక్ ప్రయోగ్' [1992] శీర్షికన ఆంగ్ల-హిందీ భాషలలోని పదాల మధ్య సంబంధాన్ని పరిశీలించారు. ఆంగ్ల-హిందీ భాషల ధ్వనిశాస్త్రాన్ని తులనాత్మకంగా డా॥ సీతారామ శాస్త్రి 'ఉచ్చస్తరీయ అంగ్రేజీ-హిందీ ధ్వనిశాస్త్ర పుస్తక్' అనే గ్రంథంలో పరిశీలించారు.

చావలి సూర్యనారాయణ మూర్తి 'హిందీ ఔర్ తెలుగు కే మధ్యకాలీన్ రామ్ సాహిత్యోంకా తులనాత్మక్ అనుశీలన్' [1966] శీర్షికన గ్రంథాన్ని వెలువరించారు. డా॥ బి. సాయులు 'హిందీ ఔర్ తెలుగు రామ్ కావ్య పరంపరా మే సాకేత్ తథా శ్రీమద్ రామాయణ్ కల్పవృక్ష్ ఏక్ తులనాత్మక్ అధ్యయన్ [1980] లో హిందీలో మైథిలి శరణ్ గుప్త రాసిన 'సాకేత్' మహాకావ్యాన్ని, తెలుగులో విశ్వనాథ సత్య-

నారాయణ రాసిన 'రామాయణ కల్పవృక్షం' లో శిల్ప భావాత్మక సమైక్యతను నిరూపించారు. డా॥ బలశౌరి సుబ్బారావు 'హిందీ ఔర్ తెలుగు స్వాతంత్ర్య పూర్వ ఐతిహాసిక్ ఉపన్యాసోంకా తులనాత్మక్-అధ్యయన్' [1970] అనే పేరుతో హిందీ-తెలుగు భాషలలోని చారిత్రక నవలలను విశ్లేషించారు. డా॥ వి. కృష్ణ స్వాతంత్ర్యానంతరం హిందీ-తెలుగు కవిత్వంలో సైద్ధాంతిక ఘర్షణను విశ్లేషిస్తూ 'స్వాతంత్ర్యోత్తర్ కవితా కా వైచారిక్ సంఘర్ష్' [1996] [హిందీ-తెలుగు కవితా కా ఏక్ అధ్యయన్] గ్రంథాన్ని వెలువరించారు. డా॥ ఎం. రంగయ్య హిందీ-తెలుగు అభ్యుదయ కవిత్వాన్ని 'సమకాలీన్ కావ్య మే ప్రగతి వాద చేతనా తులనాత్మక్ అధ్యయన్' [1985] అనే పేరుతో పరిశీలించారు. డా॥ ఎస్. సురప్పుడు 'హిందీ ఔర్ తెలుగు కే ఆధునిక్ కావ్యధారా' [1986] అనే శీర్షికన ఆధునిక సాహిత్యాన్ని తులనాత్మకంగా పరిశీలించారు. డా॥ కె. మల్లికార్జునరావు 'హిందీ ఔర్ తెలుగు కవితా కే నారీ పరికల్పనా' [1993] లో స్త్రీ పాత్రల చిత్రణాన్ని అధ్యయనం చేశారు. డా॥ సరగు కృష్ణమూర్తి 'హిందీ ఔర్ తెలుగు కే ఆధునిక్ కవితా మే మానవతావాద్' [1976] లో మానవతా మూల్యాలను పరిశీలించారు. డా॥ ఎన్. ఎస్. దక్షిణామూర్తి 'హిందీ ఔర్ తెలుగు కే కృష్ణ కావ్యోంకా తులనాత్మక్ అధ్యయన్' [1981] లో సూర్‌దాస్,

పోతనల సాహితీ సారశ్యాలను విమర్శించారు. డా|| కె. శివసత్యనా-రాయణ 'హిందీ ఔర్ తెలుగు కే ప్రతినిధి కవియోంకా తులనాత్మక్ అధ్యయన్' [1974] ను పరిశీలించారు. డా|| పి. ఆదేశ్వరరావు 'స్వచ్ఛంద-తా వాది కావ్య కా తులనాత్మక్ అధ్యయన్ [హిందీ-తెలుగు] ను [1972] పరిశీలించారు. డా|| కె. లీలావతి 'హిందీ తథా తెలుగు వేశ్యా కాం వో కే ఉపన్యాస్ తులనాత్మక్ అధ్యయన్' [1982] చేశారు. డా|| పి. వి. నరసారెడ్డి 'హిందీ ఔర్ తెలుగు గద్య-సాహిత్య మే పత్రకారితా కా యోగదాన్' [1988] ను అధ్యయనం చేశారు. డా|| ఎస్. ఎస్. వర్ధిరా మూర్తి 'హిందీ ఔర్ తెలుగు కహానియోం కా తులనాత్మక్ అధ్యయన్' [1984] ను పరిశీలించారు. కె. రమేష్ రతన్ కుమార్ 'హిందీ ఔర్ తెలుగు కే వైవాహిక్ లోక్ గీతోం కా తులనాత్మక్ అధ్యయన్' చేశారు.

ఇక భాషా విభాగం క్రింద ఎస్. వి. శివరామ శర్మ 'హిందీ-తెలుగు వ్యాకరణోం కా ఏక్ తులనాత్మక్ అధ్యయన్' [1967] చేశారు. డా|| విజయ రాఘవ రెడ్డి 'హిందీ-తెలుగు సంజ్ఞా పదబంధ వ్యాకరిక విశ్లేషణ' [1987] ను సమర్థవంతంగా చేశారు. డా|| శ్రీమతి కామేశ్వరి 'అర్థ విజ్ఞాన్ కీ దృష్టి సె హిందీ ఏవం తెలుగు శబ్దోం కా అధ్యయన్' [1986] చేశారు. డా|| డి. వి. కృష్ణారావు 'నవ్య పద మే నగ్న తా వాక్ [తెలుగు కే ప్రతినిధి కవియోం కా హిందీ రూపాంతర్]

ఆధునిక్ యుగ్' [1989] పరిశీలించారు. డా|| వేమూరి ఆంజనేయ శర్మ 'హిందీ - తెలుగు స్వయం శిక్షక్' ను పరిశీలించి చెప్పారు. డా|| కె. నారాయణ 'హిందీ ఔర్ తెలుగు వైష్ణవ భక్తి సాహిత్య్ కా తులనాత్మక్ అధ్యయన్' చేశారు. డా|| ఆముక్త్ 'హిందీ ఔర్ తెలుగు మే ప్రశా-సనిక్ శబ్దావళీ'ని తులనాత్మకంగా పరిశీలించారు.

ఇంత వరకు పైన తులనాత్మక సాహిత్యం గురించి సంగ్రహ పరిచయం చేయబడింది. ఈ మార్గంలో తెలుగులోనూ హిందీలోనూ తులనాత్మక పరిశోధనలు విస్తృతంగా కొనసాగుతున్నాయి.

# రెండవ అధ్యాయం

## అభ్యుదయ పద సాదృశ్యం

- తెలుగు 'అభ్యుదయం'
- పద ప్రయోగం
- హిందీ 'ప్రగతి'
- ప్రగతి వాదం-ప్రగతి కాలం
- 'ప్రోగ్రెస్'
- అభ్యుదయ కవిత్వ తత్త్వం
- అభ్యుదయ కవిత్వ నిర్వచనాలు
- ప్రగతి వాద కవిత్వ నిర్వచనాలు

## 2. అభ్యుదయ పద సాదృశ్యం

**2.1 తెలుగు 'అభ్యుదయం' :** తెలుగు కవిత్వ ప్రపంచం లో అభ్యుదయం అనే పదం వాడుక పాతదే. 'అభ్యుదయ పరం పరాభి వృద్ధిగా నాయొనర్పం బూనిన ప్రబంధంబులనకు కథాక్రమం బెట్టి దనిన' అనే ప్రయోగం సాధారణంగా అన్ని ప్రాచీన కావ్యాల లోనూ కనిపిస్తుంది. ప్రాచీన సాహిత్యం లో ఉపయోగించిన 'అభ్యుదయ' పదానికి అర్థం వికాసం, అభివృద్ధి, మంగళం అని గ్రహించవచ్చు. నిఘంటువుల్లో ఉదయించుట, శుభం, మంగళం, సంభవం, వృద్ధి, కలుగుట, అభీష్ట కార్యసిద్ధి, ఇష్ట ప్రాప్తి, ఉత్సవం మొదలైన అర్థాలు ఉన్నాయి. కాని ఆధునిక యుగం లో ఈ శబ్దానికి ప్రగతి, పురోగమనం అనే అర్థాలు స్థిర పడ్డాయి.

**2.2 పద ప్రయోగం :** ప్రగతి, పురోగమనం అనే అర్థాలు వచ్చే విధంగా అభ్యుదయ పదాన్ని మొదటి సారిగా మహాకవి శ్రీశ్రీ ప్రయోగించారు. దోపిడికి సరి చేయుచున్న మానవ జాతిలో మార్పు వచ్చే విధంగా నూతన జీవితానికి ఆహ్వానం పలికేది అభ్యుదయం. 1937 లో ఆయన రాసిన ఈ క్రింది కవితా ఖండిక లో ఆ పదానికి అర్థాన్ని విశ్లేషించారు.

'నేడే
ఈనాడే
ఈనాడే
జగమంతా బలవిపత్తి
నరజాతికి పరివర్తన
నవజీవన శుభసమయం
అభ్యుదయం' (మహాప్రస్థానం - అభ్యుదయం)

సమాజంలోని అసమానతలను తొలగించి నవ సమాజాన్ని నిర్మించడమే అభ్యుదయం అని భావించారు. మరొక కవి 'అభ్యుదయం' అనే పదాన్ని ఇలా నిర్వచించారు.

'నేటి కవిత్వానికి జోడు కమ్యూనిజమని నగాడు
వస్తు అభిప్రాయంతో తప్పెటదరువు వేస్తున్నాయ్
కూలిన జీవితాలు, కదిలిన హృదయాలు
అనాగరిక సంఘపు విమర్శ, అణగారిన వాళ్ళ ఉత్కర్ష
ఇదే అభ్యుదయ కవిత్వపు త్రోవ' (వింతస్వరాలు - వెల్లుట్ల - రాయు)

కమ్యూనిజానికీ, అభ్యుదయ కవిత్వానికీ అవినాభావ సంబంధం ఉంది. 'తప్పెటదరువు వేస్తున్నాయ్' అనడంలో సరదా కల్గుతుంది. కమ్యూనిస్టు వరులను దృష్టిలో పెట్టుకొని కవి 'అభ్యుదయం' చూపే వాస్తవాలను గ్రహించమని చెప్పి ఉంటారు. ఇది 'తెలుగు కవిత్వంపై మార్క్సిజం ప్రభావం' అనే పరిశీలన గ్రంథంలో

డా॥ ఎం. రవీంద్రా రెడ్డి స్పష్టం చేశారు. "అరసం చరిత్రలో 'అభ్యుదయ' అనే మాటకు స్పష్టమైన నిర్వచనమంటూ ఎన్నడూ లేదు. ఎవరికిష్టం వచ్చినట్లుగా వాళ్ళు అర్థం చెప్పుకునే వెసులుబాటు ఈ అనిర్దిష్టత వల్లనే కలిగింది" [కె. వి. రమణారెడ్డి: 1984 : 19] అభ్యుదయ సాహిత్యంలో నిర్దిష్టమైన నిర్వచనం ఎవరు ఇవ్వలేదన్నది వాస్తవమేనుకున్నా. అయినప్పటికీ ఏ కవికైనా స్వతంత్రత ఉండాల-న్నదే ప్రధాన వాదన. అభ్యుదయ కవి కోరేది శ్రామికుడు. ఆ దృక్పథం-తోనే ఆ పదాన్ని ప్రయోగిస్తాము. అభ్యుదయ వాదులు కాని వారు ప్రయోగించిన ఆ పదానికి స్ఫురించే అర్థంలో సూక్ష్మమైన భేదం ఉండవచ్చు. అంత మాత్రాన ఆధునిక యుగంలో అభ్యుదయ పదానికి ప్రత్యేకత ఉండక పోదు. "ఆకలి కన్నీళ్ళు ఆర్తనాదాలు ------ ఇలాంటి వాటికి పర్యాయ పదమై పోయింది" [కె. వి. రమణారెడ్డి: 1984 : 23] మార్క్సిస్టు సిద్ధాంత నేపథ్యంలో ప్రయోగించబడిన అభ్యుదయ పదానికి బాధ, ఆకలి, కన్నీళ్ళు పర్యాయంగా నిల్చాయి.

**2.3 హిందీ ప్రగతి** : తెలుగు లో అభ్యుదయం అనే పదానికి సమానార్థకంగా హిందీలో 'ప్రగతి' అని వ్యవహరిస్తుంటారు. 'గతి' అంటే స్థితి, ప్రగతి అంటే ఉన్నత స్థితి. హిందీ సాహిత్య ప్రపంచంలో 'ప్రగతిశీలం, ప్రగతివాదం' అని రెండు రూపాలు కనిపిస్తున్నాయి. వీటి మధ్య అంతర్యాన్ని స్పష్టపరచడం కోసం హిందీ సాహిత్య విమర్శలో సుదీర్ఘమైన చర్చ జరిగింది. ప్రగతివాదం అనే శబ్దం 1930 తర్వాతనే పుట్టింది. అంతకంటే ముందు పునర్జాగరణ, పునరుత్థానం, రాష్ట్రవాద క్రాంతికారి ఆందోళన, సుధార్ వాదం, మానవతా వాదం మొదలైనవి ప్రగతి వాదానికి ఉన్న అర్థంలో వ్యవహృతమవుతూ వచ్చాయి. ఈ పదాలన్నింటినీ 'సమన్వయ దర్శనం'గా గాంధేయ వాదంలో మనం చూడవచ్చు. గాంధేయ వాదాన్ని ప్రధానంగా 'ఆదర్శవాదం' అని చెప్పుకుంటాం. ఇది సాహిత్య పరంగా 1930 వరకు ప్రజలను ప్రభావితం చేయగల్గింది. కాని గాంధేయ వాదం కొన్ని సాంఘిక సమస్యలకు సమాధానం చెప్పే శక్తి పోయింది. కాబట్టి ఆ స్థానంలో 'సామ్యవాదం' ప్రవేశించింది.

2.4 **ప్రగతివాదం - ప్రగతిశీలం** : ప్రగతి వాద శబ్దం ఏ కాలం నుండి ఇప్పటి వరకు సాహిత్య ప్రపంచంలో ప్రయోగింప బడుతుంది. 'రచయితలు సమాజంగానే ప్రగతిశీలురు. అందువల్లనే ప్రగతిశీల రచయితల సంఘంలో ప్రగతిశీల పదం అనవసరమని'[1] ప్రేమ్ చంద్ అన్నారు. ప్రగతిశీల యుగంలో జీవిస్తున్నప్పుడు ఆ శబ్దం వాడుకోవలసిన అవసరం రాకూడదని చెప్పారు. ఇక్కడ ప్రగతిశీల శబ్దానికి సామాన్య-మైన అర్థం వ్యక్తమయింది. తర్వాత ప్రగతిశీల శబ్దం స్థానంలో ప్రగతి వాద శబ్దం ప్రచారమైంది.

'ఏ లాగైతే ఛాయావాద కవి రచనలు ఛాయా-వాదానికి భిన్నమైనవి కావో, అలాగే ప్రగతిశీల లేదా ప్రగతివాద రచయితల రచనలు ప్రగతివాదానికి భిన్నం కావు. ఛాయావాదం, ఛాయావాది లాగానే హిందీ విమర్శలో ప్రగతిశీలం, ప్రగతివాదాలు గా వ్యవహరించబడుతున్నాయని'[2] డా|| రాం విలాస్ శర్మ అన్నారు.

---

(1) "लेखक स्वभावतः प्रगतिशील होता है, इसलिए 'प्रगतिशील लेखक संघ' में प्रगतिशील शब्द अनावश्यक है" [प्रेमचन्द : : 12]

(2) जैसे छायावादी कवि की रचनाएँ छायावाद से भिन्न नहीं है, वैसे प्रगतिशील या प्रगतिवादी लेखकों की रचनाएँ प्रगतिवाद से भिन्न नहीं है। हिन्दी आलोचना में प्रगतिशील और प्रगतिवाद का उसी तरह व्यवहार होता है। जैसे छायावाद और छायावादी का" [डॉ. राम विलास शर्मा : 1957 : 8 ]

కవులకు ఏ వాదం స్ఫూర్తినిస్తుందో వారి కవిత్వానికి అదే వాదం పేరు ఉంటుంది. ప్రత్యేకంగా పేరు పెట్టవలసిన అవసరం లేదనీ, ప్రగతిశీల, ప్రగతి-వాదాల మధ్య భిన్నత్వం లేదని సందేహాన్ని తీర్చారు.

'శీలం' శబ్దం కన్నా 'వాదం' శబ్దం మంచిదనీ, ఉదారమని భావించి ఈ రెండింటి మధ్యన వ్యత్యాసం సృష్టించడం కేవలం బుద్ధి విలాసం. దీనిలో ప్రగతిశీల సాహిత్యం పట్ల వ్యతిరేక భావమే దాగి ఉందని'[1] డా॥ నాంవర్-సింహ్ అన్నారు. ప్రగతి శబ్దం తర్వాత శీలం, వాదం అనే శబ్దాలలో వాదం శబ్దానికి విస్తృత భావం ఉంది. కొంత మందికి ఈ రెండు శబ్దాలను విడదీసి స్పష్ట పరచాలని కొత్త ఆలోచన ఉందని, మరి కొంత మందికి ప్రగతిశీల సాహిత్యం పై వ్యతిరేకత కూడ ఉందని ఆయన విడమర్చి చెప్పారు.

డా॥ రాంవిలాస్ శర్మ, డా॥ నాంవర్ సింహ్‌లు ప్రగతివాదం అనే దానికి విస్తృతమైన అర్థాన్ని సమకూర్చారు. దీని ద్వారా మార్క్సిస్టు సిద్ధాంతాన్ని వ్యాప్తిలోకి తెచ్చే ప్రయత్నం చేశారు. ఈ యుగంలోని కవిత్వం వివిధ రూపాలలో కనిపించినా దాని భావం ఒకటే అయి ఉంటుంది.

---

(1) "'वाद' की अपेक्षा 'शील' को अधिक अच्छा और उदार समझकर इन दोनों में भेद करना कोरा बुद्धि विलास और कुछ लोगों की इस मान्यता के पीछे प्रगतिशील साहित्य का विरोध भाव छिपा है"
[डॉ: नामवर सिंह: 1983: 57-58]

ప్రగతివాదం, ప్రగతిశీలం ఈ రెండు శబ్దాల మధ్య భేదం లేదని, రెండూ సమానమైనవేనని కొందరు చెబుతున్నారు. మరికొందరు వాటి మధ్య భేదాన్ని చూపుతున్నారు.

'ప్రగతిశీల సాహిత్యం, ప్రగతివాదం ఈ రెండింటిలోని అర్థం సరైనది కాదు. ప్రగతిశీల రచయిత ప్రగతివాది కావలసిన అవసరం లేదని'① శివదాన్ సింహ్ చౌహాన్ అన్నారు. ఈ రెండు శబ్దాలు పరస్పరం పర్యాయ రూపాలని వీరు అంగీకరించటం లేదు. ప్రగతిశీల రచయితలు ప్రగతి వాదం గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని చెప్పారు.

'ప్రగతివాద శబ్దానికి మార్క్స్ వాదమైన సామ్యవాద సిద్ధాంతంతో సర్వత్రా సంబంధం ఉంది. కాని ప్రగతి-శీల శబ్దం దానికంటే సర్వ స్వతంత్రం. ఏదైని ప్రకారంతో సమా-జాన్ని ప్రగతి పథం వైపు తీసుకెళ్ళేది సాహిత్యం ఈ విధంగా చేయదగినది సాహిత్య శాస్త్రాల ధర్మం. దీని ప్రకారం వాల్మీకి, కాళిదాసు, తులసీ, సూర్, ప్రసాద్, పంత్ మొదలగు వారి సాహిత్యం ప్రగతి శీలం. కాని దానిని ఈ అర్థంలో

---

① "प्रगतिशील साहित्य और प्रगतिवाद ये दोनों समानार्थक नहीं है और न प्रगतिशील लेखक का प्रगतिवादी होना जरूरी है" [डॉ. राम. सूरयकुर्त : 1986 : 233]

ప్రగతి వాద సాహిత్యమని పిలవచ్చునని[1] శివకుమార్ శర్మ అన్నారు. ప్రగతి వాదం, ప్రగతిశీలం అను రెండు రూపాలు సామ్యవాదంతో విశ్లేషింపబడతాయి. కాని ఆ రెండింటిలో చిన్న భేదం ఉంది. మార్క్సిస్టు సిద్ధాంతానికి ప్రగతి వాదం పరిపూర్ణంగా కట్టుబడి ఉంటుంది. ప్రగతి-శీలం మాత్రం కొంత వరకు కట్టుబడి ఉన్నప్పటికీ కొంత మేరకు స్వాతంత్ర్యం కలిగి ఉంటుంది. అది సాహిత్యానికి అనుబంధం కావడమే దాని ప్రత్యేకత. అంతే మాత్రాన ప్రగతివాద సాహిత్యం కాకుండా పోదని ఆయన అభిప్రాయం.

---

(1) "प्रगतिवाद शब्द मार्क्सवाद की आर्थिक विचारधारा से सर्वथा संबद्ध है जबकि प्रगतिशील शब्द उन से सर्वथा स्वतंत्र है। किसी भी उपकरण से समाज को उन्नति की ओर अग्रसर करने वाला साहित्य प्रगतिशील कहला सकता है और ऐसा करना साहित्य का शाश्वत धर्म है। वाल्मीकि, कालिदास, तुलसी, सूर, प्रसाद और गुप्त जी का साहित्य इस दृष्टि से प्रगतिशील है। किन्तु उसे रूढ़ार्थ में प्रगतिवादी साहित्य नहीं कहा जा सकता।"

[डॉ. रा.स. स्वरूप : 1986 : 463]

'నేడు ప్రగతి వాదం హిందీ సాహిత్యంలో ఒక రూఢార్థంలో ప్రయోగింపబడుతుంది. కాని సామాన్య అర్థం మార్క్స్ వాద సాహిత్య స్వరూపం. మార్క్స్ వాద జీవన దర్శన సాహిత్య అభివ్యక్తే ప్రగతి వాదమని'① క్రిష్ణ వల్లభ జోషి అభిప్రాయ పడ్డారు. ప్రగతివాద సాహిత్యానికి ప్రత్యేక స్వరూపం ఉన్నప్పటికీ మార్క్సిస్టు సిద్ధాంత స్వభావం కలిగిన విలువలు ఉండటం విషయాన్ని విశ్లేషించాలి.

'ఏ సిద్ధాంతాన్నయితే రాజనీతి రంగంలో సామ్యవాదమని సామాజిక రంగంలో సమాజ వాదమని, తత్వ శాస్త్రంలో ద్వంద్వాత్మక భౌతిక వాదమని వ్యవహరింపబడుతుందో అదే సాహిత్య రంగంలో ప్రగతి వాదమని పిలువబడుతుంది. వేరొక శబ్దంలో మార్క్స్ వాద లేక సామ్య వాద దృక్పథాలను అనుసరించి నిర్మితమైన కావ్యధార ప్రగతి-వాదమని'② డా|| శివకుమార్ శర్మ స్పష్టం చేశారు. ఒక సిద్ధాంతాన్ని

---

① "आज प्रगतिवाद हिन्दी साहित्य में एक रूढ़ अर्थ में प्रयुक्त होता है जिसका सामान्य अर्थ मार्क्सवाद का साहित्यिक स्वरूप है। कहा जा सकता है कि प्रगतिवाद मार्क्सवादी जीवन दर्शन की ही साहित्यिक अभिव्यक्ति है।" [डॉ. रा.अ. सूरयकु: 1986: 234]

② "जो विचार धारा राजनीतिक क्षेत्र में साम्यवाद, सामाजिक क्षेत्र में समाजवाद और दर्शन में द्वन्द्वात्मक भौतिकवाद है, वही साहित्य के क्षेत्र में प्रगतिवाद के नाम से अभिहित की जाती है। दूसरे शब्दों में मार्क्सवादी या साम्यवादी दृष्टिकोण के अनुसार निर्मित काव्यधारा प्रगतिवाद है।" [डॉ. शिवकुमार शर्मा: 1974: 462-63]

నమ్ముకొని ఇతర రంగాలలో కృషి చేస్తున్నప్పుడు దానికి అనుబంధంగా మరొక పేరుతో నడుచుకోవచ్చు. మార్క్సిస్టు సిద్ధాంత వాదులు విభిన్న శాస్త్ర రంగాలలో అనేక రకాల పేర్లతో ముందుకు సాగుతున్నారు. సాహిత్య శాస్త్ర రంగంలో దాన్ని ప్రగతి వాదమని పేరు పెట్టుకోవడంలో తప్పు లేదని ఆయన విశ్లేషించారు.

5 **ప్రోగ్రెస్** (Progress): అభ్యుదయం అనే పదాన్ని ఇంగ్లీషులో 'ప్రోగ్రెస్' (Progress) అంటాం. 'ప్రోగ్రెస్సస్' (progressus) అనే లాటిన్ ధాతువు నుండి ప్రోగ్రెస్ అను శబ్దరూపం పుట్టింది. ప్రోగ్రెస్ అనే పదం విశేషణం అయితే 'ప్రోగ్రెసివ్' (Progressive) అన్నది విశేషణం అవుతుంది. ప్రోగ్రెసస్ అంటే 'ముందుకు పోవడం' అని అర్థం. 'ప్రోగ్రెస్ ఆఫ్ జర్నీ' (Progress of Journey) అంటుంటారు. దీనికి అర్థం 'ప్రయాణం ముందుకు సాగుతుంది'. ఇదే అర్థం స్ఫురించే లాగా శాస్త్ర, సాహిత్య జీవిత పరంగా, ఉపవాచకంగా 'అడ్వాన్స్' (Advance) అని కూడా వాడుతారు. వీటన్నింటికి మూలం పూర్వస్థితి నుండి ఉత్కృష్టస్థితికి చేరుకోవడమని అర్థం చేసుకోవచ్చు. 'అభ్యుదయమే జీవితానికి మూల సూత్రం'① అని సుప్రసిద్ధ కవి అయిన బ్రౌనింగ్ అన్నారు.

---

① 'Progress is the law of life' [సంపాదకుడు. వెలుకూరి ప్రసా 1988: 94]

'అభివృద్ధి అనేది ఆకస్మాత్తుగా వచ్చే మార్పు కాదు. సహజంగా వచ్చే, సహజమైన మార్పు. అది జీవితానికి ఎంతో అవసరమైందని ① హెర్బర్ట్ స్పెన్సర్ అన్నారు.

'మారడం అనేది ప్రకృతి లక్షణం. కాబట్టి మార్పు రాక తప్పదు. ప్రగతి-మిస్తున్న దేశంలో నిరంతరంగా మార్పులు వస్తూనే ఉంటాయని ② ఇస్రాలి అన్నారు.

ప్రోగ్రెస్ అనే పదంలో రెండు పదాలు అంతర్లీనమై ఉన్నాయి. ఒకటి మార్పు. రెండవ అభివృద్ధి. మార్పు అనేది తీవ్రమైతే అభివృద్ధి అయినట్లే. ఒక వ్యక్తికిగాని, ఒక సంఘానికి గాని, ఒక జాతికి గాని, ఒక సంస్థకు గాని కదలికలు కల్పించడమే మార్పు. అది అభివృద్ధి దిశగా పయనిస్తేనే ప్రోగ్రెస్ అవుతుంది. భౌతిక ప్రపంచంలో ప్రతి క్షణం మార్పు జరుగుతుంది. ప్రాణికోటిలో ప్రతి కదలిక మార్పే అవుతుంది. ఈ మార్పులన్నీ ప్రోగ్రెస్ కిందకు రావు.

కార్మిక లోకపు కళ్యాణానికి, శ్రామిక లోకపు సౌభాగ్యానికి దారితీసే మార్పు అభ్యుదయం. అభ్యుదయ సాహిత్య క్షేత్రంలో మార్పు, అభివృద్ధి అను రెండు లక్షణాలు ఉన్నాయి.

---

① 'progress is not an accident, but a necessity ....... it is part of nature' [సంపాదకులు. వెలుదండ నిత్యానంద ప్రసాద్ : 1988 : 94]

② 'It is naturals law to change change is inevitable. in a progressive country change is constant' [సంపాదకులు వెలుదండ నిత్యానంద ప్రసాద్ 1988 : 94, 95]

6 <u>అభ్యుదయ కవిత్వ లక్ష్యం</u> : అభ్యుదయ, ప్రగతివాద కవిత్వాలు శ్రామిక వర్గ వికాసాన్ని కాంక్షించేవిగా పుట్టాయి. ఈ కవిత్వాల లక్ష్యం ముఖ్యంగా శ్రామిక వర్గాన్ని, శ్రామిక పక్ష మేధావులను, మార్క్సిస్టులను ప్రభావితం చెయ్యడం. కొంత మంది భావవాద కవులు సహితం సమకాలీన భావాలకు లొంగి శ్రామిక వర్గ చైతన్యానికి దోహద పడాలన్నా. పెట్టుబడి దారి వర్గం, పాలక వర్గాల నుంచి శ్రామికులను కాపాడాలని వాటి లక్ష్యం. ఈ లక్ష్యానికి మూలం మార్క్సిజం. మార్క్సిజానికి మూల పురుషుడు కారల్ మార్క్స్. లెనిన్ లాంటి విప్లవకారులు మానవ పరిణామ క్రమాన్ని విశ్లేషించిన సందర్భంగా ఈ పద్ధతి దానికి ఆధారం. "ఈ గ్రంథం ఒక నూతన ప్రపంచ దృక్పథాన్ని, సామాజిక దృక్పథాన్ని సహితం పరిపుష్టించి సుసంగతమైన భౌతిక వాదాన్ని, అభివృద్ధిని గురించిన అత్యంత సమగ్రమైన, ప్రగాఢమైన సిద్ధాంతం అయిన గతి తర్కాన్ని, వర్గ పోరాటపు, నూతన, కమ్యూనిస్టు సమాజ నిర్మాత అయిన శ్రామిక వర్గపు ప్రపంచ చారిత్రక విప్లవకర పాత్ర మొదలగు - సిద్ధాంతాన్ని స్పష్టంగా, ప్రతిభావంతంగా వివరిస్తుంది" [నిడమర్తి ఉమా రాజేశ్వర రావు : 1987 : 32-33] 'కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక' లో 'మార్క్సిస్టు - లెనినిస్టు సిద్ధాంత' గ్రంథాన్ని విశ్లేషిస్తూ లెనిన్ అన్నారు.

" మానవ జాతికి, అందులోనూ ముఖ్యంగా కార్మిక

వర్గానికి శక్తిమంతమైన జ్ఞాన సాధనాలను సమకూర్చిన పరిపూర్ణమైన చారిత్రక భౌతిక వాదమే మార్క్స్ ప్రతిపాదించిన తత్త్వశాస్త్రం" [నిడమర్తి ఉమా-రాజేశ్వర రావు: 1987: 50] అని లెనిన్ అభిప్రాయ పడ్డారు.

" సామ్యవాదం అనేది ఒక తత్త్వం, ఒక దర్శనం. ఒక జీవిత విధానం. నా కవిత్వాన్ని పూర్తిగా దానికి అంకితం చేశాను. సామాజిక ప్రయోజనాన్ని సాధించలేని కవిత్వానికి నేను విలువనియ్యను" [డా॥ యం రఘునాథరెడ్డి: 1984-88: 116] అని శ్రీశ్రీ అన్నారు.

శత్రు వర్గ సమాజంలో ఎక్కువగా శ్రామిక వర్గం దర్శనమిస్తుంది. ఈ వర్గం శ్రమ దోపిడికి గురి అవుతుంది. ఉన్నత సామాజిక, ఆర్థిక అసమానతలు ఏర్పడి ఉన్నాయి. కుల, మత భేదాలను నిర్మూలించనప్పుడే సాంఘిక అసమానతలు తొలగింపబడతాయి. కాబట్టి శ్రామికులను చైతన్యవంతం చేయాలని, న్యాయం కోసం పోరాడాలని, శ్రమకు తగ్గ ఫలితం కలగాలని మార్క్స్ తత్త్వం తెలుపుతుంది. పెట్టుబడి దారి వ్యవస్థలో ప్రపంచ కార్మికుల సమస్యలన్నీ ఒకటే. ఏ దేశంలోనైనా శ్రామిక వర్గ శత్రువు ప్రపంచ శ్రామికులందరికీ శత్రువే. అందువల్ల అభ్యుదయ, ప్రగతివాద కవిత్వాలలో అంతర్జాతీయత చోటు చేసుకోవడం స్వాభావికం.

" అభ్యుదయ కవితా యుగపు ప్రధాన లక్షణమైన అంతర్జాతీయ భావనా, సంకుచితమైన జాతి మతాల సరిహద్దులన్నీ

చాటిచెప్పే అకుంఠిత మానవీయ సత్యాన్ని ఎలుగెత్తే తత్త్వమూ గల అభ్యుదయ కవి కంఠం" [దేవరకొండ బాల గంగాధర తిలక్: 1987: ix] శ్రామికుల శ్రేయస్సు కోసమే జీవితాన్ని అర్పించిన త్యాగధనులను కీర్తించడమే కాక తమ వారిలో చైతన్యాన్ని కల్పించడం కోసం విప్లవ వీరగాథలను స్మరించుకోవడమే. కాలానుగుణంగా మారుతున్న సమాజంలోని మంచి చెడులను మానవతా దృక్పథంతో బట్టబయలు చేస్తుందని కుందుర్తి భావన.

'మత మౌఢ్యాన్ని వేదాంత సంబంధమైన అమూర్తమైన ఆలోచనలను తృణీకరించి మానవత్వపు విలువలకు ప్రాధాన్యత నిచ్చి సత్య సాధన కోసం జరిపే వ్యక్తిగతాన్వేషణగా చెప్పే ఈ మానవతావాదం ఉత్తేజితమైంది'(1) కవిత్వ తత్త్వం మానవత్వపు విలువలను ప్రబోధిస్తుంది. కులం, మతం, వర్గం మూఢ విశ్వాసాల ద్వారా సమాజంలో మానవత్వం నశించి పోతుంది. కాబట్టి మానవతా వాదం సాహిత్యంలో పెద్ద పీఠం కావాలని అభ్యుదయ కవిత్వ తత్త్వం తెలుపుతుంది.

---

(1) "Humanism found insipiration in man's personal quest for truth and goodness confinens systems of phylosophy, religion dogmas and abstract reasoning were shunned in favour of human values" [Encyclopeadia Britanica-V: 199]

"పాశ్చాత్య లోకమున రాజకీయము, సాంఘికము సంభవించి పోయిన పిమ్మట విజృంభించిన ఉద్యమము మానవతావాదము. ఈ ఉద్యమము సామాన్యునికి సార్వభౌమత్వము ప్రసాదించినది. కులమత భేదములను కూకటి వేళ్ళతో పెల్లగించుటకు ప్రయత్నించినది. మానవులందరికి స్వాతంత్ర్యము, సామ్యము ఉండవలెనని ఎలుగెత్తి చాటినది. వ్యక్తి స్వేచ్ఛను బలపరిచినది. అంధవిశ్వాసములకు స్వస్తి చెప్పి విజ్ఞాన భిక్షనందించినది. శాస్త్రీయ దృక్పథమును పెంపొందించినది. నాస్తికతకు నీరాజనము పట్టినది. దీని ప్రాబల్యముతో మానవుల మధ్యనున్న కృత్రిమమైన కుడ్యములు, ఎల్లలు తొలగిపోయినవి" [డా|| సి. నారాయణరెడ్డి : 1977 : 228] ఆధునికంగా పాశ్చాత్య సాహిత్యంలో వచ్చిన మార్పుల ప్రభావంతో భారతీయ భాషా సాహిత్యాలలోనూ మార్పులు అనివార్యం అయ్యాయి. సామాజిక పరమయినవిగా, శాస్త్రీయమయినవిగా విస్తృతమైనవి. అభ్యుదయ కవిత్వంలోనే అంకురించాయని ఆయన అన్నారు.

"సమాజం వ్యవస్థ పట్ల జాగృతి కలిగించి అందులో భాగస్వామిగా వ్యక్తిని చైతన్య వంతుణ్ణి చేస్తుంది. చైతన్య కవిత" [వెల్చేరు నారాయణరావు: 1987: 134] భారతీయ సాహిత్యంలో సామాజిక స్ఫూర్తిని, చైతన్యాన్ని మొదట కల్పించినది అభ్యుదయ కవిత్వమే నని

ఆయన అన్నారు. రాబోవు కాలంలో ఎదురయ్యే సామాజిక సమస్యలను వర్తమాన దశ దిశలను అభ్యుదయ కవిత్వం వ్యక్తపరుస్తుంది. ప్రజా శక్తులు కష్టించి ఫలితాలను సమంగా అనుభవించాలని, సమసమాజ స్థాపన జరగాలని మూల తత్త్వం తెలుపుతుంది. అభ్యుదయ కవిత్వానికి మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంత మూల సూత్రాలు ఆధారమైనాయి.

సామాజిక వ్యవస్థలో వర్గ వైషమ్యాలు విపరీతంగా పెరిగి పోతున్నాయి. జనిక ఉద్యమకర్తలు తెలపాలని సామాజిక గత చరిత్రను అధ్యయనం చేసి డార్విన్ పరిణామ సిద్ధాంతం, హెగెల్ భావవాదాల ఆధారంగా 'గతితార్కిక చారిత్రక భౌతిక వాదాన్ని' మార్క్స్, ఏంగెల్స్ ప్రతిపాదించారు. మార్క్స్ వాదానికి మూడు మూల సూత్రాలు ఉన్నాయి. 1. పరస్పర విరుద్ధ శక్తుల మధ్య సంఘర్షణ 2. విరోధ వైరుధ్య సూత్రం 3. పరిమాణ గుణ మార్పు.

ప్రతి వస్తువులో రెండు విరుద్ధ శక్తులు ఉంటాయి. ఆ శక్తుల మధ్య సంఘర్షణలోనే చలనం పుడుతుంది. విద్యుచ్ఛక్తి ఉత్పాదనలో. మెయిన్, ఎర్త్ పరస్పర విరుద్ధ శక్తుల సమన్వయ సంఘర్షణలో వెలుతురు పుడుతుంది. ప్రోటాన్ ఎలక్ట్రానుల ఘర్షణ. సమాజమైనది. ఈ సూత్రం ఆధారంగానే పెట్టుబడి దారీ వ్యవస్థలో

పెట్టుబడి దారులకు, కార్మికులకు మధ్య ఉద్భవించే సంఘర్షణను మార్క్స్, ఎంగెల్స్‌లు చిత్రించారు. వారు కార్మికుల విజయాన్ని కోరారు. పెట్టుబడి దారీ వ్యవస్థలో ఉత్పత్తి శక్తులు (శ్రామికులు) ఉత్పత్తి సంబంధాల (పెట్టుబడిదారులు) మధ్య వర్గ పోరాటం అనివార్యమయింది. ఈ వర్గ పోరాటం సాగుతున్న వ్యవస్థలో మాత్రమే నిర్మూలించటం సాధ్యమవుతుంది. వస్తువు గాని, వ్యవస్థ గాని, వ్యక్తి గాని పుట్టి అభివృద్ధి చెందుతాయి. తర్వాత దశలో క్షీణిస్తాయి. పుట్టుక, పరిణామాల పరంపరలో కొత్తదనం ఆవిష్కరింపబడుతుంది.

1.7 **అభ్యుదయ కవిత్వ నిర్వచనాలు:** ఆది కాలం మొదలుకొని ఆధునిక కాలం వరకు పరిణామక్రమ వ్యవస్థను అధిగమిస్తూ సామాజిక వ్యవస్థ ప్రగతి పథంలో నడుస్తుంది. భౌగోళిక పరిస్థితులకు అనుకూలంగా మార్పులను సాధిస్తూ శాస్త్రీయ దృక్పథంలో సామాజిక రంగాలను సమన్వితంగా మలుచుకుంటూ, సాంకేతిక ప్రయోగాన్ని, సామాజిక వికాసాన్ని నిర్దేశించడమే అభ్యుదయం. ఈ స్ఫూర్తితో వెలువడేది అభ్యుదయ కవిత్వం.

"అభ్యుదయ రచన సమకాలికమైన జాతీయ పరిస్థితులకు, రాజకీయ వాతావరణానికి, ఆర్థిక సమస్యలకు, సమాజ సంఘర్షణలకు, నైతిక సందర్భాలకు, ఐహికాముష్మిక సిద్ధాంతాలకు, వైజ్ఞానిక విశేషాలకు అనుగుణంగా, అనుకూలంగా, తగినట్టి, అవసరమైనట్టి మార్పులతో విలసిల్లవలెను" [డా॥ సి. నారాయణరెడ్డి: 1977:587] అని పి.వి రాజమన్నారు చెప్పారు. ఈ నిర్వచనంలో అభ్యుదయ కవిత్వం ఎలా ఉండాలో సూచించారు. దానిలో వారి విశాలమైన దృష్టి కనబడుతుంది. ఆముష్మిక దృక్పథాన్ని ఇందులో చెప్పడం ఒక విలక్షణత. సామాజిక వాస్తవికత, హేతువాదం, మానవతావాదం అభ్యుదయ కవిత్వానికి ఆలంబనాలు. ఈ మార్గంలో పైన చెప్పిన నిర్వచనంలో ఆముష్మిక లక్ష్యానికి సమన్వయం కుదరదు.

“పీడింపబడే వాళ్ళూ, పీడించే వాళ్ళూ ఉన్న ఈ వర్గ సమాజం ఉండాలని ఎవరూ కోరుకోరు. రానున్న విధానంలో సాధారణ మానవుడే మకుటం దాని. పురోగమిస్తున్న లోకాన్ని ప్రత్యక్షంగా చూసేవారు ఎప్పుడూ అభ్యుదయ వాదులు కావాలి. ఈ ధనిక సమాజం విలువలను కోల్పోవడమే అభ్యుదయం. ఇది మనస్సులో పెట్టుకొని వ్రాసేది అభ్యుదయ రచన” [డా॥ సి. నారాయణరెడ్డి: 1977: 587] అని దేవులపల్లి కృష్ణశాస్త్రి నిర్వచించారు. వారి అభిప్రాయంలో సామ్యవాద దృక్పథం, మానవతావాదం, అభ్యుదయ కవిత్వ లక్షణాలుగా కనిపిస్తున్నాయి.

“వారు తెచ్చిన విప్లవం రసావిష్కరణకు, రసాస్వాదానికి సంబంధించింది. సాహిత్యం ఒక భోగ వస్తువుగా పరిగణించే దృక్పథం మీద వారు తిరగబడి ఉన్నారు. నేటి రచయితలకు ప్రజలే ప్రమాణం. కొన్ని కారణాల వల్ల సాహిత్యానికి దూరమై పోయిన ప్రజల జీవితాలను మళ్ళీ సారస్వతానికి సన్నిహితంగా తెప్పటానికి నేటి రచయితలు పాటు పడుతున్నారు. [డా॥ సి. నారాయణరెడ్డి: 1977: 558] శ్రీశ్రీ ప్రకటించిన అభిప్రాయంలో శాస్త్రీయ దృష్టి, మానవతావాదం, సామ్యవాదం అభ్యుదయ కవిత్వానికి ప్రధానమైనవిగా కనిపిస్తున్నాయి.

“మానవులలోనే అధికార తృష్ణ, అర్థపిపాస, సమర కాంక్ష గల వర్గమొకటి యున్నది. ఈ వర్గము పెట్టుబడిదారులలో,

సామ్రాజ్య వాదాలలో కూరుకొని యున్నది. ఇది సామాన్యులను తన గుప్పిట పెట్టుకొన్నది. సామాన్యులలో కార్మిక కర్షకాది పీడిత జనులున్నారు. ఇది శ్రామిక వర్గము. ఈ శ్రామిక వర్గము యొక్క భౌతిక శ్రేయస్సును గానునది అభ్యుదయ కవిత్వము" [డా॥ సి. నారాయణరెడ్డి: 1977: 559] డా॥ సి. నా.రె అభిప్రాయం ప్రకారం శ్రామిక వర్గ భౌతిక శ్రేయస్సు అభ్యుదయ కవిత్వ లక్ష్యమని భావించవచ్చు.

" సామ్యవాదం వేదంగా, సామాన్యుడే దైవంగా, సమరం ఊపిరిగా ప్రగతి లక్ష్యంగా సాగేదే అభ్యుదయ కవిత్వం" [ఆరుద్ర: 1967: ] అభ్యుదయ కవిత్వంలో సామాన్యుడు, సమరం, ప్రగతి, సామ్యవాదం అన్నవి ప్రధానంగా ప్రకటితమవుతాయని దృక్పథాన్ని ఆరుద్ర వెల్లడించారు.

" గతిశీలమై నిరంతర ప్రగతిశీలమైన సాహిత్యం అభ్యుదయ సాహిత్యం" [సంపాదకుడు ఏటుకూరి ప్రసాద్: 1985: 67] మారుతున్న సమాజాన్ని బట్టి మార్పులను కోరేదే అభ్యుదయ సాహిత్యం అని బూదరాజు రాధాకృష్ణ అన్నారు.

" ఏది సర్వ మానవ కోటికి శ్రేయస్సు, కళ్యాణము, సౌభ్రాతృత్వము, సహృదయత్వము, దేశకాల బాధితమై భాసించునో అదియే అభ్యుదయము, అదియే సర్వతోముఖమైనది. నిత్య నూతన

...మైనది" [వేటుకూరి ప్రసాద్: 1988:69] నిడదవోలు వెంకటరావు అభిప్రాయం ప్రకారం అభ్యుదయ కవిత్వానికి ప్రత్యేక సిద్ధాంత భూమికతో సంబంధాన్ని చూపవలసిన అవసరం కనిపిస్తుంది.

మానవతావాదం, హేతువాదం, సామ్యవాదం అనే మూడింటి సమన్వయంతో కూడిన దృక్పథంతో వెలువడిన కవిత్వాన్ని అభ్యుదయ కవిత్వంగా పేర్కొనవచ్చు. ఈ దృక్పథంతో వచ్చిన కవిత్వం వస్తు పరంగానూ, రూప పరంగానూ అంతకు ముందున్న కవిత్వం కంటే పూర్తిగా భిన్నత్వాన్ని సంతరించుకొంది. దీనినే వివరించి చెప్పవలసి వస్తే వర్గ సంఘర్షణా చైతన్యంగా, ఉత్పత్తిపై మానవులందరికీ సమానమైన హక్కు ఉండాలనే సందేశాన్ని అందించేది అభ్యుదయ కవిత్వంగా చెప్పుకోవచ్చు.

**ప్రగతి వాద కవిత్వ నిర్వచనాలు:** తెలుగులో అభ్యుదయ కవిత్వ నిర్వచనాలు లేనట్లే, హిందీలో ప్రగతి వాద కవిత్వానికి కొన్ని నిర్వచనాలు కన్పిస్తున్నాయి. "సాహిత్యానికి సమాజానికి గల రకరకాల సంబంధం ఏర్పడటం [illegible] పతనమవటం జరుగుతుంది. ఆ సమయంలో యూరప్ దేశంలో ప్రగతిశీల సాహిత్యమని ప్రచారం జరిగింది. దాని ఉదాహరణను అప్పటికొట్టి సాధ్యమైనదిగా ఉద్భవించాలని భారత రచయితలు ప్రగతి వాద నినాదం చేశారని"[1] నామవర్ సింహ్ అన్నారు. ప్రగతి వాద సాహిత్య ఆవిర్భావ కాల దశలోనే ఆ ఇబ్బంది [illegible] సరిపోయింది. ఆ సంఘటన యే కారణంగా బలమైనదిగా ఏర్పడిందని రచయితలు అంటున్నారు.

"రాజకీయ సాంఘిక క్షేత్రాల్లో సామ్యవాదం, సామాజిక వాదం, ద్వంద్వాత్మక భౌతిక వాదం దర్శనమిస్తాయి. సాహిత్యక్షేత్రంలో ప్రగతి వాదమని అభివ్యక్తమవుతుంది. మరో అర్థంలో మార్క్స్ వాద,

---

1. "प्रगतिशील साहित्य संघ का प्रचार यूरोप में उस समय हुआ जब समाज और साहित्य की गति में एक प्रकार की स्थिरता अथवा ह्रास-ह्रास काल का अनुभव किया जा रहा था। इस दमघोंट स्थिरता ... से उबरने के लिए वहाँ के लेखकों ने प्रगतिवाद का नारा दिया"। [नामवर सिंह : 1985 : 78]

సామ్యవాద దృక్పథాన్ని అనుసరించి ప్రగతివాద కవిత్వం ఉద్భవించిందని(1) డా|| శివకుమార్ శర్మ అన్నారు. ఉత్పత్తి శక్తులకు అండగా నిలిచిన సామ్య-వాద దృక్పథం దృక్కోణంలో నుంచి సృజింపబడేదే ప్రగతివాద కవిత్వం అని నిర్వచించారు.

"శ్రామిక వర్గ భూమిక మార్క్సువాద సిద్ధాంత నేపథ్య భూమికగా ప్రగతిశీల లేదా ప్రగతివాద సాహిత్యం"(2) అని డా|| రాంవిలాస్ శర్మ అన్నారు. మార్క్సువాదం చెప్పే వర్గ సమాజంలో శ్రామిక వర్గ పక్షపాతంలో వెలువడేది ప్రగతివాద కవిత్వం.

---

(1) "जो विचारधारा राजनीतिक क्षेत्र में साम्यवाद, सामाजिक क्षेत्र में समाजवाद और दर्शन में द्वन्द्वात्मक भौतिकवाद है, वही साहित्य के क्षेत्र में प्रगतिवाद के नाम से अभिहित की जाती है। दूसरे शब्दों में मार्क्सवादी या साम्यवादी दृष्टिकोण के अनुसार निर्मित काव्यधारा प्रगतिवाद है"। [डॉ. शिवकुमार शर्मा : 1974: 492-93]

(2) "प्रगतिशील अथवा प्रगतिवादी साहित्य में मजदूर वर्ग की भूमिका, सजग मार्क्सवादी विचारधारा के नेतृत्व की भूमिका" [डॉ. रामविलास शर्मा : 1957: 138]

'పాఠకులకు స్పష్టమైన ప్రేరణ నిచ్చేదే ప్రగతిశీల సాహిత్యం. ఇది వ్యక్తిని మానసిక వికృతులగా, సంఘ వ్యతిరేకిగా, మానవ ద్రోహిగా చేయదు. ఇంకా ఇది జీవన పోరాటంలో ముందుకు పోయే శక్తి సామర్థ్యాలను ఇస్తుంది. మానవ చైతన్యాన్ని లోతుగాను, విస్తృతంగాను వ్యాప్తి చేసి దాన్ని మానవత్వాన్ని పెంపొందిస్తుంది. హింస, ద్వేషాన్ని పెరగనివ్వదు. నిజానికి జీవనం యొక్క మార్మిక భావగర్భిత స్థితులను చిత్రిస్తుంది. అనగా ప్రగతివాద సాహిత్యంలో కళా సౌష్టవం ఉంటుంది.[1] అని శివదాన్ సింగ్ చౌహాన్ అన్నారు. ప్రగతివాద కవిత్వం జన జీవన వాస్తవాన్ని, మానవత్వాన్ని, చైతన్యాన్ని, ప్రాముఖ్యాన్ని ప్రసాదిస్తుంది. శ్రామికులకు చేయూత నిస్తుందని అన్నారు.

---

(1) "प्रगतिशील साहित्य वह है जो पाठक को स्वस्थ प्रेरणा देता है, मनोविकृतियों को और उभार कर व्यक्ति को असामाजिक और मानवद्रोही नहीं बनाता, जीवन संग्राम में आगे बढ़ने का बल और साहस देता है और मनुष्य की चेतना को गहरा, व्यापक और मानवीय बनाता है, हिंसा और द्वेष को नहीं बढ़ाता और जो वास्तव में जीवन की मार्मिक और सारगर्भित स्थितियों का चित्रण करता है जिसमें कला सौष्ठव और गहराई है"

[शिवदान सिंह चौहान : : 62]

'ప్రగతిశీల కవిత్వంలో సామాజిక వాస్తవికతను, విశిష్టతను సామ్యవాద దృష్టితో గ్రహించి శాస్త్రీయతను, విప్లవాత్మకతను ప్రబోధిస్తుంది. అందుకని ప్రగతిశీల కవి సమస్యల మూలాల్లోకి ప్రవేశించి వర్గరహిత సామాజిక వ్యవస్థను స్థాపించటమే దానికి పరిష్కార మార్గం'[1] అని డా॥ దుర్గాప్రసాద్ జాలా అన్నారు. ప్రపంచంలో ఆర్థిక అసమానతలు ఏర్పడి ధనిక వర్గం, బలహీన వర్గాలుగా విడిపోయారు. అప్పటి నుండే రెండు వర్గాల మధ్య సంఘర్షణ మొదలైంది. వర్గ సంఘర్షణ; నిర్మూలించాలంటే సమసమాజ స్థాపనయే మార్గమని అన్నారు.

---

[1] "प्रगतिशील कविता में सामाजिक यथार्थ को एक विशिष्ट वैज्ञानिक और क्रांतिकारी समाजवादी दृष्टि से ग्रहण किया गया और इसलिए प्रगतिशील कवि ने समस्या के अंतर्मन तक प्रवेश किया और वर्गविहीन समाज व्यवस्था की स्थापना के रूप में उसका समाधान भी खोजा।" "[डॉ. दुर्गाप्रसाद झाला: 1967]

# మూడవ అధ్యాయం

## • అభ్యుదయ భావ నేపథ్యం

- అభ్యుదయ కవిత్వ నేపథ్యం
- ప్రగతి వాద కవిత్వ నేపథ్యం
- చారిత్రక నేపథ్యం
- తెలంగాణా సాయుధ పోరాటం
- అభ్యుదయ కవిత్వంపై ప్రముఖుల అభిప్రాయాలు
- ప్రగతి వాద కవిత్వం పై ప్రముఖుల అభిప్రాయాలు

# 3. అభ్యుదయ భావ నేపథ్యం

ప్రపంచ వ్యాప్తంగా జమిందారీ, భూస్వామ్య, పెట్టుబడి దారీ విధానానికీ, సామ్రాజ్య వాదానికీ, ఫాసిజానికీ, నాజిజానికీ వ్యతిరేకంగా శ్రామిక ప్రజలలో సంఘటిత పోరాటాలు ఎప్పుడైతే బలోపేతం అయ్యాయో అప్పటి నుండి 'అభ్యుదయ భావం' సమాజంలో ఆవిర్భవించినట్లు భావించవచ్చు. ఈ నేపథ్యంలో తెలుగులో వచ్చిన సాహిత్యాన్ని అభ్యుదయ సాహిత్యమనీ, హిందీలో ప్రగతివాద సాహిత్యమనీ అంటున్నాం. తెలుగులోనూ, హిందీలోనూ అభ్యుదయ/ప్రగతి-వాదాల పదప్రయోగంలో భేదం ఉన్నా భావ సారూప్యం కలిగి-నదేనని చెప్పవచ్చు.

తెలుగు, హిందీ సాహిత్యాలలో క్రమంగా కందుకూరి వీరేశలింగం పంతులు, భారతేందు హరిశ్చంద్రల పూర్వ కాలమంతా ప్రాచీన యుగమనీ, వారితో ఆరంభమైన కాలాన్ని ఆధునిక యుగమనీ విభజన వాడుకలో ఉంది. మానవ జాతి జీవన స్థితిగతులతో ముడిపడిన భౌతిక అన్వయంగా ప్రాచీన సాహిత్యంలో కొంచెమైన దర్శనమివ్వదు. ఆధునిక సాహిత్యంలో మానవతా విలువలను నూతన కోణాలలో సమగ్రంగా ఆవిష్కరించే ప్రయత్నం కనబడుతుంది. సంఘ సంస్కర్తయైన కందుకూరి,

భారతేందు హరిశ్చంద్ లు సాహిత్యంలోనూ, సంఘంలోనూ నిర్వ-
హించిన పాత్రలు చిరస్మరణీయం. 'దేశమంటే మట్టి కాదోయ్,
దేశమంటే మనుషులోయ్' అన్న గురజాడ అప్పారావు దృక్పథం
తెలుగులో మానవతా వాదానికి అంకురార్పణ చేసింది. రచనలు
వ్యావహారిక భాషలో ఉండాలన్న తెలుగులో గిడుగు రామమూర్తి
ప్రజాస్వామిక దృక్పథాన్ని ప్రచారం చేశారు. హిందీలో ఆచార్య
మహావీర్ ప్రసాద్ ద్వివేది ఈ మార్గానికి చెందినవారు. ఈ మూడు
రకాల మార్గాలు కలిసి ఆధునిక కవిత్వం పుట్టడానికి పునాది
వేశాయి. ఇరవయ్యో శతాబ్ది తెలుగు సాహిత్యానికి మూల-
కందమైన ఆధునిక సాహిత్య సిద్ధాంత ధోరణులే ఈ
అభ్యుదయ సాహిత్య ఆవిర్భావానికి కారణాలు. ఆధునిక సాహిత్యం-
లో ప్రత్యామ్నాయ వ్యవస్థ అన్వేషణలో భాగంగా అభ్యుదయ,
ప్రగతి వాద కవిత్వాలు పుట్టాయి. తెలుగు సాహిత్యంలో అభ్యు-
దయ కవిత్వం, అభ్యుదయ వాదమని, హిందీ సాహిత్యంలో ప్రగతి-
వాదం, ప్రగతిశీలమనీ వేర్వేరు పేర్లు కనిపిస్తున్నాయి.
తెలుగులో వాదం, కవిత్వం అన్న స్వరూపాలు. వాదం వెనుక
ఒక సిద్ధాంతం ఉంటుంది. దాన్ని అతిక్రమించరాదు. కవిత్వ సృజ-
నా కారులకు అటువంటి నియమం ఉండకూడదు. పైగా కవికి

స్వతంత్రత ఉంటుంది. హిందీలో ప్రగతివాదం, ప్రగతిశీలంలాను శబ్దం ఉంది. వాదం కవిత్వ రూపంలో శీలం సిద్ధాంత రూపంలో కన్పి-స్తున్నాయి. వాదం, శీలం పదాల మధ్య సూక్ష్మమైన చర్చ కూడ జరిగింది. తెలుగులోనూ, హిందీలోనూ పద సాదృశ్యంలో సార్థక శబ్దం కన్పిస్తుంది.

ఆధునికంగా ప్రపంచిక దృక్పథంలో అనేక వాదాలు పుట్టాయి. వాటిలో కాల్పనిక వాదం, సంప్రదాయ వాదం, సామ్రాజ్య వాదం, వాస్తవిక వాదం, విప్లవ వాదం, నాస్తిక వాదం, మతవాదం, మత సంస్కరణ వాదం, హేతువాదం మొదలైనవి. ఆధునిక సాహిత్యం-లో ఇటువంటి వాదాల ప్రాతిపదికన మానవ జీవన ప్రవంతిలో వివిధ తాత్విక సిద్ధాంతాల నేపథ్యంలో 'అభ్యుదయ వాదం' ఆవిర్భ-వించింది.

**3.1 అభ్యుదయ కవిత్వ నేపథ్యం:** ఎక్కువ మంది శ్రమ జీవులు గల ఈ ప్రపంచానికి శ్రామిక జీవన సౌందర్యాన్ని వర్ణించే కవిత్వమే కావాలని అభ్యుదయ స్పృహ గలవారు ప్రయత్నించారు. కవిత్వం అందంగా ఉండాలనీ, సుకుమారమైన మాటలు ఉండాలనీ భావ, ఛాయావాద కవిత్వాల నియమంగా చెబుతాయి. అటువంటి కవిత్వాలపై తిరుగుబాటు చేస్తూ, అభ్యుదయ కవిత్వోద్యమం ప్రారంభమైంది. తెలుగులో 1933 నుండి అభ్యుదయ కవిత్వ రచనలు వెలువడ్డాయని చెప్పవచ్చు. శ్రీశ్రీ 'జయభేరి' కవితా ఖండికను 1933 లోనే రాశారు. మార్క్సిస్టు భావాలతో ఉన్నవ లక్ష్మీనారాయణ 1919-20 లో 'మాలపల్లి' నవలను రాశారు. జాతీయ భావాలు కల్గిన చిలకమర్తి లక్ష్మీ నరసింహం మొదటిసారి కార్మిక, కర్షక, శ్రమ జీవులకు సాహిత్యంలో స్థానం కల్పించారు. వారి జీవన ప్రపంచాన్ని కవితా వస్తువుగా ఎంచుకొని వారి కష్ట-సుఖాలను కలబోసి 1895 లోనే 'అధికార భూతంబులడుగు లంచముల లిచ్చి, పరిపరి విధముల పన్నులిచ్చి' అనే కవితా ఖండికను వ్రాశారు. గ్రామీణ జన పక్షపాతంతో దేశ పరిస్థితులను కవిత్వం లో అద్భుతంగా చిత్రించారు. భావ కవితా శాఖకు చెందిన కవి కొండల వెంకట రావు కలం నుంచి పేద కథలు, కోలా-

కూలీలు, రాళ్ళు నరికేవారి గురించి ఎన్నో గేయాలు వ్రాసా-
రాయి. ఈయన కూలీలను తొలి సారిగా 'కూలీ అన్నలు' అని సంబోధించి
శ్రమ జీవులతో బాంధవ్యాన్ని పెంచుకున్నారు. 'కూలీయన్నల కులుక-
మదియేమో - ఏమో' అని కూడు, గూడు, గుడ్డ లేని సామాన్య
ప్రజా జీవితంలోని ఒడుదుడుకులను చాలా స్పష్టంగా వ్యక్తం చేశారు.
అభ్యుదయ వాదం విజృంభించడానికి ఆర్థిక, సాంఘిక, రాజకీయ
అసమానతలు కారణం. సామ్రాజ్య వాద పైశాచిక స్వరూపోత్పన్న
ఫాసిజానికి, నాజీజానికి వ్యతిరేకంగా అభ్యుదయ వాదం బలపడింది.
ఇది మార్క్సిస్టు సిద్ధాంత నేపథ్యంలో ముందుకు సాగుతుంది. తెలుగు
లో అభ్యుదయ వాదం పుట్టుక గురించి పరిశీలిస్తే సాహిత్య పరిణామ
క్రమంలో "కాల్పనిక కవితలో దేశభక్తి విభాగం, మానవతా వాదం
వికాసాత్మక పరిణామమే అభ్యుదయ వాదం" [కె.కె. రంగనాథాచార్యులు:
1982: 75] అని కంబెనపల్లి బిన వెంకట రామారావు అన్నారు.
హిందీలో కూడ ఛాయావాద కవితలో దేశభక్తి, మానవతా-
వాదాలు ప్రగతి వాదంగా పరిణమించాయి. ఈ విధంగా సామాజిక
ఉద్యమానికి కవిత్వం, వాదం అస్త్ర- శస్త్రాల వంటివి. అస్త్రం- శస్త్రం
జమిలి బాణము లాగా ఒకటై కవితోద్యమాలను, సామాజిక ఉద్య-
మాలను ఎంతో ప్రభావితం చేశాయి.

తెలుగు కవిత్వంలో త్రిపురనేని రామస్వామి చౌదరి హేతు వాద ధోరణులను ప్రారంభించి మూఢ విశ్వాసాలను ప్రశ్నించారు. ఆ తర్వాత భౌతిక వాద దృక్పథాన్ని, నాస్తిక భావ వ్యాప్తిని ప్రచారంలోకి తెచ్చారు. 'మల మల మాడు పొట్ట చెడ మాసిన బట్ట కలత బెట్టగా' అని కష్టజీవుల కలతలను యదార్థంగా చిత్రించారు. త్రిపురనేని కవిత్వం అభ్యుదయ కవిత్వావిర్భావానికి పూర్వరంగ ప్రస్తావనగా ఉపయోగ-పడింది. 'ఆకలి మంటలు మా మల మల మాడె, అనాథలందరు ఏకం కండోయ్' అని బాలాంత్రపు నళినీకాంతరావు 1935 లో అనువదించారు. దీనికి మూలం పారిస్ విప్లవ కాలంలో యూజిన్ పొట్టియర్ 1871 లో రాసిన అంతర్జాతీయ గీతం. ఈ గీతం తెలుగులో వర్గ భావాన్ని ఆలపించి కార్మిక సంఘటిత శక్తిని ప్రబోధించిన తొలి రచన. 'కూలీలందరు ఏకమైతే కూలికి కరువేమిరా' అని పెండ్యాల-లోకనాథం 1936-37 లో రాసిన 'కూలిపాట' శ్రామిక వర్గానికి చైతన్య సందేశాన్ని ఇచ్చింది. పై గీతం అనువాద రచన అయితే ఇది స్వతంత్ర రచన. 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి' అని కారల్ మార్క్స్ పిలుపును 'పనివాండ్లందరు ఏకమైతే ప్రపంచమంతా మనదేనని' ఉన్నవ లక్ష్మీనారాయణ గంభీరంగా చెప్పారు. కొందరు శ్రామిక గీతాలు 'రైతుభజనావళి' పేరుతో 1934 లో సంకలనంగా

ప్రకటించారు. ఈ సంకలనంలో జమీందారీ ప్రాంతాలలోని రైతు కూలీల కష్టాలు, హేతువాద ఉద్యమం, బాలికోద్యమం, గాంధీ కీర్తన మొదలైనవి ప్రధాన వస్తువులుగా చెప్పవచ్చు.

**ప్రగతివాద కవిత్వ నేపథ్యం:** హిందీలో ప్రగతివాద కవిత్వ ఆవిర్భావానికి ముందు ఛాయావాద కవిత్వం (భావకవిత్వం) వెలువడింది. తర్వాత సాహిత్య పరిణామ క్రమంలో భాగంగా ప్రగతివాద కవిత్వం ఆవిర్భవించింది. 1936 లో లక్నోలో 'అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం' ఏర్పడి మొదటి సమా-వేశం జరుపుకుంది. అప్పటి నుంచి హిందీలో 'ప్రగతివాదకవిత్వం' వెలువడిందని చెప్పవచ్చు. 1928-29 సంవత్సరాలలో గుణాత్మక-మైన మార్పులు సంభవించాయి. అప్పటి వరకు రాజ్యమేలిన ఆదర్శవాదం' 1930 తర్వాత కనుమరుగు అయింది. బంకించంద్రుని 'ఆనందమఠం' నవల ఆధారంగా దేశభక్తి, విశాల దృక్పథం, ప్రకృతి సౌందర్యం మొదలైనటువంటి భావాలు చక్కగా అవగాహనమయ్యాయి. రవీంద్రనాథ్ ఠాగూర్ 'గోరా' నవలలో కూడ దేశభక్తి, జాతీయత, మానవతా వాదం వంటి భావాలు వ్యక్తమయ్యాయి.

భారతీయ భాషా సాహిత్యాలలో అభ్యుదయ భావాలు ఠాగూర్, ఇక్బాల్, ప్రేమ్ చంద్, శరత్ లు వ్యక్తం చేశారు. వారిని

ప్రగతివాద యుగానికి రచయితలుగా, ప్రతినిధులుగా చెప్పవచ్చు. భావం లోనూ, భాషలోనూ, శిల్పం లోనూ, రూపం లోనూ, వారి రచనల వల్లనే హిందీ సాహిత్యంలో మార్పులు వచ్చాయని భావించవచ్చు. వారి రచనల ప్రభావం వల్లనే క్రమ క్రమంగా రాజకీయ, సామాజిక చైతన్యం విస్తృతమైంది.

ఠాకూర్ నాటకం 'కబ్లాయత్' [లడఖడాతా ఘర్- శిథిలమైన గృహం] లాగ దొరగారి ఇమేజ్ ఉన్నది. శ్రామిక చైతన్య వ్యాపారిక వాదులు తమకు అనుకూలమైన వ్యవస్థను స్థాపించారు. ఆ వ్యవస్థను స్థిరపరచడం కోసం ధర్మం, నీతి, దేవుడు, ఆధ్యాత్మిక చింతన వంటి భావాలను బలపరుస్తారు. తర్వాత చట్టాన్ని వ్యక్తిగతం చేస్తారు. ఈ వ్యవస్థను మార్చి చట్టాన్ని శ్రామికుల పరం చేయాలని రచయిత యొక్క ఉద్దేశం. కష్టపడి పని చేయు ప్రజలు, కార్మికులు, కర్షకులు, అంటరాని వారిని అందరిని రచనల ద్వారా ఏకం చేస్తారు. అట్టడుగు వర్గ సమాజాన్ని చైతన్య పరిచి ప్రస్తుత వ్యవస్థపై తిరుగుబాటు చేయిస్తారు. తర్వాత వర్గ సమాజాన్ని నిర్మూలించి సమ సమాజ నిర్మాణం చేయిస్తారు. ఈ విధంగా రచన ద్వారా ప్రజలను చైతన్య మేలుకొల్పారు.

'రంగభూమి' రచన పూర్తి అయ్యాక ప్రేమ్‌చంద్

దృక్పథంలో మార్పు కనిపిస్తుంది. గబన్, కర్మభూమి, గోదాన్, మంగళ-సూత్ర నవలలు, మహాజనసభల్లో వ్యాసం మొదలైన రచనలలో రచయిత తన అనుభవ సారాన్ని చిత్రించారు. ఈ లక్షణాలతోనే ప్రగతి-శీల రచయితగా సాహిత్యంలోనూ, సంఘంలోనూ ఎంతో కీర్తి పొందారు. హిందీ సాహిత్య చరిత్రలో 'ప్రగతిశీల రచయితల సంఘం' ఏర్పడటకు ముందు ఈ విధానాన్ని ఎవరూ ఊహించలేదు. కాని సామ్రాజ్యవాద, సాంప్రదాయవాద భావాలను వ్యతిరేకించి దేశాభివృద్ధిని, సామాజిక చైతన్యాన్ని కోరే వారిని, వారి ఆలోచనలను కొంతమంది మేధావులు ముందుగా భావాలను కన్నారు. సామాజిక వాస్తవిక చిత్రాలను ప్రోత్సహించారు. సమాజంలో ఉన్న దుర్బలత్వానికి మూల కారణం ఆర్థిక, సాంఘిక అసమానతలు, అవినీతి, స్వార్థం, అజ్ఞానం, అమాయకత్వం వీటన్నిటికీ పరిష్కార మార్గం వైజ్ఞానిక, చారిత్రక విశ్లేషణను విస్తరింపజేయ వలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విధమైన ఆలోచనలకు ప్రగతిశీలుర సిద్ధాంతాల చారిత్రాత్మక-మైనవిగా భావించవచ్చు.

3.3 **చారిత్రక నేపథ్యం :** ప్రపంచ వ్యాప్తంగా తరతరాల నుండి సామ్రాజ్య-
వాద ప్రభావం ఎక్కువ కనిపిస్తుంది. ఒక దేశంపై మరొక దేశం, ఒక జాతిపై
మరొక జాతి, ఒక వ్యక్తిపై వేరొక వ్యక్తి, ఒక వ్యవస్థపై మరొక వ్యవస్థ
ఆధిపత్యం వహించడాన్ని సామ్రాజ్యవాదం అనవచ్చు. ఈ వాదానికి
పెట్టింది పేరు 20వ శతాబ్దం. ఈ శతాబ్దపు తొలి దశలోనే సామాజిక
రంగాలన్నింటిలోనూ గుణాత్మకమైన మార్పులు జరిగాయి. 1789లో
ఫ్రెంచి రాజకీయ విప్లవం, 1848లో బ్రిటన్ పారిశ్రామిక విప్లవాలు
నూతన వ్యవస్థను ఆవిష్కరించాయి. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా
రష్యాలో 'మార్క్సిజం' నిర్దిష్ట రూపం దాల్చింది. 1917లో రష్యావిప్లవం,
1949లో చైనా విప్లవాలు రాజరికం, భూస్వామ్య వ్యవస్థలను భూస్థాపితం
చేశాయి. ఆ స్థానాలలోనే సోషలిస్టు వ్యవస్థలు ఏర్పడ్డాయి. అనేక
దేశాలలో అటువంటి ధోరణితో ప్రజలు చైతన్యవంతులై ఉద్య-
మించారు. సామ్రాజ్యవాద సంకెళ్ళను తెంచుకొని స్వాతంత్ర్య దేశాలుగా
మలచుకొన్నారు.

సిరి సంపదలకు పుట్టినిల్లు అయిన భారతదేశంలోకి బ్రిటీషు
వారు 'ఈస్ట్ ఇండియా' కంపెనీ పేరుతో ప్రవేశించారు. క్రమేపి అధికా-
రాన్ని హస్తగతం చేసుకున్నారు. ప్రపంచ దేశాలలో వ్యాపార దృక్పథం
ప్రబలంగా పెరిగి పోయింది. బ్రిటీషు ప్రభుత్వం భారతదేశంలోని

ఉత్పత్తులను ఇతర దేశాలలో అమ్మి విపరీతంగా లాభాలు గడించింది. దేశం ఇంచుమించు రెండు శతాబ్దాలు బ్రిటీష్ నిరంకుశుల పాలనలో ఉండి పోయింది. మరో వైపు బ్రిటీష్ ప్రభుత్వం భూస్వాములతో, సంస్థానాధీశులతో, భూస్వామ్య సంస్కృతి తో రాజీ పడింది. దీని మూలంగానే పెట్టుబడిదారీ వ్యవస్థ, భూస్వామ్య వ్యవస్థ మన దేశంలో రెండు పట్టాలుగా సహజీవనం చేస్తున్నాయి. దేశ ఆర్థిక, సామాజిక వ్యవస్థకు ఆధారమైన గ్రామీణ వ్యవస్థ శిథిలమై పోయింది. తద్వారా దేశంలో 'సంప్రదాయవాదం' బలపడింది. బ్రిటీష్ ప్రభుత్వం ఆర్థిక ప్రయోజనాల కోసం గ్రామాలలోకి ప్రవేశించింది. దాని వల్ల సంప్రదాయ జీవనం దెబ్బతిన్నది. వలస దేశాల్లో వర్గం. అంటే భారత దేశాన్ని శాశ్వతంగా తమ ఇనుప పాదాల కింద ఉంచు కోవాలనే బ్రిటీష్ సామ్రాజ్య వాదులు ప్రయత్నం చేశారు. వారు ఎన్ని నిర్బంధనలు విధించినా మార్క్సిస్టు సిద్ధాంత భావజాలాన్ని అభ్యుదయ వాదులు ప్రజలకి పంచుతున్నారు. లక్ష్య సాధనకై విప్లవ కారులు, ప్రగతి కాముకులు విజృంభించడం తో వారిని బ్రిటీష్ ప్రభుత్వం అణచి వేసింది. భగత్ సింగ్ ను ఉరికంబం ఎక్కించింది. కామింటర్న్ [అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థ] అధికార పత్రిక 'ఇన్ప్రికార్' [ఇంటర్నేషనల్ ప్రెస్ కరస్పాండెన్స్] భారత దేశ పరిస్థితుల పరిణామాలను సమీక్షిస్తూ వ్యాసాన్ని ప్రచురించింది. భారత దేశంలో రైతు ఉద్యమం, కార్మికోద్యమం

జాతీయోద్యమం విప్లవ సంగమంగా నడుస్తోంది. కార్మికోద్యమ నాయకుల పై కుట్ర కేసులు [లాహోరు, మీరట్, ఢిల్లీ, హైదరాబాద్] బ్రిటీషు సామ్రాజ్య-వాద వ్యతిరేక భావాన్ని రగులు కొల్పాయి. గాంధీజీ నమ్ముతున్న 'అహింసా-వాదం' వల్ల ప్రయోజనం లేదని గ్రహించి జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్-చంద్ర బోస్ ల నాయకత్వంలో 'వామపక్ష కూటమి' ఏర్పడింది. సామ్యవా-దాన్ని ప్రచారం చేయడంలో భారత జాతీయ నాయకులంతా ఆసక్తులయ్యారు. కమ్యూనిస్టు భావాలు వ్యాప్తిలోకి వచ్చాయి.

4. **తెలంగాణా సాయుధ పోరాటం :** బ్రిటీషు వారు భారత దేశాన్ని ఆక్రమించిన తర్వాత నిజాం నవాబులు వారికి సామంతులు అయ్యారు. తెలంగాణా ప్రాంతం పై సర్వాధికారాలు నిజాం నవాబు సంపాదించుకున్నారు. బ్రిటీషు వారు దేశానికి పెద్దదొర అయితే తెలంగాణాకు నవాబు చిన్నదొర. ఈ చిన్న దొర 'పెద్ద జాగీర్దార్' జాగీర్దారీ విధానాన్ని తెలంగాణాలో అమలు పరిచారు. భూస్వామ్య వ్యవస్థలో ఇది ఒక భాగమే.

దేశంలో బ్రిటీషు ప్రభుత్వం నియంతృత్వ పోకడలు, తెలంగాణాలో నిజాం నవాబు ఆధిపత్య ధోరణులను వ్యతిరేకంగా జాతీయోద్యమ స్ఫూర్తితో మేధావులు, సానుభూతిపరులు ఎక్కువగా ప్రభా-వితులయ్యారు. దేశ వ్యాప్తంగా అలాంటి వారంతా సంఘటితంగా పోరాడ-తలచారు. నైజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణా ప్రాంతంలో 'ఆంధ్రమహాసభ

ను మహారాష్ట్రలో 'మహారాష్ట్ర పరిషత్' ను కర్ణాటకలో 'కన్నడ పరిషత్తు' లుగా ఏర్పరుచుకొన్నారు. 1928 లో మాడపాటి హనుమంతరావు తదితరుల నాయకత్వాన 'ఆంధ్ర మహాసభ' ఏర్పడింది. దీని ప్రథమ మహాసభ మెదక్ జిల్లా జోగిపేటలో 1930 లో సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభ ముఖ్య ఉద్దేశం బ్రిటీషు సామ్రాజ్యవాదులను, నైజాం నవాబులను వ్యతిరేకించి నప్పటికీ, పరిపాలన యంత్రాంగంలో సంస్కరణలు, విద్యా-వ్యాప్తికై పాఠశాలల నిర్మాణం, భూస్వాములకు కొన్ని సౌకర్యాలు, పౌర-హక్కులను అనుభవించడానికి అవకాశం కల్పించాలని తీర్మానించింది. కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలు ఆంధ్రమహాసభను నైజాం వ్యతిరేక, సమైక్య, సమరశీల ప్రజాసంస్థగా మార్చి వేశారు. ఆ నాటి నుండి హైదరాబాద్ సంస్థానంలో తెలంగాణా సాయుధ పోరాటానికి పునాదిగా ఆంధ్రమహాసభ ఉపకరించిందని చెప్పవచ్చు.

నవాబు జాగీర్దారీ విధానానికి వ్యతిరేకంగా రావినారా-యణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మాడపాటి హనుమంతరావు, బూర్గుల రామకృష్ణా-రావు, ఆదిరాజు వీరభద్రరావు, పుచ్చలపల్లి సుందరయ్య మొదలైన వారు పోరాడ తలచారు. ఈ భాగ్యధనులకు తోడై వీర తెలంగాణా ప్రజలు ఫ్యూడల్ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమం లేవదీశారు. 1940-41 లో తెలంగాణా సాయుధ పోరాటం అంకురించింది. 1946 నుండి 1951 వరకు

ఉగ్రరూపం దాల్చింది. దున్నేవానికి భూమి కావాలి, భూమిశిస్తు రద్దు చెయ్యాలి, భూస్వామ్య వ్యవస్థ నశించాలి. అనే మౌలికమైన నినాదాలతో ప్రజలు పోరాట ముందడుగు వేశారు. తెలంగాణ ప్రజలకు కమ్యూనిస్టులు అండగా నిలిచారు. తెలంగాణా వీర పోరాట యోధులు వందల ఎకరాల భూమిని పేదప్రజలకు పంచి పెట్టారు. ఈ పోరాట కాలంలోనే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. అయినప్పటికీ తెలంగాణా ప్రజలకు మాత్రం నవాబు పాలన నుండి విముక్తి కలుగలేదు. పైగా 1948 లో 'పోలీసు చర్య' జరిగింది. నిజాం ప్రభుత్వం అనేక రౌడీ ముఠాలకు పని చెప్పినా తెలంగాణా సాయుధ పోరాట యోధులు ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. అభ్యుదయ భావాలు విస్తరిల్లడానికి ఇటువంటి సామాజిక నేపథ్యం కారణం అయింది.

## 5 అభ్యుదయ కవిత్వంపై ప్రముఖుల అభిప్రాయాలు:

"ప్రజా సామాన్యంలో మానసిక వికాసం కలిగించి అభివృద్ధి పరచుటకు బాధ్యత వహించాలి. ప్రతి రచన నిత్యజీవిత సమస్యలలో నించి ఉండాలి. వ్యక్తి హృదయంలో కోరికల కోసం జరిగే మానసిక సంఘర్షణ వెల్లడవాలి. మనో వికాసాన్ని వుల్లాసాన్ని కార్యదీక్షను పెంచగల రచనే సాహిత్యానికి జీవాన్నిస్తుంది" [ఏటుకూరి ప్రసాద్: 1988: 24] ప్రకృతి సౌందర్యాన్ని, శృంగారాన్ని వర్ణించుకుంటూ మాత్రం జరిగేది ఏమి ఉండదు. సామాన్య మానవుని కష్ట- నష్టాలు, సుఖ- దుఃఖాలు సాహిత్యంలో చోటు చేసుకున్నప్పుడే నాలుగు కాలాల పాటు జీవిస్తుందని చదలవాడ పిచ్చయ్య అభిప్రాయ పడ్డారు.

"అభ్యుదయ కవులు విరివిగా అభ్యుదయ సాహిత్యము సృష్టి చేసి, అభ్యుదయ రచనలను ప్రజలలో వ్యాపింప జేసి ప్రజా సముదాయానికి అభ్యుదయము సాధించుట గాక" [ఏటుకూరి ప్రసాద్: 1988: 38] అభ్యుదయ సాహిత్య సృజన ఎంతగా వెలుగు చూస్తే సామాన్యులు అంత తొందరగా మనో వికాసాన్ని పొందుతారని దానికి తోడ్పడతాం అని. కెలకవర్ల వెంకట రత్నం తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

" పూర్వం మానవులు సముద్రంలో లంకల్లాగా

విడి విడిగా వుండే వారని నేను అనన్యంగా పెనవేసుకొని వ్రాస్తున్నారని, ఇతర కష్ట సుఖాలను సాక్షాత్కరింపగా భావించి పని చేస్తున్నారని, ఈ విశ్వ జనీన భావం వైపున్న వారివి అభ్యుదయ రచయితలు" [వేటుకూరి ప్రసాద్: 1988: 53] అని దేవుల పల్లి కృష్ణ శాస్త్రి అభిప్రాయ పడ్డారు.

"నవల అయినా సరే, కవిత అయినా వ్యాసం అయినా సరే, గేయం అయినా సరే అభ్యుదయ రచనకి ఆధునిక యుగం, దేశాభిమానం, ప్రజా-కోటి ప్రధానాంగాలు. అందులోనూ ప్రధాన పాత్ర సామాన్య ప్రజలదే. నేటి సమాజం లో సకల సౌభాగ్య సౌఖ్యాలని కల్పించి సృష్టించేది వాళ్ళే సామాన్య ప్రజే. అందువల్ల రచనా సృష్టి అంతా వ్యక్తమైన కేంద్రీకరించటం న్యాయం, సమాజం, అవసరం, వాస్తవమున్నూ. వారి సామాన్య జీవితాల్లో, దైనందిన కృత్యాల్లో, వారి సృజనాత్మకమైన కృషిలో, వారి కష్ట సుఖాల్లో, స్నేహ. ప్రణయాల్లో, ఎంతో వీరత్వాన్ని ప్రదర్శిస్తుంటారు. అట్టి వారిలని సర్వతోముఖమైన వారి జీవితాలని చిత్రించడం మన అభ్యుదయ రచయితల ప్రధాన కర్తవ్యం" [వేటుకూరి ప్రసాద్: 1988: 112] అని పుప్పల లక్ష్మణ రావు అన్నారు. మానవ అభ్యుదయానికి, సంఘటిత శక్తికి, ఉద్యమ స్ఫూర్తికి. ప్రతీక సాహిత్యం. అది సంఘానికి మేలు చేయునది. సాహిత్య ప్రక్రియలన్నింటిలోనూ సామాన్య మానవుని జీవిత వాస్తవిక చిత్రణ ఉండాలి. బూర్జువా, భూస్వామ్య, పెట్టుబడి దారులతో వ్యతిరేకంగా

పాటు సర్వ మానవ సౌభ్రాతృత్వం, ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమానత్వాన్ని ప్రోత్సహించే శక్తి కేవలం అభ్యుదయ రచయితలకే ఉందని, అది వాళ్ళ కర్తవ్యమనీ ఆయన అభిప్రాయపడ్డారు.

“ తండ్రి తాతలార్జించిన ఆస్తి వల్ల గాని, పదిమంది చేత చాకిరీ చేయిస్తూ, వారి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా కొల్లకొట్టిన డబ్బు వల్ల గాని సుఖంగా బ్రతుకు వెళ్ళబుచ్చుతున్న వారికీ, వారి ప్రయోజనాలకై రకరకాలుగా రక్షణలు కల్పించే రచనలు చేసే వారికీ, ఇప్పుడున్న పద్ధతులు మారడమంటే ఇష్టం ఉండదు. ఇలా కాకుండా ఇంకోవిధమైన జీవిత విధానం ఉందని, అందులో ఒక వ్యక్తి ఇంకొక వ్యక్తిని దోచుకోవలసిన ఆగత్యం విపత్తు మరి ఉండదని, అందరూ ఆనందమయ జీవితం గడిపే అటువంటి విధానం వస్తే మానవత్వం విశాలంగా వికసిస్తుందని విశ్వసించే వాళ్ళూ, అట్టి విశ్వాసానికి తమ రచనల్లో దోహదమిచ్చే వాళ్ళూ ఆ మార్పుని ఆహ్వానిస్తారు. ఆలాంటి మహాప్రపంచం వైపు మహాప్రస్థానం సాగించడమే అభ్యుదయ రచయితల లక్ష్యం” [ఏటుకూరి ప్రసాద్: 1988: 116-117] అని రాశారన్నారు. భూస్వామ్య, పెట్టుబడి దారీ వ్యవస్థను బలపరిచే రచయితలకు, కవులకు సమాజం లోని అసమానతలను నిర్మూలించాలనే భావన వారికి ఉండదు. అలాగని అభ్యుదయ రచయితలు సమసమాజాన్ని స్థాపించకుండా ఉండలేరు. అది వారి లక్ష్యం అని ఆయన అభిప్రాయపడ్డారు.

"మన పూర్వుల మహోత్తరమైన సాంప్రదాయిక సారస్వ-
తాన్ని అవగాహన చేసుకోవడం ద్వారానే, ఆ సారస్వత సాంప్రదాయాల నుండి
ఉత్తేజితులు కావడం ద్వారానే, రచయితలు మన ప్రజోద్ధారణానికీ, ప్రజా-
భ్యుదయానికి ఉత్తమ సారస్వతాన్ని సృష్టించగలరు" [విటుకూరి ప్రసాద్: 1988: 123]
అని వల్లభరావ్ అన్నారు. సాహిత్య ప్రపంచంలో ఆది నుండి అంచెలంచెలుగా
మార్పులు చెందుతూ అనేక ప్రక్రియలు వెలువడ్డాయి. ప్రత్యేక లక్షణాలు
కలిగి ఉన్నాయి. ఈ విధమైన పరిణామాల పర్యవసానమే నేడు అభ్యుద-
య సాహిత్యం వెలుగు చూసింది. ఇదిలాగే అభ్యుదయం రావాలంటే అది
సాధ్యపడదని ఆయన అభిప్రాయం పడ్డారు.

"జీవిత సత్యాన్ని అవగాహన చేసుకుంటూ, అభ్యుదయ
దృక్పథముల వరుస కొంటూ ఉత్తమ శిల్పమూ ఉదాత్త భావ సంపన్నత కోసం
కృషి, సాధనా, తపస్సూ చేసిన వారే అభ్యుదయ రచయితలు" [విటుకూరి-
ప్రసాద్: 1988: 128] అని తుమ్మల వెంకట రామయ్య అన్నారు. సామాజిక
జీవన స్థితిగతులను అధ్యయనం చేస్తూ, వారికోసం అభ్యుదయ రచనలు
చేసుకుంటూ, సాహిత్యంలోని చక్కటి శిల్పాన్ని, సామాజిక స్పృహను
అభ్యుదయ రచయితలు ఎంతో కృషి చేసి అందించాలని ఆయన అభి-
ప్రాయాన్ని వ్యక్తం చేశారు.

"అభ్యుదయ రచయితలు సమాజ ఆర్థిక జీవనం,

సామాజిక పరిస్థితులు, ప్రాతిపదికగా చేసుకుని రచనలు సాగించాలి. ప్రజా జీవితం లో పెనవేసుకు పోయిన అభ్యుదయ రచనలు ప్రతిఫలిం-చాలనా ఉన్నాయి. కొత్తమాట ఎవరు చెప్పినా యీసడింపులు మామూలే. అభ్యుదయ రచయితలమైన మనం సామ్రాజ్యవాదానికీ, ఫ్యూడలిజానికీ, వ్యతిరేకంగా పోరాటం తో పాటు దేశంలోని వనరులను దోచుకుంటున్న గుత్త పెట్టుబడి దారి వర్గానికి కూడా వ్యతిరేకంగా పోరాడాలి" [పెటుకూరి ప్రసాద్: 1988: 131] అని పులుపుల శివయ్య అన్నారు. సమసమాజ నిర్మా-ణం కొరకు అభ్యుదయ రచయితలు సామాజిక ఆర్థిక జీవన విధానాన్ని పెనవేసుకొని ముందుకు సాగాలి. ఇందుకు అడ్డు వచ్చే వారందరినీ వ్యతిరేకిస్తూ పోరాడాలని ఆయన అభిప్రాయపడుతున్నారు.

"అభ్యుదయ రచయితలు ప్రజలతో పాటు జీవించాలి. వారి కష్టాలు, సుఖాలు, వారి సమస్యలు వీటిని విస్మరించ కూడదు. ప్రజల్ని చైతన్య పరిచే సమస్యల పరిష్కారానికి సాగేటట్లు వారిని ఉత్తేజ పరిచే రచనలు సాగించాలి" [పెటుకూరి ప్రసాద్: 1988: 164] అని దాశరథి కృష్ణ-మాచార్యులు అన్నారు. సాహిత్యం రాయడమంటే కలలు కని ఊహా లోకాలలోకి వెళ్ళి కల్పనలు చేయడం కానేకాదు. రచయిత సామాన్య శ్రామికులతో కలిసి జీవించాలి. వారి వివిధ సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపించే ప్రాముఖ్యకరమైన రచనలు చేయాలని ఆయన సందేశాత్మకంగా

ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

"ప్రగతి అంటే అభ్యుదయం. పారిశ్రామిక, సామాజిక అభివృద్ధి ఫలితాలు అందరికీ సిద్ధించాలని జ్ఞాపకం ఉంచుకోవాలి. అందుకు రచయితలు కృషి చేయాలి. రచనలు అందరికీ అర్థమయ్యేలా, ఆవేశం పుట్టించేవిగా ఉండాలి" [ఏటుకూరి ప్రసాద్: 1988: 173] అని రాణాంకి అప్పలస్వామి అన్నారు. సమసమాజ నిర్మాణ స్థాపనను అభ్యుదయ రచయితలు తన లక్ష్యంగా పెట్టుకోవాలి. అందుకోసం సామాన్యులకు సమీపం అర్థం అయ్యే రీతిలో ఆవేశం పుట్టించేవిగా రచనలు ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

"వర్తమాన సామాజిక జీవితాన్ని ప్రతిబింబిస్తూ సరళమైన, తేలిక అయిన పదాల్లో తెలుగు భాషను సమాజాన్ని అభ్యుదయ రచయితలు ముందుకు తీసుకు పోవాలి" [ఏటుకూరి ప్రసాద్: 1988: 174] అని పురిపండ అప్పలస్వామి అన్నారు. ఆధునిక సాహిత్యానికి సరళమైన, తేలిక మార్గదర్శకులని చెప్పవచ్చు. తెలుగు భాష సౌందర్యాన్ని విస్తృత వ్యాప్తం చేయడానికి, మరో ప్రపంచ నిర్మాణానికి అభ్యుదయ రచయితలు రథసారథులు అవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## 6 ప్రగతివాద కవిత్వంపై ప్రముఖుల అభిప్రాయాలు:

'ఈ యుగంలో జీవిత వాస్తవికత ఉగ్రరూపం ధరించింది. ప్రాచీన విశ్వాసంలో ఇమిడి ఉన్న మన భావాలు, కల్పనల మూలాలు కదిలిపోయాయి. అందువల్లనే ఈ యుగంలోని కవిత్వం స్వప్నంలా ఫలించబోదు. దాని వేళ్లు విషయ సామాగ్రిని గ్రహించడం కోసం ధరణిని ఆశ్రయించాల్సి వస్తుంది. కూలిపోయే ఈ భవనానికి మరమ్మత్తులు చేయడం మా ఉద్దేశ్యం కాదు. అది పడిపోవడం ఖాయం. ఇప్పటికే ప్రారంభమైన నూతన భవన నిర్మాణానికి దోహద పడాలనేదే మా తపన'[1] అని సుమిత్రానందన్ పంత్ అభిప్రాయం. గ్రామీణ జన చైతన్య యుగంలో జీవిత వాస్తవికత బలమైంది. గా రూపొందుతుంది. ఇంతకు పూర్వం ఊహల్లోనూ, భావనల్లోను పెట్టుబడిదారి జీవన మార్గంలా

① "इस युग में जीवन की वास्तविकता ने ऐसा उग्र आकार धारण कर लिया है, उस से प्राचीन विश्वासों में प्रतिष्ठित हमारे भाव और कल्पना के मूल हिल गये हैं। अतएव इस युग की कविता स्वप्नों में पल नहीं सकती। उसकी जड़ों को अपनी पोषण सामग्री ग्रहण करने के लिए कठोर धरती का आश्रय लेना पड़ रहा है। ....... हमारा उद्देश्य इस इमारत में थूनिया लगाने का कदापि नहीं है, जिसका गिरना अवश्यम्भावी है। हम तो चाहते है उस नवीन के निर्माण में सहायक हो, जिसका प्रादुर्भाव हो चुका है" [रघु. रंगय्या : 1985 : 80]

కాల్పనిక సాహిత్యం పుట్టింది. సామ్యవాద స్ఫూర్తితో వచ్చిన ప్రగతివాద కవిత్వం కాల్పనిక సాహిత్యం పై తిరుగుబాటు చేసింది. మహా ప్రపంచ విశాలంలో ప్రగతివాద సాహిత్యాన్ని మేము కోరతాం. అది తప్పకుండా పుట్టి తీరుతుందని ఆయన భావించారు.

'ప్రగతివాదాన్ని అర్థం చేసుకోవడానికి సంపూర్ణంగా మార్క్స్ దర్శనం ఇవ్వడం అవసరమే కాదు. అనివార్యం కూడ. ఎందుకంటే ప్రత్యేక మార్క్స్ దార్శనిక ప్రపంచంలో విప్లవం ఉన్నతమైనది. ఇది ప్రపంచ స్వరూపం దాకా వ్యాపించింది. మార్క్స్ ద్వంద్వాత్మకత, ఇతిహాసికత, భౌతిక వాద సమయంలో ప్రగతివాదం పడివి వచ్చిన ఇతర ప్రభావం, విచార సరళి అర్థం చేసుకోవలసిన అవసరం ఉందని'[1] డా॥ ఎం. రంగయ్య అభిప్రాయ పడ్డారు. ప్రపంచానికి విస్తరించిన మార్క్స్‌వాద నేపథ్యంలో

---

① "प्रगतिवाद को समझने के लिए सर्वप्रथम मार्क्स दर्शन से परिचित होना आवश्यक ही नहीं अनिवार्य भी है। क्योंकि मार्क्स दर्शन ने संसार के प्रत्येक क्षेत्र में ऐसी क्रान्ति मचा दी, जिससे संसार का स्वरूप ही बदल गया। मार्क्स के द्वंद्वात्मक और ऐतिहासिक भौतिकवाद के साथ-साथ प्रगतिवाद पर पड़े हुए अन्य प्रभावों एवं विचार सरणियों को समझना भी आवश्यक है।" [राम. रंगय्या : 1985 : 29]

వెలువడిన ప్రగతివాదాన్ని ఉద్యమంగా చేసే ముందు మార్క్స్‌వాదంలోని ద్వంద్వాత్మక వాదం, ఐతిహాసిక వాదం, భౌతిక వాదాలను తప్పకుండా తెలుసు-కోవాలని ఆయన అన్నారు.

'నూతన కావ్యక్షేత్రాలు ఆరంభంలో ఎవరి వల్ల జరిగాయో ఆరంభంలో జరిగినవి ఎవరెవరికి తెలుసు. వాటిలో శిల్పం, వస్తువు రెండింటి నవ-యుగ స్పందనలకు రూపాన్నిచ్చాయి. ఈ క్షేత్రాలలో రెండింటికీ ప్రగతివాద భూమికలో ప్రగతిశీలతత్వం ఉంది. ఈ ప్రగతిశీల తత్వ సమ-యంలో ప్రగతివాదం పరిణతి పొందిందని[1] డా॥ సురప్పదు అభిప్రాయపడ్డారు. సామాజిక సాహిత్య యుగ ఆరంభంలో శిల్పం, వస్తువు కొత్త రూపం దాల్చాయి. ఈ నేపథ్యంలో ప్రగతివాదం, ప్రగతిశీలం పరస్పరం విడదీయ-రానివని ఆయన అన్నారు.

---

① "नवीन काव्यक्षेत्रों की आरंभिक कड़ी कौन रही है। आरंभिक कड़ी वह कही जायेगी जिसने शिल्प और वस्तु दोनों ही पक्षों में नव-युग के स्पंदनों को रूपायित किया है। दोनों ही क्षेत्रों में प्रगतिवाद की भूमिका में प्रगतिशील तत्व है। इन प्रगतिशील तत्वों ने आगे-आगे प्रगतिवादी परिणति ली"। [डॉ. राम. सुरपकु: 1986 : 222]

దీనిలో సాహిత్య పూజారులను, పండితులను, ప్రగతి-శీలురు కాని ఇతర వర్గాల ఆధిపత్యాన్ని తొలగించే శక్తి ఉంది. దానికి జన జీవన సామీప్య సంబంధం ఉంది. అది భారతీయ సభ్యతా, సాంప్రదాయాలను రక్షిస్తూ, దేశ పతనానుముఖ ప్రవృత్తుల్ని దయ చూపకుండా విమర్శిస్తుంది. వర్తమాన జీవన మౌలిక అవసరాలైన రొట్టె, దారిద్ర్యం, సామాజిక పతనం, రాజకీయ పరాధీనతలకు సంబంధించిన ప్రశ్నలను సమన్వయం చేస్తుంది. మూఢ విశ్వాసాలను వివేక పరంగా విశ్లేషించే సామర్థ్యం గల మనల్ని కార్యోన్ముఖుల్ని చేస్తుంది. మనలో సంఘటన శక్తిని పెంపొందిస్తుంది.[1] ఇదంతా ప్రగతిశీల సంఘ మ్యానిఫెస్టోలో ఉంది. కేవలం సమ్మేళనాలలో పఠన-

---

[1] "जिसमें साहित्य को पुजारियों, पंडितों और दूसरे अप्रगतिशील वर्गों के आधिपत्य से निकालने की क्षमता हो, जिसका जनता के जीवन से निकटतम सम्बन्ध हो, जो भारतीय सभ्यता की परम्पराओं की रक्षा करते हुए उसने देश की पतनोन्मुखी प्रवृत्तियों की निर्दयता से आलोचना करता हो, जो हमारे वर्तमान जीवन के मौलिक तथ्यों – रोटी, दरिद्रता, सामाजिक अवनति और राजनीतिक पराधीनता के प्रश्न का समन्वय कर सके, ——, जो हमारी प्रियतम रूढ़ियों को भी बुद्धि की कसौटी पर कसने की सामर्थ्य रखता हो, जो हमें कर्मण्य बना सके और हममें संगठन की शक्ति ला सके"। [डॉ. हरिवंशलाल शर्मा: 1971:109]

మతమౌఢ్యమని విమర్శిస్తున్నారు. కాబట్టి ప్రగతిశీలురు కాని వారిని సమాజం కలుపుకొని సామ్యవాద నిర్మాణ శక్తిని పెంచుకోవాలన్నదే కవిత్వంలో ఉంటుందని భావం.

'ప్రగతివాదం మానవ వాస్తవిక స్థితిని పరిచయం చేస్తుంది. ఔన్నత్యం వైపు అగ్రస్థానంలా ఉండాలని సందేశాన్నిస్తుంది. అదే ప్రగతివాద భావం'[1] అని డా|| కృష్ణలాల్ హంస్ పేర్కొంటున్నారు. మానవ జీవన వాస్తవంలో స్థితిగతులను తెల్పి, ప్రాణులు సమాజం ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని, వారికి ప్రగతివాదం సందేశాన్ని అందిస్తుందని ఆయన అన్నారు.

---

(1) "प्रगतिवाद से तात्पर्य उस वाद से है, जो मानव को उसकी वास्तविक स्थिति से परिचित कर, उत्थान की ओर अग्रसर होने का संदेश देता है।" [डॉ. कृष्णलाल हंस : 1971 : 1]

# నాల్గవ అధ్యాయం

- అభ్యుదయ కవిత్వం - ఆవిర్భావ నేపథ్యం
- ప్రగతివాద కవిత్వం - ఏర్పాటు నేపథ్యం

## 2. అభ్యుదయ కవిత్వం - ఆవిర్భావ నేపథ్యం

ప్రాచీన కవిత్వం పరోక్ష పద్ధతిలో పురాణాలు, ఇతిహాసాలు, భక్తి సాహిత్యాలు ప్రబంధాల ద్వారా సమాజాన్ని ప్రభావితం చేసింది. కవిత్వ నిర్మాణానికి నియమాలు ఏర్పరచి, కవి ఆ నియమాలకు కట్టుబడి రచనలు చేయాలని నియంత్రించింది. అందువల్ల ప్రాచీన సాహిత్యమంతా పద్య, వచన రూపాలలో, గ్రాంథిక భాషలో రచించబడింది. ఆ పద్యకవిత్వం అలంకారయుతంగా, రసాత్మకంగా, ఛందోబద్ధమైనదిగా రూపొందించబడింది. ఆ కవిత్వం పండితులకు పరిమితమవుతుంది. ఆ కుటుంబాల నుండి వచ్చిన వారే నియమాలను పాటించి పద్యకవిత్వాన్ని సృష్టించారు. దాన్ని పండితులే అర్థం చేసుకోగలరు. పండితేతరులకు అది సాధ్యపడేది కాదు. పద్యకవిత్వం ప్రాచీనమైంది. పద్యం గణబద్ధంగా, వృత్తాలలో, మాత్రాబద్ధంగా గేయాల్లో విస్తరించింది.

"సాంఘిక పురోగమనంలో, ఒక సంస్కృతి విలసిల్లే. ఒక దశలో కొన్ని ఆర్థిక, సాంఘిక పరిస్థితుల కలయిక వల్ల కొన్ని సాహిత్య కళాప్రక్రియలు ఆధిపత్యం వహిస్తాయి." [ఆర్వియార్: 1988: 76] ప్రాచీన కాలంలో ఆధిపత్యం వహించిన పద్యకవిత్వ రూపాన్ని వారు వదలుకోలేకపోయారు. భూస్వామ్య, పెట్టుబడిదారీ సంస్కృతి విశ్వవ్యాప్తం చెందింది. ప్రాచీన కవి కూడా ఆ సంస్కృతి,

సాంప్రదాయాలలో పుట్టి పెరిగిన వారే. కాబట్టి పద్యాలలో ఆ వర్గానికి చెందిన కవిత్వం వస్తుంది.

'ఉత్పత్తి శక్తులు (మనుషులు, భూమి, యంత్రాలు, గనులు, శాస్త్ర విజ్ఞానం) ఉత్పత్తి సంబంధాలతో కూడిన ఆర్థిక వ్యవస్థ సమాజానికి పునాదిగా ఉంటుంది. ఈ ఆర్థిక వ్యవస్థను అనుసరించి, దాన్ని రక్షించడానికి చట్టం, న్యాయం, రాజకీయాలతో కూడిన రాజ్యాంగ యంత్రం పనిచేస్తుంది. పెట్టుబడిదారీ వ్యవస్థ రాజకీయాధికారం పెట్టుబడిదారుల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించే వారి చేతుల్లో ఉంటుంది. చట్టం, న్యాయం ఒక వైపు స్వేచ్ఛా సమానత్వాలను ప్రకటిస్తూనే పెట్టుబడిదారుల హక్కులను కాపాడతాయి. రాజ్యాంగ యంత్రం చేసే ఈ పనికి మతం, తత్వశాస్త్రం, కళ, సాహిత్యం వంటి చైతన్య రూపాలు ఆసరాగా ఉంటాయి. రాజకీయా- ధికారం ఏ వర్గం చేతిలో ఉంటుందో ఆ వర్గానికి అనుకూలమైన భావజాలం సమాజంలో ఆధిక్యతను కలిగి ఉండడం అందుకే కారణం. అంటే ఈ ఉపరితలమంతా పునాది మీద ఆధారపడి ఉంటుంది' [డా॥- ఎం. గంగాధర్ : 1994: 21] అని కార్ల్ మార్క్స్ అన్నారు. ఉత్పత్తి సంబంధాలలో బూర్జువా సంస్కృతి నుండి విడిబడి భూస్వామ్య, పెట్టుబడిదారులుగా ప్రత్యేక సంస్కృతిని ఏర్పరచుకున్నారు. అదే విధంగా ఉత్పత్తి శక్తులలో బానిసలు- గా, రైతులుగా, కార్మికులుగా, కర్షకులుగా మారుతూ ఐక్యతను

సంపాదించుకొని ఆయుధాలు మొదలు పెట్టారు.

'ఒక పాత ఆర్థిక నిర్మాణం స్థానంలో కొత్త ఆర్థిక నిర్మాణం వచ్చినపుడు కొత్త ఆర్థిక నిర్మాణానికి ప్రాతినిధ్యం వహించే వర్గం మొత్తం సమాజానికి ప్రాతినిధ్యం వహించే వర్గంగా ముందుకు వస్తుంది. అందువలన ఆ వర్గం అధికారంలోకి వచ్చినపుడు అంతకు ముందున్న పాలకవర్గం కంటె విశాల ప్రాతిపదిక మీద అధికారంలోకి వచ్చి, తన ఆధిక్యతను చూపుతుంది. ఈ ఆధిక్యత సమాజానికి చెందిన అన్ని రంగాల్లో ఉంటుంది. నిజానికి ఉపరితలం-లోని అధికారాన్ని, ఆధిక్యతను కలిగి ఉండకుండా సమాజంలో ఏ వర్గమూ పాలక వర్గంగా ఉండజాలదు. కాబట్టి పాలక వర్గం భావాలే ప్రతి వ్యవస్థలో సమాజాన్ని పాలించే భావాలవుతాయి. పాలక వర్గానికి భౌతిక ఉత్పత్తి సాధనాల మీద ఉన్న అధికారమే భావరంగంలో అధికారం —— పొంద-డానికి కారణం. కాబట్టి దాని అధికారం వల్ల భావరంగమంతా అమలులో ఉన్న ఆర్థిక నిర్మాణానికి ఆదర్శప్రాయమైన వ్యక్తీకరణగా ఉండి తప్పుడు చైతన్యాన్ని కలిగిస్తుంది. ఈ తప్పుడు చైతన్యం ఫలితంగా ప్రజలను దోపిడీ చేస్తున్న పోలీసు యంత్రాంగం వంటి సంస్థలు దోపిడీ వర్గాల దోపిడీకి కాదని, అవి జన ప్రయోజనాల కోసం పనిచేస్తున్నవని ప్రచారం చేయ-బడుతుంది. పాలక వర్గ ప్రయోజనాలను ఈ రకమైన సంస్థల లక్ష్యాలను ఆదర్శప్రాయంగా చిత్రీకరించి, తప్పుడు చైతన్యాన్ని కలిగించడం అధికారంలో

ఉన్న వారికి అవసరం. సామాజిక చైతన్య రూపాల మీద, సంస్థల మీద, భావప్రచార సాధనాల మీద పాలక వర్గానికి ఉన్న అధికారం వల్లనే ఇది సాధ్యమవుతుంది" [డా॥ ఎం. గంగాధర్: 1994: 23] కారల్ మార్క్స్ అన్నారు. ఉత్పత్తి సంబంధాలు కలిగిన వారే పాలక వర్గంగా అధికారాన్ని అక్రమంగా చేజిక్కించుకుంటారు. తర్వాత అధికారికంగా ఉత్పత్తి శక్తులను అణచి వేసే ప్రయత్నం చేస్తూ వస్తారు. వాటన్నిటి స్పష్టంగా నిర్ధారించినప్పటికీ అధికార దాహంతో తమకు అను-కూలంగా మలచుకొని పరిపాలిస్తుంటారు. స్వార్థపాలనకు వ్యతిరేకంగా ప్రజలు, శ్రామికులు తిరుగుబాటు చేయటం ఎత్తవలసి వస్తుంది. రెండు వర్గాల పరిణామ క్రమ ప్రభావంతో సాహిత్యం, కళలలో కూడా మార్పు అనివార్యమే అవుతుంది.

'వచన కవిత్వ వ్యాప్తము అంతిమ దశ ఫలితంగా అరాచక బూర్జువా వర్గాలు సామాజిక సంబంధాలను నిర్లక్ష్యం చేయడం వాటిని గుడ్డిగా వ్యతిరేకించా ప్రయత్నాన్ని సూచిస్తుంది. ఎందుకంటే మానవుడు తన సామాజిక సంబంధాల మీద నియంత్రణను పూర్తిగా కోల్పోయాడు'[1] అని క్రిస్టోఫర్ కాడ్వెల్ అన్నారు.

---

(1) "The final movement towards 'free verse' reflects the final anarchic bourgeois attempt to abandon all social relations in a blind negation of them, because man has completely lost control of his social relation ships" [Christopher Caudwell: 1986: 124]

అభ్యుదయ కవిత్వ రూపం వచనం: వచన కవిత్వంలో శ్రామిక సమస్య-లను చిత్రించి వారిని మోసగించే వారిని కవులు ఎలుగెత్తి చాటారు. ఫలితంగా శ్రామికులు వాస్తవాన్ని గ్రహించి బూర్జువా వర్గాల పైన తిరుగుబాటు చేశారు. ఈ విధంగా సాంఘిక సంబంధాలను నియంత్రించే శక్తి విచ్ఛిన్నమయింది. బూర్జువా వ్యవస్థ. "బూర్జువా వర్గం తన వైరుధ్యాల తీవ్రంగా ప్రపంచం మీద జల్లే బర్వులో భాగంగానే ప్రపంచం మీద ద్వేషమూ, కసీ కాన్పేషమూ జీవితంలో భాగమని స్పష్టించడం, దాన్ని 'ప్రతిఘటించి ఆ వైరుధ్యాల కున్న సాంఘిక పునాదిని విపులీకరించి మార్పు చేసే దృష్టిని ప్రసాదించడమే అభ్యుదయ సాహిత్య లక్ష్యం" [ఆర్వీయార్ : 1988 : 43] పద్య కవిత్వం వర్గ వైషమ్యాలను విస్మ-రించి పరోక్ష పద్ధతిలో భావాన్ని చిత్రించింది. తిరుగుబాటులో భాగంగా వచన రూపాన్ని అభ్యుదయ కవిత్వం స్వీకరించింది.

'ఆధునిక కవిత్వమనే కవిత్వం కథకు భిన్నమైనది. అభివృద్ధి చెందుతున్న బూర్జువా వర్గాల చైతన్యాన్ని వాళ్ళ పరిసరాలతో సంబంధాన్ని ఏర్పరచుకోవడంలో ప్రత్యేకమైన పాత్ర నిర్వహించిందని[1] క్రిష్టోఫర్ కాడ్వెల్ అన్నారు. సామాజిక పరిణామాలు ప్రాథమిక దశలో

---

(1) "Modern Poetry is poetry which is already separate from story and has played a special part in the relation of the consciousness of the developing bourgeois class to its surroundings." [Christopher Caudwell: 1986 : 23]

పద్యకవిత్వం, వచనం కలిసే ఉన్నాయి. ఇప్పుడు ఊహార్థియా వర్ణాలను అనుకూలంగా నడుచుకొన్నాయి. గ్రామీణులు కలిసే ఉన్నారు. కాల పరిణామంలో కవిత్వం, వచనం విడివడి అభివృద్ధి చెందాయి. ఈ క్రమంలో వచనం పూర్తిగా అవసరమైనదిగా మారిపోయింది. ఈ రోజుల్లోనూ సాహిత్యంలో అనేక ప్రక్రియలు గాను, సంఘంలో అనేక వర్ణాలు గాను మనకు కన్పిస్తున్నాయి.

వచన కవిత్వాన్ని ఇంగ్లీషులో ఫ్రీ వర్స్ (Free verse) అనీ, ఫ్రెంచిలో వర్స్ లిబర్ (vers Libre) అనీ అంటున్నారు. వచన కవిత్వం అనే పదాన్ని ఇంగ్లీషులోకి అర్థమా చూసుకుంటే ప్రోజ్ పొయెట్రీ (Prose Poetry) అనవచ్చు. వచన కవిత్వానికి 'స్వచ్ఛంద కవిత' అనీ, 'ముక్త ఛంద'మనీ, 'అనిబద్ధ కవిత్వ'మనీ పేర్లు ఉన్నాయి. పద్యకవిత్వ నియమాలను ఛేదించుకొని భావ వ్యక్తీకరణ ప్రధానమైనదిగా, మానవ జీవన సమస్యలు 'గేయాలు'గా వెలువడం జరిగింది. ఇందువల్ల ఫ్రీ వర్స్ కి సమానార్థకంగా మొదట 'వచన గేయం' అని వాడుకలోకి వచ్చింది. తర్వాత రచనలో శిల్పాన్ని అధికంగా పాటించారు. దానినే 'వచన కవిత్వం' అని పిలిచారు.

"నిఘంటువు, వ్యాకరణం, ఛందస్సు ఇవి పూర్వ కవిత్వపు రూపానికి ప్రమాణాలు. శబ్దాలకి అర్థాన్ని నిఘంటువూ,

సాధువాన్ని వ్యాకరణమూ, రూపాన్ని ఛందస్సూ నిర్ణయించాయి. ఈ రకంగా సాంప్రదాయిక కవితా రూపంలో ఉన్నదే భావం కాదిది. దీనికి వేరే రూపం కావాలి. ఈ కొత్తభావం పాతరూపం మీద తిరుగుబాటు చేస్తుంది. దీనికి అనువైన నూతన రూపాన్ని ఇది సృష్టించుకుంటుంది" [వెల్చేరు నారాయణరావు: 1987: 180] వెల్చేరు అన్నారు. వచనకవిత్వం భావకవిత్వం లోనే మొదలయినప్పటికీ దానిలో అభ్యుదయ భావన ప్రవేశించింది. సామాజిక చైతన్యం లక్ష్యంగా పెట్టుకుంది. ఫలితంగా అభ్యుదయ కవిత్వం వచనకవితా రూపంగా ఆవిర్భవించింది. పద్యకావ్య నియమాలను దాటి వచనకవిత్వంలో ఆధునిక ధోరణులు మొదలయ్యాయి. అందులో భాగంగా మొదట భావకవిత్వాన్ని పేర్కొనాలి. భావకవిత్వంలో ప్రకృతి వర్ణన, స్త్రీ వర్ణన, ప్రణయం మొదలైనవి చోటు చేసుకున్నాయి.

భావకవితా ధోరణి తర్వాత గతితార్కిక చారిత్రక భౌతిక వాద సిద్ధాంత నేపథ్యంలో తిరుగుబాటు చేస్తూ అభ్యుదయ కవిత్వం పుట్టింది. ఈ సిద్ధాంత ప్రభావంతో అభ్యుదయ కవిత్వధోరణిని క్రమ క్రమంగా ఉద్యమంగా మార్చి వేసింది. సామాజిక అసమానతలను, కుల, మత, వర్గ సమాజాలను మార్చి వేయాలని అభ్యుదయ కవిత్వో-ద్యమం ముఖ్య ఉద్దేశం. శ్రమ జీవులను పీడిస్తున్న అన్యాయాన్ని, అక్రమాన్ని, మోసాన్ని ఎదిరించే చైతన్య రథంగా కవిత్వంలా మార్చు

పోసుక రావాలని అభ్యుదయ కవులు ప్రయత్నించారు. ప్రాచీన, భావ కవిత్వాలపై తిరుగుబాటు బావుటా ఎగరవేసి అభ్యుదయ కవిత్వాన్ని శ్రామికుల పక్షం నిలిపారు.

అభ్యుదయ కవితా యుగంలోని తొలి తరం రచయితలయిన శిష్ట్లా ఉమామహేశ్వర రావు, పఠాభి రామిరెడ్డి, శ్రీరంగం నారాయణ బాబు, శ్రీశ్రీ సాహిత్య వీధులలో కొత్త వరవడిలను సృష్టించారు. 1930 తర్వాత కొత్త ప్రయోగాలు చేసి నవ్య రచనలను సృజించిన వారు శిష్ట్లా. ఆయనే వచన కవిత్వానికి ఆద్యుడని ఒక అభిప్రాయం. శిష్ట్లా పేదవాని దైన్య స్థితిని వస్తువుగా గ్రహించి 'నవమి చిలుక'(1938)ను వెలువరించారు.

'ఇది పూర్వ కవిత్వం కాదు
నవ్య కవిత్వం కాదు
భావ కవిత్వం కాదు
ప్రహ్లాద కవిత్వం
ఇది పాము పాపాల్ని రగుల్చుతుంది
పోది పాము పాముల్ని నిలవేస్తుంది' [నవమి చిలుక- మున్నుడి]

ప్రహ్లాదుడు తండ్రి హిరణ్యాక్షుని దురాగతాలను నిరసిస్తూ భక్తి తత్పరుడుగా పరిణమిస్తాడు. తండ్రి అహంకారాన్ని అంచి.వేయాలని నరసింహ స్వామి చేత తిరుగుబాటు చేయించి అంతమొందిస్తాడు. ఈ తిరుగుబాటు ధోరణే ప్రహ్లాద కవిత్వం అని కొత్త పేరుతో ప్రజాజీవనానికి సంబంధించిన సమస్యలను శిష్ట్లా

గ్రహించి పై కవితలో చెప్పారు.

> 'అనుసరిస్తాను నవీన పంథా : కాని
> భావ కవిన్ మాత్రము కాను
> నహం భావ కవిని
> - - - - - - - - - - - - - -
> నా వచన పద్యాలనే దుడ్డుకర్రలతో పద్యాల
> నడుములు విరగదంతాను. చిన్నయసూరి
> వ్యాకరణాన్ని బాగా దండిస్తాను' [ఫిడేలు రాగాల డజన్ - [illegible]]

'ఫిడేలు రాగాల డజన్' 1936-37 లో 12 గేయాల సంపుటిని ప్రచురించుకొని నవీన పంథాలో రచన చేసి 'అహం భావ కవినని' చెప్పుకున్నారు. తన కవితలలో వేడి నిట్టూర్పులు, మైత్రీ-నిట్టూర్పులు ఉన్నాయని స్వయంగా చెప్పుకున్నారు. పద్య కవిత్వంపై తిరుగుబాటు బావుటా ఎగరవేస్తూ, ఛందస్సు, వ్యాకరణ నిబంధనలను కాదని కవిత్వ రచనకు స్వేచ్ఛ కావాలని, వచనం లోను, భాషా పరంగాను కవిత్వం లో నవ్యత రావాలని పై కవితలో పఠాభి రాయిరెడ్డి చెప్పారు.

అభ్యుదయ కవిత్వోద్యమానికి శ్రీశ్రీ వైతాళికుడు. కవిత్వ రచనలో కొత్త మార్గాలు, ఆధునికతను సాధించిన గొప్ప శిల్పి. శ్రీశ్రీ మొదట భావకవి. 1928 లో 'ప్రభవ' అనే కావ్యం గూడ రాశారు. తర్వాత మార్క్సిస్టు సిద్ధాంత ప్రభావంతో ప్రాపంచిక దృక్పథాన్ని పెంపొందించుకొన్నట్లు ఆయన రచనల

ద్వారా తెలుస్తుంది.

'శబ్ద శాస్త్రాల వంటి నిఘంటువులు దాటి
వ్యాకరణాల సంకెళ్ళు విడిచి
ఛందస్సుల సర్ప పరిష్వంగం వదిలి
వడిగా, వడి వడిగా' [మహాప్రస్థానం – కవితా! ఓ కవితా!]

ఛందోబద్ధమైన పద్య కవిత్వాన్ని, వ్యాకరణాన్ని, భాషను అర్థం చేసుకోవడానికి నిఘంటువులు అభ్యుదయ కవిత్వ రచనకు అవసరం లేదు. సామాన్యునికి సహితం అర్థం అయ్యే రీతిలో మాట్లాడే భాషను రాసే భాషగా కావాలని వ్యావహారిక భాష వైపు దృష్టిని సారించి, అభ్యుదయ పథంలో అడుగు పెట్టి శ్రీశ్రీ కవిత్వ మూలాల రూపాన్ని పై కవిత ద్వారా మార్చి వేశారు.

'ఆకాశపు దారులంట
హడావిడిగ వెళిపోయే
అరుణ కిరణంలా వెళిపోయే
జగన్నాథుని రథచక్రాల్
- - - - - - - - - -
భూమార్గం పట్టిస్తాను
భూకంపం పుట్టిస్తాను' [మహాప్రస్థానం – జగన్నాథుని రథచక్రాలు]

అభ్యుదయ కవిత్వం కంటే ముందున్న సాహిత్యం శ్రామికులకు అందనిదిగా, వారి జీవన ప్రవంతికి స్థానం లేనిదిగా నిలవమైంది. 1917, అక్టోబర్‌లో రష్యా విప్లవం భారత దేశానికి నాదమంత దూరంగా ఉందని భావించారు. అటు విప్లవాన్ని ఇటు మళ్ళించా- భారతీయ సాహిత్యంలో మార్పులు తీసుకు రావాలని శ్రీశ్రీ కవితలో చెప్పారు.

శ్రీరంగం నారాయణబాబు భావకవిత్వంపై విరుచుకుపడుతూ రాసి ఇలా ప్రతిజ్ఞ చేశారు. "ఇంత వరకూ భావకవులతో పాటు మేము కూడా జీవిత సత్యాన్ని దర్శించేందుకు మనోనేత్రానికి తగిలించిన నాగుల్ని నేల విసిరికొట్టాము కదా! హృదయంలా పొగలా సెగలా రగిలి వాడి కాలువ పాటలా బురదలో ఆవేశాలు పడి పోతున్న విశ్వనాథుని. ఊరిబైట పొలాలలో ఇనకిరణాల క్రౌర్యంతో కాయక్లేశ పడుతున్న పేదవాని శరీరం మీద పండిస్తున్న ఘర్మ మౌక్తికాలతో ఒక తాజ్‌మహల్ కట్టాలని బుద్ధి పుట్టింది. మా కవిత్వంలో రెండు కొలని వస్తువు, వాడ కొలని భాష చేరాయి. చాకలాది, సంత బయలు, కుక్క, గాడిద, మురుగు కాలువ, షేక్స్పియర్ కోట్, మరఫిరంగి, మందుగుండు, బాదమాది, భిక్షువర్షీయసి ఉన్ని — కెమిస్ట్రీ ఇమ్మోరాలిటీ — లోకంలో ఉన్నవన్నీ! పలాయనతత్త్వం పనికి రాదు. నల్లమందు నిషా పనికి రాదు. జీవితం ఎంత సహారా ఎడారి ఐనా మేము మాత్రం మరి ఉష్ట్ర పక్షుల్లా సంచరించ బోము. యథార్థంగా జీవితాన్ని దర్శిస్తాము. జీవితం మారదన్న భయుష్యంని వప్పుకుంటాము. వెతికి చూపిస్తాము. జీవితంలో మాలిన్యాన్ని గాలించి, ప్రక్షాళనం చేస్తాము. వేదాంతులు జీవితాన్ని, ప్రకృతిని వేగా-మన చేసుకొన్నారు. మేము లోకాన్ని, జీవితాన్ని ప్రకృతిని కూడా ప్రేమిస్తాము" [శ్రీరంగం నారాయణబాబు: 1950: 1,2] దీని బట్టి భాషా శైలుల

పాటు వస్తువుల్లో కూడా పూర్వ కవిత్వం పై తిరుగుబాటు చేసారని స్పష్టంగా అర్థమవుతుంది.

'కోమలుల చలువాపగ
కమ్మని కోకిల
కొంజీ తాలకు
వెన్నెల విహారాలకు
కన్నెగాలి కౌగిళ్ళకు
ఇది కాలం కాదంది' [రుధిర జ్యోతి - దేశమాత]

భావ కవిత్వ ధోరణిలో ప్రకృతి వర్ణన, ప్రణయగాథలు, వెన్నెల్లో విహారం చేయ వల్లని రోజులు కావు. శ్రామికవర్గ సమాజంలో కవిత్వం శ్రామిక వర్గ చైతన్యానికి దోహదపడాలని శ్రీరంగం నారాయణబాబు పై కవితలో చెప్పారు.

ప్రాచీన, భావ కవిత్వాల పై తిరుగుబాటు చేసి కవిత్వ వస్తువులోను, రూపంలోను, భాషలోను మార్పులను ఆశించారు. రచయితకు స్వేచ్ఛ కావాలన్నదే వారి భావన.

ప్రగతివాద కవిత్వం - తిరుగుబాటు స్వభావం: తెలుగులో: ప్రాచీన, భావ కవిత్వాల పై తిరుగుబాటు వచ్చినట్లే హిందీలో ఛాయావాద కవిత్వం పై తిరుగుబాటు జరిగింది. కాని తెలుగులో కవిత్వ పరంగా శక్తిమంతంగా వచ్చినట్లు హిందీలో రాలేదని చెప్పాలి. ఛాయావాద కవిత్వం పై తిరుగుబాటు చేసిన వారిలో ప్రముఖంగా సుమిత్రానందన్ పంత్, నిరాలా, శివమంగళ్ సింగ్ సుమన్, బాల-కృష్ణ శర్మ నవీన్ మొదలైనవారు. హిందీలోని ఛాయావాద కవిత్వం పై తిరుగుబాటు విమర్శకులు బలంగా చేశారు. వారిలో రాం విలాస్ శర్మ, నామ్వర్ సింహ్, శివకుమార్, డా॥ శంభూనాథ్ సింహ్ మొదలైన వారు.

'गर्जन कर मानव केसरि
प्रखर नख गर्जन
जग जाता जग में फिर
सोया मानवपन' [युगान्त - युगपथ]

ఛాయావాద కవిత్వంలోని మార్మికతను స్పృశిస్తూ, సామాజిక స్పృహ వైపు మానవుని గర్జించి మేల్కొనమని సుమిత్రా నందన్ పంత్ పై కవిత ద్వారా ప్రబోధిస్తున్నారు.

'गा कोकिल, बरसा पावक कण
नष्ट भ्रष्ट हो जीर्ण पुरातन
ध्वंस भ्रंश जग के जड़ बन्धन
पावक पग धर आवे नूतन' [युगान्त - युगपथ]

కోకిల గానం ఛాయావాద భావనలో మధురమైనదిగా చిత్రించి పురాతనాన్ని ధ్వంసం చేసి, నూతన బంధాలను ఏర్పరచుకోవాలని పై కవితలో సుమిత్రా నందన పంత్ చిత్రించారు.

'અરે સુન તે ગુનાવ
ક્ષણ મત જો પાદિ સ્વુરાજ્ઞ રંગો આવ
રક્ત ચૂસા સવાદ કા તૂને અરિાવ
ડાલ પર દેતરા રહા હૈ નેપરણીસ
ગીતનોં કો તૂને બનાયા હૈ ગુનામ
માલી કર રક્ખા, સહાયા બાડા દામા' [ત્રુ દુરમુના:
જુઠી કીકાલી ]

ఛాయావాద కవిత్వంలోని సౌందర్య భావనను ప్రతి-ఘటించి, ప్రేమకు, సౌన్దర్యానికి ప్రతీకగా గ్రహించిన గులాబీని వర్ణించడం కాదు. అలాగే వర్ణిస్తే పెట్టుబడిదారులుగా బలపడిపోతారు. ఉత్పత్తి తిరుగుబాటు చేయడం తప్పదు. శ్రామికులు, బానిసలు కుక్కగొడుగును ప్రతీకగా గ్రహించి ఛాయావాద కవిత్వం పై తిరుగుబాటును నిరాలా పై కవితలో చిత్రించారు.

ఛాయావాద కవిత్వంలోని ఊహా, కల్పనలు, వర్ణనలు ప్రస్తుత సమాజానికి అవసరం లేవు. కవిత్వంలో సామాజిక అవసరాలు వస్తువు కావాలి. అందుకోసం తిరుగుబాటు చేసి, ధ్వంసం చేసి శ్రామిక రాజ్యాన్ని నిర్మించాలని ఈ తరం ప్రగతివాద కవులు భావించారు.

ఛాయావాద కవిత్వంపై విమర్శకుల అభిప్రా-
యాలు కన్పిస్తుంది. 'ద్వివేది యుగంలో వైష్ణవ భక్తి, నైతిక
స్థానంలో ప్రచ్ఛన్నంగా, అనుమానాస్పదంగా అవిశ్వాసం, మానవీయ
ప్రేమ శృంగారపు స్వరాలు వినబడ్డాయి. నైతిక వ్యాఖ్యాతలకు
ఇంకా విశృంఖలానికి చేరుకోలేదు. వ్యక్తిత్వ వికాసం కోసం
పూర్వయుగ బంధనాలతో తెంచి వేయబడ్డ వారికి సామాజిక
స్వాతంత్ర్యాన్ని కొత్త కవులు కోరారు. కొత్త శైలిలో ఈ కవులు ప్రకృతి
చిత్రణను ప్రారంభించారు. లక్షణ గ్రంథాల పరిమితుల నుంచి కవిత్వాన్ని
బయటకు తెచ్చారు. భావాత్మకం, ఉపదేశం కోసం ప్రకృతి ప్రయోగం
సరిపోతాయి. ప్రతీకాత్మకంగా కూడ ప్రకృతిని ఉపయోగించారు.
కాని హింది కవిత్వంలో మొదటిసారిగా దాని యదార్థ దృశ్యాలు
కనబడ్డాయి. సామాజిక రచనలలో దళిత వర్గాల పట్ల భావుకత,
సమానుభూతిని ప్రకటించడంతో పాటు సామాజిక మార్పు కోసం
విప్లవాన్ని, క్రాంతిని కాంక్షించారు. మార్క్సవాద కవిత్వంలో
ఆనందం, ప్రకాశంలా కాల దేవత కల్పన చేశారు. కాని తమ
జీవన వ్యథను మరిచారు. భాషా ఛందస్సులలో నూతన
ప్రయోగాలు చేసి హింది కవిత్వంలో ఒక నూతన
యుగం ప్రారంభమైనదని నాటి యుగపు ఆచార్యులకు

స్పష్టం చేశారు.[1] ఈ విధం నిలాస్ కరగె నేర్పరు. ప్రగతివాద కవిత్వ ఆవిర్భావానికి ముందు ఛాయావాద రొమాంటిక్ కవిత్వ దశనుండి సంఘర్షించేయన్నను కొరవడ రెండారిస్తుంది. మారుతున్న సంఘ

---

(1) "द्विवेदी-युग की वाणी [illegible] और अंशक नैतिकता के बदले पहले-पहल अविश्वास और मानवीय प्रेम और शृंगार के स्वर सुनाई पड़ते हैं, नैतिकता के विरोध ने उच्छृंखलता का रूप नहीं लिया। नये कवियों ने व्यक्तित्व के पूर्ण विकास के लिए उस सामाजिक स्वाधीनता की मांग की जिसे पिछले युग के सामाजिक बन्धन स्वीकार रखना चाहते थे। इन कवियों ने नये ढंग से प्रकृति का चित्रण किया; इस तरह की कविता को उन्होंने लक्षण ग्रन्थों की सीमाओं से उबार दिया। उद्दीपन या उपदेश के लिए प्रकृति का वर्णन भी नहीं था। प्रतीक रूप में भी प्रकृति का उपयोग किया, लेकिन पहले-पहल हिन्दी कविता में उसके यथार्थ चित्र देखने को मिले। सामाजिक रचनाओं में दलितवर्ग के प्रति भावुक सहानुभूति प्रकट की तो साथ ही साथ सामाजिक ढाँचा बदलने के लिए विप्लव और क्रान्ति की माँग भी की। रहस्यवादी कविताओं में उन्होंने अंधेरे और प्रकाश में इष्टदेव की कल्पना की लेकिन अपने जीवन की दारुण व्यथा को भी वे भूल नहीं सके। छन्द और भाषा में नये प्रयोग करके उन्होंने रीतिकालीन आचार्यों को बता दिया कि हिन्दी कविता में एक नये युग का आरम्भ हो गया है" [नामवर सिंह : 1983 : 99]

కాలంలో పూర్వ రచనల పై ధ్వజమెత్తి, కొంత నిర్మాణంలో, భావంలో మార్పు-లతో పాటు నూతనత్వం ప్రారంభ మయింది.

'ఛాయావాదంలోని నవ్య భావవాద కవి భూమార్గం పట్టింది. సామాజిక జీవన వాస్తవికత లోనని ఎక్కువగా ఆకర్షిస్తుంది. 'గులాబి' స్థానంలో 'కుకురముత్తా' 'పల్లవ్', 'వీణ' స్థానాలలో గ్రామ సంబంధిత విషయాలు, నవీన దృష్టిని, ప్రగతిశీల స్థాయిని ప్రకటిస్తాయని[1] చంద్రభాను రావత్ అన్నారు. కవి వ్యక్తిగత ఆనందం కోసం ప్రకృతి సౌందర్యాన్ని, శృంగారాన్ని వర్ణించడం రెండూ వెనకటి రోజులు అయ్యాయి. సామాజిక ప్రయోజనం, ఆర్థిక-వ వర్గాల సమస్యలు, గ్రామ జీవితాన్ని కవితా వస్తువు గా గ్రహించాలని అయిన ప్రగతిశీల దృష్టితో చెప్పారు.

'భావవాదం ఎక్కువ కాలం జీవించలేక పోయింది. ఎందుకంటే భవిష్యత్తులో జీవకోటి వచ్చే నూతన ఆదర్శం దానిలో కలిసి చూపలేదు. నవ్యత, సౌందర్య భావన,

---

"छायावादी कवि धरती की ओर लौटा। उसे जीवन का ठोस यथार्थ आकर्षित करने लगा। 'गुलाब' के स्थान पर कुकुरमुत्ता। और 'पल्लव' और 'वीणा' के स्थान पर 'ग्राम्या' विषय और बोध नवीन और प्रगतिशील स्तरों को प्रकट करते हैं।"

[डॉ. चन्द्रभान रावत : : 423]

సూక్ష్మ భావాల సారం లేదు. ఆ కవిత్వం కేవలం అలంకారికంగా, సంగీతంగా తయారు అయిందని[1] అంటారు. ఛాయావాద కవిత్వంలోని సంగీతాన్ని, అలంకారాన్ని ప్రాధాన్యం గా వారు చూపిన విధానం చెప్పారు.

'సామాజిక వైషమ్యం, బహుజన సమాజ దీనదశ సంవేదన శీలం కవులపై ఎక్కువ ప్రభావం చూపింది. వారి కల్పన రసరంగుల రెక్కలు దగ్ధమయ్యాయి. కవి ఆదర్శ భూమార్గం పట్టుక తప్పుతాడు. ఈ ప్రకారంగా ఛాయావాద కవి ఆదర్శవాదం నుండి సామాజిక వాస్తవికత వైపు వస్తున్నాడని డా|| రాంఖేలావన్ సింగ్ అన్నారు. సౌందర్య భావన నుండి వాస్తవిక జీవితం వైపు పరివర్తనం చెందుతున్న దశ యిది. ప్రకృతిని సమాజాన్ని సమగ్రమైనదిగా చూడాలని, బలహీన వర్గాలను ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన వాస్తవ పరిస్థితులను, సంధి కాలాన్ని భావించి చెప్పారు.

---

(1) "छायावाद इसलिए अधिक नहीं रहा कि उसके पास भविष्य के लिए उपयोगी नवीन आदर्शों का प्रकाश, नवीन भावना का सौन्दर्य बोध और नवीन विचारों का रस नहीं था। वह काव्य न रहकर केवल अलंकृत संगीत बन गया था।" [डॉ. राम. स्वरूप चतु: 1986: 214]

(2) सामाजिक वैषम्य और बहुजन समाज की हीन दशा का संवेदनशील कवियों पर इतना अधिक प्रभाव पड़ा कि उनकी कल्पनाओं के रंगीन पंख जल गये और उन्हें विवश होकर ठोस धरती पर उतरना पड़ा। इस प्रकार कवि आदर्शवाद से हटकर सामाजिक यथार्थ की ओर आगे बढ़े। [डॉ. राम. स्वरूप चतु: 1986: 214]

# ఐదవ అధ్యాయం

- అభ్యుదయ - ప్రగతివాద కవిత్వాలు - విశ్లేషణ

## 5. అభ్యుదయ - ప్రగతి వాద కవిత్వాలు - విశ్లేషణ :

మార్క్సిజం ప్రభావం తో ఆవిర్భవించబడిన అభ్యుదయ, ప్రగతి వాద కవిత్వాలు సాహిత్యం లోను సమాజం లోను మార్పును ఆశిస్తూ, ప్రముఖ స్థానాన్ని సంపాదించుకొన్నాయి. అభ్యుదయ రచనలకు సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమస్యలే ఇతి-వృత్తంగా భావించవచ్చు. ఈ నేపథ్యం లో పుట్టిన కవిత్వానికి కొన్ని నిర్దిష్టమైన లక్షణాలను గుర్తించవచ్చు. 'ఆధునికాంధ్ర - కవిత్వము - సంప్రదాయములు : ప్రయోగములు' అనే గ్రంథంలో అభ్యుదయ కవిత్వ లక్షణాలను డా|| సి. నారాయణ రెడ్డి ఈ క్రింది విధంగా గుర్తించారు.

1. వర్గ సంఘర్షణ 2. విప్లవ ప్రబోధం 3. వీర గాథా కథనం
4. యుద్ధ విముఖత - శాంతి ప్రియత 5. సమ సమాజ నిర్మాణం
6. తెలంగాణా విముక్తి 7. ఆంధ్ర రాష్ట్రోద్యమం.

అభ్యుదయ కవులు తర్వాతి కాలంలో 'మానవతావాద-దృష్టి' తో రచనలు చేశారు. ఇది కూడ అభ్యుదయ కవిత్వ లక్షణాల-లో ఒకటిగా 'ఆరుద్ర జీవితం - రచనలు సమగ్ర పరిశీలన' లో డా|| ఎల్. సంగయ్య పరిశీలించారు. వీటికి అదనంగా నిరుత్సాహ వా-స్తవికత, స్త్రీ - విముక్తి పోరాటం అనే రెండింటిని కూడ అభ్యుదయ

కవిత్వ లక్షణాలుగా గుర్తించవచ్చు. ఈ విధంగా మొత్తం పది లక్షణాలను గుర్తించి అభ్యుదయ కవిత్వంలో ఎలా విశ్లేషించ-బడ్డాయో తెలుసుకుందాం.

## 5.1. వర్గ సంఘర్షణ : తెలుగు

5.1.1 **పరిచయం** : ప్రస్తుతం ఉన్న వర్గ సమాజాన్ని కారల్ మార్క్స్ 'శత్రు వర్గ సమాజం' అని పిలుస్తుండేవాడు. "సమాజంలో విభిన్న వర్గాల ప్రజలు సృష్టించు వారికి ప్రయోజనవంతమైన విభిన్న భావాలు, సంస్థలు ఉంటాయి. సమాజంలో రెండు ప్రధానమైన వర్గాలు సామరస్యంలో ఉండలేని స్థితి వచ్చినప్పుడు అవి పరస్పరం సంఘర్షించుకుంటాయి. దీన్ని మార్క్సిస్టు పరిభాషలో చెప్పాలంటే ఉత్పత్తి శక్తులకు ఉత్పత్తి సంబంధాలకు మధ్యనున్న వైరుధ్యం తీవ్రమైనప్పుడు ఈ సంఘర్షణ మొదలవుతుంది" [డా|| ఎం. గంగాధర్ : 1994 : 22] మానవ ప్రపంచంలో భిన్న వర్గాల మధ్య సంఘర్షణ వర్గ నిర్మూలన అయ్యేంత వరకూ ఉంటు కాదు ఆరంభమని మార్క్స్ దృక్పథం. మార్క్స్ సిద్ధాంత సారాన్ని ఇలా 'పరస్పరం సంఘర్షించిన, శక్తుల చరిత్ర పుట్టిను' అని చెప్పారు వర్గ సంఘర్షణను వర్గ పోరాటం అని పిలువవచ్చు.

"వర్గ పోరాటం అంటే అధికారం లోంచి ఒక వర్గాన్ని మరొక వర్గం బలవంతంగా కూల దోయడం అంటాడు మార్క్స్" [డా|| యం. రామ రెడ్డి : 1984-88 : 198] భూస్వామ్య, పెట్టుబడి దారి వర్గాలు అధికారం

దోచుకుంటున్నాయి. ఆ వర్గాలను నియంతృత్వంగా పైన కూలదోసి 'శ్రామిక వర్గ రాజ్యం' గా మార్చడమే ప్రస్తుత వర్గ పోరాటం లక్ష్యం.

మార్క్స్, ఎంగెల్స్ సామాజిక చరిత్రను అధ్యయనం చేసి వర్గ సంఘర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. 'ప్రస్తుతం ఉన్న సామాజిక చరిత్ర అంతా వర్గ సంఘర్షణ చరిత్ర'[1] అని మార్క్స్ అన్నారు. భిన్న వర్గాల మధ్య సంఘర్షణమే వర్గ సంఘర్షణ.

“వర్గాలు అంటే చారిత్రకంగా నిర్దిష్టమైన సామాజిక ఉత్పత్తి వ్యవస్థలో తాము ఆక్రమించే స్థానం లోనూ, ఉత్పత్తి సాధనాలతో తమకు గల సంబంధం లోనూ (అధికాంశ సందర్భాలలో చట్టం చేత నిర్ణయించబడి రూపొందించబడిన సంబంధం) శ్రమ సామాజిక వ్యవస్థీకరణ లోని తమ పాత్ర లోనూ, తత్ఫలితంగా సామాజిక సంపద లో తాము పొందే భాగం యొక్క పరిమాణాల లోనూ, ఆ భాగాన్ని సంపాదించే పద్ధతుల లోనూ పరస్పరం భిన్నమైన విశాల ప్రజా బృందాలు” [అను. నిడమర్తి ఉమా రాజేశ్వర రావు: 1987:202] సామాజిక వ్యవస్థలో ఉన్న వర్గ పోరాటాలను అంతమొందించడం దీని లక్ష్యం. భిన్న వర్గాలను నిర్మూలించని పక్షంలో ఎల్లకాలం వర్గ పోరాటాలు తప్పవని లెనిన్ విశ్లేషించారు.

---

① "The history of all hitherto existing society is the history of class struggle" [మా॥ఎం. ఏంగెల్స్-శిద్ధ: 1964-88: 187]

"ఇది శత్రు వర్గ సమాజం కనుక ఈ ఉభయ వర్గాల మధ్య ఘర్షణ సమాజం. ఈ ఘర్షణనే మార్క్సిస్టు వర్గసంఘర్షణ లేదా వర్గపోరాటం అని పిలుస్తూ ఉంటారు." [ఏటుకూరి ప్రసాద్:1986:13] అని రాంభట్ల కృష్ణమూర్తి అన్నారు. వర్గ సమాజంలో పరస్పరం సంఘర్షించుకోవడం స్వాభావికం. సంఘర్షణ గత చరిత్ర పుటల్ని మార్చడానికి మార్క్సువాదం, అభ్యుదయ కవిత్వం శ్రామికులకు అండగా నిలిచాయి. కవిత్వ సృజన ద్వారా శ్రామిక వర్గ చైతన్యంతో 'వర్గరహిత సంఘ స్వర్గం' అయిన మహాప్రపంచాన్ని నిర్మించ తలచిందని ఆయన అభిప్రాయ పడ్డారు.

1 **కవితానుశీలన:**

'ఏ దేశ చరిత్ర చూచినా
ఏమున్నది గర్వకారణం
నరజాతి చరిత్ర సమస్తం
పరపీడన పరాయణత్వం' [మహాప్రస్థానం - దేశచరిత్రలు]

వర్గ సంఘర్షణ లక్షణంగా 'కమ్యూనిస్టు మ్యానిఫెస్టో'లో పేర్కొన్నట్లుగా ప్రపంచం లోని అన్ని వర్గ దేశాలలోను ఒక వ్యక్తి మరొక వ్యక్తిని పీడించడం కన్పిస్తుందనే అభిప్రాయాన్ని శ్రీశ్రీ మార్క్సిస్టు దృక్పథంతో చారిత్రక పరిణామాలను, మానవ జీవిత చరిత్రను ప్రకటించారు.

'రెండు ప్రపంచాల మధ్య
రెండు స్వభావాల మధ్య
రెండే వర్గాల మధ్య
సాగుతున్న సంఘర్షణ' [వజ్రాయుధం – ఖానిసల దండయాత్ర]

భిన్న శక్తుల మధ్య సంఘర్షణను వర్గసంఘర్షణగా ఆవంత్స సోమ సుందర్ పై విధంగా చిత్రించారు.

'అనాదిగా సాగుతుంది
అనంత సంగ్రామం
అనాథుడికీ, ఆగర్భ
శ్రీమంతుడికీ మధ్య' [అగ్నిధార – అనంత సంగ్రామం]

అనాథుడికీ, ఆగర్భ శ్రీమంతుడికీ మధ్య జరిగే అనంత సంగ్రామానికి 'వర్గ సంఘర్షణ' యే మూలమనే భావనను దాశరథి కృష్ణమాచార్యులు వ్యక్తం చేశారు.

'అష్ట దరిద్రుడికీ ఆగర్భ శ్రీమంతుడికీ
జరుగుతున్న పోరాటం ఇది!
మూంజికీ చెడుకూ మధ్య
సాగుతున్న సంగ్రామం ఇది!' [సర్పయాగం – మేలుకొలుపు]

అష్ట దరిద్రునికీ ఆగర్భ శ్రీమంతుడికీ మధ్య అనాదిగా జరుగుతున్న పోరాటం. న్యాయానికీ, అన్యాయానికీ మధ్య జరుగుతున్నట్లు రెంటాల గోపాలకృష్ణ చిత్రించారు.

'ఇదిగో...... ఇటు చూడు!
ప్రజావిప్లవం జ్వాలై —
కూలి మొలకలనెన్నో
సునాయంగా చిదుక కొట్టి
రక్తంతో రంగరించి
ధనస్వామి పాదమూలల -
పారాణిని పూస్తున్నది!
చూస్తున్నావా నేస్తం? - [వజ్రాయుధం - శ్వాసజ్వాల]

పెట్టుబడిదారీ సమాజంలో కార్మికుల శ్రమను దోచుకోవడాన్ని నిరసిస్తూ, శ్రమజీవుల వ్యాకులాలను కదిలించి వర్గపోరాటాన్ని ఆవంత్స సోమసుందర్ చిత్రించారు.

'దోపిడిని అంతమొందించాలంటే అత్యధికులైన ప్రజల మేలు కోసం అల్ప సంఖ్యాకులైన యజమానులకు, భూస్వాములకు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా, దోపిడీకి గురి అవుతున్న శ్రామిక వర్గానికి రాజకీయ పరిపాలన అవసరమని'(1) లెనిన్ అన్నారు. సామాజిక వ్యవస్థలో చాలా తక్కువ మంది అయిన భూస్వాములు, పెట్టుబడిదారులు, యజమానులు మాత్రమే

---

"The exploited class need political rule in order completely to abolish all explotation i.e. in the interests of the vast mejority of the people, and against the insignificant minority consisting of the modern slave-owners - the land lards and capitalists [Lenin! : 39]

వర్గ సమాజాన్ని కోరుకుంటున్నారు. ఎక్కువ మంది కవులు, సాధువులు, గ్రామీణులు వర్గరహిత సమాజాన్ని కోరుకుంటున్నారని ఆయన అభిప్రాయాన్ని బట్టి తెలుస్తుంది.

'చిన్న చిన్న చీమలూ వర్గీరా
రకాల భుజం అనుకోండి
బలవంతమైన సర్పం
గెలా ఎటి సెటా.' [ల్యాకేపిటా 2 వమ్ - పెద్దముల్లు]

బూర్జువా వర్గానికి 'సర్పం' శ్రామిక వర్గానికి 'చీమలు' ప్రతీకలుగా గ్రహించి వారి మధ్య వర్గ సంఘర్షణను చిత్రిస్తూ, చీమలన్నీ ఒక్కటైతే పాములను బంధించగలవని ఆయన పై విధంగా చెప్పారు. 'ప్రపంచ కార్మికులారా! ఏకం కండి, పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప' అన్న మార్క్స్ మాటల స్ఫూర్తితో కవి ఈ అభిప్రాయాన్ని చెప్తుంటారు.

'దేశ పటాన్ని తిరగేసినట్లై
సామంతుల చెప్పులు కింద
దరిద్రుడి మోసిన్పై ధరించిన ఆకుల కాంతులా
దానవుల సంతోషా
బ్రతుకులూ నుంచి కాబోతున్న చెల్లుల బానిసగా
అధర్మపు పానగా
దేశపటం!' [తెలంగాణా - ప్రస్తావన]

బూర్జువా వర్గానికి చెందిన సామంతులను చెప్పులు కిందలా పోల్చి వారి దోపిడీ విధానాన్ని తీవ్రంగా నిరసించారు, ఆర్థిక, సాంఘిక అసమానతలతో దేశం నలిగిపోయిందని రాజకీయంగా వెనుకబడిందని కొండూర్తి ఆంజనేయులు పై విధంగా ప్రశ్నించారు.

శతాబ్దాల వెనుకటి
చాకలి
చరిత్రలో
రారాజులు
చూసిందే
ఈ రోజున జరుగుతోంది
అదే అదే
ఆనాటికీ ఈనాటికీ
అదే అదే
కొద్దిమంది లోకాన్నంతా
కొల్లగొట్టుకొని
అదా విధానం !' [సంయోగం - జరుగుస్తుంది]

చరిత్ర తిరగేస్తే గత కాలంలో రాజులు - సేవకులుగా కన్పిస్తారు. ఆధునిక కాలంలో పెట్టుబడి దారులు - కార్మికులు, భూస్వాములు - రైతు కూలీలు, యజమానులు - బానిసలుగా ఉన్నారని కొందరు పైవిధంగా చెప్తారు.

మానవ చరిత్రలో రెండు వర్గాల మధ్య నిరంతరం విప్లవ పోరాటం జరుగుతోంది. బలహీనులు బలవంతులపై తిరుగుబాటు చేయడంలో విప్లవ వీరులు వీర మరణం పొందుతూనే ఉన్నారు. 'నరచరిత్ర తిరగవేసిన, ప్రళయ సమర సంఘర్షణ, జారిన వీరుల రక్తం' అని 'రఘుపాదా' లాగి 'ఏజిగా ఈకాలంలో' అనే కవితలో అనిపెట్టి సుబ్బారావు చెప్తారు.

## 5.1 వర్గ చైతన్యం : హిందీ

5.1.1 **పరిచయం:** తెలుగులో 'వర్గ సంఘర్షణ'ను హిందీలో 'వర్గ చైతన్యం' అని వ్యవహారంలో ఉంది. శత్రు వర్గ సమాజంలో అట్టడుగు వర్గానికి అసమానతలను, అన్యాయాలను సామాజిక వాస్తవాలుగా గుర్తించి చైతన్యవంతులుగా తయారు చేసిన తర్వాతనే వర్గ సంఘర్షణలో పాల్గొంటారు. కాబట్టి ముందు అణచివేత వర్గాన్ని చైతన్యవంతం లోకి తీసుకు రావడమే ప్రగతివాద కవుల లక్ష్యం. ప్రగతివాద కావ్యాల్లో వర్గ చైతన్యాన్ని కవులు విపులంగా చిత్రించారు.

5.1.2 **కవితానుశీలన:**

'उसका है गुलाब
लगा है कुकुरमुत्ता' [जुही की कली : कुकुरमुत्ता]

గులాబి ప్రసిద్ధ భావ సౌందర్య బోధకు ప్రతీకగాను కుక్కగొడుగు శ్రామిక సౌందర్య బోధకు ప్రతీకగాను ఛాయావాద, ప్రగతివాద కవులు గ్రహించారు. సామాజిక ఔన్నత్యంలో గులాబి స్థానం మహోన్నతమైంది. దానిని ధనిక వర్గం ఆక్రమిస్తుంది. కుక్కగొడుగును సామాన్య మానవుని జీవన వాస్తవికతకు ప్రతీకగాను ప్రగతివాద కవులు గ్రహించారు. కుక్కగొడుగుకు ఆ స్థానం ఛాయావాద కవులు కల్పించలేదు. దానికి సముచిత స్థానం కల్పించాలని శ్రామిక వర్గం ఆశిస్తుంది. ఛాయావాద సౌందర్య బోధనను ప్రతిఘటిస్తూ, వర్గ చైతన్యాన్ని వెలిబుచ్చుతూ నిరాల కొత్తదనాన్ని ఆవిష్కరించారు. గులాబి స్థానంలో కుక్కగొడుగును నాటుకుని ఆయన ప్రతిపాదించారు.

'अधिकांश मानव-समाज का जीवन -
रद्दी की टोकरी का जीवन है
श्रद्धाहीन, अर्थहीन
बेकार चिरकुटे कतरों सा पड़ा है' [युगान्त - युगवाणी ग्राम्या]

మానవ సమాజంలో ఎక్కువ మంది ప్రజలు శ్రద్ధ, జ్ఞానం లేని చిరిగిన జీవితాలను బలవంతంగా ఈడ్చుకొస్తున్నారు. ఈ దరిద్ర కాలాన్ని ముక్కలు చేయాలని సుమిత్రానందన్ పంత్ ఈ కవితలో తమ జాలిని బలమైన సాగరాన్ని చూపించారు.

'अधिकाधिक संख्या में लोग बेकार आये दिन
अधिकाधिक होते चले जा रहे हैं।
और पूँजी खींच-खींच कर कुछ व्यक्तियों की
मुट्ठी भर पूँजीपति पहले से अधिक मोटे
होते जा रहे हैं।' [धरती - धरती]

శాస్త్రీయంగా, సాంకేతికంగా దినదినాభివృద్ధి చెందుతున్న ఈ యుగంలో పెట్టుబడిదారులు అధికంగా అభివృద్ధి చెందుతున్నారు. వారిని అభివృద్ధి నిరోధకులుగా, ఉత్పత్తి శక్తులను (శ్రామికులు) అభివృద్ధి శక్తులుగా చూడాలని బాలకృష్ణ శర్మ ఈ కవితలో శ్రామిక వర్గ పక్షాన్ని చూపించారు.

'पूँजीवादी युग में आज
है शोषक रोग समाज।
घर बाहर सब जगह लुटेरों
का दिखता है राज।' [प्रलय सृजन]

పెట్టుబడి దారి సమాజంలో కార్మికులు,
కర్షకులు, వ్యవసాయ కూలీలు దోపిడీకి గురి అవుతూనే ఉంటారు.
శ్రామికులంతా కంటికి కునుకు లేకుండా శ్రమించి అర్థాంతరమైన జీవితాన్ని
గడుపుతున్నారు. కాబట్టి పెట్టుబడిదారులు శ్రామికులను ఎల్లప్పుడు
దోపిడీ చేస్తూనే ఉంటారని శివమంగళ్ సింహ్ సుమన్ ఈ కవితలో
చిత్రించారు.

'शोषक गण रोते हैं
मिलकर उन चतुरों से
बुद्धि और विद्या का
करते हैं विक्रय जो
करते अत्यन्त कुटिल
अथक यत्न श्रम अट्टर
जनता के शोषण का
आयोजन विविध भाँति ।' [नव संस्कृति-भूमि की अनुभूति]

నేటి సమాజంలో దోపిడీ వర్గం ఎలా ఎక్కువై
విద్యను, విజ్ఞానాన్ని అమ్ముకొని జీవిస్తున్నారు. కర్మాగారాలలో పనిచేసే
కార్మికులకు, యంత్రాలకు విరామం ఉండదు. కాని శ్రమకు తగ్గ
ఫలితం ఇవ్వడం లేదు. ఉత్పత్తి శక్తులకు న్యాయం జరుగుటలేదని
ఈ సామాజిక అసమానతలను జగన్నాథ్ ప్రసాద్ మిలింద్ ఈ కవితలో
పరిశీలనా దృష్టితో చెప్పారు.

'नाता है
मैं के लगाते हुए
दोष है किस के दामन का?

'नारी प्रकृति तन पर मणिमय आभूषण' [नया पथ]

ధనికులు - దరిద్రులు, ధనిక వర్గం - దరిద్ర వర్గం అనే వ్యత్యాసాన్ని ఈ సామాజిక వ్యవస్థ సృష్టించింది. ప్రజా పీడకులు కష్టపడి సంపాదిస్తారు, ఆభరణాలకు, ఐశ్వర్యాలకు పాల్పడి కొంత కాలం ఈ భోగాలను అనుభవించగలరా! అనుభవించలేరు. నిరర్థకంగా ఉన్నప్పుడు ప్రజా పీడకులు సమానంగా జీవిస్తారని నాగార్జున్ పై కవిత ద్వారా సందేశాన్ని ఇచ్చారు.

'कमल है आसन
उल्लू है वाहन
इन्द्र, अरुण, वरुण, मरुत, कुबेर है पुजारी।
जय जय हे महारानी
कुबेर की भरो पानी।
आपकी चितवन है प्रभु की खुमारी
महलों में उजाला
कुटियों पर पाला,
कर रहा तिमिर प्रकाश संचारी।' [लक्ष्मी : नया पथ]

పాలకులు పాలితులకు ప్రభువులాంటి వారు. వారు ఏమి చెప్పినా వేదమని, శాసనమని భావించాలి. పాలకుల మేడల్లో రాత్రంతా పగలుగా వెన్నెల్లా వెలుగులు ఉంటుంది. పాలితుల గుడిసెల్లో పగలు కూడా చీకటిలాగా ఉంటుంది. పాలితులు ఈ విధంగా కఠినమైన జీవితాన్ని అనుభవించటానికి కారణం పాలకులేనని నాగార్జున్ పై కవితలో విశ్లేషించారు.

'जब बाप मरा। तब यह पाया भूखे किसान के बेटे ने
घर का मलबा, टूटी खटिया, कुछ हाथ भूमि, वह भी परती।'

[युग की गंगा - पैतृक संपत्ति]

వ్యవసాయక రంగంలో భూస్వాముల అధికారంలో రైతులు, కూలీలు ఎన్నో సమస్యలను సహిస్తున్నారు. రైతు అప్పులు చేసి ఆత్మ హత్యలు చేసుకుంటారు. లేదా పెద్ద కావలసి కూలీలుగా బాధ్యతలు స్వీకరిస్తారు. కాని లేని చాలా కొన్ని గౌరవం ఉండదు. బంజరు భూమిని కష్టపడి కింది భూస్వాములు తమ చేతులలోకి తీసుకుంటారు. ఈ రైతు బిడ్డ ఆకలితో అలమటిస్తున్నాడని కేదార్ నాథ్ అగ్రవాల్ ప్రకటనలో రైతుల దీనగాథను వర్ణించారు.

'मानव का मानव
पी रहा आज है शोणित
भीषण शोषण के
अन्दर दाँतों, जीभों से
रुका कैद भी नहीं
दिखता है ऐसी कोई टर
× × × × × ×
ये शोषक मानव
मानवता के क्षत-विक्षत
वक्ष: स्थल पर है
किया आघात तांडव
करके रौरव निर्मित' [भूमि की अनुभूति: डॉ. विश्वने-तकरा]

సామ్రాజ్య ప్రాబల్యమైన సమాజంలో ఒక వ్యక్తిని మరొక వ్యక్తి పీడించడం, ఒక జాతిని మరొక జాతి దాడి చేయడం మానవ సమాజమైపోయింది. సమాజంలో మానవత్వానికి స్థానం లేదు. ఇది విప్లవం ద్వారా సాధ్యమవుతుందని జగన్నాథ ప్రసాద్ మిలింద్ పై కవితలో వర్ణించారు.

'जमींदार है, साहूकार है, बनिया है, व्यापारी है,
अंदर-अंदर विकट कसाई बाहर खद्दरधारी है।'

[प्यासी पथराई आँखें]

బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థలో జమీందారులు, వడ్డీ వ్యాపారులు, వైశ్యులు, వ్యాపారులు సంఘసేవకులుగా చలామణీ అవుతున్నారు. తమ సేవకోసం ఇతరులను వాడుకుంటారు. వారు ఖద్దరు ధరించిన రాజకీయ నాయకులని వర్గసమాజ స్వభావాన్ని నాగార్జున్ పై కవితలో అల్పాక్షరాలలో అనల్పార్థంగా చెప్పారు.

'उदर खानों के लिए खाकर मधुर पकवान
और मानव के लिए कामकाजी, श्रमदान
रहे न होगा, अब न कागज की चलेगी नाव
निकट छंद छंद में किया है जगत का निर्माण।'

[मजदूर]

నేటి వర్గసమాజంలో పెట్టుబడిదారీ వర్గం నేటి మానవులను నడిపిస్తుంది. మానవేతరమైన ప్రాణులలో ముఖ్యంగా కుక్కను, పిల్లిని అమితంగా ఆదరిస్తారు. శ్రామికుల్ని జంతువుల కంటే హీనంగా చూస్తున్నారని సురేంద్ర కుమార్ శ్రీవాస్తవ్ పై కవితలో ఉన్నత వర్గాన్ని, ఆ వర్గ స్వభావాన్ని వాస్తవికంగా చెప్పారు.

అభ్యుదయ కవిత్వంలో 'వర్గసంఘర్షణ' లక్ష్యంగా తెలుగు-హిందీల్లో వివిధ కవులు తమ భావాలను వాస్తవికంగా చెప్పారు. వర్గభేదాన్ని, వర్గవైషమ్యాన్ని విశ్లేషించారు. ఇటువంటి భావాలు కిందివి.

## 5.2 విప్లవ ప్రస్థానం : తెలుగు

5.2.1 **పరిచయం:** 'విప్లవం' అంటే మార్పు. రెండు విరుద్ధ శక్తుల మధ్య సంఘర్షణగా పరిణామం చెందేది. కాని మార్క్సిస్టు పరిభాషలో విప్లవం అను పదానికి నిర్దిష్టమైన అర్థం ఏర్పడింది. "విప్లవం అనే పదం ఒక ఆకస్మిక, గుణాత్మకమైన మార్పు అనే అర్థాన్ని స్ఫురింపచేస్తుంది. పాలక వర్గం మరియు పాలిత వర్గం యొక్క అభిరుచులకు ఆకాంక్షలకు మధ్య జరిగే సంఘర్షణల వల్ల జనించిన ఉద్రిక్తతల విస్ఫోటనానికి ప్రధానాంశం"[1] [డా॥ ఎస్వీ సత్యనారాయణ: 1991: 10] అధికారంలో ఉన్న భూస్వామ్య, పెట్టుబడిదారీ వర్గాలను అంతమొందించాలని దృష్టితో శ్రామిక వర్గం జరిపే పోరాట ప్రక్రియను విప్లవం అనవచ్చు.

"విప్లవం అంటే విందూ కాదు, వ్యాసరచనా కాదు, బొమ్మలకు రంగు వేయడమూ కాదు. బట్టకు అల్లిక వేయడమంత తేలికైనది కాదు, అది అంతగా నాగరికమైనది కాదు, నెమ్మదిగా సాగేది కాదు, మృదువైనదీ కాదు. ప్రశాంతమైన దంత కంటేనూ కాదు, దానికి దయా దాక్షిణ్యాలు లేవు, గౌరవ మర్యాదలతో దానికి పనిలేదు, అది అణకువగా లోబడి ఉండేది కాదు, ఔదార్యం చూపేది కాదు, ఒక వర్గాన్ని మరొక వర్గం బల ప్రయోగం ద్వారా కూలదోసే సాయుధ పోరాటమే విప్లవం"[2] [డా॥ యం. రఘురామిరెడ్డి: 1984: 88: 204] అని మావో అన్నారు. నియంతృత్వ అధికార వర్గాన్ని

---

① మూలం: Encyclopedia of socail sciences [vol: 13] The Mac millan co. New York c page No. 367

② మూలం: మావో సూక్తులు: 16

శ్రామిక వర్గ నియంతృత్వం తో కూడుదాని శ్రామిక రాజ్యంగా మార్చడమే విప్లవమని ఆయన అన్నారు.

"వర్గాల అంతం ముఖ్యమైనా 'నిర్ణయాత్మకమైనా' అయిన ప్రతిపాదనలను పెట్టుబడి మీద ఆధారపడిన రాజకీయ మార్పుల ద్వారా మాత్రమే ఏర్పడటం సాధ్యం. ప్రత్యేకించి శ్రామిక వర్గపు మౌలిక ఆర్థిక ప్రయోజనం బూర్జువా వర్గ నియంతృత్వ స్థానంలో శ్రామిక వర్గ నియంతృత్వాన్ని ప్రవేశ పెట్టే రాజకీయ విప్లవం ద్వారా మాత్రమే తీరగలదు"[1] [అనువాదం: నిడమర్తి ఉమా రాజేశ్వర రావు: 1987: 105] అని లెనిన్ అన్నారు. శ్రామిక వర్గ రాజ్యంగా మారాలంటే రాజకీయ విప్లవం రావాలని ఆయన అన్నారు.

ప్రపంచ విప్లవాలుగా 'అమెరికన్ విప్లవం', 'ఫ్రెంచి విప్లవం', 'బ్రిటిష్ విప్లవం', 'రష్యన్ బోల్షివిక్ విప్లవం' విఖ్యాతమైనాయి. వీటి ప్రభావాన్ని 1917 లో వచ్చిన 'రష్యన్ బోల్షివిక్ విప్లవం' ప్రపంచంలోనే మొట్టమొదటి శ్రామిక విప్లవంగా చరిత్రలో ఆలేఖ్యమైనది.

"ఈ విప్లవాన్ని ప్రారంభించిన గొప్ప గౌరవం రష్యన్ శ్రామిక వర్గానికి దక్కింది. అయితే రష్యన్ శ్రామిక వర్గం తన ఉద్యమమయినా, విప్లవమయినా --- ప్రపంచ విప్లవకర శ్రామిక వర్గ ఉద్యమం లో

---

(1) The basics of Marxist-Leninist theory: మూలం

ఒక భాగం మాత్రమే ఉన్న విషయాన్ని మరచి పోకూడదు" [అను వాదం: నిరమర్తి దేవా వాత్సాయిరాజు: 1987: 132] అని లెనిన్ అన్నారు. రష్యాలో విప్లవం విజయవంతం అయినప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా నిరంతరాలని ఆయన అభిప్రాయపడ్డారు.

3.2 <u>కవి అనుశీలన</u>: భిన్న వర్గాలున్న ఈ సమాజంలో పాలనని నిర్వహించాలంటే శ్రామిక వర్గాలు దోపిడీ చేసే వర్గాలపై తిరుగుబాటు చెయ్యక్క తప్పదని, అది సాంఘిక, రాజకీయ విప్లవాల వల్లనే సాధ్యమవుతుందని భావించిన సమ్యవాదులు సాహిత్యం ద్వారా విప్లవ ప్రచారం చేశారు.

'విప్లవాలు చరిత్ర చోదక వాహనాలు'(1) [ఘూ. ముల్లరామచంద్రారెడ్డి: 1979: 201] అని కారల్ మార్క్స్ అన్నారు. గతాన్ని ఛిద్రపెట్టి నూతనత్వాన్ని సృష్టించుకుంటూ సాగేది విప్లవం అని ఆయన అన్నారు.

'పదండి ముందుకు!
పదండి తోసుకు!
ప్రభంజనంలా హోరెత్తండి!
భావ వేగమున ప్రసరించండి!
వర్షుకాభ్రముల ప్రళయఘోషవలె
పెళ పెళ పెళ పెళ విరుచుకు పడండి! [మహాప్రస్థానం: మహాప్రస్థానం]

• శ్రామిక జీవులు ఏకమై దోపిడీ వర్గాలపై తిరుగుబాటు చేసి మరో ప్రపంచం నిర్మించాలని శ్రీశ్రీ విప్లవ చైతన్యాన్ని ప్రబోధించారు.

---

(1) K. Marx and F. Engles selected works Vol-1 Page-277

'అదుగో అదుగో చూడు
అదుగో అదుగో కోడు
పట్టించాలా మందు
మట్టించాలా గన్ను' [వ్యక్తిత్వాలు: సింహాలు]

దానికి ఏనాటి శ్రామికులకు కోపం వస్తుంది. దానికి శక్తిని చూపిస్తూ, తుపాకీల మందును ఎక్కించి కాల్చండని ఆయన వారిని ఉత్తేజితులను చేస్తున్నారు.

'యుగ ధర్మం! చైతన్యం - జన హృదయం: పోరాటం
అరుణ బాట! అరుణ బాట!! అరుణ బాట - ఆవృతా!!!'
[వజ్రాయుధం - సమధర్మం]

ఆచరణల సాధనను గుర్తించిన శ్రామికులు ఈ యుగంలో అరుణ బాట బాటను ఎగరేయ్యాలని, అది మన ధర్మంగా, మానవతగా భావించాలని ఆ వర్గాన్ని సామ సుందర్ ప్రబోధించారు. 'హేతువాదం సాయం తో సామాజిక చైతన్యం ముందుకు దారి చూపుతుంటూ, బహు కల్పితమైన రాజకీయ వాదాలను ప్రశ్నలు వేస్తుంది ఆచరణం'① [ఏనుగు - రామస్వామి, రామచంద్రారెడ్డి: 1979: 201] విప్లవమని ఏంగెల్స్ అన్నారు.

'గుడిసె గుడిసెకు బొబ్బ మండించు
గుడిసె గుడిసెకు కోట నిర్మించు మావంటి' [ఓ కవితా - మావంటి! మావంటి! వెంటి మానవులారా!]

① F engles anti duhring, Moscow: 1969: 220

పీడితులు, బాధితులు సంఘటితమయి పోరాడాలని ఎలిశెట్టి సుబ్బారావు విప్లవ ప్రబోధం చేశారు. 'విప్లవాలు దోపిడీ చేయబడే పీడిత ప్రజల ఉత్సవాలు'① [అనువా. రాచమల్లు రామచంద్రారెడ్డి: 1979: 201] అని లెనిన్ అన్నారు.

'ఎలాంటి ప్రతీకార సంకల్పంతో ఎర్రబడ్డ హస్తాలు: సహస్ర సహస్రాలు
ఎలాంటి పీడనలో అగ్నిగా మారిన గుండెలు, కణకణించు కళ్ళు
ఎగరేయండి నిప్పు ముద్దలు, ఉరుకు కొండ శత్రు శిబిరాల మీద
ఎగరేయండి ఎగ శిఖరాలపై అరుణారుణ జెండాలు, నేల తల్లి నవ్వు'
[ఉదయిని: మహోద్యమాలు]

ఉరుకు పర్వతాలుగా స్థిరపడిన బూర్జువా, పెట్టుబడిదారి వ్యవస్థ పై అగ్నిగా మారి నిండిన గుండెలతో, ఎర్రబడ్డ చేతులతో ఆకాశ పూర్తిగా అరుణారుణం చేయమని గంగినేని వెంకటేశ్వరరావు విప్లవ భావాలను ప్రకటించారు.

'నేల మీదికి విసిరేసిన రబ్బరు బంతి
కసి కొద్దీ నీ మీదికి వస్తుంది
గండు పిల్లి చావబోయే ముందు
సింహం కళ్లు పీకేస్తుంది' [తెలంగాణ - రాయబార]

'గండు పిల్లి' శ్రామికులకు ప్రతీక. దానిని గదిలో నిర్బంధించి కొట్టినప్పుడు తప్పించుకొనే అవకాశం లేదని గ్రహించి పులిగా మారుతుంది. బంతిని నేలపై ఎంత వేగంగా విసిరితే అంతే వేగంగా పైకి లేస్తుంది. దోపిడికి గురి అవుతున్న శ్రామికులు సహించలేక తిరుగుబాటు చేస్తారని కొండూరి ఆంజనేయులు ప్రకటించారు.

① V.I Lenin collected works Vol-9 Page-113

'మానవ మేధస్సుకు
సంకెళ్ళను
తగిలించిన
గత సాంఘిక
శిలా శాసనం
పడ గొట్టను
పగిలిన నా నిప్పుల కంఠం
పలికిన విప్లవ గీతం' [సమాగరా :- నాశిలం]

మానవ మేధాశక్తికి సాంప్రదాయం సంకెళ్ళు తగిలించి సంఘానికి చేస్తున్న మోసాన్ని పడగొట్టడానికి పై విధంగా విప్లవ గీతం పాడుతున్నారని రామదాసు చెప్పారు.

'జాగ్రత్త భుజంపై తుపాకి
అదే మన పంచ ప్రాణం!
మొలలో తూటా బెల్టు!
అదే అదే మన సర్వస్వం
- - - - - - - - - - - -
ఇకడ కాదు ముక్కు చీదేది
నడువ్ కామ్రేడ్
ఇప్పుడు కాదు కాళ్ళు కుంటటం
దళంలో కలిసి పదవయ్యా' [ఉదయిని – అర చెలూరి మల్లయ్య]

విప్లవ వీరులు ఉద్యమంలో పాల్గొన్నప్పుడు వారి సాధక-బాధకాలు హృదయ విదారకంగా ఉంటాయని గంగినేని వెంకటేశ్వరరావు విశ్లేషించి చెప్పారు. "ప్రతి వ్యక్తి యొక్క సాంఘిక జీవితమే అతని చైతన్యాన్ని నిర్ణయిస్తుంది" [కాం.పా! 1986: 4] అని కారల్ మార్క్స్ చెప్పారు. వర్గ సమాజ చరిత్రను బట్టి అట్టడుగు వర్గంలోని వారి జీవన సమస్యలు చైతన్యవంతం చేస్తాయి. కవులు తమ రచనల ద్వారా ప్రభావితం చేయ ప్రయత్నిస్తారు. కవి కోరేది సంఘ జీవి.

"కమ్యూనిస్టు కవిత్వం సంపూర్ణమైనది. మానవుడు తన అవసరాన్ని ఎంత చైతన్యంతో స్వీకరిస్తాడో, అదే చైతన్యంతో బాటు బాహ్య వాస్తవికతను స్వీకరిస్తాడు కనక" [రాంశా : 1986 : 5] అని క్రిస్టోఫర్ కాడ్వెల్ అన్నారు. అభ్యుదయ కవి సామాజిక వాస్తవికతను అన్వేషించి, మానవ కనీస అవసరాలను అధ్యయనం చేసి కవిత్వం రాస్తాడు. కాబట్టి సమగ్రమైనదని చెప్పవచ్చు.

## 5.2 విప్లవచైతన్యం : హిందీ

1 **పరిచయం:** తెలుగులో 'విప్లవ ప్రబోధం' ఒక లక్షణమైతే హిందీలో 'విప్లవ చైతన్యం' అని సమానార్థకంగా ప్రయోగించారు. ఈ పదాల మధ్య భావం ఒకటే అయినా పద సాదృశ్యంలో చిన్న భేదం ఉన్నట్లు చెప్పవచ్చు. సామాజిక సమస్యను బోధించి ప్రభావితం చేయడం ప్రబోధం. విషయ బోధన ప్రభావంతో స్పందించి విజృంభించడం చైతన్యం. అయినా తెలుగు - హిందీ అభ్యుదయ కవుల దృక్పథం ఒకటే.

2 **కవితానుశీలన :**

"मैं जनता के शोषकों का फाड़ता हूँ
सूदखोरों का
मिलों के मालिकों का
मैं धरम के साम्प्रदायिक आक्रमण से मारता हूँ
और उनके अपहरण की
दिग्विजयी सभ्यता को
सर्वहारा की नवोदित सभ्यता से जीतता हूँ।
[मोरचे पर - फूल नहीं रंग बोलते हैं]

సామాజిక అభివృద్ధి రంగాలన్నింటిలో గాను దళితులను పీడించి, శ్రమను దోపిడి చేసే యజమానులను, భూస్వాములను సామ్రాజ్యవాద సిద్ధాంత ప్రభావంతో అంతమొందించి ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమానత్వం నిర్మించాలని కేదార్‌నాథ్ అగ్రవాల్ విప్లవ చైతన్యాన్ని పై కవితలో చెప్పారు.

'સામ્રાજ્યવાદી ઔર પૂંજીવાદી
મિલે હુએ અપની બરબાદી
જો આજ લૌંક કરતે હૈં
આજ તોડને કો ઉનકા મન
ઉબકર દલિત સમાજ ચલા હૈ। [ભારતી]

ఆర్థిక, సాంఘిక, రాజకీయంగా వెనుకబడ్డ అన్ని కులాల వారు దళితులే. ఈ దళితుల శ్రమను దోపిడి చేస్తూ అనేకాల నుండి ఇతర రంగాలలో పై వర్గం మాత్రమే అభివృద్ధి చెందుతుంది. వెనుకబడ్డ కులాలలో విద్య, విజ్ఞానం సమకూర్చి, జాతికి జరుగుతున్న అన్యాయం, అక్రమాలను అరికట్టాలంటే పెనుమార్పులతో నిండిన ఈ వ్యవస్థపై తిరుగుబాటు చేయాలని త్రిలోచన శాస్త్రి పై కవిత ద్వారా విప్లవ చైతన్యాన్ని ప్రబోధించారు.

'જલ્દ-જલ્દ પૈર બઢાઓ આઓ
આજ અમીરોં કી હવેલી
કિસાનોં કી હોગી પાઠશાલા
ધોબી, પાસી, ચમાર, તેલી
ખોલેંગે અંધેરે કા તાલા
એક પાઠ પઢેંગે ટાટ બિછાઓ।' [કેના]

దళితుల బతుకుల జీవితాలలో జాగృతిని వెలిగించడానికి మార్క్సిజం పుట్టింది. దానికి ఉదాహరణగా చెర 'ఏదండీ మనందరం' కవితలు చూసి సంపాదిస్తున్న ధనవంతుల సంగతి తెల్సుకొని, సామాజిక జీవన విధానాన్ని అధ్యయనం చేసి కొత్త మార్గాన్ని అన్వేషిద్దామని విప్లవ చైతన్య స్ఫూర్తిని ఈ కవిత ద్వారా కల్గిస్తున్నారు.

'चाहता हूँ इनका कर देना विषमता की कहानी
हो सुलभ सबको जगत में वस्त्र, भोजन, अन्न, पानी
नव भवन निर्माण हित मैं जर्जरित प्राचीनता का
गढ़ ढहाता जा रहा हूँ।' [विश्वास बढ़ता ही गया]

కార్మిక - కర్షక, పెట్టుబడిదారీ - భూస్వామ్య వర్గాల అసమానతలను తొలగించాలని 'గతితార్కిక చారిత్రక భౌతికవాదం' కోరుకుంటుంది. శ్రామిక వర్గ సమాజ స్థానంలోనే ఒక నూతన సమాజాన్ని నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రజా చైతన్యం, ప్రజా ఉద్యమాల ఫలితంగానే సాధ్యమవుతుందని గ్రహించిన శివమంగల్ సింహ్ సుమన్ జన చైతన్యాన్ని పై కవితలో చిత్రించారు.

'यह प्रलय उन्माद होगी
अब नहीं यह शान्त होगी
यह विषम दुनिया तुम्हारी
आज धराशायी होगी।' [प्रलय-सृजन]

అస్తవ్యస్తంగా ఉన్న సామాజిక వ్యవస్థ మారాలంటే మార్క్సిస్టు ప్రభావంతో వచ్చిన విప్లవం ప్రధానమైనది. సామ్యవాద సిద్ధాంతా

---

గమనిక: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాలజనులు - గిరిజనులు అనే భేద భావం తొలగించి 'దళితులు' అని 1997 లో ప్రకటించింది.

సామ్రాజ్యవాద, పెట్టుబడిదారి విధానాన్ని పోషక వర్గానికి అంకితం చేస్తుంది. శ్రామిక వర్గ చైతన్యాన్ని ముందుకు నడిపిస్తుంది. అసమానత సమాజాన్ని నిర్మూలించి సమానత్వపు సమాజాన్ని స్థాపించే వరకు పోరాటం సాగుతూ ఉంటుందని శివమంగళ్ సింగ్ సుమన్ పై కవిత ద్వారా సామాన్యులను చైతన్యులుగా చేస్తూ ఉన్నారు.

'जिसका श्रम है भूमि उसी की
अन्न उसका धन है उसका,
शासन उसका, संस्कृति उसकी
मानवता का स्वर है उसका।' [भूमि की अनुभूति]

ప్రపంచ దేశాల చరిత్రను అధ్యయనం చేస్తే ఏ దేశంలోనైనా దళితులు శ్రామిక బిడ్డలుగానే కన్పిస్తున్నారు. శ్రమ విలువ విలువ కాని గుర్తించటం తెలియదు. న్యాయాన్ని పరిరక్షించటం లేదు. దానికి కారణం శ్రమను దోచుకుంటున్న భూస్వామ్య-పెట్టుబడిదారి ముద్దు బిడ్డలుగా దళితులు వారి ధనాగారాలను నింపుతున్నారు. ఈ అన్యాయాన్ని సహించని విప్లవవాదులు సిద్ధాంత ప్రభావం తో సరియైన ఫలితం కొరకు పోరాటానికి సిద్ధపడాలని, ఆ తర్వాతనే కూడు, గుడ్డ, గూడు — భూమి, అధికారం లభిస్తాయని జగన్నాథ్ ప్రసాద్ మిలింద్ విప్లవ ప్రభావం పై కవిత ద్వారా కల్పిస్తున్నారు.

'साम्यवाद के साथ स्वर्ण युग करता मधुर पदार्पण
मुक्त निखिल मानवता करती मानव का अभिवादन' [युगवाणी]

శ్రామికవర్గ సామాజిక వ్యవస్థను రూపుమాపి, సామ్యవాద నిర్మాణం జరిగిన తర్వాత మధురమైన స్వర్ణయుగం మొదలవుతుంది. అప్పుడే

అఖిల మానవజాతి విముక్తి లక్ష్యమని, ఆ సమాజానికి లాల్ సలామ్ చెప్తానని సుమిత్రా నందన్ పంత్ వ్యక్తం చేశారు.

## 3. <u>వీరగాథా కథనం</u> : <u>తెలుగు</u>

3.1 <u>పరిచయం</u> : అభ్యుదయ కవిత్వంలో వీరగాథా కథనం ఒక ప్రత్యేక లక్షణంగా ఏర్పడింది. ఈ లక్షణం పేరులాగానే జానపద సాహిత్యంలో 'వీరగాథలు' అనే ప్రత్యేక శాఖ ఉంది. కాబట్టి అభ్యుదయ కవిత్వ లక్షణాన్ని 'విప్లవ వీరగాథా కథనం' అని పిలవడం వల్ల స్పష్టంగా ఉంటుందని భావించవచ్చు.

జమీందారీ, భూస్వామ్య, పెట్టుబడి దారుల ఆధిపత్య సమాజంలో జానపదులు, కార్మికులు, కర్షకులు, కూలీల బతుకు దినదిన గండంగా మారింది. ప్రపంచ దేశాలలో ఈ విధమైన వర్గభేదాలు కన్పిస్తున్నాయి. ఇటువంటి సామాజిక వ్యవస్థను ఛిదముట్టించి, సామాజిక సమానత్వం నిర్మించాలని కొంత మంది వీరత్వాన్ని సమకూర్చుకొని ఎదుర్కొంటున్నారు. ఈ రణరంగంలో ప్రాణత్యాగాలు చేసిన వారి కీర్తి ప్రశస్తులు ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లోను కన్పిస్తాయి. సామ్యవాద సమాజాన్ని నిర్మించడానికి జరిగిన పోరాటాల్లో ఎందరో విప్లవ వీరులు ప్రాణాలు కోల్పోయారు. ఆ త్యాగమూర్తుల గాథలను భావి తరాలను తెలియజేయడం కోసం, స్మరించుకోవడం కోసం

వారి జీవితాల వృత్తాలను వస్తువుగా అభ్యుదయం గ్రహించింది. భారత దేశంలోనే విప్లవ వీరులుగా కీర్తింపబడుతున్న అల్లూరి సీతారామరాజు, ఠాకూర్ చంద్రసింగ్, భగత్ సింగ్ మొదలైన వారిని గూర్చి మన దేశంలో రచనలు వెలువడ్డాయి. అదే విధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకులు వీర మరణం పొందారు.

"మాధవరెడ్డి, కొమురయ్య, కామ్రేడ్ లక్ష్మీనరసయ్య, రఘుపతిరెడ్డి, మీరయ్య, చిన్నారెడ్డి, ఎల్లయ్య, పాపయ్య, మల్లయ్య, సామ్యేలు, లింగయ్య, దస్తగిరి, వినాయకయ్య, కొమరయ్య, ఉమరయ్య, కొండయ్య, అనంతయ్య వంటి చరిత్రకెక్కని వీరజాతులు వారికి నిదా-ర్శనాలుగా కనిపిస్తారు." [కె.వి. రమణారెడ్డి:1955: 25]

"మాధవరెడ్డితో పాటు గెబ్రియల్ పెరిని, భగత్సింగ్ తో పాటు ఫ్యూజిక్ ను పోల్చి వారిని స్మరించుకుంటూ ఈ దృష్టి ద్యోతకమవు-తున్నది" [డా|| సి.నారాయణరెడ్డి:1977: 569] పెరిలాగ మాధవరెడ్డి తెలుగువాడు. గెబ్రియల్ పెరి పేరుగాంచిన ఫ్రెంచి రచయిత. ఆయన 'TOMORROW IS OURS' అన్న పేరుతో అభ్యుదయ గ్రంథాన్ని రాశాడు. ఈ రచయితను రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో నాజీ ప్రభుత్వం నిర్బంధించింది. భగత్ సింగ్ తో పాటు ఫ్యూజిక్ [FUCHICK] చెకొస్లోవేకియా లోని అభ్యుదయ కవి. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో నాజీ ప్రభుత్వం ఇతన్ని

ఉరికంబం ఎక్కించింది. ఈ విధంగా మార్క్సిజానికి ప్రపంచ సామ్యవాద సృష్టి ప్రధాన లక్ష్యం. ప్రపంచంలో ఏ మూలలోనైనా విప్లవ పోరుకైన అభ్యుదయ కవుల కలాలు జీవింపజేసిన వారే. విప్లవ వాదులను ప్రేరేపించినట్లు విప్లవ వ్యాఖ్యానాలను రూపొందించారు. "రెండవ యుద్ధములో హిట్లరు యుద్ధ మంత్రిగా నున్న గోరింగ్, ప్రచార మంత్రియైన గోబెల్సుతో పాటు హిట్లర్, నీరో, ఖానులు, సీజరు, జారు, కైజరు వంటి వారు గొప్ప వారి ప్రభుత్వముల సాగించారు" [కె.వి. రమణారెడ్డి: :12]

ఈ జర్మనీ దేశపు ప్రభువు హిట్లర్. సిరిమల్లె (సమాధులు) కట్టించుట కొరకు దేశాలన్నీ బానిసలుగా మార్చి పాలించాడు. సీజర్, నీరో నిరంకుశత్వమైన రోమన్ చక్రవర్తులు, నిరంకుశ జారు చక్రవర్తులు, నరహంత రాక్షసి ఖాన్ చెంగిజ్ ఖాన్ మొదలైన ప్రజాద్రోహులను అభ్యుదయ కవులు తమ రచనలలో ప్రతిఘటించారు.

2 <u>కవి అనుశీలన :</u>

'ఆ తారను పేక నుంచి
తుంపిందే నా చురకత్తి
ఆ జారుని పీక నుంచి
చంపిందే నా పిడిబాకు' [వజ్రాయుధం :- భగత్సింగు]

బ్రిటిష్ ప్రభుత్వం అనే పిడిబాకు విప్లవకారుడైన భగత్ సింగ్ ను ఉరికంబం ఎక్కించి చంపిందని ఆవంత్స సోమసుందర్ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

'విప్లవ శరదాకాశం
వెలిగించిన విద్యుద్దీపం
రామరాజు
హృదయంలో
వెలిగిన స్వాతంత్ర్యజ్యోతి' [నయాగరా - మన్నవలో]

దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సీతారామరాజు సాయుధ విప్లవాన్ని ప్రకటించారు. చివరకు ప్రాణ త్యాగం చేశారు. ప్రజల్లో చైతన్యం తెచ్చే ఏ ఉద్యమమైనా గొప్పదే. అందుకే రామరాజు ఉత్తేజాన్ని, ఉద్రేకాన్ని, త్యాగ ఆశయాన్ని కుందుర్తి పై కవితగా చిత్రించారు.

1946 అక్టోబర్ లో బాలెముల పోరాటం జరిగింది. బాలెముల సూర్యాపేట ప్రాంతంలోని గ్రామం. ప్రజా ఉద్యమాన్ని అణచ-డం కోసం రజాకార్లు పోలీసులు ఆ గ్రామం మీద దాడి చేశారు. స్థానిక సంఘ నాయకులైన కాట్రేడ్ల అనంతయ్య, మట్టయ్యలు కర్రలు చేతబట్టి పోలీసులతో హోరాహోరీ పోరాడారు. ఆఖరుకు సర్కిల్ ఇన్స్పెక్టర్ [illegible] కాల్చిన రివాల్వర్ గుండ్లకు గుర్తై వారిద్దరు వీర మరణం పొందారు.

'మొదటిసారి కొమరయ్య ఫోటో - బహుశ పోరాటంలోన
పత్రికలు ప్రకటించాయి. అదే మనకు మొదటి వార్త
అదే మనకు చివరి వార్త - అనంతయ్య కథ మనకో'
[తెలంగాణా - రాయబార]

అనంతయ్య చనిపోయిన తర్వాత కొమరయ్య కూడ చనిపోయాడని పత్రికలు ఫోటోలతో సహా ప్రకటించాయి. కాని కొమరయ్య అప్పటికి ఇంకా చావలేదని 'తెలంగాణా సాయుధ పోరాటంలో పాల్గొన్న విప్లవ వీరులకు కుందుర్తి పై కవిత ద్వారా తెలియజేశారు.

'అమర వీరుడు మొగలయ్య లాంటి ఎన్నో దేశ భక్తుల్ని
మన జాతి మరచి పోతోంది
అడుగడుగునా అవతరించిన వేలాది మొగలయ్యలను
మన చరిత్ర మరచి పోతుంది' [తెలంగాణా - రజాకార్]

మొగలయ్య లాంటి దేశభక్తుల్ని, త్యాగమూర్తుల్ని మన జాతి ఎల్లప్పుడు స్మరిస్తూనే ఉంటుందని కుందుర్తి వారిని ప్రశంసిస్తూ పై కవితను వ్రాశారు.

"బలవంతులు దుర్బలజాతిని, బానిసలను కావించారు"

శ్రీశ్రీ - దేశచరిత్రలు కవితలో చెప్పారు. విప్లవ వ్యతిరేకుల ప్రతిఘటన దిశగా అభ్యుదయ కవిత్వం కొనసాగింది.

'చెంఘిజ్ ఖాన్, తామర్లేనూ,
నాదిర్షా, ఘజ్నీ, ఘోరీ,
సికందర్లో ఎవరైతేనేం?
ఒకొక్కడూ మహా హంతకుడు
x x x x x x x x x
వైకింగులు, శ్వేత హూణులూ
సిథియన్లూ, పారశీకులూ
పిండారులు, థగ్గులు కట్టరి
కాలానికి కత్తుల వంతెన' [మహాప్రస్థానం - దేశచరిత్రలు]

సామ్యవాద సిద్ధాంతాన్ని వ్యతిరేకించు చారిత్రకారులను

మహా మాంత్రికులుగా వ్యక్తులను, అభివృద్ధికి నిరోధకులుగా జాతులను శ్రీశ్రీ పై కవిత ద్వారా ప్రతిఫలించారు.

తెలంగాణా సాయుధుల అభ్యున్నతికి వ్యతిరేకంగా నిజాం రాజు నియంత్రించాడు. సోమసుందర్ - 'ఖనిపల దండయాత్ర' కవితలో 'ఖబడ్దార్ ఖబడ్దార్, నైజాం పాదుషా హెచ్చరికలకేక పెట్టారు.

'రావణులు, మారీచ
కీచకులు, వంచకులు
- - - - - - - - - -
మిట్టలు, గుంటలూ,
బొర్రలు, గోతింపులూ,
యుగ ధర్మ మిడుతలా
మాట్లలా కలిశారు' [వజ్రాయుధం - ఖనిపల దండయాత్ర]

ఇలా సోమసుందర్ అభ్యుదయ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ సమాజం లోని వ్యావహారిక విప్లవ కారులను నాయకత్వం తెలంగ చేయాలని సోమసుందర్ పై కవిత ద్వారా అభిప్రాయ పడ్డారు.

మొట్టూర్, మునగాల నేలు
ఆర్లోత్రయు మన్న గాండ్లలూ
బిట్టుడిగి ప్రభువు రై
కొట్టాడి పేదల ప్రాణాల్తో
చెల్లాడి.
• మాట్లాడితే, బాయ్
నెత్తురు చూపి : ఎన్నాళ్ళు : [అగ్నిధార - దాశరథి]

నియంతలుగా ప్రపంచమంతా పేరు గాంచిన వారి కుమాయులు ఈ పైవర విమర్శం ఇంకెన్నాళ్ళు సాగదు. పేదలు

ము వ్యవస్థలపై తిరుగుబాటు చేయడానికి సిద్ధమయ్యారు. వారు విప్లవ వీరులుగా ప్రాణాలు అర్పిస్తున్నారని దాశరథి కృష్ణమాచార్యులు పై కవితలో జమీందారులను వ్యతిరేకిస్తున్నారు.

'సారా, సీజర్, హిట్లర్
ఈ బల మేతం మది
ప్రాణ విషం కక్కారట్లు:
కావాలట్లు:' [ అగ్నిధార – [illegible] ]

సోషలిస్టు నిర్మాణ వ్యతిరేకులపై మార్క్సిస్టు దృక్పథం గలవారు ఈ భూమి మీదనే అంతా ముందుండి ప్రయత్నం చేశారు. రష్యా, చైనా, క్యూబా మొదలైన దేశాల్లో సోషలిజం విజయవంతంగా ఉంది. ఒకనాటి వ్యతిరేకులను మార్క్సిస్టులు మిత్రులౌతారని ఏనిశెట్టి సుబ్బారావు పై కవిత ద్వారా ప్రకటించారు.

యుగోస్లేవియా, భూస్వామ్య, పెట్టుబడి దారి సమాజంలో వీరులుగా ధనిక వర్గం బలంగానే ఉంటుంది. సామ్యవాద దృక్పథం గలవారు విప్లవ వీరులుగా ఆ వ్యవస్థపై తిరుగుబాటు చేస్తున్నారు. కాబట్టి అభ్యుదయ కవిత్వ లక్ష్యాంగా విప్లవ వీర గాథా కథనం లా ప్రత్యక్షంగా కావ్యరచనప్పటికీ ఇరు వర్గాలు వీరులుగానే స్థానం పొందుతారు. ధనిక వర్గం మరణిస్తే పేద వర్గం ఉంటుంది. విప్లవ వీరులు మరణించినా, జీవించినా భవిష్యత్తులో మార్గదర్శకులు అవుతారు.

"వర్తమానంలో భాగస్వామిగా మారి, భవిష్యత్తుకు క్రాంతి పథంగా భావితమౌతుంది" [మాదిరాజు రంగారావు 1986: 86] అని మాదిరాజు రంగారావు అన్నారు. ప్రాపంచిక దృక్పథం గల విప్లవ మూర్తులు భావితరానికి మార్గం చూపిన వారు అయ్యారు.

అభ్యుదయ కవిత్వంలో విప్లవ వీర గాథాకథనం ఒక లక్ష్యంగా తెలుగులో సృజింపబడింది. హిందీలో ఈ లక్ష్యం లేదు. సర్వవర్గ సమాజాన్ని నిర్మించాలంటే సమరం తప్పదు. ఆ యుద్ధంలో వీరమరణం పొందిన వారి ప్రాణ త్యాగాలను భావితరాలకు తెలియచెప్పడం ఎంతో అవసరం. హిందీ ప్రగతివాద కవిత్వంలో ఈ లక్ష్యం లోపించడం వల్ల తెలుగు-హిందీ భాషా సాహిత్యాల మధ్య భేదం ఉన్నట్లు స్పష్టమవుతుంది.

## సమ సమాజ నిర్మాణం: తెలుగు

**పరిచయం:** ప్రస్తుతం ఉన్న సామాజిక వ్యవస్థ వర్గాల మయం. ఈ వ్యవస్థలో ఒక వర్గానికి మాత్రమే అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. మరొక వర్గానికి కనీసం ఆకలి తీరదు. కాని ఆరామం లేకుండ పని చేయాలి. శ్రమకు తగ్గ ఫలితం పొందని సమైక్య కర్షక కూలీల, కార్మికుల, బిడ్డల ఆకలి ఆరాటి బాధలు తప్పవు. విరామమెరుగని పరిశ్రమంతో కర్షక కూలీల శరీరం నిండా చెమట కాలువలుగా కారుతున్నా..... అనదానికి ఆకలి గింజలు దొరకవు. ధనిక స్వామికి దాస్యం చేసినా, యజమానుల కోరలు లోపలినా కార్మిక కూలీల కన్నుల నిండా విలాపాలతో విరజిమ్ముతాయి. కూటి కోసం, కూలి కోసం పల్లెలు విడిచి పట్టణాలు చేరితే మురికివాడలు మటుమాయం చేశాయి. పనిలేక, ఉద్యోగం లేక యువతరం దురన్యాయానికి బలియై బిక్కు బిక్కు బతుకు దూరం చేసుకుంటుంది. కడుపు కోసం పడుపుగత్తెగా మారిన స్త్రీలు అర్థ నిమిషంలో నరకాలలో భయంకరమైన బాధలను అనుభవించాలి. భూస్వామ్య పెట్టుబడిదారీ సమాజంలో బానిసలుగా, గానుగలుగా పీనుగులుగా ముందు వెనక దగా, కుడి ఎడమల దగా పోరు అనంతమ జాతుల బతుకు సాగుతుంది. వారికి చదువు లేదు ఎదుగుదల తెలియదు. ఈ విధంగా యుగ యుగాల దోపిడీలో నరనరాల

రాపిడిలో నలిగిపోయే పేదల జీవితాలు ఉంటాయి. నరహంతకులు ధరణికి అధిపతులై శ్రామికుల చరిత్ర రణ రక్త సిక్తం చేశారు. ఈ సర్వ వర్గ సమాజంలో వర్ధించిన విస్తరి ధనికుల జీవితం. అన్నవాడికి అండ దొరకక, తినివాడికి అది దొరకక అసమానతల హాహాకారాలు విని మహాప్రపంచం నిర్మించాలి. ఒక వ్యక్తిని మరొక వ్యక్తి ఒక జాతిని మరొక జాతి పీడించని సాంఘిక ధర్మం మహాప్రపంచంలో ఉంటుంది. మహాప్రపంచం అంటే సమ సమాజం. పతితులారా, భ్రష్టులారా, బాధాసర్పదష్టులారా కూడు లేని, గూడు లేని దీనులారా, హీనులారా, శ్రామిక జీవులారా... బలవంతుల దౌర్జన్యాలు, ధనవంతుల పన్నాగాలు నవసమాజంలో నశించి పోతాయి. అందరూ కలిసి చేసిన అందమైన వస్తు సముదాయాన్ని ఎత్తుకుపోయే రాజులు పోవాలని, ప్రపంచం తమ వెంట వస్తుందని శ్రమజీవులంతా మార్క్సిస్టు సిద్ధాంత నీడలో పయనిస్తున్నారు.

సామాజిక వ్యవస్థలోని అన్యాయాలను, అక్రమాలను, లోపాలను, పేదరికాన్ని, దరిద్రాన్ని, దౌర్జన్యాన్ని బహిష్కరించి చాటి చెప్తూ--- మార్క్స్-ఏంగెల్స్ మహా ప్రవక్తలుగా మానవ పురోగమన మార్గాలు తెలిపారు. లెనిన్ అమలు చేసి, స్టాలిన్ సిద్ధాంతం చేసి

కార్మిక లోకపు కళ్యాణం శ్రామిక లోకపు సౌభాగ్యం లక్ష్యాలుగా నిర్దేశించిన మహాప్రస్థానం.

ఇది ప్రపంచమంతా వ్యాపించాలని అభ్యుదయ వాదులు, అభ్యుదయ కవులు వారు చెప్తున్నారు. సమ సమాజ నిర్మాణానికి ప్రాణుల వలె, కెరటాల వలె విజృంభిస్తున్నారు.

## 2. కవితానుశీలన:

నా కోర్కెల బంధించిన
సంకెళ్ళను త్రెంచాలని
నా సంతతి స్వేచ్ఛగాన
ఊపిరి పీల్చాలని
x x x x x x x x
వర్గరహిత స్వర్గమ్మును
స్థాపించుట కోసం, తల్లీ!
ఇది నా లాఠీల కోరిక!
ఇది నా ఆరని తపస్సు!! [వజ్రాయుధం - నా లాఠీల కోరిక]

బంధించబడిన దేశ మాత సంకెళ్ళను తెంచి, దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవించాలని, సమ సమాజ నిర్మాణం చేయాలని తన లాఠీల కోరికను నెరవేర్చుకొనుటకు తపస్సు చేస్తున్నానని విప్లవకారుల మనోవాంఛను సోమసుందర్ పై కవితలో వ్యక్తపరిచారు.

'చుట్టూ సముద్రం పొంగి
నట్టనడిగడ్డను ముంచి
ఉధా ఏకం చేస్తుం
దంటా ఒక టాకుంది' [అగ్నిధార - నడిగడ్డ]

మార్క్సిజం సిద్ధాంత భూమిక గల సమసమాజ నిర్మాణం దేశ నలుమూలల విస్తరిస్తుందని, అలా జరిగి తీరుతుందని దాశరథి కృష్ణమాచార్యులు పై కవితలా చిత్రించారు.

'ఈ వర్గ సంఘర్షణ
ఏని లోకం వెలిగిస్తుందో యేమ్
ఈ బాధల బందిఖాన
ఏని లోకం వెలిగిస్తుందో యేమ్' [సర్వయోగం - పిలుపు]

బలహీనులు, బలవంతులు అనే భేదం లేని కొత్తదైన సంఘర్షణ లేని, జీవితాన్ని చుట్టుముట్టే కష్టాలు లేని మహాప్రపంచం సిద్ధిస్తుంది. అదే సమసమాజం. ఈ దృక్పథాన్ని రెంటాల గోపాలకృష్ణ పైకవిత అభివ్యక్తం చేశారు.

నా రాకతో
తూరుపు ఎర్రగా కందింది
వర్గరహిత సమాజపు
నవోత్తేజంలా స్నానమాడు [ఉదయిని - ఖోజి]

విప్లవం రావడం, దాని పరిణామంగా సమసమాజం ఏర్పడడం జరిగి తీరాలని ప్రకటిస్తూ, సామాన్యునికి ఆహ్వానించడాన్ని గమనించి పై కవితలా చూడవచ్చు.

## 5.4 సమ సమాజ నిర్మాణం : హిందీ

**పరిచయం** : తెలుగులో 'సమ సమాజ నిర్మాణం' అభ్యుదయ కవిత్వ లక్ష్యంగా ఏర్పడింది. హిందీలో 'నవ సమాజ నిర్మాణం'గా రూపు దిద్దుకుంది. ఈ రెండింటిలో పద భేదం, అర్థ భేదం స్పష్టంగా కన్పిస్తుంది. ఆ పదాల వెనుక భావం ఒకటే. మార్క్సిస్టు ప్రభావిత మైన కవిత్వంలో లక్ష్యమైంది. 'సమ' అంటే అసమానతలు లేని మహా సమాజం. 'నవ' అంటే నూతన సమాజం. అదే సమ సమాజం.

'సమీప భవిష్యత్తులో మానవ జీవనంలో ఆకురాలు కాలం వస్తుంది. జన జీవనంలో నూతన యుగం, అభినవ వసంతం రాబోతుంది. ప్రస్తుతం రాలే ఆకుల్ని ఆపడం మంచిది కాదు. ఎందుకంటే దాని స్థానంలో నూతన వల్లరుల మొగ్గ, భావ శాఖలు - వస్తాయి. తర తరాల వరకు మానవుడు భోగం అనుభవిస్తాడని (1) సుమిత్రా నందన్ పంత్ అన్నారు. వర్గ సమాజం నిర్మూలించబడి, సమ సమాజ స్థాపన అతి దగ్గరలోనే ఉందని ఆయన అన్నారు. వర్తమాన కాలంలో)

---

"निकट भविष्य में मानव जीवन में पतझर आयेगा और नये युगान्तर के लिए जन-जीवन में अभिनव वसन्त का आगमन होगा। जो पत्ते झड़ने को प्रस्तुत हैं उन्हें रोकना ठीक नहीं है क्योंकि उनके स्थान पर नवल मुकुल मंजरियों से भव शोभित होगा। सदियों तक मनुष्य इसका भोग करेगा।" [सुमित्रानन्दन पंत : : 80]

జీవిస్తున్న మానవులు రాజ్యం లేరం వారికి చెక్కుచెదరని దానిని చూపించా-
లని భావం.

## 8 కవితానుశీలన:

"अब फाग रानी हवा चली है,
जिससे सुप्त जगत जागा है।
जिससे कंपित जीर्ण जगत ने
आज मरण का वर माँगा है।
उसको विकृत जल्द दफनाओ
नवयुग के जन आओ आओ
नव निर्माण करो तुम जग का
जीवन का समाज का, मन का" [भारती]

ఎడారిలో కాలిపోయిన వక్ర సమాజం పోయి నవ సమాజం ఏర్పడక తప్పదు. వక్రతులంటూ ఏకమై కదులుతున్నారు. భూస్వామ్య, పెట్టుబడి దారీ విధానం క్రూరంగా మరణ వాంగ్మూలం కోరుకొనక తప్పదు. దానిని పూడ్చి పెట్టి నవ సమాజాన్ని నిర్మించక తప్పదని ఆలోచనశక్తి పై కవితలో నిర్దిష్టంగా చెప్పారు.

"तुम इस सूखी-सूनी, तपती धरती पर
हरियाली का रेशम सूक्ष्म-स्पर्श बन आओ
प्रत्यक्ष सत्य बन कर जो स्वप्न आवे
यह दिगम्बर निकेत मुदित मानवता
जिससे पा जावे अनन्त वसन्त का वैभव" [भूमि की अनुभूति]

నవ సమాజ నిర్మాణం జరిగిన తర్వాత ఎటు చూసినా నవ నవలాడే వసంతమే కన్పిస్తుంది. కష్టపడి పని చేసి సంపాదించుకొ

స్వర్గంలా సుఖాన్ని పొందవచ్చు. కూడు, గుడ్డ, గూడుకు కొదవ ఉండదని ఊహించవచ్చు జగన్నాథ ప్రసాద్ మిలింద్ భావి దృష్టితో చెప్పారు.

'అభినవ వేగంతో ప్రపంచపు అణువు-అణువు నవజీవనం, నూతన యవ్వనం, కొత్త రక్తం సుదృఢ శక్తితో సంచరిస్తాయని'[1] మహేంద్ర భట్నాగర్ అన్నారు. రాజ్యపు తీరాన్ని, కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయన చెప్పారు. 'ఆకలి-దరిద్రం, నిర్బలత్వం, దుర్బలత్వం పోయి పచ్చదనాన్ని తప్పకుండ ధరణి సంతరించుకుంటుందనీ, అవరోధాల్ని యుగగంగ నాశనం చేస్తుందని'[2] కేదార్‌నాథ్ అగ్రవాల్ అన్నారు. సామాజిక మౌలికత్వాల్ని నిర్మూలించి కొత్త నూతన శక్తిని (సమసమాజం) యువతరం ఆరంభిస్తుందని ఆయన అన్నారు.

'सामाजिक सम्बन्धों और नव अर्थनीति पर नूतन,
नव विचार, नव रीति-नीति, नव नियम, भाव, नव दर्शन।
आती है इतिहास-आज होने को पुन: युगान्तर
श्रमिकों का शासन होगा, अब उत्पादन यंत्रों पर।

---

(1) "अभिनव वेग से संसार का कण-कण नवल जीवन, नवल यौवन, नवल रक्त तथा दृढ़तम शक्ति से संचरित हो उठेगा" [सं. रंगय्या: 1985: 167]

(2) "भूखी-प्यासी, निर्बल, दुर्बल धरती अवश्य हरियायेगी। अवरोधों को युग की गंगा मोड़ेगी" [सं. रंगय्या: 1985: 167]

"वर्गहीन सामाजिकता देगी सबको सम साधन,
पूरित होंगे जन के भव, जीवन के निखिल प्रयोजन"।
[युगवाणी- मार्क्स के प्रति]

సమ సమాజంలో శ్రామికుల యాజమాన్యంలో అధికంగా ఉత్పత్తులు పెరుగుతాయి. లాభాలు- నష్టాలు సమానంగా పంచుకుంటారు. ఆ కాలంలో సామాజిక జీవన విధానం పూర్తిగా మారి పోతుంది. ప్రతిఒక్కరు సుఖమయ జీవితం గడుపుతారని సుమిత్రానందన్ పంత్ పై కవితలో చెప్పారు.

'नव जीवन की नयी ज्योति का
नया सवेरा, नया तराना
नहीं पुराना, नहीं पुराना
नया राग है, नया राग है' [विश्वास बढ़ता ही गया]

సామ్యవాద సారథ్యంలో సమ సమాజ నిర్మాణం జరిగితే ప్రతి ఒక్క మానవునికి నూతన జీవితం, మానసిక వికాసం, కల్గుతుంది. అదంతా నవోదయమని, అరుణోదయమని శివమంగళ్ సింహ్ సుమన్ పై కవితలో చెప్పారు.

నిఖిల జగతిలో కుల, మత, ధనిక, పేద, ప్రాంతీయ భేదాలను నిర్మూలించి సమ సమాజాన్ని స్థాపించడమే మార్క్సిజం ధ్యేయం. కాబట్టి ఛాయావాదం, ప్రగతివాద కవిత్వాలలో ప్రధానమైన లక్ష్యం సమ సమాజ నిర్మాణం పై సాదృశ్యంగా కనిపిస్తుంది.

# 5 యుద్ధ విముఖత - శాంతి ప్రియత : తెలుగు

5.1 **పరిచయం :** అభ్యుదయ కవిత్వం, మార్క్సిజం ప్రపంచశాంతి-ని కోరుకున్నాయి. అస్తవ్యస్తమైన వ్యవస్థను మార్చే వరకు శాంతి ఉండ-దు. ఆర్థిక సమానత్వం ప్రపంచ దేశాలలో నెలకొనాలని ఆశిస్తాయి. ఆ తర్వాతనే యుద్ధం మాకు వద్దని, శాంతిని కోరతామని నినదిస్తాయి.

కవిత్వం శ్రామిక వర్గ పక్షపాతమే అయినప్పటికీ ధనిక వర్గాన్ని పీడించడం కాదు. మానవత్వాన్ని పెంపొందించాలని చూస్తుంది. అసమానతలతో నిండి పోయిన ఈ వ్యవస్థను మార్చ-డానికి చేసే ప్రయత్నంలో భాగంగా జన చైతన్య రథాన్ని ప్రజల హృదయాలలో పయనింపచేలా చూస్తుంది. సామ్రాజ్యవాదులు, బూర్జువా, భూస్వామ్య, పెట్టుబడిదారులు, ప్రజా పీడకులకు వ్యతిరేకమే కాని హింసావాదం కాదు. శ్రామిక ప్రగతిని అడ్డగించే వారిని మాత్రం శాంతియుతంగా మొదటిసారి సంజాయిషీ యిస్తుంది. అయినా ఎదురు తిరిగితే విజృంభిస్తుంది. శ్రామిక వర్గం, ధనిక వర్గం లేని సమతా వర్గ భేదం నిర్మూలించే వరకు వర్గ వ్యవస్థ పై పోరుబాటును కొన-సాగిస్తుంది. లక్ష్య సాధనకై అవసరమైతే రక్తపాతానికి వెనుకడుగు వేయదు. అభ్యుదయ కవులు సమాజం ఉద్యమంలో పాల్గొని

నిరంకుశ పాలనను ఎదిరిస్తారు. దాశరథి, గంగినేని మొదలైన కవులు ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొన్నారు. సామ్రాజ్యవాద ప్రభుత్వానికి వ్యతిరేకంగా కవులు పాడారు. స్పెయిన్ లో జనరల్ ఫ్రాంకో నాయకత్వాన జరిగిన యుద్ధాన్ని నిరసించారు. కాడ్వెల్ మొదలగు కవులు ఫ్రాంకోకు వ్యతిరేకంగా పోరాడి వీర మరణం పొందారు. ఈ పోరాట స్వరూపం వేరు. ప్రపంచ యుద్ధాల తీరు వేరు. ప్రపంచ యుద్ధాలు సామ్రాజ్యవాద వృద్ధిలో, రాజ్య విస్తృతిలో, జాతి, వర్ణ అహంకారంలో సిరిసంపదల అక్రమార్జన కోసం జరిగినవే. ప్రపంచాన్ని ఒక క్షణంలో భస్మం చేసే అణ్వస్త్రాలను తయారు చేసి బెదిరించే అగ్రరాజ్యాల స్వార్థాన్ని అభ్యుదయ కవులు సహించలేక పోయారు. యుద్ధ వ్యతిరేకతను కవితా రూపంలో, పాటల్లో, నాటకాలలో ఇంకా మిగిలిన అన్ని సాహిత్య ప్రక్రియలలో చిత్రించి తమ వ్యక్తిత్వాన్ని చాటుకున్నారు. ప్రపంచ శాంతికి చిహ్నం పావురం. ఎందరో మంది కవులు పావురాన్ని ప్రతీకగా గ్రహించారు. మానవ జాతి సంస్కృతిని వెల్లి చిగురించే కాలం నాటి పచ్చదనంలో వెలుగు కొత్తదనానికి, నిండుదనానికి స్వాగతం పలికారు. మార్క్సిస్టులు, అభ్యుదయ కవులు ఎల్లప్పుడూ యుద్ధం, ఆయుధాలు, పోరాటాలను కోరుకొనే వారు కారు. స్థల, కాల, మాన స్థితిగతులను బట్టి మార్గాన్ని ఎంచుకుంటారని స్పష్టమైంది.

## 2. కవితానుశీలన:

'విప్లవమన్నది
రక్తపాతమను
వెర్రి నినాదం
వినకండీ!
మారే జగతికి మరో జగత్తుకు
చేరే మార్గం చూడండీ!' [నయాగరా - జయిస్తుంది]

విప్లవం అంటే రక్తపాతం కాదని, సమసమాజం లాంటి మహాప్రపంచాన్ని శాంతియుతంగా నిర్మించడం కూడ విప్లవమేనని కుందుర్తి పై కవితలో చిత్రించారు.

'కాదు కాదు తమ్ముడూ
కాదు కాదు చెల్లెలా
విప్లవం - రక్తపాతం కాదు
ఇవాళను రేపటితో
కలిపే వంతెన విప్లవం' [ఉదయిని - పొలిపాటు]

విప్లవం అంటే రక్తపాతం కానే కాదు. దానికి భయపడవలసిన అవసరం లేదు. నేటి వర్గ వ్యవస్థను మార్చి కొత్త వర్గరహిత వ్యవస్థను నిర్మించడమే విప్లవం అని గంగినేని పై కవితలో వ్యక్తీకరించారు.

'సస్య శ్యామల సంపదా జ్వాల
సర్వ శిక్షిత రక్షితం
విశ్వమానవ శాంతి స్థాపిత
విజయ శంఖ ధ్వానితం' [సంఘర్షణ - నవభారతం]

సిరి సంపదలను పెంపొందించడం, ప్రపంచ మానవులలో శాంతిని స్థాపించడం, సురక్షితంగా జీవించడం, విజయ-పథంలో నడిపించుకోవడం వంటివి చెప్పడానికి లక్ష్యాలుగా కొంటాల గోపాల కృష్ణ వర్ణించారు.

'నా పేరు శాంతి, మృత్యువు నా శత్రువు అనన్త శాంతి నా గమ్యస్థానం!
నా జీవన ప్రయాణం యుద్ధం చేసే పులులను సంహరించడం'
[ఉదయిని - శాంతిగీతం]

నిరంకుశత్వం నిర్మూలనానికై రక్తపాతం జరిగినా వెనుకాడని వైయత, ప్రాణాన్ని అర్పించడానికి జంకకుండ పోరాటం చేసి శత్రువును జయిస్తాడు అభ్యుదయ వాది. శత్రువును జయించిన నా పేరు శాంతి. ప్రపంచ శాంతి నా జీవిత గమ్యం అని అభ్యుదయ వాదుల ఆశయాన్ని గంగినేని పై కవిత ద్వారా వ్యక్త పరుస్తున్నారు.

'యుద్ధ మంటే చూడరా
భయంకర పిశాచిరా!
యుద్ధాలిక వద్దురా
మనుషులంతా ఒకటేరా' [సర్వయోగం – పావురాయి]

రెండవ ప్రపంచ యుద్ధాలు జరిగాక ఆయా దేశాల ప్రజలు ఆస్తి నష్టం, ప్రాణ నష్టాలను తెలియజేస్తూ కవి యుద్ధాన్ని 'పిశాచి' గా పోల్చారు. ఇటువంటి భయంకర వాతావరణాన్ని కవి-

హృదయం తో పరిశీలించి ఇక యుద్ధాలు మనకు వద్దు. మానవు-లంతా కలిసి శాంతి యుతంగా జీవించాలని రెంటాల గోపాల-కృష్ణ గారు కవితలా చిత్రించారు.

'తల్లి చల్లని శాంతి
భూమికి పండించవమ్మా!
తల్లి వెన్నెల కాంతి
భూమికి నిండించవమ్మా!' [సర్వయోగం - మంగళగీతం]

మాతృమూర్తి తన పిల్లలకు శాంతమూర్తి. తల్లి తన ప్రాణాలను అర్పించి అయినా బిడ్డలను కాపాడుకుంటుంది. ఈ నేల మానవ ప్రపంచానికి తల్లి లాంటిది. పాడి పంటలు ఇచ్చి, సిరి సంపదలను కల్పించి, మనుషులను కాపాడు తల్లి అని ప్రజలు భూమాతను కొలుస్తారని రెంటాల స్పష్టంగా చిత్రించారు.

పోరుబాటలా వర్గ సమాజాన్ని నిర్మూలించడం మార్క్సిస్టు సిద్ధాంత లక్ష్యం. అది నెరవేరిన తర్వాత శాంతిని నెలకొల్పడం సమాజం. ఇది ఒక ప్రత్యేక లక్ష్యంగా తెలుగులో సృజించబడింది. కొందరు ఈ లక్ష్యం గుర్తించక అవమానం పాపం.

# 6 తెలంగాణా విముక్తి : తెలుగు

**6.1 పరిచయం :** భారతదేశానికి బ్రిటీషు ప్రభుత్వ సంకెళ్ళు తొలగి-పోయిన తర్వాతకే తెలంగాణకు నైజాం ప్రభుత్వ సంకెళ్ళు బిగించు-కొని ఉన్నాయి. తెలంగాణాకు కూడ నవాబు ఇనుప పిడికిలి నుండి విముక్తి కలగాలని సాయుధ పోరాటం ఉద్యమ కారులు ప్రకటించారు. ప్రజలకు చైతన్యాన్ని కల్పించాలంటే ముందు స్థానిక సమస్యలపై మార్క్సిస్టులు ఆందోళనలు చేయ మొదలెట్టారు. తెలంగాణా సాయుధ పోరాటం ఉద్దేశం నవాబులను ఇక్కడి నుండి పారద్రోలడమే. నవాబులకు, సాయుధ బలగాలకు మధ్య హోరా హోరి పోరాటం జరిగింది. ఫలితంగా తెలంగా-ణాకు విముక్తి కూడ లభించింది. ఈ పోరాటం వెనుక మార్క్సిస్టు సిద్ధాంత సూత్రాలు ఉన్నాయి. తెలంగాణా సాయుధ పోరాటం భారత దేశంలోని ఇతర ప్రాంతాల వారికే ఆదర్శమైంది. దేశ వ్యాప్తంగా మార్క్సిస్టు సిద్ధాంతం పై అవగాహన ఏర్పడింది.

తెలంగాణా విముక్తి కొరకు అభ్యుదయ కవులు, రచయితలు తెలంగాణా సాయుధ పోరాటాన్ని వస్తువుగా గ్రహించి మార్క్సిస్టు దృక్పథం తో రచనలు చేశారు. తెలంగాణా మాత ముద్దు బిడ్డగా సింహ గర్జన చేసిన కవి, ఉద్యమ కారుడు దాశరథి కృష్ణమాచార్య. తెలంగాణా ప్రాంతం అమూల్యమైన రత్నం లాంటిదని ఎలుగెత్తి చాటాడు.

'నా తెలంగాణ కోటి రత్నాల వీణ' అని దాశరథి కవిగా తెలంగాణ ప్రజలకు ఆదర్శ మూర్తిగా నిలిచారు. జాతీయోద్యమ కవులు భారత దేశాన్ని 'భారత మాత' గా, ఆంధ్ర దేశాన్ని 'ఆంధ్ర మాత' గా భావించారు. జాతీయోద్యమ దృక్పథం తో 'నా తెలంగాణ తల్లి' యని, నన్ను కని పెంచిన తల్లి కరుణామయి' అన్నాడు. 'నా తెలంగాణ తల్లి కంజాత వల్లి' అని గానం చేశాడు. మార్క్సిస్టు భావం, జాతీయ దృక్పథం దాశరథి లో మేటిగా నిలిచాయి. దాశరథి తో పాటు కాళోజి నారాయణ రావు, సోమసుందర్ రెంటాల గోపాల కృష్ణ, గంగినేని వెంకటేశ్వర రావు, కుందుర్తి ఆంజనేయులు కె.వి. రమణా రెడ్డి మొదలైన కవులు తెలంగాణ విముక్తి కై కలాలు ఘోషించారు. తెలంగాణ లో నవాబులకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు జరిపిన విప్లవోద్యమాన్ని సమగ్ర రచనగా 'తెలంగాణ' పేరుతో కుందుర్తి రాశారు. కుందుర్తి తెలంగాణ విప్లవోద్యమ గాథను భారత వీర గాథగా భావించారు. ఆ విధంగా దేశ నలు మూలల విప్లవోద్యమం విస్తరిస్తే మార్క్సిజం విజయ వంతం అవుతుందని భావించారు.

భారత దేశానికి స్వాతంత్ర్యం లభించినప్పటికీ తెలంగాణ ప్రాంతానికి లభించలేదు. అది నిజాం నవాబుల పాలనలో సాగుతూ ఉంది. నవాబు ప్రతినిధులు అయిన రజాకార్లను పంపించి తెలంగాణ లోని స్త్రీలను చెరబట్టడం, తెలంగాణ విముక్తికై పోరాడుతున్న

వారిని కాల్చి చంపడం వంటి కిరాతకాలు చేశారు. ఈ నేపథ్యంలో అభ్యుదయ కవులు తెలంగాణా ప్రజలను ఐక్యంగా నిలిపి, వారి మాన, ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్నారు

6.2 **కవితానుశీలన**:

'ఓ నిజాము పిశాచమా! కానరాడు
నిన్ను బోలిన రాజు మాకెన్నడేని!
తీగెలను తెంపి! అగ్నిలో దింపినావు
నా తెలంగాణ! కోటి రత్నాల వీణ' [అగ్నిధార - దాశరథి]

నిజాం నవాబు ప్రతినిధులు అయిన రజాకార్ల నిరంకుశత్వం, అరాచకత్వం, స్త్రీలపై అత్యాచారం, శ్రమ దోపిడి వంటి అనేక సమస్యలకు తెలంగాణా ప్రజలు గురి అయ్యారు. నవాబుల పాలనను నిరసిస్తూ, 'నా తెలంగాణా కోటి రత్నాల వీణ' అని, సిరిసంపదలు గల తెలంగాణా అని దాశరథి వాస్తవికంగా చిత్రించారు.

'నకరాలు చేసే ఆటలో
నాలుగు స్తంభాల కోటలో
నాలుగు స్తంభాల కోటలో
రాకాసి రాజొక డుండెరా
వాడి గుండె రాబండరా
వాడి చూపు మధ్యాహ్న పెండరా
వాడి నాలుక వాడి కత్తిరా' [ఖ్వాజేమహమ్మద్ - సికిందర్]

'నకరాలు' రజాకార్లకు ప్రతీక. వాళ్ళు చేసే ఆట నిజాం సంస్థానం. 'నాలుగు స్తంభాల కోట' చార్మినార్ తో పాటు హైదరా-బాదు నగరాన్ని స్ఫురింప చేస్తుంది. 'రాకాసి రాజు' అంటే నిజాం రాజు. గుండెను బండతో పోల్చడం కాఠిన్యాన్ని చూపుతుంది. వాడి చూపును

మధ్యన్నా పేదలో పోల్చడం అక్కడి స్మృతులను, నాలుకను కత్తులా పోల్చడం కరకతనాన్ని సూచిస్తున్నాయి. ఈ విశ్లేషణను సిరుద్ర ప్రతీకాత్మకంగా పై కవితలో చెప్పారు.

'చూశారా, నీ బుద్ధైన నిజాం కొలువని
నా సందుకు కొట్టి పెట్టుకున్న పిశాచిని
నా కడుపు కొట్టి కోటకి పడగెత్తాడురా
వాడు నా బిడ్డ గొంతు కోసిన సైనా సామ్యవాదిరా
వాడు ఏ.కే.లతో పగబట్టిన పాము వంటి వాడురా
వాడు కన్నతల్లి రొమ్ము గుద్దిన వాడురా
వాడి బూటు లా కూసి తుంటగా నాకు నిద్రరాదు
వాడి కింద గులాములు పడిరం చూసి కంటే
ఉక్రోశం కొలంతా, రక్తం పెలాక పెత్తనం తగ్గేదా!' [మధురిమ - తెలంగాణ]

నిజాం ప్రభువు సామాన్య ప్రజలనెందరినో కష్టపెట్టుకున్నాడు. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులై నవాబుకు సేవ చేస్తూ బానిసలుగా జీవించడం కన్నా రణ సంగ్రామం చెయ్యడం మేలని నిర్ణయించుకున్నారు. నిజాం ప్రభుత్వాన్ని ఎదిరించింది, తెలంగాణకు విముక్తి కలిగే వరకు నా కళ్ళ నిద్ర పట్టదని మాల్యమూర్తి సంవేదనను గంగినేని పైవిధంగా వ్యక్తపరిచారు.

ఖబర్దార్! ఖబర్దార్!!
నైజాం సర్కారోడా!
నీ పీచమణచ ప్రజలంతా
ఒక పిడికిట, ఒక గొంతుక
ఒక త్రాటిపై, ధ్వనిస్తారు:
మృత వీరుల స్మరిస్తారు:
నవ యోధుల సృజిస్తారు:
ఖబర్దార్! ఖబర్దార్!! [వజ్రాయుధం - ఆవంత్స సోమసుందర్]

నిజాం సర్కారోడా నీవు ఎందరు మంది రామాంతకులను

హతమార్చినావా, ఆ మృత వీరులను తలుచుకొంటూ నిన్ను అంతమొందించ-డానికి తెలంగాణా ప్రజలంతా నిశ్చయిస్తారు. అంతే కాకుండ వారు కొత్తగా బలమైన శక్తులను తయారు చేస్తారని సోమసుందర్ ఆగ్రహమైన ఆవేదనను పై కవితలో వెలిబుచ్చారు.

'పగవాయి నిజాం కోట
విరిగాయి ఖడ్గ ఖండాలు
పగబట్టి గ్రామాలా
పసిగట్టి కామలా
పడెండి విడుచుకొని
విడుచుకొని, పడెండి' [సర్వయాగం – తెలంగాణా సమరగాథ]

1948 లో పోలీసు చర్య కంటే ముందు నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు తమ పోరాటాన్ని ఉధృతం చేశారు. కాంటూల ఈ పై విధంగా గర్జించారు.

'రజాకార్ల పతనానికి అదే
సలామ యన మంత్రం లేకపోయి ఉంది' [తెలంగాణా- దండయాత్ర]

భారత ప్రభుత్వం హైదరాబాదు సంస్థానాన్ని స్వాధీన పరచుకోవడానికి 13-09-1948 న పోలీసు చర్యను ప్రకటించింది. రజాకార్లను రూపుమాపి తెలంగాణాకు విముక్తి కలిగించాలని నందూర్తి పై విధంగా పలికారు.

ఈ విధంగా తెలంగాణా విముక్తికై వచ్చిన కవిత్వం మొత్తం అభ్యుదయ కవిత్వంలో భాగంగా రూపొందింది.

## 5.6 తెలంగాణా విముక్తి : హిందీ

**5.6.1 పరిచయం :** 'తెలంగాణ విముక్తి' పోరాటం విజయవంతం కావడం తెలుగులో ప్రత్యేక లక్షణం. ఇండియాలో ఈ లక్షణం లేకపోయినప్పటికీ ప్రగతివాద కవులలో తెలంగాణా సాయుధ పోరాట ప్రతిస్పందన కలిగింది. ఈ పోరాటం ప్రాంతీయమైనది. సమస్య కూడ స్థానిక-మయినదే. అయితే మార్క్సిస్టు పరిభాషలో సామ్రాజ్యవాదమంత-మవడం ఉద్దేశ్యంగానే జరిగింది. అయినా తెలంగాణా ఉద్యమం దేశ వ్యాపితంగా విశాల దృక్పథాన్ని ఏర్పరచింది. ఆదర్శమైనదిగా నిలిచింది. ఆ ఉద్యమంలో రజాకార్ల దౌర్జన్యాన్ని, అరాచకాన్ని, స్త్రీలపై అత్యాచారాన్ని తెలంగాణా పోరాట యోధులు ఎంతో ధైర్య సాహసాల-తో ఎదుర్కొన్నారు. ఈ అన్యాయాన్ని ప్రతిఘటించిన ఉత్తర భారతీయులైన హిందీ ప్రగతివాద కవులు తెలంగాణా ప్రజలకు మద్దతును కవిత్వం ద్వారా తెలియజేశారు. ఈ విధంగా భారత దేశంలో మార్క్సిజం గొప్ప విజయంగా భావించారు.

**6.2 కవితానుశీలన :** తెలంగాణా సాయుధ పోరాటానికి సానుభూతి తెలుపుతూ, విముక్తి తప్పకుండ లభిస్తుందని భావించి స్పందించారు. వారి భావాలను కవితా రూపంలో ప్రకటించారు.

"મૈં બહુત દૂર સહી તુમસે, પર ઐ અરજે વતન
તેરે જજબાત વ ખયાલાત કે નજદીક હૂઁ મૈં.
મેરે સીને મેં તેરે નક્શે કદમ રૌશન હૈં
તેરે બચ્ચોં ને તેરી ગોદ મેં જો બોયા હૈ બીજ
વહ મેરે નગમા વ અશઆર મેં ફલ આયા હૈ।"
[જુબૈર કી ફૌજ કે કદમોં સે ન જરની હોંગે]

మొదటగా దేశభక్తులకి నివాళులనసకు దగ్గరగానే చెప్పాను.

సమున్నత త్యాగాలు చేసినా సమరం ఓడిపోలేదని (అలీ సర్దార్ జాఫ్రీ)

ఉత్తేజాన్ని పై కవితలు దర్శనానికి అందిస్తున్నాయి.

'ગોલી આ ઉનસે ટકરાઈ
જે ગોલી સે જા ટકરાયે
દુનિયા ને દેખા હો અશાંત
જે ગોલી કો કર ગયે પાર
યહ ઉન વીરોં કી ભૂમિ
કિ જો
રૌશન પર ગાજ ગિરાને કો
રોશન કા નામ મિટાને કો
માઁ બહનોં કા અનુપમ દુલાર
પરની કા ગજકર સત્ય પ્યાર
દેશ-ભક્તિ, જગત કા અમર હાર
રણ-પ્રાંગણ મેં આકર સહર્ષ
જો અમર હુએ આકર શહીદ ।' [પંડિત અગાસ્ત]

తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం ప్రభుత్వ ప్రతినిధులు అయిన 'రజాకార్ల', విప్లవ పోరాట యోధులకు మధ్య సంఘర్షణలను, ఎన్‌కౌంటర్లను స్పృశించి వ్రాస్తానికి దగ్గరగా ఎం. నరేంద్ర పై కవితను రక్తవంతంగా చిత్రించారు. ఈ పోరాట వీర భూములు యువతకు నుండు

మనిషి గుండెకు బాధైనట్లు, మనిషి గుండె ఒక్క గుండెలు బాధైనట్లు సంస్పర్శించు కుంటున్నాయి. దోపిడిని ఎదురించడం, పీడించు వారిని నిర్మూలించడం, వంటి సంఘటనల వల్ల స్త్రీలలో ఎంతో సంతోషం కల్గుతున్నట్లు ఆయన ధ్వనింప చేశారు.

'હોશિયાર, અબ દેર નહીં હૈ લાલ સવેરા આને મેં
લાલ ભવાની પ્રગટ હુઈ હૈ સુના કિ તેલંગાને મેં ।' [લાલ ભવાની]

దక్షిణ భారతీయులకు ఉదయం పూట చీకటిని చీల్చుకుంటూ సూర్యుడు ప్రభవిస్తున్నాడు. తెలంగాణ ముద్దు బిడ్డ సూర్యుని వలె విజయం-తో వెలుగొందుతున్నది. సూర్యుడు విప్లవానికి ప్రతీక. ఈ భావాన్ని నాగార్జున్ ఈ విధంగా చిత్రించారు.

తెలంగాణ సాయుధ పోరాటం నవాబు సంకెళ్ళను తెంచుకొని విముక్తిని సాధించింది. ఈ విజయం భారతదేశంలోని ప్రజలందరికీ కనువిప్పు కల్గించింది. ఈ నేపథ్యంలో వెలువడిన అభ్యుదయ కవిత్వం తెలుగులోను, హిందీలోను సమానత్వం విస్తరించింది.

# 7 ఆంధ్ర రాష్ట్రోద్యమం : తెలుగు

7.1 **పరిచయం:** భారత దేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటీష్ సామ్రాజ్య ప్రభుత్వం తమ పరిపాలనకు అనుకూలంగా విడదీసింది. దక్షిణ భారత దేశంలోని బెంగుళూరు, విజయవాడ, మద్రాస్ ముఖ్య నగరాలను కలిపి 'ఉమ్మడి మద్రాస్' రాష్ట్రంగా ఏర్పరచింది. ఆంధ్ర జాతి ఆర్థికంగా విద్యా పరంగా వెనుకబడి ఉంది. 1911లో ఆక్స్‌ఫర్డ్ నుండి మద్రాస్ వెళ్తున్న ఒక వ్యక్తి తెలుగు వ్యక్తితో రైలులో ఇలా అన్నాడు. "తెలుగు వారు వెనుకబడిన జాతివారు వాళ్ళకు పెద్దల్లేందుకు మా భాష్యం అయ్యంగారు, పాదా ముత్తుస్వామి అయ్యర్ వంటి మహానాయకులు ఆ జాతిలో వారు" [కె.వి. సత్యనారాయణ: 1991: 144] తెలుగు వారిని భాషా ప్రాతిపదికన వారు చాలా చులకనగా చూస్తున్నారని అర్థమవుతుంది. ఈ దుర్ఘటనకు ప్రతిస్పందనగా 'ది హిందూ' పత్రికలో ఆంధ్రులు వెనుకబడటానికి మూల కారణం స్వరాష్ట్రం లేకపోవడమేనని వ్యాసాలు ప్రచురించారు.

"1911 సెప్టెంబర్ మాసంలో గుంటూరులో ఒక న్యాయ స్థానంలో దఫేదారు (జవాన్) ఉద్యోగానికి ప్రకటన వెలువడింది. ఆ ఉద్యోగానికి చాలా మంది తెలుగువారు దరఖాస్తు చేశారు. కాని అదే న్యాయ స్థానంలో పని చేస్తున్న ఒక తమిళ సబ్ జడ్జి తన స్వస్థలం కుంభకోణంకు చెందిన ఒక తమిళునికి ఆ ఉద్యోగం ఇచ్చాడు" [కె.వి. సత్యనారాయణ: 1991: 145] ఈ ఘటన వల్ల తమిళుల ప్రాంతీయ తత్వం,

స్పర్థ బుద్ధి వ్యక్తమవుతుంది. ఆంధ్రులు ఇంకా ఇలాంటివి ఎన్నో సామాజిక సమస్యలకు సరి చేశారు.

"లోకమాన్య బాలగంగాధర్ తిలక్ ప్రారంభించిన స్వదేశీ ఉద్యమం, బెంగాలీల జాతీయ విద్యాసంస్థలు, వీరేశలింగం పంతులు గారు ప్రతిపాదించిన మాతృభాషాభిమానం, కాంగ్రెస్ స్వరాజ్యం తెలుగువారికి ఉద్యోగాలు కావాలన్న ఉద్యోగాకాంక్ష - వంటి హేతువులు ఆంధ్రులలో ఆంధ్రాభిమానాన్ని రేకెత్తించడానికి దోహదం చేశాయి. బందరులో జాతీయ నాయకులు శ్రీ కోపల్లె హనుమంతరావు 'ఆంధ్ర జాతీయ కళాశాల'-ను ప్రారంభించారు. శ్రీ ముట్నూరి కృష్ణారావు 'కృష్ణా పత్రికను' నెలకొల్పారు. హైదరాబాద్ లో కొమర్రాజు లక్ష్మణరావు, రావిచెట్టు రంగారావు గార్లు 'విజ్ఞాన చంద్రికా మండలి'ని ప్రారంభించారు. జాతీయ విద్య, స్వదేశీ ఉద్యమాలు, మాతృభాష ద్వారా విజ్ఞాన ప్రచారాల తో 1906 ప్రాంతంలో ప్రారంభమైన మాతృదేశాభిమానం, ఆంధ్ర జాత్యాభిమానంగా రూపొందింది." [కె.వి. నర్స-రాయుడు: 1991: 143] ఆంధ్రులు వాస్తవాలను గ్రహిస్తూ, వెనుకబాటు తనానికి కారణాలు తెలుసుకుంటూ, ఆయా ఘటనలను బట్టి చైతన్య-వంతులు అవుతూ ముందుకు వెళ్లారు.

ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం జరగాలంటే విస్తృతమైన ప్రచారం జరగాలని ఆంధ్ర నాయకులు, మేధావులు భావించారు 'దేశాభిమాని'

(తెలుగు - ఇంగ్లీషు మాస పత్రిక) కృష్ణా పత్రిక, ఆంధ్ర కేసరి, ఆంధ్రపత్రిక, ఆంధ్రభూమి, తెలుగు పత్రిక, శోభనగర పత్రిక, తెలుగుతల్లి, సందేశం, తెలంగాణా, మీజాన్ మొదలైన పత్రికలు తెలుగు ప్రజలను చైతన్యవంతం చేశాయి. తెలుగు భాషా వికాసానికి దోహదపడ్డాయి. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమ నిర్మాణాన్ని బలపరిచే వ్యాసాలు, సంపాదకీయాలు ఆయా పత్రికలలో ప్రచురించారు. ఎన్నో చోట్ల ఉపన్యాసాలు ఇచ్చారు. ఈ ప్రభావంతో తెలుగు ప్రజల్లో సమైక్యత, సఖ్యత, సౌభ్రాతృత్వం, ఆంధ్రరాష్ట్ర వేర్పాటుకు ఐక్య పోరాట శక్తిగా ఏర్పడాలనే భావం కల్గింది. దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రంగా బెంగాల్ నుంచి బీహార్ ను వేరు చేసినప్పుడు ఆంధ్రుల్లో స్వరాష్ట్ర కాంక్ష బలపడింది.

1913 లో ఆంధ్ర మహాసభ ఏర్పడి ప్రత్యేక రాష్ట్ర అవసరం, సెకండరీ స్కూల్ స్థాయిలో మాతృభాషలో విద్యాబోధన జరగాలి. ఈ భావాలను మద్రాస్ నుంచి వెలువడే తమిళ దినపత్రిక 'స్వదేశ-మిత్రన్' సమర్థించింది. 1935 లో భారత ప్రభుత్వం చట్టం కింద ఒరియా భాష ప్రాతిపదికన 'ఒరిస్సా' రాష్ట్రాన్ని, సింధు భాషను బట్టి 'సింధూ' రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. మూడు దశాబ్దాలుగా పోరాడుతున్న ఆంధ్ర రాష్ట్ర నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసింది.

" భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, భారత యూనియన్ లోని ఎన్ని భాషా సమూహ యూనిట్లకు సమాన అభివృద్ధి అవకాశం, కలిగిన

ప్రాంతాల ప్రజలకు ప్రాంతీయ స్వయం ప్రతిపత్తి వంటి నినాదాలతో భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలను నిర్వహించసాగింది" [డా॥ S.V సత్యనారాయణ : 1991 : 156] స్వాతంత్ర్యం తర్వాత కూడ ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి నాయకులైనారు. దక్షిణ భారత దేశంలో ప్రజలందరు భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటు చేయాలని ఆంధ్రులతో పాటు ఉద్యమించారు. స్వాతంత్ర్య భారత దేశంలో మొదటిసారిగా 1951-52 లో సాధారణ ఎన్నికలు జరిగాయి. అప్పటి ప్రధానమైన సమస్య భాషా ప్రయుక్త రాష్ట్రాల విభజనయే. ఈ విషయంలో కమ్యూనిస్టుల పాత్ర విశేషమైంది. ఆంధ్ర రాష్ట్రం కొరకు నిరసనలు, నిరాహార దీక్షలు వేగం పుంజుకున్నాయి. మొదటిసారి స్వామి సీతారాం (గొల్లపూడి సీతారామ శాస్త్రి) ముప్పై యేడు రోజులు నిరాహార దీక్ష చేశారు. సీతారాం ఆరోగ్యం క్షీణించడం వల్ల వినోబా భావే విజ్ఞప్తి మేరకు విరమించారు.

"ఆంధ్రోద్యమ పరాకాష్ఠ శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆత్మార్పణము. గాంధీజీ అనుచరుల్లో ఒకరైన శ్రీ పొట్టిశ్రీరాములు గారు 19 అక్టోబర్ 1952 నాడు మద్రాస్ లో 'అమరణ నిరాహార దీక్ష' ప్రారంభించారు. 'ఆంధ్రరాష్ట్రం గురించి గత కొన్ని రోజులుగా నేను ఆలోచిస్తున్నాను. మన పెద్దలు ఒక అవగాహనకు వస్తారన్న నమ్మకం నాకుంది. నేను ఏ రాజకీయ పార్టీకి పనిముట్టును కాను. నాకు ఏ పార్టీ లేదు. నాకు అనుచరులు లేరు. నేను ఎక్కడున్నా, ఏమి చేసినా నా నిర్ణయాలకు కట్టుబడి ఉంటాను. ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక ఇబ్బందుల్ని సృష్టించింది.

ఎవరికి వారే తమ వాదనలు సమర్థించుకుంటున్నారు. వీరు ఉమ్మడి రాజధానికి రాజీకి రాలేకపోతున్నారు. అధికారంతో ఇన్ని వారి సమస్యలను మార్చడం కాదు. నా జీవితాన్ని ధార పోయడ మొక్కటే ఈ పరిస్థితుల్లో సరైన పరిష్కారమని నేను భావిస్తున్నాను. నాకు ఏ కోరికలు లేవు. ఏ విద్వేషాలు లేవు. ప్రగాఢమైన నిర్ణయం మాత్రం ఉంది. 15-9-1952 నాటి శ్రీరాములు గారు, తమ మిత్రుడు, మద్రాస్ న్యాయ వాదియైన శ్రీ బి. లక్ష్మీ నారాయణ గారికి రాసిన లేఖలో తమ ఉద్దేశాలను వ్యక్తపరిచారు" [డా॥ వి.వి. సత్యనారాయణ:1991:159] శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం నిరాహార దీక్ష మొదలు పెట్టిన 57వ రోజున అనగా 14 డిసెంబర్ 1952 న ప్రాణ త్యాగం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ప్రదర్శనలు, సమ్మెలు, నిరసనలు, రైల్ రోకో, కాల్పులు ప్రజ్వరించి పోయాయి. దేశ వ్యాప్తంగా పెరుగుతున్న ప్రజా ఉద్యమాలు ఉధృతిని గమనించి భారత పాలకులు ప్రభుత్వం భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు సిద్ధంగా ఉందని ప్రకటించింది.

ఇంతటి సుదీర్ఘ కాల ఉద్యమ ఫలితంగా 1953 అక్టోబర్, 1న ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. స్వాతంత్ర్య భారత దేశంలో మొట్ట మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడింది. అక్టోబర్, 1న 1953లో తమిళనాడు, కర్ణాటక, కేరళ లాంటి ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పడ్డాయి. ఆంధ్రరాష్ట్ర ఉద్యమ నేపథ్యానికి అభ్యుదయ కవులు స్పందించిన కవిత్వాన్ని పరిశీలిద్దాం.

## 7.2 కవితానుశీలన :

'నిరవధికం నిరంకుశం
సహింపనీ భరింపనీ
భారత ప్రజాకోటి కొరకు
భవిష్యంచా గోరీల్లో
నీ అమానుష హింసని
పాతేస్తాం! పాతేస్తాం,
పాతేస్తాం! ఖబడ్దార్!
విశాలాంధ్ర ప్రజారాజ్యం
నిర్మిస్తాం ఖబడ్దార్' [వజ్రాయుధం - ఖాసిం దండయాత్ర]

స్వతంత్ర భారత ప్రభుత్వం నిరవధికంగా కొనసాగించే నిరంకుశత్వాన్ని సహించబోం, గోరీల్లో అమానుషత్వాన్ని భూస్థాపితం చేస్తాం, ప్రజాకోటి కొరకు ప్రజారాజ్య విశాలాంధ్రను నిర్మిస్తామని సోమసుందర్ పై కవితలో హెచ్చరించారు.

'ఎత్తిన కత్తి దింపక జ
యించిన నందిన పూర్వులాంధ్రులా
ముత్తుల నెత్తురుల్ మసలు
చున్నవి తెల్గుల గుండెల : పరా
యత్త మహాంధ్ర సంపద సమ
యమొకొ నరింపగ పోరు సల్పగా
వత్తురు స్త్రీలు పైలము : కృ
ష్ణారమ వెళ్ళి జయింతము శత్రులన్' [అగ్నిధార - మహాంధ్రుడా!]

ఆంధ్ర రాష్ట్ర అవతరణకై ఉడుకు రక్తంతో ఉద్యమిస్తున్న యువకులు విజయసాధనలో ఉన్నారు. విశాలాంధ్ర సంపదలు పరాయి పాలు అవుతున్నాయి. వాటిని కాపాడుకోవాలని తెలుగు వాళ్ళంతా ఏకమై పోరు చేస్తున్నారు. ఆంధ్ర వీర వనితలు సహితం సైన్యంలా పాల్గొని శత్రువులను జయిస్తారని దాశరథి వారిని కోరి కవిత్వం ద్వారా చైతన్యవంతం చేసినట్లు పై కవితలో చెప్పారు.

విశాలాంధ్ర వద్దని చెప్తే
వెర్రివాడు వివరడంటా?
విశాలాంధ్ర వస్తుందంటే
వాడికేల భయమంటా?

విశాలాంధ్రను విరుగుడని చెప్తే
విషపురుగులు ఎవరంటా?
విప్లవ మేఘం గర్జించినా
విషపురుగులు పరుగంటా! [సర్పయాగం - జై విశాలాంధ్ర]

కొంతమంది సమైక్యాభావేచ్ఛను ఆశించి విశాలాంధ్రను వ్యతిరేకించారు. విప్లవకారులు గర్జించినా ఆ విషపురుగులు పారిపోతా-రని రెంటాల వారి నిప్పుకవిత ద్వారా భయ భ్రాంతులను చూపారు.

'అవతరణం! శివావతరణం! ఆంధ్రావతరణం!
అవతరణం! అవతరణం! అమృత గంగావతరణం!' [సర్పయాగం - అవతరణం]

ఆంధ్ర రాష్ట్రం విశాలాంధ్రగా ఏర్పడినప్పుడు రాష్ట్రంలో అమృతగంగ పుట్టినట్లు విశాలాంధ్రుల కోసం దాని ఆశలను రెంటాల పైకవితగా చిత్రించారు.

ఆంధ్ర రాష్ట్రోద్యమంలో ఆంధ్రులంతా పాల్గొని విజయం ఎలా సాధించారని గ్రహించడానికి అభ్యుదయ కవులు ఆ సంఘటనలను వస్తువుగా ఎంచుకొని కవిత్వం రాశారు.

5.7 **సమకాలీన సమస్యల చిత్రణ**: **హింస**: తెలుగులో స్థానిక సమస్యలుగా తెలంగాణా విముక్తి, ఆంధ్ర రాష్ట్రోద్యమం ప్రత్యేక లక్షణాలుగా ఏర్పడితే హింసలను ఉత్తర భారత దేశంలోని స్థానిక సమస్యలపై ఉద్యమాలు నడిచాయి. మత కలహాలు, గాంధీ హత్య, బెంగాల్ కరువు-కాటకం వంటి సమస్యలపై కవితాధారా వెలువడింది.

1.1 **మత కలహాలు - పరిచయం**: బ్రిటీషు వారు రాజ్య తంత్రజ్ఞతను ప్రయోగించి మత కలహాలను సృష్టించారు. ఈ కారణంగా హిందూ - ముస్లిం-లకు మధ్య సంఘర్షణ మొదలయింది. అప్పుడే ముస్లింలు సమస్యలను అధిగమించడానికి 1906 లో ముస్లిం లీగ్ స్థాపించుకున్నారు. దీనికి ఆంగ్లేయుల అండ దండలున్నాయి. 1907 లో దానికి విరుద్ధంగా హిందూ మహాసభ-ను హిందువులు నిర్మించుకున్నారు. ఈ రెండు మత వర్గాల మధ్య చిలికి చిలికి గాలి వాన లాగా పోరాటం జరిగింది. 1946 లో ఈ ఘర్షణ మాన-వత్వం చెక్కింద మహా కిరాతకంగా పరిణమించింది. వారి అమానుష కృత్య-లను చూసిన సభ్య సమాజం నిశ్చేష్ట చకితమయింది. ఈ నరమేధంలో అసంఖ్యాకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనను ఖండిస్తూ ప్రగతి-వాద కవులు వారి భావాలను, మనోవేదనను సందేశాత్మకంగా కవిత్వంలో చిత్రించారు.

2. **కవితానుశీలన:** భారతదేశంలో నివసిస్తున్న హిందూ-ముస్లింల మధ్య మత ఘర్షణల మూలంగా ఎన్నో రకాల కరవు కాటకాలను ఎదురుకున్నారు. 'ఫలితంగా ఇద్దరు దరిద్రులై, భిక్షగాళ్ళై రెండు జాతులు ఆకలి- కరువు కాటకాలకు గురి అయ్యారని'(1) శివమంగళ్ సింహ్ సుమన్ అన్నారు.

'જલતે હૈં હિન્દૂ-મુસલમાન, ભારત કી આઁખેં જલતી હૈં
આને વાલી આજાદી કી, લો દોનોં પાંખે જલતી હૈં।
[હે મેરે સ્વદેશ]

భారతమాతకు రెండు కళ్ళు హిందూ-ముస్లింలు దేశ స్వాతంత్ర్యానికి రెండు రెక్కలుగా నిలుస్తారు. హిందూ-ముస్లింలను విధ్వంసం చేయాలని దృష్టితో సామ్రాజ్యాన్ని పై కవితలో చెప్తారు.

'દોનોં કો મોહતાજ હો ગયે, દર-દર બને ભિખારી
ભૂખ, અકાલ, મહામારી સે દોનોં કી લાચારી।' [મેરા દેશ જલ-
રહા, કોઈ નહીં બુઝાને વાલા: વિશ્વાસ બઢતા હી ગયા]

ఇద్దరు లక్ష్య దరిద్రులై, భయకంపితులై, ఆకలి, కరువు, రోగం మొదలైన సమస్యలను ఇరు మతాల వారు ఎదుర్కొన్నారని శివమంగళ్ సింహ్ సుమన్ పై కవిత ద్వారా వ్యక్తపరిచారు.

---

(1) 'પરિણામ યહ હુઆ કિ દોનોં કો મોહતાજ હોકર, ભિખારી બન કર, દોનોં જાતિયાં ભૂખ, અકાલ મહામારી સે આક્રાન્ત હો ગયી।'
[રામ. રંગરાજ : 1985 : 132]

ધૂ---- ધૂ ----ધૂ --- ધૂ---
નગર જલ રહે,
ગાંવ જલ રહે,
હર દ્વાર કે દ્વાર મેં કૈસા, ડરતા હૈ કુણ્ડલી મારતા ધુઆં
આંચ કી રટ્ટ વાયુમંડલ કી રગોં મેં માર જહર કા નશ્તર
દેશ તડપ રહા માનવતા – ઓસ કી, રમખુરા, ગાંવ મેં
પડા ગુલામી કા ફંદા કસતા જાતા હૈ ।' [વર્ષ 1947]

నగరంలోను, గ్రామంలోను నివసించే దేశపు కుటుంబాలకు ఎన్ని రకాల శోకాలు ఉంటాయి. ఈ మూ ప్రాణాలను నివేదనలకు ప్రాతిపదికలు సహితం కరువు అయ్యాయి. మతదృష్టాల వల్ల ఈ పరిణామానికి ప్రజలు రాగంలో వల్లకిల్లి పోతున్నారని రాజన్ సక్సేనా పై కవితలో వ్రాశారు.

'રામ હોંગર હી રહેંગે, હિન્દ તેરે જન-જિતારે
રામ હૈ અપના ખુદા, જિસને બનાયે જીવ સારે' [આદ્યરાશિક દંગે: – કદમલા ધુમ]

హిందూ- ముస్లింల మధ్య విరోధం పెరుగుతున్న సమయంలో మతాలు ఎన్ని ఉన్నా భగవంతుడు ఒకడే. దేవుని, అల్లాహ్‌ని ఒకడిగా నమ్మే ముస్లిం మిత్రులకు మహేంద్ర భట్నాగర్ పై కవితలో సందేశమిస్తున్నారు.

'આજ ધરતી બંટ ગયી હૈ
રામ હિન્દુસ્તાન અબ દો હો ગયા હૈ
આદમી કા દિલ કલેજા કટ ગયા હૈ ।
મંદિરોં કે દેવ, મસ્જિદ કે ખુદા
દો બૈરિયોં મેં લડ રહે હૈ
આજ, ધરતી બંટ ગયી હૈ ।' [જિન્દગી મૌત કા દ્વૈધાર પહનકર]

కేవలం మత విలువల కారణంగా మత ప్రాతిపదికన దేశ విభజన కూడ జరిగింది. భారత-పాకిస్తాన్ విభజనను వ్యతిరేకిస్తూ కేదార్‌నాథ్ అగ్రవాల్ వ్యధతో ధరణి చీలి పోయిందని పై కవితలో చిత్రించారు.

5.7.3 <u>గాంధీ హత్య - పరిచయం:</u> భారత దేశ చరిత్రలో గాంధీజీ తత్త్వం చాలా గొప్పది. అతని సిద్ధాంతాల నుంచి వందల కోట్ల సమాజం దర్శనమిస్తుంది. పీడించబడుతున్న వర్గానికి ప్రతీకారంగా సానుభూతి, సామ్రాజ్య వాద వ్యతిరేకతల సంఘర్షణలను రూపు మాపడానికి గాంధీజీ విశేషమైన కృషి చేశారు. స్వాతంత్ర్య పోరాటాన్ని శాస్త్రీయంగా నిర్వ-ంచాలని గాంధీజీ ప్రజలను జాగృత పరిచారు. శాంతియుతంగా ఉద్యమాలు నిర్వహించారు. ఈ విధంగా మహా పురుషు లెందరో సాంప్ర-దాయికతను ఖండనం చేశారు. ఈ సమయంలో అనేక ప్రగతి వాద కవులు రసహీన గాయత్రి, మనస్తాపంతో కవి వార్త బయలు దేరారు.

7.4 <u>కవితానుశీలన:</u>

'सूरज डूब गया भारत का, सायंकाल हुआ
काल पुरुष मिट गया - भारत का सूना भाल हुआ' [महा
शत्रुओं की [illegible] गोली ने देखो]

సాయంకాలంలో సూర్యుడు అస్తమించాడు. కాల పురుషుడు గాంధీజీని హత్య చేశారన్న వార్త విని హృదయ విదారకుడైన నాగార్జున్ పై కవితలో విచారం వ్యక్తం చేశారు.

"भावों के धागे चुन-चुन
पथ के रोड़ों को हटा-हटा
मैंने उन अगणित चमनों को
रूप और आकृति देते ।" [महाशत्रुओं की दाल न गलने देंगे]

గాంధీజీ మానవతావాది. మానవతావాదం ప్రగతివాదంలో ఒక భాగం. గాంధీజీ మార్క్సిస్టు కాకపోయినా సామ్యభావ పరుడు. అభ్యుదయ భావాలు కలవాడు. అందువల్ల ప్రగతివాద కవులు ఆయన మరణ వార్త వినగానే కలవరపడి పోయారు. గాంధీజీ చనిపోయారన్నా, అటువంటి మహానాయకుడు పోకూడదని, ఆయన ప్రాణానికి మా ప్రాణాలు ఇస్తామని నాగార్జున్ పై కవితలలో వ్యధను తెలిపారు.

**3.7.5 బెంగాల్ కరువు కాటకం – పరిచయం!** బెంగాల్‌లో 1943 వ సంవత్సరం భయంకరమైన కరువు-కాటకాలు వచ్చి లక్షలాది మంది బలి అయి పోయారు. ఈ స్థితిలో మానవత్వం ముందు ఆ ఘటన ప్రశ్నార్థకంగా మిగిలి పోయింది. ఈ కరువు-కాటకాల కారణంగా దాదాపు నలభై లక్షల మంది చనిపోయి ఉంటారు. బెంగాల్ ప్రాంతమంతటా ప్రజలు మమ్మల్ని రక్షించండని వేడుకుంటూ చనిపోయారు. బచ్చన్, ఉదయ్‌శంకర్-భట్, సుమన్, కేదార్‌నాథ్ అగ్రవాల్, నరేంద్ర శర్మ, మహేంద్ర భట్నాగర్, సురేంద్ర కుమార్ శ్రీవాస్తవ్ మొదలైన వారు ఈ దుర్ఘటనపై రచనలు చేశారు.

'ఒక వైపు ఆంగ్లేయ పాలకులు దోపిడీ ప్రవృత్తిని ప్రోత్సహిస్తుంటే మరోవైపు ప్రకృతి వికృతుల కోపంలో మానవ జీవనాన్ని శిథిలం చేస్తుంది. ఒక విధంగా చెప్పాలంటే ఈ రెండు విధాల దోపిడీ భయంకర స్వరూపంలా మానవ సమాజపు నమ్మకాన్ని బలంగా చేసింది. బెంగాల్ ప్రజలు రక్తహీనులు, మాంసహీనులు, ప్రాణహీనులు, బలహీనులై నరకంలో పడిన మాదిరిగా కనబడుతున్నారని'[1] ఉదయ్ శంకర్ భట్ అన్నారు. ఈ కరవు-కాటకాలు ఆనాటి ప్రజల దుర్గతి అని భావింపవచ్చు. ఇది ఎంతో బాధాకరమయింది. స్వామి అఖండానంద మహారాజు' స్టీమర్ ఎక్కి బంగభూమి మీద కాలు పెట్టారు. ఆకరువు-కాటకాల నుంచి పీడిత మానవుల హాహాకారాలను చూసి అకస్మాత్తుగా ఆగిపోయారు.

7.6 కవితానుశీలన: 'देखा, है दृश्य और ही बदले —
दुबले-दुबले जितने लोग,
लगा देश भर को ज्यों रोग,
दौड़ते हुए दिन में स्यार,
बस्ती में - बैठे गीध महाकार,
आती बदबू रह-रह,
हवा वह रही व्याकुल कह-कह,
कहीं नहीं पहले की चहल-पहल।' [सेवा प्रारम्भ: अनामिका]

① "एक ओर अंग्रेज शासक शोषण की प्रवृत्ति को बढ़ावा दे रहे थे तो दूसरी ओर प्रकृति का प्रकोप भी मनुष्य के जीवन को जर्जर बना रहा था। एक प्रकार से यह कह सकते हैं कि इस दोहरे शोषण के भीषण स्वरूप में मानव समाज की आस्था को ही विचलित कर दिया था। बंगाल के लोग रक्तहीन, मांसहीन, प्राणहीन, बलहीन होकर नरक के विकृत स्वरूप दृष्टिगोचर हो रहे थे।" [डॉ.एम. रंगय्या: 1985 : 130]

ఈ దుర్ఘటన వల్ల సామాజిక స్వరూపమే మారిపోయింది. ధనికులంతా రక్షించ బడ్డారు. వారు ఏ సమస్యనైనా ఎదుర్కోనగలరు. కాని నిరుపేదల బలియైపోగా మిగిలిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. దేశానికే త్యాగం చేసినట్లు ఎంతో మంది బలిపశువులు వారి బయట పడిగెత్తే నరకాల లాగా ఉంది. వీధులలో శవబంధులు, వీస్తున్న గాలిలో దుర్వాసనలతో ఉన్న దృశ్యాలను నిరాలా పై కవితలో వాస్తవ దృష్టితో చిత్రించారు.

‘હૈ કૈસી યે ખેતોં પર ગિરતે
શ્રમિકોં કે અંગાર ।
બચ્ચોં કી લાશોં પર કરતે
પૂંજી કા વ્યાપાર ।
પૂંજીવાદી યુગ ને આજા
હૈ છોડ રખા રાજ ।
દ્વાર દ્વાર સબ જગહ લુટેરોં
કા દિખતા હૈ રાજ ।’ [પ્રણય સૂજન]

ఈ ఉదంతంలో ప్రాణనష్టం జరిగి పోయిన వారు పోగా మిగిలిన నిరుపేదలను వ్యాపారస్తులు, పెట్టుబడిదారులు ఏవిధంగా దోపిడి చేస్తున్నారో! ఉన్నత వర్గాల స్వభావాన్ని, నిరుపేదల స్వరూపాన్ని శివమంగళ్ సింహ్ సుమన్ పై కవితలో వాస్తవికంగా కన్నుల కట్టినట్లు చిత్రించారు.

తెలుగులో ప్రాంతీయ సమస్యలుగా తెలంగాణ విముక్తి, ఆంధ్రరాష్ట్రోద్యమం బహుజనుల కవిత్వ లక్ష్యాలుగా ఏర్పడ్డాయి. తెలంగాణ ముల్కీ ఉద్యమాలు, గాంధీ హత్య, బెంగాల్ కరువు కాటకం. ముఖ్యమైన స్థానిక సమస్యలన్నింటికీ ‘సమకాలీన సమస్యల చిత్రణ’గా ప్రగతివాద కవిత్వంలో లక్ష్యం ఏర్పడింది. సామాజిక సమస్యలు ప్రాంతీయమైనా, జాతీయమైనా మారుతున్న పరిస్థితుల సమానమైనవే. కాబట్టి బహుజనుల, ప్రగతివాద కవిత్వాలలోని ఆయా లక్ష్యాలు సమానమైనవి.

## 5.8 హేతువాద దృష్టి : తెలుగు

**5.8.1 పరిచయం :** 'హేతువు' అంటే బుద్ధి. ఇది జ్ఞాన సముపార్జనకు ప్రధాన సాధనం. హేతువు కాలక్రమంలో వాదంగా బలపడింది. తత్త్వశాస్త్రంలో 'హేతువాదం' ప్రధానంగా జ్ఞాన సంబంధమైనదిగా స్థిరపడింది. ఇందులో తర్కం (Logic) గణితం (Maths) ప్రధానమైన వస్తువు. శాస్త్ర, సాంకేతిక విద్య, విజ్ఞాన వివిధ రంగాలు అభివృద్ధి చెందుతుండటంతో హేతువాదం విశ్వవ్యాపితం చెందింది.

హేతువాద చరిత్ర పుటలను తిరగవేస్తే ప్రాచీన కాలంలోనే పుట్టిందని చెప్పవచ్చు. కుల, మత, వర్గ సమాజంలో ఈ వాదం నిలదొక్కుకోలేకపోయింది. మత సంబంధ గ్రంథాలు బోధించే విజ్ఞానమే సర్వస్వం అని మూఢంగా చాలాకాలం సమాజం నమ్మింది. దైవభక్తుల అనేకమైన వారు ఎక్కువగా కన్పిస్తున్నారు. కాబట్టి హేతువాదం రెండు రూపాలు ధరించింది. మత తత్త్వంలో 'దైవభావ' ప్రతిఘటన ఒకటి. తత్త్వశాస్త్రంలో 'అనుభవవాదం' (Empiricism) ప్రతిఘటన రెండవది. కారణభూతమైన జ్ఞానం సాధ్యమవుతుందని హేతువాదం చెబుతుంది.

అనుభవవాదం లోని ఇంద్రియ సంవేదనకు, బుద్ధికి భేదం ఉందని క్రీ.పూ. 514 లోనే 'పార్మెనిడీస్' అధ్యయనం చేసి చెప్పారు. బుద్ధి ద్వారా తెలుసుకున్న జ్ఞానమే వాస్తవమని భావించారు.

'ఈ ప్రకృతి నియమ బద్ధంగా నడిచే యాంత్రిక వ్యవస్థ' అని రెనెదేకార్త్, సర్ ఐజాక్ న్యూటన్ (1642-1727) ల అభిప్రాయపడ్డారు. హేతువాద దృష్టిలో మతాలు మతగ్రంథాలు ప్రకృతిలో భాగమేనని ఉంది. ఇవన్నీ మానవుడు కల్పించినవే. కులం, మతం, దేవుడు అన్న భావాలను ఒకప్పటి మానవుడు కల్పించినవి హేతువాద విధానము. 16వ శతాబ్దానికి పూర్వం భక్తి పరులైన హేతువాదుల అభిప్రాయం ప్రకారం "దైవశక్తికి అస్తిత్వం ఉంది. ఆ శక్తి ప్రకృతిలో జోక్యం కల్పించుకోదు కాని ప్రకృతి పుట్టుకకీ, దానిలోని నియమ బద్ధతకూ కారణం చెప్పాలంటే దైవమహా శక్తి అవసరమని వారు విశ్వసించారు" [సంపాదకులు కె.కె. రంగనాథాచార్యులు: 1982 : 90] అని అతుల మంజులత అన్నారు. ఇలా విశ్వసించిన వారిలో ముఖ్యులు ఇంగ్లాండ్‌లోని జాన్ టోలండ్, మాథ్యూ టిండల్ ఫ్రాన్స్‌లోని వాల్టేర్. తర్వాతి కాలంలో వారు కూడ దైవశక్తిని తిరస్కరించారు. 19వ శతాబ్ది ఆరంభంలో జర్మనీలో హెగెల్ దృష్టిలో హేతువాద మంటే దైవశక్తి. హెగెల్ భావాలలో ప్రభావితులైన ఫ్రెడరిక్ స్ట్రాస్, ఫెర్డినాండ్ క్రిస్టియన్ బార్ అనే వారు హేతువాద దృష్టిలో బైబిల్‌ను అధ్యయనం చేసి అందులోని ప్రకృతి సహజమైన అంశాలేనని, అవి అన్నీ కల్పితాలేనని తేల్చి చెప్పారు. వారి అభిప్రాయాలను ఫ్యూయర్ బా ఫ్రెంచి మేధావి ఎర్నెస్ట్ రెనాన్ తమ రచనల ద్వారా బలపరిచారు. 1859 లో డార్విన్ ప్రచురించిన 'On The Origin of species by

Means of Natural selection' గ్రంథంలో బైబిల్ పై హేతువాదులు చేసిన విమర్శను బలపరిచింది. ప్రస్తుతం ఆ భాగమే మానవుడిని ఆలోచింపు చేసింది.

భారతదేశంలోని శాస్త్రంలోను, వేదాలలోను, మనుస్మృతిలోను హేతువాద ఛాయలు కన్పిస్తున్నాయి. హేతువాదానికి దగ్గర పోలికలు గలది లోకాయతం. బుద్ధుని కాలం నాటికే ఇది ప్రచారం లోకి వచ్చింది. లోకాయతం ఈ లోకాన్ని ఆధారంగా చేసుకొన్న దర్శనం. కాబట్టి లోకాయతం అంటారని కొందరు అభిప్రాయ పడ్డారు. లోకాయతం అన్న పదానికి అర్థం 'లోకాన్ని తర్కించేది' అని దాస్ గుప్త విశ్లేషించారు. "ఈశ్వరుడిని, వేద ప్రామాణ్యాన్ని నిరాకరించి సర్వమూ స్వాభావికమే నన్న వాదమే లోకాయతమని సూత్రాలే చెబుతున్నాయి" అని [సంపాదకులు కె.కె. రంగనాథాచార్యులు: 1982: 92] శీలల మంజులత అన్నారు. పూర్వ కాలంలో రాజధర్మం లోకాయత సూత్రాల పైనే ఆధారపడిందని కౌటిల్యుని అర్థశాస్త్రం, మహాభారతం లాంటి రాజధర్మ ప్రకరణాలు సూత్రాలుగా చెబుతున్నాయని కొంతమంది పండితుల అభిప్రాయం. వేదాలు రాసింది కూడా మానవుడే. అందులో ప్రముఖమైన దండం పరిణామాన్ని ఊహించి చెప్పినదే. కాని లోకాయత సూత్రాలు ఈ లోకాన్ని అధ్యయనం చేసి సృష్టించినది. కాబట్టి రాజధర్మం ఆధారపడక తప్పలేదు.

భారతదేశంలో సుప్రసిద్ధ తాత్వికునిగా ప్రముఖ స్థానాన్ని సంపాదించుకున్న వారిలో మానవేంద్రనాథ్ రాయ్ (ఎం.ఎన్.రాయ్) ఒకరు. ఈయన హేతువాదానికి ———. అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చారు. "దైవం పేరుతో మత సిద్ధాంతం, సంఘం పేరుతో ఉదారవాదం, జాతి పేరుతో ఫాసిజం మనిషిని సమిష్టి కోసం పనిముట్టుగా వాడుకొంటున్నాయనీ, అందుకు భిన్నంగా మానవుడిని సర్వశక్తి సంపన్నుడిగా, సర్వం సహాధికారిగా చూపి చెప్పేదే రాయ్ సిద్ధాంతం అని అంటారు ఆయన అనుయాయులు" [సంపాదకులు. కె.కె. రంగనాథాచార్యులు: 1982: 92] అని శివల మంజులత అన్నారు. ఈ సిద్ధాంతానికి ప్రాతిపదిక ఆధునిక సామాజిక శాస్త్రీయ దృక్పథమే. ఆధునిక విజ్ఞాన శాస్త్రాలు, శాస్త్రజ్ఞుల పరిశోధనలు, తత్త్వ-శాస్త్రం, రాజనీతి మొదలైనవి ఆధారాలు.

తెలుగు సాహిత్యంలో హేతువాద దృష్టిని ప్రజాకవి వేమన ప్రవేశపెట్టారు. అప్పటికి ప్రత్యేక వాదంగా ఏర్పడక పోవచ్చు. కాని ఆ భావ స్ఫూర్తి కనిపిస్తుంది. సంప్రదాయం, ఆచారం, భక్తి, పెద్దలమీద గౌరవం, దాక్షిణ్యం వంటి భావజాలానికి బానిసలు, సామాన్య ప్రజలు కట్టుబడి ఉండటం వల్ల అన్యాయాలకు, అక్రమాలకు గురైనా ఎదురు తిరగ-బడలేక పోతున్నారు. 'అంతా దేవుడి లీల' అనుకొని దారిద్ర్య జీవితాన్ని గడుపుతున్నారు. అటువంటి వారిని చైతన్యవంతం చేయడానికి 'హేతువాదం'

ఆవిర్భవించాలి.

"హేతువాద మంటే హేతువు (Reason) సర్వాధికారాన్ని నిర్నిబంధంగా అంగీకరించే ఒక మానసిక వైఖరి (Mental attitude). నిర్హేతుకమైన భావనలకు, ప్రమాణాలకు తావు లేకుండా ప్రయోగాత్మకంగా నిరూపణ చేసుకోవడానికి వీలయిన దర్శనాన్ని (Philosophy) నీతిశాస్త్రాన్ని (Ethics) రూపొందించుకోవడమే దాని లక్ష్యం" [సంపాదకులు. కె.కె. రంగనాథాచార్యులు 1982: 93] అని వారి మాటలలో ఉన్నారు. విజ్ఞాన సమున్నతియే హేతువాద లక్ష్యం. సంఘ లోపాల్ని కనుగొని, ప్రయోజనం చేకూర్చి, జన జీవితాల్ని సుఖవంతం చేయడమే హేతువాద లక్ష్యం. మానవునికి దైనందిన జీవితంలో కారణం లేకుండా ఏ సంఘటనను హేతువాదులు విశ్వసించరు. హేతువాదులు, మానవతావాదులు సమానులే.

హేతువాదం లాగా పాటు నాస్తికవాదం కూడ మనకు కనిపిస్తుంది. దేవుడు, కర్మ, ప్రేమ అనే మూడు రంగుల మాటల ద్వారా స్వాములను, మోసగాళ్లను హేతువాద వ్యతిరేకులు పోషిస్తున్నారు. కాబట్టి హేతువాదమే నాస్తికత్వాన్ని బోధిస్తుంది. హేతువాదం, నాస్తికవాదం ఐక్యమయి కవలల్లాగా కనిపిస్తున్నాయి.

"దేవుడి మీద ఆధారపడని వారు లోకాలను మార్చగలరు. లోకాలను మార్చక పోతే మూఢాచారాలు తొలగించవు. మూఢనమ్మకాలు

నంత కాలం అభ్యుదయం సాధ్యం కాదు" [డా॥ ఎల్. సంగయ్య: 1991: 63]

మూఢ విశ్వాసాలను, ఆచార సాంప్రదాయాలను దోపిడిని రాజ విగ్రహాలను ప్రపంచం నుండి తొలగించిన నాడే అభ్యుదయం సాధ్యపడి ఉంటుందని అభ్యుదయ కవులు విశ్వసించి కవిత్వం రాసి కొంత వరకు సఫలు లయ్యారని చెప్పవచ్చు.

5.8.2 కవితానుశీలన :

'నాటి చపల శిల్పంలో కల్పించిన దేవుళ్ళను
కట్టిన సామ్రాజ్యాలను కత్తి పెట్టి రక్షించాం
ఇప్పుడా దేవుళ్ళంతా ఎత్తిన గాలి పటాలై
ఇప్పుడా సామ్రాజ్యాలు ఇసుక గూళ్ళ వలె కూలెను'
[అగ్నివీణ - భీమసంగీతం]

ప్రాచీన కాలంలో అక్షర జ్ఞానం చాలా తక్కువ. జ్ఞానులు చెప్పిందే వేదంగా భావించే వారు. నిరక్షరాస్యులు ప్రాణాలర్పించి సామ్రాజ్యాలను కాపాడారు. దేవాలయాలు నిర్మించారు. సామ్రాజ్యాలలో వారికి ఎన్నదగ్గ స్థానం లేదు. దేవాలయాలలో వారికి ప్రవేశం లేదు. అక్షర జ్ఞానం, శాస్త్రీయ విజ్ఞానం క్రమేపి పెరుగుతున్న ఆధునిక కాలంలో ఉటురాని వారుగా, న్యాయానికి సరి లేనివారిగా, మోసగింపబడుతున్న వారుగా గ్రహించి దేవుడిని వ్యతిరేకిస్తున్నారు. సామ్రాజ్యాలను కూలుస్తున్నారని అనిశెట్టి పై కవితలో ప్రకటించారు.

'మూఢ నమ్మకాలను ముద్రించిన
పావురాళ్ళ మనసుల అద్దరాళ్ళ కాగితాలు
ప్రకటనా మార్జిన్‌లో రాసిన
నిజాల నోటీసు కట్టు చదవటాలు' [తెలంగాణా - రాయబార]
మూఢ నమ్మకాలు సామాన్య ప్రజల హృదయాలలో పెరగని

లక్షణాలుగా అభివర్ణించబడ్డాయి. ఈ నమ్మకాల నుండి వారిని బయటకు తీసుకురావడం అంత సులభమేమి కాదు. కాబట్టి మూఢనమ్మకాల స్థానంలో నిజాలను బోధించాలి. ఆ దశలో గ్రహించే స్థితిలో వారు లేరని కొందరు పై విధంగా విమర్శి-స్తున్నారు.

'ఐశ్వర్యంలో కొలతకై
కొందరి పాపుల కోసం
అపార సౌఖ్యాలను
సమకూర్చేందుకు మాత్రమే
పాపం వారిని సృష్టించాడా ఏం?
చెమ్మట్లని కారుతాడా దేవుడు:
గుండెలని బండలా దేవుడు.
\- - - - - - - - - - - - - - -
శతాధిక నిర్భాగ్యుల
రుధిర స్వేదములు ఒలికిన
పిండడితో నిర్మించిన
దేవాలయాన, మసీదులో
కులికే ఓ పరమేశ్వరుడా!
\- - - - - - - - - - - - - -
శాస్త్రవేత్తల యజమానుల
భూరి విరాళాలతో
దాచుకొని కాని మొక్కరయ్యా!' [వజ్రాయుధం - ఫ్యాక్టరీ]

మూఢనమ్మకాలు సమాజంలో స్థిరపడ్డ తర్వాత కష్టపడేవారు ఇంకా ఎక్కువ కనబడుతున్నారు. సుఖపడేవారు ఇంకా ఎక్కువ సుఖపడు-తున్నారు. అయితే నామరి విరాళులకు ఈ సుఖాలను సంపాదించి పెట్టడానికి దేవుడు కష్టజీవులను సృష్టించాడా! ఓ దేవుడా! వేల కొలది నిర్భాగ్యులు చాసిన కాలంలో చెమట చుక్కలతో తడిచి నిర్మించిన దేవాలయం, మసీదు, చర్చిలలో నీవు కులుకుతున్నావా? దేవా సాక్ష్యం లేని చెప్పేది వాడు వారిని మరచి.

పోతుంది. పెట్టుబడిదారులు మెప్పుకోసం వివాహాల పేరుతో ధనం వెచ్చించి మెప్పును పొందుతున్నారు. కాబట్టి మెప్పుదల వారిని రక్షిస్తున్నదని నామసుందర్ పై కవిత ద్వారా విమర్శిస్తున్నారు.

'ధన దేవుడు ధన స్వామి,
ధనయుని నైవేద్యమేది:
సకల మనిషి సమాహం తో
మాటువం లా కాపురమై
సామ్యుని పికలం చేందుకు
కొలుము పాడు యన్నందుకు
తల్లి గర్భశోకంతో తల్లడిల్లుతోంది!
దీర్ఘ కాలికి సుఖమన్న భయం'' [అగ్నివీణ - శాసనాలు]

భూస్వాములు, పెట్టుబడిదారులు మహాభక్తిపరులుగా కన్పిస్తారు. భగవంతుడిని మాత్ర ఇదంతా ప్రసాదిస్తున్నాడనే భావాన్ని సృష్టించారు. మన దేవుడు ధనమున్న వాడే. కాని మనల్ని భూస్వాములుగాను, పెట్టుబడిదారులుగాను పుట్టించడం లేదని శ్రామికులంతా కలిసి ఆ దేవుణ్ణి అలగించాలని నిర్ణయించుకున్నారు. ఈ నిర్ణయంతో కష్టజీవులు సుఖపడ-తారేమోనని భావించిన పెట్టుబడిదారి వర్గం ఉయిన మాటు తల్లి గర్భశోకంతో తల్లడిల్లుతోంది.

ప్రస్తుతం ఉన్న పెట్టుబడిదారుని కొడుకు రాబోవు కాలంలో పెట్టుబడిదారుడు కాడేమోనన్న భయంతో పెట్టుబడిదారి సమాజం దుఃఖిస్తు-
ందని ఈ కవిత పై కుండికలా చెప్తారు.

'తేలు కొండి కాయలంత కండ్లు తెరుచుకొని ఉన్నవాళ్ళు
చూపుల్తో మన బలహీనతల్ని కుడతారు, పగలు!
అప్పుడప్పుడు మన తలకాయల మీద
దేవుడికి కొబ్బరి కాయలు కొడతారు!' [తెలంగాణా - (ప్రజాఘటన)]

శ్రమను దోపిడి చేసే వాళ్ళంతా శ్రామికులైన వారి తలలను కొట్టి ఉపకారం కల్పించమని దేవుడికి కొబ్బరి కాయలు కొడతారు. ఆ తర్వాత పెట్టుబడిదారులు శ్రామికుల పొట్టలు కొడతారని కుందుర్తి పై ఖండికలో చెప్పారు.

'పతితులారా!
భ్రష్టులారా!
బాధా సర్పదష్టులార
బ్రతుకు కాలి
పనికిమాలి
శనిదేవత రథచక్రపు
టిరుసులలో పడి నలిగిన
దీనులారా!
హీనులారా!' [మహాప్రస్థానం - జగన్నాథుని రథచక్రాలు]

భగవంతుడు ఉన్నట్లయితే, ఆయన వరప్రసాదం వల్ల మానవుడు జన్మించినట్లయితే, ఆ దేవుడే పక్షపాతం చూపుతున్నాడు. అందువల్ల ధనికులుగాను, పేదవారుగాను రెండు వర్గాలు కనిపిస్తున్నాయి. ఈ వర్గ సమాజంలో కూడు, గూడు లేక బాధపడే శ్రామికులారా! శనిదేవత శాపం వల్ల మానవ జన్మకు ఆది రూపం ఇచ్చే దురదృష్టవంతులారా, బలహీనులారా అని శ్రీశ్రీ పై ఖండికలో హేతువాదాన్ని చెప్పారు.

'నీవు వెళ్ళదలచుకున్న ఊరు
నీకు బహుదూరంగా జారిపోతోంది
దేవుడా! ఇంత చేశావా అని
ఉన్న ఊళ్ళోనే ఉండు' [ఖాజా మొహియుద్దీన్ - గడియారం]

దేవుడు పాపాత్ముడని, అంటే ధనికుల పక్షమే ఉన్నాడని విమర్శించిన భూస్వామ్య కవులు తమ ఉద్దేశ్యంలో కొంత మార్పును చూపించారు. ఆ తర్వాత దేవునిపై కొంత విశ్వాసం ప్రకటిస్తున్నారు. విప్లవకారులను దృష్టిలో పెట్టుకొని తమ జీవితకాలంలో సమసమాజ స్థాపన సాధ్యపడదా! దేవుడా మా బతుకు ఇంకా చావా? మేము వర్గ సమాజం లోనే చావవలెనా! అని శ్రామిక పక్షం నిలబడి దేవుడిపై వ్యంగ్యంగా భగవంతున్ని నిలదీస్తున్నారు.

విశ్వంభర
సృష్టించిన
దేవుడు పాపాత్ముడని
ఎవరికి తెలుసు!!! [సినారె - ఎవరికి తెలుసు]

జీవకోటిని దేవుడు సృష్టించాడని నానుడిలా ఉంది. కానీ శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తర్వాత మానవుడు తృప్తి కోసం, మనస్సు తన ఆధీనంలో ఉండడం కోసం దేవుడిని సృష్టించుకున్నాడని ప్రతీతి. సమాజంలో అనేక తత్వాలు ఏర్పరచుకుంటున్న మనిషి ముగ్గురు దేవతలు మొదలుకొని ముక్కోటి దేవతల వరకు పెంచుకున్నాడు. అందుకే ఈ లోకం సృష్టించిన దేవుడు పాపాత్ముడని చెప్పుతాం. ఇంకెంతో మంది దేవుళ్ళను సృష్టించవచ్చునన్న సందేహం కల్గుతుంది. ఈ లోకమే దేవుళ్ళను సృష్టించిందన్న కోలాహలాన్ని పై వ్యంగ్యంగా దాశరథి చిత్రించారు.

'శవాలను మోసుకొని
శవ శాలు వేసుకొని
దేవతల దేవుళ్ళకు
కాగడాలు చూపిస్తూ

స్వర్గానికి పోయినది!
స్వర్గారోహణ చేస్తున్నది!! [సర్వమానం - రథాఖ్యానం]

దోపిడి పక్షపాతం చూపటం వల్ల వర్గసమాజం ఏర్పడింది.

ఈ వర్గ సమాజంలో కొందరు సుఖపడుతున్నారు. మరికొందరు కష్టపడుతున్నారు. ఇది సమసమాజం కాదని గ్రహించిన అభ్యుదయ కవులు దోపిడీకి, ప్రజలకు కాగడాలు చూపి స్వర్గానికి పోదామని బలవంతంగా మరోదారికి పడదోసి పోదాము అనుకొని పోతున్నారు. స్వర్గమంటే ఏమిటో కాదు. సమసమాజ నిర్మాణమని కెంటాల అభ్యుదయ భావాన్ని ఒక కొత్త కోణంలో చెప్పారు.

ఈ విధంగా హేతువాదాన్ని, నాస్తికవాదాన్ని అభ్యుదయ కవులు దృష్టిలో పెట్టుకొన్నారు. ప్రజలలో భావాన్ని, పెట్టుబడిదారీ విధానాన్ని మార్చాలనుకొన్నారు. సాంప్రదాయ వాదులు, భక్తులు దేవుని సృష్టించి ప్రచారం చేస్తున్న మూఢ విశ్వాసాలను తొలగించి ప్రత్యక్షం అభ్యుదయ కవులు తమ నేత్రం అయిన కవిత్వం ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయాలని ఎంతో కృషి చేసారు.

## 5.8. హేతువాద దృష్టి – హిందీ :

**5.8.1 పరిచయం :** తెలుగులో లాగ హిందీలో కూడ హేతువాద దృష్టి ఒక లక్షణంగా ఏర్పడింది. దేవుడు, ధర్మం, నీతి, స్వర్గం, నరకం, అదృష్టం వంటి భావాలను హేతువాదులు విశ్వసించరు. 'ప్రగతివాద కావ్య సాహిత్యం మానవశక్తిని తప్ప ఇతర ఏ శక్తులను విశ్వసించదు. సృష్టికర్తయైన ఈశ్వర రూపాన్ని స్వీకరించరు. సంఘర్షణ సృష్టి వికాసానికి మూల కారణమని భావిస్తారు. వారికి పరలోకం, స్వర్గం, నరకం, ఆత్మ, అదృష్టవాదం, నీతి, ధర్మం మీద ఇసుమంత నమ్మకం లేదని[1] భారత భూషణ్ అగ్రవాల్ అన్నారు. మార్క్సిస్టు శక్తులు, మార్క్సిస్టు వాదులు, అనుబంధ కవులు మూఢ విశ్వాసాలను నమ్మరని, విష్ణు, ఈశ్వర, బ్రహ్మ ఆది దేవతలని భావించరు. అన్ని విధాల శ్రేష్ఠమైనది మానవుల గొప్పతనం అని భావిస్తారు. వర్గ సమాజంలో శోషణకు గురైన వారికి ధర్మం తప్పు కాదని ఉంది. వారి దృష్టిలో ధర్మం నల్లమందు లాంటిది.

(1) "प्रगतिवादी काव्य साहित्य मनुष्य के पर किसी शक्ति में विश्वास नहीं रखता। वे ईश्वर को सृष्टिकर्ता के रूप में स्वीकार न करके द्वंद्व को सृष्टि के विकास का कारण मानते हैं। उन्हें परलोक, स्वर्ग, नरक, आत्मा, भाग्यवाद, नियति, धर्म पर किंचित भी विश्वास नहीं है।" [रघु. रंगाराव : 1985 : 175]

దానిని నిషేధించి సామాజిక చైతన్యం కావాలన్నది వారి లక్ష్యం. ఈశ్వరుడు, ధర్మం, నరకం, స్వర్గం మొదలైనవి పీడించువారికి కేంద్రమైనవి. మార్క్సిజానికి అటువంటి అతీతమైన శక్తులపైన నమ్మకం లేదు. మార్క్సిజం మానవ భౌతికమైన సమస్యల విశ్లేషణను కోరుతుంది. ఈశ్వరుని భక్తి, ధర్మం శబ్దాలలో బాధ, విషాదం, పీడింపబడం వంటివి దర్శనమిస్తాయి. ధర్మం, అధర్మం, మందిరాలు, మసీదులు, చర్చిలు మొదలైనవి ప్రాచీన వ్యవస్థకు ప్రతీకలు. కాబట్టి వీటిని సామాజిక వ్యవస్థలో నుంచి తొలగించి, శ్రామికులను ప్రోత్సహిస్తూ ప్రగతివాద కవులు రచనలు చేశారు.

## 5.8.8 కవితానుశీలన :

'પરલોક - સ્વર્ગ કલ્પના ! મૂર્ખ ! મરતી હૈ આત્મા ભી જિસ ક્ષણ
મરતા શરીર । યહ [illegible] ઐસા કહા હૈ કોઈ ધોખા કિ જબ
રૂકતી આત્મા તો રૂકમેં જાતી હૈ ? [illegible] કહાં યહ [illegible]
[illegible] કે મિલન કા, વહ ન [illegible] । યહ તો હૈ [illegible]
આત્મા ચેતના કા હી ।' [સ્વર્ગ [illegible]]

స్వర్గం, నరకం, పరలోకాలను మానవుడే సృష్టించాడు. మానవ శరీరం ఒక యంత్రం లాంటిది. యంత్రం చెడిపోతే మూలకు పడుతుంది. మానవుని శరీర అవయవాలు చెడిపోతే చనిపోతాడు. ఆత్మ మరొక ఆకారం లోకి ప్రవేశిస్తుంది. ఆపదలో దేవుడున్నాడని మానవుడు సజీవంగా వెలుగొందని ప్రార్థిస్తాడు ఆ భగవంతుడు ఉంటే రక్షిస్తాడు. కాని అది జరగడం లేదు. ఇదంతా మానవుని ఊహాకల్పనమే నని భారత భూషణ్ అగ్రవాల్ పై కవితలో చెప్పారు.

'માત અનમિતના કા કુતના વકા અમિતના
ટોટો ઘુંધ અંઘેરે કા કતના તેજ ઉજાલા
લોગ બાજ
અનાકાર શકલ કે ઓયાહીન શૂન્ય કે
ઝુલન ઝુલે મેં યાતા કરતે કુછ ગોલ-ગોલ
ગોલ - ગોલ
ખોજતે હૂં જાને ક્યા?' [ચાઁદ કા મુંહ ટેઢ઼ા હૈ]

భక్తి తత్వరులు, పిట్టబడి దారులు, భూస్వాములు తమకు లాభాల లాగింది ఎలాబున్న యత్మ, కొంత కాలానికి (శ్రామికుల కౌరాడు తెండుబాకేమోనని భయపడి సమాజంలా మార్ప విశ్వాసాలను పెంపొందించు చేయడానికి (ప్రయత్నిస్తున్నారని ముక్తిబోధ్ సైకవితలా వారి స్వభావాన్ని బయటించారు.

'રોટી તુમકો રામ ન દેગા
વેદ તુમ્હારા કામ ન દેગા
જો રોટી કા યુદ્ધ કરેગા
વહ રોટી કો આપ વરેગા' [રોં કે આને બોધન ચાહેં]

మందిరం, మసీదు, చర్చిలలా గంటల ఆడంబర పూజాపుర కొట్టుంటే ఏ దేవుడు (శ్రామికులకు కూడు పెట్టడు. పురాణాలు, ఇతిహాసాలు, వేదాలు చదువుకుంటూ కొట్టుంటే ఏది మనిషి కల్పించబోతావు. పెద్దంటూ కష్టపడితేనే ఉపాధి మందా కష్టపడితేనే భుక్తి కల్గుతుందని కేదార్‌నాథ్-అగ్రవాల్ సైకవితలా బయటించారు.

ఆత్మకదయ, ప్రగతివాదకవుల్నులలాని లక్షణాలా సోషలిస్ట్-వాద దృష్టి శాస్త్రీయ విస్తృ కోణాలను, క్రమపద్ధం లాను సమానత్వమై కన్పిస్తుంది.

## 5.9 సోషలిస్టు వాస్తవికత : తెలుగు

**5.9.1 పరిచయం :** మార్క్సు వాద పరిశీలనను అనుసరించి సామాజిక చైతన్యం ఒక కళగా రూపొందింది. ఈ కళ మానవుల మనస్సును సామాజిక శక్తిని ప్రతిబింబింప జేయు వస్తు. సామాజిక జీవన సంబంధాల్ని (?)రించి నలుదిక్కులు వ్యాపించిన వాస్తవాన్ని అభివ్యక్తీకరించడం మానవ ఉన్నత సృజన సాధన. మానవ జీవన వాస్తవాన్ని మారు- బడిన ప్రకృతికి, మానవుల ప్రవృత్తికి విరుద్ధమైన సంఘర్షణలో సామాజిక సంబంధమైన వాస్తవికత ఆవిష్కరించబడుతుంది.

"నా అభిప్రాయంలో వాస్తవికత అంటే వివరాలను నిజాయితీగా తెలియచెప్పడం తో పాటు ఒక నిర్దిష్ట (సామాజిక) పరిస్థితులలో టైపికల్ పాత్రలను (ఒక వర్గం యొక్క సాధారణ లక్షణాలను మూర్తీభవించే నమూనా పాత్రలను) సహజ సిద్ధంగా పునః సృష్టించడం" [సంపాదకుడు ఏటుకూరి ప్రసాద్ : 1985 : 9] అని ఎంగెల్సు ప్రామాణిక నిర్వచనం చెప్పారు. సామాజిక పరివర్తన శీల సంబంధంలో మానవ చైతన్యాన్ని కవి సృష్టిస్తాడు. సామాన్య మానవునికి పరిపూర్ణ జ్ఞానం కావాలనుకుంటే కవి వాస్తవికతను సాధన, అనుభూతుల తో రహస్యాలను వెల్లడిస్తాడు. శ్రామికుల సంస్కృతిని నిర్మించాలని ఇతరుల సంస్కృతి పరిణామాన్ని అధ్యయనం చేయడం మొదలైంది. అప్పటినుండి వాస్తవిక వాదం అవతరించింది.

"ఉన్నది ఉన్నట్లుగా చెప్పటమే కాదు. సమాజం, జీవితం ఆ విధంగా ఉండటానికి గల ఆర్థిక సామాజిక కారణాలు వెనకాతన ఉన్నట్లు కేవలం బద్దంగా చెప్పటమే వాస్తవికత" 68 'ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు' అనే గ్రంథంలోని సంపాదకీయ వ్యాసంలో కె.కె. రంగనాథాచార్యులు అన్నారు. సోషలిస్టు దృష్టితో చూసే సర్వోన్మేష దాను స్పష్టంగా చెప్పారు.

సోషలిజం ఒక సామాజిక వాదం. ఆర్థిక, సాంఘిక సమస్యలు లేని సమాజాన్ని సోషలిజం అనవచ్చు. ప్రపంచంలోని కొన్ని దేశాలు సోషలిజాన్ని నిర్మించుకున్నాయి. ఆ తర్వాతనే కమ్యూనిస్టు దేశాలు-గా స్థిరపడ్డాయి. ఆ విధంగా చైనా, సోవియట్ రష్యా, క్యూబా మొదలైనవి. సామ్యవాదుల్లో కొందరు ఇతరులు కూడా సోషలిజం నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నారు. సిద్ధాంత పరంగా సోషలిజాన్ని నిర్వచించటం కష్టమవుతుంది.

" సోషలిజం అనేది ఒక ప్రక్రియ మీదా పథం కాదు. సాంఘిక నిర్మాణానికి సంబంధించిన భవిష్య సిద్ధాంతం. ప్రతి వ్యక్తి, ప్రతి పార్టీ తాము సోషలిస్టులమని చెప్పుకొంటున్నారు. అందుకే 'జోడ్'. అనే సామాజిక వేత్త సోషలిజం అనే భావాన్ని ఆకారం కోల్పోయిన టోపీతో పోల్చాడు. ఎందుకంటే ప్రతివారూ ఆ టోపీని ధరిస్తారు. కాబట్టి సోషలిజం అనే పదానికి అస్పష్టత

కళ్ళ ఉంది- దానిని కచ్చితంగా నిర్వచించి చెప్పడం కష్టం'(1) అని విద్యా భూషణ్ అన్నారు.

“ వర్గాలూ వర్గ వైరుధ్యాలూ గల పాత బూర్జువా సమాజ మాయి దాని స్థానంలో ప్రతి ఒక్కరి స్వేచ్ఛాభివృద్ధి అందరి స్వేచ్ఛాభివృద్ధికి షరతుగా వున్న ఒక సమాజం ఏర్పడుతుంది” [అనువాదం రాచమల్లు రామచంద్రా-రెడ్డి: 1979 : 300] అని మార్క్స్, ఎంగెల్స్‌లు అన్నారు. వర్గ వైరుధ్యాలు లేని సమాజం ఏర్పరచుకొని, కష్ట-సుఖాల్ని సమానంగా అనుభవించాలి నినాదంలోని సర్వస్వాన్ని వారు సిద్ధాంత సూత్రాలుగా రూపొందించారు.

---

(1) "Socialism is a theory not a reality or a process. it is a theory of future structure of society. so much vagueness sorrounds this word socialism that it is very difficult to define it in exact terms. every person and party brand themselves as socialist- very appro-priately Joad had compared socialism to a hat which has lost its shape because every one wears it" [vidya bushan : : 106 ]

"మరి ఉత్పత్తి సాధనాల మీద సామాజిక సామ్యం ఉండగా, బూర్జువా వర్గం మీద కార్మిక వర్గం యొక్క వర్గ విజయం ఉండగా, నాగరిక సహకార సంఘ సభ్యుల వ్యవస్థ లేదా సోషలిస్టు వ్యవస్థ" [అనువాదం నిడమర్తి ఉమా రాజేశ్వరరావు: 1987: 167] అని లెనిన్ అన్నారు. ఉత్పత్తి శక్తుల నియంతృత్వం, రైతుల ఆధిపత్యం కేవలం సోషలిస్టు వ్యవస్థ ద్వారా సాధ్యమవుతాయని ఆయన అన్నారు. ఆ తర్వాతనే సోవియట్ రష్యాలో ఆచరణ రూపం దాల్చింది.

"సామాజిక జీవితపు ప్రతి రంగంలోనూ మనుషుల కార్యాచరణ మొత్తం సమాజం యొక్క ప్రయోజనాల చేతా, దాని పటిష్ఠపరచి, అభివృద్ధి పరిచే కర్తవ్యాల చేతా ప్రోత్సహించబడుతుంది. ఇది వివిధ సామాజిక బృందాల నిర్దిష్ట ప్రయోజనాలను పరిగణించక పోయినప్పటికీ సమాజం యావత్తూ క్రమక్రమంగా చారిత్రక క్రమానికి కర్త అవుతుంది. తమ కార్యాచరణాలలో మనుషులు వస్తుగత నియమాల పరిజ్ఞానం చేతా, తమ సొంత ప్రయోజనాల శాస్త్రీయ స్పృహ చేతా నడిపించబడే స్థితికి వస్తారు" [అనువాదం. రాచమల్లు రామచంద్రా-రెడ్డి: 1979: 183] ఇది ఒక సోషలిజం మౌలిక లక్షణం. వివిధ వర్గాలను, వర్గాల ప్రయోజనాలను ప్రత్యక్షంగా స్వాధీనం చేసుకొనక పోయినప్పటికీ సోషలిజం ప్రభావం వల్ల వర్గాలు నిర్మూలించబడతాయి.

సామ్యవాద సిద్ధాంత దృక్పథంతో నిర్మించబడే వాస్తవికత సోషలిస్టు వాస్తవికత. అయితే సామ్యవాద వాస్తవికత అని కాక అన్నారు. అభ్యుదయ కవిత్వ మరో లక్షణంగా చెప్పబడ్డవన్నారు. రష్యా సోషలిస్టు దేశంగా ఏర్పడిన తర్వాత ప్రోలటేరియన్ కల్చర్ (proletarian-culture) ను సృష్టించాలన్న భావన పుట్టింది. అంటే శ్రామిక వర్గ సంస్కృతిని నిర్మించాలని భావన పుట్టింది. "ప్రోలటేరియన్ కల్చర్ ఆకాశం మీద నుంచి ఊడి పడదు" అని ఆయన చెప్పుతుంటారు. తరతరాలుగా భూస్వామ్య బూర్జువాల ఉక్కు కాలి కింద పడి నలిగిపోతున్న సంస్కృతిని తార్కికంగా అభివృద్ధి పరిచిన నాడే అది ప్రోలటేరియన్ కల్చర్ అవుతుందని లెనిన్ నిర్వచించాడు [సంపాదకులు. కె.కె. రంగనాథాచార్యులు: 1982 : 68] బూర్జువా, భూస్వామ్య వ్యవస్థలో అణగారిపోతున్న శ్రామికుల సంస్కృతిని అభివృద్ధి పరచడమే ప్రోలటేరియన్ కల్చర్ అని ఆయన అభిప్రాయం.

సోషలిస్టు వాస్తవికత పాశ్చాత్య దేశాలలో కాల్పనిక వాదం తర్వాతనే ఏర్పడింది. భారత దేశంలో వాస్తవికత మొదలైన తర్వాత కాల్పనిక వాదం ఏర్పడింది. వాస్తవిక వాదం, సవిమర్శక వాస్తవిక వాదం సోషలిస్టు వాస్తవికతలో విలీన మయ్యాయి. రష్యా సోవియట్ గా ఏర్పడక ముందే గోర్కీ రాసిన 'అమ్మ' నవలలో సోషలిస్టు వాస్తవికత కన్పిస్తుంది.

"మాయాలస్టు వాస్తవికతావాదం ఒక సాహిత్య ధోరణి కాదు. రచనా విధాన సాహిత్య పద్ధతులను అది అనుమతించుతుంది" [ఇల్యా ఎహ్రెన్-బర్గ్: 1989: 51] అన్నారు. మాయాలస్టు వాస్తవికత ఒక సిద్ధాంత రూపం. ఆధునిక ధోరణులలో ఇది ఒకటని చెప్పడానికి వీలు లేదు. కాని ఈ దృక్పథంతో వెలువడే రచనా పద్ధతులకు మార్గదర్శక మవుతుందని ఇల్యా ఎహ్రెన్‌బర్గ్ అన్నారు.

"ఆదికాలం నుంచి ఆధునిక యుగం వరకు పుట్టిన సకల సౌందర్యాలను వాస్తవికతలను ఆకళింపుచేసుకుని అందుల్లో అవసరం, స్థిరం, సారవంతం, పునరావృతం కాగల లక్షణాలను సంతరించుకుని సాగించే రచన మాయాలస్టు వాస్తవికత అవుతుందని గ్రహించాలి" [సంపాదకులు. కె.కె. రంగనాథాచార్యులు: 1982: 68] తరతరాల సంపదల పరిణామాన్ని అధ్యయనం చేసిన పండితులు అభిప్రాయ పడ్డారు. "నా సమాజం కోసం నా రాతల్లో భాగంగా మాయాలస్టు వాస్తవికత వచ్చింది. ఇది విధానంగా కొత్త పద్ధతి" [సంపాదకులు. తుమ్మల వెంకట రామయ్య: 1980: 87] మాయాలస్టు ద్వారా మార్పడానికి మాయాలస్టు వాస్తవికత అన్వేషణ ఎంతగానో ఉపకరిస్తుంది. శత్రు వర్గ సమాజం నిర్మూలించే శక్తి తత్వాలను మాయాలస్టు ద్వారా ఆవిష్కరిస్తుంది. ఇది అభ్యుదయ సాహిత్యంలో లక్షణంగా పరిణమించింది.

## 9.2 కవితానుశీలన

'వద్దు: నాకు వర్గాలుగ
నరులను చీల్చే న్యాయం
వద్దు: నాకీ, భూమికి సరి
హద్దులు గీసే న్యాయం' [రుద్రవీణ - మానవసంగీతం]

సమాజాన్ని భిన్న వర్గాలుగా విడదీసి వర్గ సంఘర్షణను సృష్టించవద్దు. మానవులందరు సమాన భాగస్వాములుగానే జీవించడం సమంజసంగా ఉంటుందని దాశరథి పై ఖండికలో సామ్యవాదాన్ని కోరుకుంటున్నారు.

'కుబేర లోకం సమాధిపై
పేద జనుల కుటీర లోకం
కోటి కొత్త గొంతుకలై
సామ్యవాద జగతి స్వాగత సంగీతం
ఆలాపిస్తున్నది!' [వజ్రాయుధం - శిరోవాలుకలన్ను...]

దేశంలో ఉండాల పూర్వం ఉన్న భూస్వాములు, పెట్టుబడిదారులను సమాధి చేసి కొత్త కొత్త ప్రజలు సమజగతిని నిర్మిస్తారని సోమసుందర్ పై కవితా ఖండికలో సామ్యవాద వాస్తవికతను చిత్రించారు.

'శ్రామిక జన ఫాలంలో
ఎర్రని ఘర్మ జలం
చల్లని
ముత్యాలలా
మెరిసిందట' [నయాగరా — నాగీతం]

శ్రమజీవుల కాయం నిండా చెమట చుక్కలు ప్రవహిస్తున్నాయి. కష్టజీవికి సుఖం లేదు. ఘర్మజలానికి ఖరీదు కట్టే సాధనం లేదు. సామ్యవాదవ్యవస్థలో శ్రమ, విరామం రెండూ ఉండాలని కాళిదాసు పై కవితా ఖండికలో అభిప్రాయ పడ్డారు.

ఏనాడో ఇంకిన జీవన కాసారాలు
మళ్ళీ హర్ష వర్షాలలో నిండుగు పారాయా?
ఆకలి ఆర ఆరిన దీపాలన్నీ
ఏకంగా ధగ ధగ వెలిగాయా? [ఉదయిని - చైనా]

చైనా దేశంలో సామ్యవాదం ఏర్పడిన తర్వాత శ్రామికు-లకు కడుపు నిండ తిండి, విశ్రాంతి దొరికింది. అంతకు పూర్వం వారి బతుకులు ఎండి పోయి, ఆకలితో కొట్టుమిట్టాడారని గంగినేని పై ఖండికలో వాస్తవికంగా చెప్పారు.

'పేదలు భూములు పంచుకున్నారు.
సంఘంలో ప్రముఖ్య పెంచుకున్నారు
ఈ నేల యెవరిది? కోటి ప్రజల సొత్తుగదా
కొందరు వద్దంటే పిప్పు తీని చూలేవా! ముందుకు పదా'
[తెలంగాణా - భూమి దాన]

భారత దేశంలో సామ్యవాదం నిర్మించబడక పోయినప్పటికీ తెలంగాణాలో అంకురించింది. తెలంగాణా సాయుధ పోరాటం ఫలితంగా కొన్ని వందల ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టారు. ఇది సామ్యవాద్య - వాస్తవికతకు ప్రాథమిక. ఈ భావాన్ని కుందుర్తి తెలంగాణా ప్రజల జీవాన్ని అధ్యయనం చేసి పై ఖండికలో కవిత్వీకరించారు.

'నాలో కదలే నవ్య కవిత్వం
కార్మిక లోకపు కళ్యాణానికి
శ్రామిక లోకపు సౌభాగ్యానికి
సమర్పణంగా
సమర్చనంగా' [మహాప్రస్థానం - ప్రతిజ్ఞ]

సామ్యవాద దేశాల్లో శ్రామిక జీవన సౌందర్యానికి ప్రతీక, ఫలం సమృద్ధిగా లభిస్తాయి. శ్రామిక లోకం సౌభాగ్యం, మహోత్సవం సమగ్రంగా ఉండాలని, కవిత్వంలో కొత్త పుంతలు తొక్కాలని శ్రీశ్రీ పైకవితలో ప్రతిజ్ఞ చేశారు.

## 5.9 సోషలిస్టు వాస్తవికత: హిందీ

### 5.9.1 పరిచయం:

తెలుగులో లాగానే హిందీలో కూడా సోషలిస్టు వాస్తవికతను ఒక లక్షణంగా గుర్తించవచ్చు. మార్క్సిస్టు సిద్ధాంత నేపథ్యంలో వెలువడే అభ్యుదయ కవిత్వం ఇతర ఏ భాషలలోనైనా సోషలిస్టు వాస్తవికతకు సముచిత స్థానం ఉంటుంది. ప్రగతి వాద కవిత్వం మానవ జీవన స్రవంతి లో పరిణామక్రమాన్ని 'యదార్థవాదం' పేరుతో అభివ్యక్తమవుతుంది. అభ్యుదయ భావాలు శ్రామిక పరమైనవి. ప్రగతివాద రచయితలు శ్రామిక జన చైతన్యం లక్ష్యంగా రచనలు చేస్తారు.

'యదార్థ వాద' కాలంలో ప్రగతి వాద కవిత్వంలో ప్రముఖ స్థానం సంపాదించుకొంది. హిందీ ప్రగతి వాద కవిత్వం సామాజిక వాస్తవికత వైపు విశేషంగా విస్తరించింది. యదార్థాన్ని వస్తుగత సామాజిక రూపంలోనే స్వీకరించే ప్రయత్నం చేసింది. ఇందులో కల్పన, వ్యక్తివాద ప్రవృత్తిని వెనగావున త్రుంచి వేసింది. ఈ కవుల ఉద్దేశం సమాను

సామాజిక పరం చేయడం ఆవశ్యకమే' నని[1]" నాగేంద్ర చెప్పారు. యథార్థవాద చిత్రణ వస్తుగత మయిందని స్పష్టమౌని దీని లక్ష్యాంగా చెప్పవచ్చు. 'ప్రగతిశీల రచయితల భావాలు సామాజిక పరమైనవి. గావున సమాజపరం చేయడం ప్రగతిశీల సాహిత్య ఉద్దేశం'[2] అని డా॥ నాగేంద్ర చెప్పారు. ప్రగతిశీల రచయితల లక్ష్యం ప్రపంచ మానవాళి సర్వ సౌఖ్య సమానత్వం. అంటే ఆర్థిక, సాంఘిక సమానత్వం.

---

(1) "यथार्थवादी चित्रण प्रगतिशील काव्य का प्रमुख अंग है। यह प्रगतिशील हिन्दी कविता सामाजिक यथार्थ की ओर विशेष रूप से उन्मुख रही है। उसने यथार्थ को उसके वस्तुगत और सामाजिक रूप में ही स्वीकार करने का प्रयत्न किया है। इसमें वायवी कल्पना एवं व्यक्तिवादी प्रवृत्ति पग-पग पर ठुकराई गयी है। इन कवियों का उद्देश्य अहं का सामाजिकरण होता है।" [डॉ. नगेन्द्र: 1979 : 101]

(2) "प्रगतिशील लेखक की भावना है व्यक्तिगत नहीं। ... प्रगतिशील साहित्य का उद्देश्य अहं का सामाजिकरण है"। [डॉ. नगेन्द्र: 1979 : 101]

## 5.9.2 కవితానుశీలన:

'नवयुग के स्वर्णिम विहान को, रोक नहीं सकते उल्लूगण
छोटे-मोटे आघातों से, हार नहीं सकता मेरा मन।' [विश्वास बढ़ता ही गया]

అభ్యుదయ వ్యవస్థ నిర్మాణాన్ని వెలువడిన విప్లవకారుల లక్ష్యాన్ని ఎవరు ఆపలేరు. ఎటువంటి భయంకరమైన పరిస్థితి ఏర్పడినా రాజీయే మార్గం కాదని చాటి చెప్పిన శివమంగళ్ సింహ్ సుమన్ పై కవితా ఖండికలో చెప్పారు.

'कविता स्वप्निल नहीं, वह है जीवन का सामाजिक प्रकाश
युग युग उसका आधार रहा है, युग सत्यों का ही विकास।' [कवि से]

ప్రగతిశీల కవిత్వం కల్పనాత్మకమైనది, వర్ణించరాదు. సామాజిక జీవన వికాసం కవిత్వంలో చిత్రించాలి. యుగ యుగాలలోని ఆదర్శాన్ని తెలుసుకొని సత్యాన్వేషణ జరపాలి. ప్రాచీన ప్రగతిని నిర్మించాలని భారత భూషణ్ అగ్రవాల్ పై కవితలో చెప్పారు.

'ताक रहे हो गगन?
मृत्यु-नीलिमा गहन गगन?
अनिमेष, अचेतन, काल नयन?
निःस्पन्द, शून्य, निर्जन, निःस्वन?
देखो भू को
जीव प्रसू को।' [युगवाणी - पुष्प प्रसू]

పుట్టిన ప్రతి జీవి కొంత కాలం జీవించాలంటే గాలి, నీరు, ఆహారం అవసరం. సౌఖ్యాన్ని పొందడానికి జ్ఞానం స్వయం కృషి అవసరం. కానీ ఇవి వర్గాల వల్ల సమాజంలో కనుమరుగయ్యాయి. కొన్ని ప్రదేశాలలో దాగి ఉన్నాయా! వ్యక్తుల్లో ప్రచ్ఛన్నంగా! సుమిత్రానందన్ పంత్ సామాజిక

ఉపమానాలను పరిశీలించి, భిక్షుక వర్గం కోసం దీనుల వర్ణాలను

పై కవితలో నిలబెట్టారు.

'राह और पथ के, दुर्णानाथ
कंगाल शेष नर मृत्यु प्राय
बैठा सशरीर दैन्य दुर्बल
भिक्षा को उठी दृष्टि निश्चल
अति क्षीण कंठ, है तीव्र श्वास
जीता ज्यों जीवन से उदास।
ढोता जो वह कौन सा शाप?
भोगता — कठिन कौन-सा पाप?' [अनामिका]

అనేక వర్గాలలోని పేద వర్గం వారు కోటానుకోట్ల, కోటకోట జీవచ్ఛవాలుగా కన్పిస్తున్నారు. బలవంతులు బలహీనులను పీడించుకు తినే సంస్కృతిని నిరోధించడం లేదు. వారి జీవితంలో భాగ్యభోగాలు ఉండకూడదా! పేదరాలైన ఓ పాపం ఎవరిదని పై కవితలో విశాల శూన్యంగా వర్ణించి నిలబెట్టారు. సామ్యవాదం నెలకొల్పుతున్నారు.

'काली निगाहें में पली
कैली कैली कपोल में
हृदय प्रदेश में खुली
तुली देश की तोल में।
गरम-गरम हवा चली
अशान्त रेत से भरी।
देखा पांखुड़ी जली
कली न जी सकी भरी।
चमन आप ही चला
देना से वह न उठ सका
कठोर जिन्दगी सजा
न जल सका, न मर सका।' [दो जीवन]

ఆది మానవుడు నిస్వార్థంగా మెలిగాడు. సుఖవంతమైన జీవితాన్ని గడిపాడు. ఇది లక్షల ఏళ్ళు. సంఘంలో స్వార్థం పెరిగింది. అసమానతలు ఏర్పడ్డాయి. వర్గ సమాజంలో శ్రామికులు జీవించడం కష్టమైంది. ప్రజా కాలెన పోరాటాలు ఎన్నో ఏళ్ళు. అస్తవ్యస్తంగా తయారైన ఈ వ్యవస్థ పై శ్రామిక వర్గం తిరుగుబాటు చేయడం అవసరమని ఎన్నో ఏళ్ళు చెప్పారు. పుష్ప పరిణామ దశను, చెట్టును ప్రతీకలుగా గ్రహించి సామాజిక పరిణామ దశను ఎంతో రమ్యమైన యదార్థ వాదాన్ని కేదార్‌నాథ్ అగ్రవాల్ పై కవితా శిల్పంలా చిత్రించారు.

'पूँजीवाद समाज देश के नीचे अपार
मरा पड़ा लोहे की धरती पर यह मानव,
कैसे जीते रहते, देखके मृत्यु भाग्य रात।' [मदयविता]

పెట్టుబడి దారి వ్యవస్థలో సామాన్య మానవుడు జీవించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అప్పుడు శవాలను చూడడానికి డేగలు వస్తాయి. కాని వారిని నిరాకరించే వారు లేరని ముక్తిబోధ్ పై కవితలో జరిగిన దాన్ని యథాతథంగా చిత్రించారు.

తెలుగు - హిందీలలో 'సామ్యవాద వాస్తవికత' ఒక లక్షణంగా సమానంగానే కనిపిస్తుంది.

# 10. స్త్రీ - విముక్తి పోరాటం : తెలుగు

**10.1 పరిచయం:** ఆదిమ సమాజంలో స్త్రీలు, పురుషులు సమానంగా జీవించే వారు. ఇరువురు కలిసి ఆహార సంపాదనకై అడవులకి వెళ్ళి పరస్పరం సహకరించుకునే వారు. కాలక్రమంలో వారి మధ్య 'శ్రమ విభజన' జరిగింది. ఇరాక్వాల పురాణ గాథ ప్రకారం " ఆదిమ మానవుడు, స్త్రీ తోటాడి ఆహారాన్ని సంపాదించుకునే వారు. అయితే ఎప్పుడైతే సంతానం కల్గిందో అప్పుడు స్త్రీ యింటిలో చేయాల్సిన పని ఎంతో పెరిగింది. దానితో పురుషుడు బయటికి పోవాల్సి వచ్చింది. ఎప్పుడైతే బయటికి బయలు దేరాడో అప్పుడతన్ని అదృష్టం వరించసాగింది" [ఐ.జి. ఎస్. ఆర్. సి. మార్చి: 1992: 4] స్త్రీ-పురుషుల మధ్య శ్రమ విభజనకు ప్రకృతియే కారణం. పురుషుడు బయటికి ఆహారం సంపాదించుకొస్తే, స్త్రీ ఇంటి పనులకు, పిల్లల పోషణకు స్థిరత్వం ఏర్పరచుకొంది.

" గత సమాజంలో స్త్రీ కూడా పురుషునితో పాటు సమానంగా కష్టించి పని చేసింది. రాను రాను శ్రమ విభజనలో మార్పులు, వర్గాల ఏర్పాటు ఫలితంగా స్త్రీల పనులు, పురుషుల పనులు, బాధ్యతలు మారాయి. ఎక్కువ శారీరక శ్రమ గల పనులు పురుషుడు చేస్తే, తక్కువ శారీరక శ్రమ గల పనులు చాలా వరకు స్త్రీలు నిర్వహించటం

మొదలయింది" [జయధీర్ తిరుమలరావు: 1988: 12] ఆదిమ సమాజం లో స్త్రీలదే ప్రధాన పాత్ర నిర్వహించబడింది. కాలక్రమంలో శ్రమ విభజనను బట్టి పురుషుడు ఎక్కువ శ్రమ చేస్తూ, ఆహార సంపాదనే తన పనిగా ఏర్పరచుకున్నాడు.

"సాధారణంగా ఇండ్లలో ఆడవాళ్ళదే పెత్తనం ...... దినుసులన్నీ ఆమెదగ్గిరే సొత్తు. భర్తైనండి, ప్రేమికుడైనండి మగవాడు తన వంతు సంబరాలు చెప్పి ఏదైయ్యాక వాని వాడి వస్తు వుంటుంది చూడాల. తనకెందరు పిల్లలెందరున్నా సరే, తనకి వస్తువులెన్ని ఉన్నా సరే, ఏ క్షణాం-లానైనా సరే తనకి సెత్తిన గుడ్డ వేసుకొని వెళ్ళిన వచ్చు. ఆదేశం వచ్చాక ఓకటే ఉండటం తనకి క్షేమం కాదు. ---- నిజంగా కుంపటిపెట్టేస్తారు .... తన జమానికి వెళవలసిందే సాధారణంగా ఆడది మరొక చోట వివాహ సంబంధం కుదుర్చుకొని వెళ్ళిపోతారు. ---- అవసరం వచ్చిందంటే వాళ్ళ తమ నాయికలకి కూడా కొమ్ములు కోసేసి (ఇది వాళ్ళ పారిభాషిక పదం) సామాన్యులలా శిక్షణ చెయ్యటానికి ఏమాత్రం వెనుదియ్యరు" [ఎ.వి. ఎస్. ఆర్. సి. హెచ్. మూర్తి: 1992: 24] పై ఉదాహరణాన్ని ఎంగెల్స్ 'కుటుంబం - వ్యక్తిగత ఆస్తి - రాజ్యాంగాల పుట్టుక' అనే గ్రంథంలో పొందు పరిచారు. ఆదిమ సమాజంలో స్త్రీయే యజమాని. ఆ వ్యవస్థను 'మాతృస్వామ్యం' అన్నారు. శ్రమ వర్గీకరణ జరిగిన తర్వాత స్త్రీ తన

ఆహార పానీయాల కొరకు పురుషుని పై ఆధార పడవలసి వచ్చింది. పురుషునికి స్త్రీ బానిసగా మారవలసి వచ్చింది. అందుకే మొదటి బానిస స్త్రీ అని అభిప్రాయం కూడ ఉంది. పురుషాధిపత్య, పురుషాధిక్య సమాజాన్ని 'పితృ స్వామ్యం' అన్నారు. కొంత కాలానికి పురుష సమాజం లోనే శ్రమ విభజన ఏర్పడింది. అప్పటి నుండి 'వర్గ సమాజం' గా అభివృద్ధి చెందింది.

అనాదిగా స్త్రీ ప్రకృతికి, సాహిత్యానికి ఆలంబనం. స్త్రీని పిర బానిసగా, ఉంపుడు గత్తెగా, సేవకురాలుగా, భోగినిగా ఉపయోగించుకున్నారు.

వర్గ సమాజం లో మొట్ట మొదటి బానిస స్త్రీ. ధనిక వర్గం లోను పేద వర్గం లోను స్త్రీ బానిసయే. నాటి నుండి నేటి స్త్రీ వరకు స్త్రీకి బానిస సంకెళ్లు వీడ లేదు. వంట ఇంటికి, పడక గదికి, సేవకు అంకితమై పోయింది. కనీసం వాక్ స్వాతంత్ర్యం కూడ లేదు. స్త్రీ కైనా, పురుషుని కైనా సొంత ఆలోచన, అనుభవం అవసరం.

ఆధునిక యుగం లో సంస్కరణోద్యమాలు ప్రారంభమైనప్పటి నుండి సాహిత్యం లోను, సంఘం లోను గొప్ప మార్పు కన్పిస్తుంది. స్త్రీలకు విద్య, విజ్ఞానం అందుబాటులోకి వచ్చాయి. కాల గమనం లో పురుషుని ప్రవర్తనలో ఓకింత మార్పు కన్పిస్తుంది. స్త్రీవాదాన్ని ప్రోత్సహించే పురుష సమాజం ఒకటి ఏర్పడింది. వర్గ సమాజం లో అన్ని రకాల దోపిడీలు జరుగుతున్నాయి. పురుషాధిక్య

సమాజంలో కూడ స్త్రీ బలం పెరిగింది. ఈ నేపథ్యంలో అభ్యుదయ సాహిత్యం, ఆధునిక సమాజం మధ్య విడదీయరాని సంబంధం ఏర్పడింది. విభజించబడ్డ సమాజంలో ఆర్థిక సమస్యలు, రాజకీయ పరిణామాలు అభ్యుదయ కవిత్వంలో ఎక్కువగా చిత్రించబడ్డాయి. వర్గ సమాజ దృష్టిపై కేంద్రీకరించబడింది. మానవ జాతి చరిత్రలన్నా మొదటి బానిస స్త్రీ గురించి కవిత్వంలో వస్తువుగా గ్రహించలేదన్నది నిజమే. కాని స్త్రీ సమస్యను అభ్యుదయ కవిత్వంలో ప్రస్తావించారు. స్త్రీ - సమస్యలు, స్త్రీలపై అత్యాచారాలు, దానికి పరిష్కారాలు చర్చించారు.

నైజాం పాలనలో తెలంగాణా ప్రజలు ఎదిరిస్తూ సాయుధ పోరాటాన్ని ప్రకటించారు. నవాబు ప్రతినిధులైన రజాకార్లు రాక్షసత్వాన్ని ప్రదర్శించారు. పురుషులను నియంత్రించడం కాదా హింసించడం, స్త్రీలను చెరచడం వంటి అకృత్యాలకు పాల్పడ్డారు. "నేను ఆడదాన్ని? నైజాం కిరాతకులు నన్ను వారం రోజులలా నగ్నంగా చెట్టుకు కట్టి వేసి పెట్టారు. నా స్త్రీత్వాన్ని ఆనాడే దొంగిలించారు. నా ఆడ తనం ఆనాడే పోయింది, ఇంకా ఆడదానినంటూ ఏమిటి? చూడండి, నా వంటి నిండ గాయాలు, స్త్రీత్వం ఒకసారి పోయిం తరువాత మళ్లా వస్తుందా? ఇలా వున్నది మా స్థితి" [ఆరుద్ర : 1986 : 147] 'రజాకార్లచే చెరచబడ్డ స్త్రీ కథనం' కృష్ణా పత్రికలో ప్రచురించడం జరిగింది. ఈ వార్తను చదివిన అభ్యుదయ

కవులు కవిత్వీకరించారు.

1.8 <u>కవితానుశీలన</u> 'ఈ
కాంతను
చెరపట్టగ
రా
కాసులు
తలపెట్టిరి' [శ్రీమతేవారెవరు - ప్రభాకర శ్రీప్ వారి]

" నాలుగు వర్షాలకు పూర్వము తెలంగాణా అంతర్యుద్ధము నాటి స్పెయిన్ దేశము వంటిదని, కృష్ణా పత్రికలో పడిన 'రజాకార్ల చెరబడ్డ స్త్రీ కథనం' చదివిన పిమ్మట ఈనా రచన చేసియనని ఆరుద్ర స్వయముగా చెప్పుకొన్నాడు" [ఆరుద్ర : 1986 : 159] రజాకార్లు తెలంగాణా స్త్రీలను చెరపడం ఒక లక్ష్యంగా పెట్టుకున్నట్లు అర్థమవుతుంది.

గడిచె ముందు అధికారి యువతిని చెరిచాడు
ఎవరూ ఎక్కడ ఉండ కూడదని అరిచాడు
పదహారేండ్ల మానవతి శీలాన్ని కరిచాడు [తెలంగాణా - మహాభారత]

తెలంగాణా స్త్రీలను అటు రజాకార్లు, ఇటు అధికారులు చెరపడం. వారి రాక్షసత్వానికి ప్రతీక. కొండుర్తి పై కవితా ఖండికలా యథాతథంగా చిత్రించారు.

'పడవల మానాలు దోచి
గడ గడ మని వణకంగా
జడియక కూర్చుండి నావు
మడి కట్టుక నిలిచినావు
దగాకోరు బటా చూరు
రజాకారు నాయకుడవు' [దాశరథి - పదోపదాసోస్తా]

తెలంగాణా స్త్రీలపై రజాకార్లు అమానుషంగా అత్యాచారాలు చేస్తున్నారు. అటువంటి వారిని నిజాం నవాబు పోషిస్తున్నాడని దాశరథి

పై కవితా ఖండికలో నాటికీ వాస్తవికంగా చిత్రించారు.

'బ్రెన్ లా స్టెన్ గన్ లా
చెట్లు చిట్టెలుకలు
దెయ్యములా మగాళ్ళు
చెరచబడ్డ ఆడవాళ్ళు
చెడ పురుగులు
మదమెక్కిన పిల్లల్లు' [వ్యాసమోహనామ్ - పర్వతరస]

సైనికులలాగా, దెయ్యాలలా చిట్టెలుకలుగా, మదమెక్కిన నవాబు ప్రతినిధులు (రజాకార్లు) సామూహిక అత్యాచారాలు జరిపారు.

ఆ రజాకార్ల దురాగతం వల్ల తెలంగాణా స్త్రీలు ఎంతో మానసిక క్షోభకు గురి అయినట్లు ఆరుద్ర పై కవితలో చిత్రించారు.

'కడుపు దహించుకు పోయే
పదును కత్తి రాక్షస రతిలో
రక్త నిమజ్జిత శైశవాల
భయంకర బాధల పాటల పల్లవి!' [మహాప్రస్థానం - కవితా! ఓ కవితా!]

అవిద్య, అజ్ఞానం, అత్యాచారాలు, బహుకాలపాటు సాగడం- దానికి వేశ్యావృత్తి చేపట్టడం వంటి అనేక సమస్యలు స్త్రీని బానిసను చేస్తుంది. ఆకలితో అలమటిస్తున్న స్త్రీ దిక్కుతోచని స్థితిలో అయిష్టంగానే వేశ్యావృత్తిని చేపట్టి తను జీవించడానికి శరీరాన్ని అమ్ముకుంటుంది. ఆ స్త్రీ భయంకరమైన బాధలను ఇతరులతో చెప్పుకునే విధంగా లేవని శ్రీశ్రీ పై కవితా ఖండికలో చిత్రించారు.

'గతిచాలక మతి భ్రమించి
పశువులు పదుగురు చెరచిన
దేహాలు : బ్రతుకు కాల్చే ప్రాణాలు!' [సంపూర్ణ - వికాసదాయం]

భారతీయ సంస్కృతికి అనుగుణంగా ఒక స్త్రీకి ఒక భర్త ఒక పురుషునికి ఒక భార్యను ఏర్పరచుకున్నారు. కొంతమంది స్త్రీలు బయటకు తిరస్కృత వేశ్యలుగా మారారు. వారికి రోజుకొక భర్త ఉంటాడు. ధనిక స్వాములు వినోద విలాసాలకు రోజుకొక స్త్రీని మార్చుకుంటారు. అని వెంటాల పై కవితలా చిత్రించారు.

'ఆడవాళ్ళ సంత ఒకటి
బమ్మెర పోతుంది చూడు' [అగ్నిధార – దాశరథి]

స్త్రీలు వేశ్యావృత్తి చేపట్టి బయటకు వెలసి వస్తుంది. ఈ స్థితికి స్త్రీలు దిగజారడానికి ముఖ్య కారణం ఆర్థిక అసమానతలేనని అనేశక్తి పై కవితలో భావాన్ని వ్యక్తపరిచారు.

ఒక రోజు పొద్దుకూకగానే పోట్లాట్లు ఇంటిముందువెలి
కోడళ్ళు ఎక్కడికో అడ్డి కెళ్ళారు
– ——— – —–– – —— .
వారిలు పిల్లనిస్తే తలవొంచుకొని కూర్చున్నారు!
ఆ దైన్యం చెప్పడానికి నోరు పెగలడం లేదు,
పొలాలు వరుస ఏడుస్తున్నాయి. [ఉదయిని – తెల్లవనయునికి]

తెలంగాణా వీరులు సాయుధ పోరాటంలో ఉన్నారు. ఒంటరిగా ఉన్న స్త్రీలపై రజాకార్లు అత్యాచారాలు జరుపుతున్నారు. తన కోడలును ఎత్తుకొని పోయిన దుర్ఘటనను తల్లి ఉద్యమంలో పాల్గొన్న కుమారునికి చెప్పడానికి నోరు రావడం లేదని గంగనాని పై కవితలా చిత్రించారు.

'మదాంధులకు దాసీలై
మెలగిన మహారథులు
మొలపిస్తను బలిచేసిన
ముగ్ధమతులు, భారత
యువతుల శీలాన్ని
పరాభవిస్తాయి నిజం' [సంఘర్షణ — విషాదానందం]

రజాకార్లు, భూస్వాములు దౌర్జన్యాలు చేసి మానభంగాలు చేస్తున్నారు. ఈ కిరాతకానికి జడిసి స్త్రీలు శవాసన్నలై బలయ్యే విధానం భారత దేశానికే అవమానకరమని వైతాళికులు రెంటాల వ్యక్తం చేశారు.

## 5.10. స్త్రీ విముక్తి పోరాటం: హిందీ

5.10.1 **పరిచయం:** తెలుగులో లాగానే హిందీలో కూడా స్త్రీ సమస్యలు చిత్రించబడ్డాయి. ఆధునిక కవిత్వం సంఘం హృదయంలా భావిస్తుంది. కాబట్టి స్త్రీ సమస్యలు సామాజిక సమస్యలే. స్త్రీ-పురుషుల సమజీవనమే సమాజం. ఈ సామాజిక వ్యవస్థలో ఆర్థిక, సాంఘిక అసమానతలు ఉండకూడదు. స్త్రీ-పురుషుల మధ్య లింగ భేదం తప్ప ఇతర ఏ భేదాలు లేని సమాజ నిర్మాణం కావాలని ప్రగతివాద కవులు స్త్రీ చైతన్యానికి పాటుపడ్డారు. సమసమాజ నిర్మాణంలో స్త్రీ-విముక్తి పోరాటం భాగమేనని మార్క్సిస్టు నేతలు భావించారు. శత్రు వర్గ సమాజంలో (కులాలు, మతాల) స్త్రీ జాతిని శ్రామిక వర్గంగా మార్క్సిజం గుర్తించింది. అందువల్ల ప్రగతివాద కవులు ప్రత్యేక లక్ష్యంగా గుర్తించలేకపోయింది.

## 1.10.2 కవితానుశీలన :

'हाय! मानवी रही न नारी, लज्जा से अवगुण्ठित
वह नर की लालसा-प्रतिमा, शोभा सज्जा से निर्मित
युग-युग की वन्दिनी, देह की कारा में निज सीमित
वह अदृश्य, अस्पृश्य विश्व को, गृह-पशु सी ही जीवित।'

[युगवाणी - नारी]

స్త్రీ - పురుషులు కలిస్తేనే సమాజం. కాని నేడు కేవలం పురుషుడే కనిపిస్తున్నాడు. స్త్రీలను మనుషులుగా కాక, అలంకారాలతో సౌందర్యంగా చూపించి, ఒక అందమైన బొమ్మగా, బానిసగా, పురుషుని కోరికలు తీర్చగా చూసుకున్నారు. స్త్రీకి ఈ నిర్బంధమైన సంకెళ్ళను తొలగింప జేయాలని సుమిత్రానందన్ పంత్ స్త్రీ సమస్య పట్ల పైకవితా పంక్తుల్లో కన్నీటి గాథల్ని చిత్రించారు.

'नारी न काम-दासी, न पुरुष अब पुण्य-सखि
अब नहीं चलेगी बात दिनों में मैथुन की सृष्टि।' [ग्राम्या निर्झर]

శిక్షిత సమానత్వంలోనే ఈ సామాజిక వ్యవస్థలో స్త్రీ - పురుష మైత్రి బంధాలు కలుగుతాయి. ఇరువురు మానవ జాతిలో సమానమైన ప్రేమైక జీవులు కావాలని నరేంద్ర శర్మ పై కవితలో చిత్రించారు.

शासन के आंगन में कंकड़ बीन रही पत्नी बेचारी
गर्मी बाहर से अलस-शिथिल हैं अंग-अंग
मुँह पर उड़के मटमैली आशा
अब कहाँ है सोचना नहीं
मैं के काम चलेगा कोलो

चादर नहीं जिस्म का ढकती है
रोटी नहीं भूख मिटाती है
आगी नहीं धुआँ उठाती है
पूनम की धूप सुहावन। [जयति-जयति जय अग्निमाला]

ప్రగతివాద కవి దృష్టిలో మానవుడు - ప్రకృతి

ప్రపంచానికి ప్రధానమైన అంగాలు. ప్రకృతిని నవీన కోణంలో దర్శనం చేసుకుంటాడు. మనిషి జీవితం నుండి ప్రకృతిని వేరు చేయడం కష్టం. ప్రాచీన ఆదర్శవాద పరిశీలనను పక్కనపెట్టి ఒక కొత్త భౌతిక వాదానికి ఆశ్రయం ఇచ్చారు. ప్రగతివాద కవి ప్రకృతి దర్శనంలో మానవ సహజ సౌందర్య లావణ్యాన్ని వెలికి తీస్తున్నాడు. కవిత్వంలో జన జీవనానికి అన్యం కాని ప్రధాన ప్రకృతి రూపాలను సర్వత్రా చిత్రించడం జరుగుతుంది. గ్రామ జీవన వైశిష్ట్యాలను ప్రకృతిలోని పల్లె నాగార్జున్ పైకవిలో సహజ సిద్ధంగా చిత్రించారు.

సాహిత్యంలోని సంప్రదాయ దృష్టి క్రమక్రమంగా మార్పు వచ్చింది. ప్రగతివాద కవిత్వంలో స్త్రీల దృష్టి నవీనమైనది. కవి భౌతిక వాదాన్ని కవిత్వంలో ప్రతిబింబజేస్తారు. స్త్రీ సమాజాన్ని, వ్యక్తిత్వాన్ని విలువ కట్టడంలో వైజ్ఞాన్ని చూటారు. వివాహ మానవ సంబంధం వైపు దృష్టిని మళ్ళించారు. స్త్రీని స్నేహితురాలిగా, పురుష సమానమైన స్త్రీగా, మేధస్సు గల వ్యక్తిగా, సహజీవిగా, బలగా కాకుండా సమలగా వ్యవహరించాలని వారు లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండు భాషా సాహిత్యాలలోని భావాలు సమానమే

# ఆరవ అధ్యాయం

- అభ్యుదయ కవిత్వంలో వస్తువు

# 6. అభ్యుదయ కవిత్వంలో వస్తువు

అభ్యుదయ కవిత్వంలో వస్తువు శ్రామిక జన చైతన్యానికి సంబంధించింది. శ్రామికుల జీవనంలో ఎదురయ్యే సమస్యలను వస్తువుగా ఎంచుకొని చైతన్యాన్ని, ప్రోత్సాహాన్ని, సందేశాన్ని అందించే విధంగా రచనలో చిత్రించడం కన్పిస్తుంది. ప్రతి వ్యక్తి వెనుక పరిసరాల ప్రభావం, విశ్వసించే సిద్ధాంతం, సంస్కృతి, సాంప్రదాయాలు మొదలైనవి ఉంటాయి. అప్పుడే కవిగా, శిల్పకారునిగా, కళాకారునిగా ఎదుగుతాడు. కవులు తమ కావ్యాలలో ఒక వస్తువును అనేక విధాలుగా ఊహకల్పన చేయగలరు. కాబట్టి కావ్య వస్తువు యొక్క వైవిధ్యాలను విభజించి చెప్పవచ్చు.

"కాల్పనిక సమస్యలకు సంబంధించిన ఇతివృత్తాన్ని (థీమ్) తీసుకోవడం చాలా బాధ్యతాయుతమైన పని. పైగా కొత్త ఇతి-వృత్తం కూడా" [ఇల్యా ఎహ్రెన్ బర్గ్ : 1989 : 43] పెట్టుబడిదారి వర్గ సమాజంలో భిన్నమైన వస్తువును ఎంచుకొని కవిత్వంగానో, కథగానో, నవలగానో చిత్రించడం సాహసమే అవుతుంది. పైగా కొత్తదనం, వాస్తవిక-మైనది కాబట్టి ఆ రచనకు బలం చేకూరుతుందని ఇల్యా ఎహ్రెన్ బర్గ్ అన్నారు.

"అభ్యుదయ వాద దృక్పథమే రచనా శిల్పంతో పాటు అంతకంటె మరింత ముఖ్యమన్న భావనతో వస్తు సమన్వయాన్ని,

వైవిధ్యాన్ని సాహిత్యపు విలువగా జమ కట్టొచ్చుంది" [కేతవరపు రామ-
కోటి శాస్త్రి : 1997: 25] ఒక రచనలో వస్తువు, ఇతివృత్తం, రూపం, శిల్పం, కళ, శైలి, పాత్రలు, వాతావరణం- ఒక్క మాటలో చెప్పాలంటే కేన్వాస్ ను (canvas) బట్టి సాహిత్యపు విలువలు పెరగడమో, తరగడమో జరుగుతుంది. తొలుత ప్రాచీన కవులు శబ్దం ద్వారా కావ్యప్రయోజనను దర్శింపజేస్తే అభ్యు-దయ కవులు అర్థం వైపు దృష్టిని మళ్ళించి సాహిత్య విలువను పెంచారని ఆయన అన్నారు. "రచయిత అనుభవానికి, రచనకు మధ్యవున్న దూరం పాఠకుడి దృష్టిలో శిల్పం. శిల్పం ద్వారానే రచయిత కథావస్తువును ఎన్నుకుంటా-డని, పరిశీలిస్తాడని, రచనగా రూపొందిస్తాడని భావించిన పాఠకుడు ఆ క్రమం లోనే రచనను పరిశీలించాలని సూచిస్తాడని [సంపాదకులు. యమగాల వెంకట్రామయ్య : 1980: 111] వల్లంపాటి వెంకట సుబ్బయ్య అన్నారు. శ్రామికుల జీవితాలలో ఎదురయ్యే ఒడిదుడుకులు అభ్యుదయ కావ్యాలలో చిత్రించబడి ఉన్నాయి. అభ్యుదయ రచయిత కోరేది శ్రామికుడ్నే. పాశ్చాత్య విమర్శకుని దృష్టిలో శిల్పం అంటే ఇదేనని ఆయన అన్నారు.

మార్క్సిస్టు తత్వశాస్త్రం ప్రకారం రచయితకు, రచనకు, సామాజిక వాస్తవికతకు ఉన్న సంబంధాన్ని శిల్పం అన-వచ్చు.

"ఇతర ప్రజల లాగానే రచయిత కూడా కొన్నింటిని

ప్రేమించటం, కొన్నింటిని ద్వేషించటం సహజమే. తమ సమకాలికులలో రచయితల విశిష్టతేమిటన్నదంటే అతని భావాల (Feelings) సున్నితత్వం వల్లనో గాని మెరుగ్గా ఉండటం వల్ల కాదు. రచయిత న్యాయం వైపు, హేతు-వాదం వైపు, సౌభ్రాతృత్వం వైపు మొగ్గవచ్చు. లేక లేదా సామాజిక అసమానతల వైపు, అజ్ఞానం వైపు, జాతీయ దురహంకారం వైపు మొగ్గ-వచ్చు" [ఇల్యా ఎహ్రెన్ బర్గ్: 1989: 16] రచయిత కూడ సంఘజీవియే. సామాజిక వ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేస్తాడు. అసమానతలు లేని నూతన సమాజాన్ని నిర్మించాలని తలచుకొంటాడు. సమకాలి-నుడైన వ్యక్తి వాద, భావవాద దృక్పథం గల వారిని వ్యతిరేకిస్తాడు. అభ్యుదయ కవి అలా చేశాడని ఆయన అన్నారు.

"రచయితలు, కళాకారులు అందరికీ ఒక జీవిత దృక్పథం వుంటుంది. ఆ దృక్పథాన్ని బట్టే అతని సిద్ధాంతమూ, ఆచరణా వుంటాయి. తన దృక్పథాన్ని అనేక మార్గాలలో పాఠకులకే, ప్రజలకే అందించే ప్రయత్నం చేస్తారు" [ఆర్వీయార్: 1988 : 10] రచయిత కూడ జీవిత దృక్పథం విస్తరించి సామాజిక దృక్పథంగా మారాలంటుంది. అభ్యు-దయ కవి ఒక 'శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకొని ఆచరిస్తున్నాడని ఆయన అన్నారు.

"శాస్త్రీయమైన ఒక వస్తుతత్వాన్ని అనేక రకాలుగా

రచించటం దాని వ్యాప్తికి దోహదం చేస్తుంది. ఏ రచనా శిల్పమైనా వస్తు తత్వాన్ని ధ్వనింపచేయటం ముఖ్యం. జీవితమే సాహిత్యానికి వస్తువు గనుక దాని ఆత్మీయ స్వరూపమే సాహిత్యంలో ధ్వనించాలి. వైయక్తిక సామాజిక అవసరాలు ఒకటై, తదనుగుణమైన స్వేచ్ఛలో సామాజికులు ప్రవర్తించటమే జీవిత పరమార్థం. వైరుధ్యయుక్తమైన జీవిత స్వరూపాన్ని సాహిత్యం రకరకాల రచనా శిల్ప విన్యాసాల చేత ప్రదర్శించి మహాజనాన్ని క్రియాశీలంగా ప్రభావితం చేయాలి" [కేతవరపు రామకోటి శాస్త్రి: 1997: 24] అని అన్నారు.

ప్రాచీన భారతీయ సాహిత్యాలలో ఇతిహాసాలు, పురాణాల నుండి కవులు వస్తువును గ్రహించేవారు. ఆధునికంగా ప్రపంచంలోని సామాజిక పరమైన సంఘటనలను, సన్నివేశాలను, సాంఘిక ఉద్యమాలలో ప్రధానమైన అంశాలను నేటి దళిత కవులు వస్తువుగా గ్రహిస్తున్నారు. కాలానుగుణంగా అధికార మార్పిడి జరిగినప్పుడు రాజకీయ, ఆర్థిక, సాంఘిక రంగాలలోను మార్పులు వస్తాయి. దాని ప్రభావం సాహిత్యం పై పడుతుంది. ఈ కారణంగానే వస్తువులో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. ప్రతి రచనకూ మూలాధారం వస్తువు లేదా ఇతివృత్తం. కవి ఎంచుకున్న వస్తువును, కవిత్వీకరించటంలో ప్రతిభను బట్టి రచన వెలుగొందుతుంది. దళిత సాహిత్యంలో సమకాలీన సామాజిక జీవితం, సాంఘిక, ఆర్థిక సమస్యలు కవిత్వాలలో వస్తువుగా ప్రకాశిస్తాయి. ఇటువంటి రచనలు సమాజానికి చేరువగా

అవిందుతాయి.

"రచయితలు ప్రజల గురించి ప్రజలకోసం రాస్తారు. [ఇల్యా ఎహ్రెన్ బర్గ్: 1989: 14] సామాజిక సమస్యలకు సంబంధించి చైతన్యాన్ని, సందేశాన్ని రచనలో చిత్రించటం వల్ల ఆ రచనకు, రచయితకు ఆదరణ, గౌరవం పెరుగుతాయి. అందుకోసం సమాజ జీవితమే సాహిత్యంగా సృజిస్తారని ఆయన అన్నారు.

"చారిత్రక క్రమ గతుల అవగాహన, మానవ జాతి భవిష్యత్తును గురించి స్పష్టమైన అభిప్రాయమూ, అభ్యుదయ రచయితను సంకోచిత పరిచక విధాల దృష్టిని కల్గించుతాయి" [ఇల్యా ఎహ్రెన్ బర్గ్: 1989: 19] అభ్యుదయ రచయిత చారిత్రక పరిణామాలను సంపూర్ణంగా అర్థం చేసుకొని రాబోవు కాలపు మానవ జాతిని గురించి అస్పష్టమైన అభిప్రాయాన్ని తొలగించి సామాజిక పరమైన విస్తృత భావాలను కల్గిస్తాడని ఆయన అభిప్రాయ పడ్డారు.

అభ్యుదయేతర కవులు, విమర్శకులు సమకాలీన సమస్యలను కావ్య వస్తువుగా తీసుకుంటే ఆ రచన ఎక్కువ కాలం జీవించదని కొందరు వాదించారు. కాని అది కవి ఎంచుకున్న వస్తువును బట్టి ఉంటుంది. 1936 లో జరిగిన ప్రథమ అఖిల భారత అభ్యుదయ రచయితల సభ అధ్యక్షోపన్యాసంలో ప్రేమ్ చంద్ ఇలా అన్నారు.

" నా దృష్టిలో జీవితాన్ని విమర్శించేది సాహిత్యం ఏ రూపమైనా కావచ్చును. జీవితాన్ని తప్పనిసరిగా వ్యాఖ్యానం చెప్పాలి..... రచయితలు దళితులు పేదలపక్షం వహిస్తారు" [సంపాదకులు డా॥ కె.కె. రంగనాథాచార్యులు : 1979 : 53] మానవుడే సాహిత్యానికి వస్తువు కావాలి. అలాని జీవితాన్ని విమర్శించాలి. జీవితంలో కలిగే ఒడుదుడుకులను, పరిణామాలను విశ్లేషించాలి. అప్పుడే రచయితలు, దళితులు పేదల పక్షం ఉంటారని ప్రేమ్‌చంద్ చాలా స్పష్టంగా చెప్పారు.

సింధూరం, రక్త చందనం, బంధూకం, పులి చంపిన లేడి నెత్తురు, రుద్రాక్ష, నయన జ్వాలాక్ష, కాలాక్ష, నాలుకలవన్నీ ఉద్వేగానికి ప్రతీకలు. అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు రోజుకు పద్దెనిమిది గంటలు పనిచేసే విధానాన్ని ఎనిమిది గంటలకు తగ్గించమని సమ్మె చేశారు. ఆ సమ్మెలో తమ రక్తాన్ని చిందించినప్పటి నుండి 'ఎరుపు' పోరాటానికి ప్రతీకగా మారింది. సమాజంలోని పేదల వర్గ పక్షాన నిరంతరంగా పనిచేసే వర్గం ఈ ఎరుపును స్వీకరించింది. దానికి అనుబంధమైనదిగా అభ్యుదయ కవిత్వం పేదల వర్గాన్ని చైతన్యవంతం చేసి, అది చేసే పోరాటంలో సాంస్కృతిక ఆయుధంగా దోహదపడుతుంది. ప్రపంచం మానవుల సౌఖ్యాన్ని కోరుకొంటూ ముందుకు సాగిపోతుందని మార్క్సిజం తెలుపుతుంది.

జనికి రథసారథులు శ్రామికులేనని, ఆ శ్రామికులకు అండదండగా అభ్యుదయ కవిత్వం నిలిచి, కష్టజీవులను పీడిస్తున్న పెను నిద్దురను వదిలిస్తుంది. దాని పర్యవసానమే పరిపూర్ణపు బ్రతుకు. ఆ బ్రతుకుని నిర్మా-ణమే అభ్యుదయ కవిత్వ లక్ష్యం.

'కదిలేది కదిలించేది,
మారేది మార్పించేది,
పాడేది పాడించేది,
పెను నిద్దుర వదిలించేది,
మును ముందుకు సాగించేది,
పరిపూర్ణపు బ్రదుకిచ్చేది.
కావాలోయ్ నవకవనానికి' – [మహాప్రస్థానం - నవకవిత]

అభ్యుదయ కవిత స్వరూప స్వభావాలను పై కవితా ఖండికలలో శ్రీశ్రీ చెప్పారు.

'కుక్కపిల్లా,
అగ్గిపుల్లా,
సబ్బుబిళ్లా —
హీనంగా చూడకు దేన్నీ!
కవితామయమేనోయ్ అన్నీ!' [మహాప్రస్థానం - ఋక్కులు]

ఫలానిది మాత్రమే కవితా వస్తువు. ఇది కాదు అనే రోజులు పోయాయి. ప్రాచీన కవి వదిలేసిన వస్తు పరికరాలను 'అభ్యుదయ కవి' తన దృక్పథానికి అనుకూలంగా మలుచుకొన్నాడు. ఏది కవిత్వానికి అనర్హమో! దానికే అర్హతను కల్పించి, వాస్తవ జగత్తును చిత్రించి, ఆ వస్తువుకు విలువను పెంచారు. ఈ ప్రయత్నంలో

భాగంగా పనికి రాని వస్తువును పనికి వచ్చే విధంగా పై కవితా ఖండికలు మలచి విస్తృతమైన భావాన్ని ప్రాణం కల్పించారు.

పై విధానాన్ని బట్టి అభ్యుదయ కవిత్వంలో వస్తువును ప్రధానంగా మూడు రకాలుగా విభజించవచ్చు. 1. సామాజిక వ్యవస్థ వాస్తవిక చిత్రణ 2. ఆర్థిక- సాంఘిక సమానత్వం 3. జాతీయ-అంతర్జాతీయ భావన.

వర్గ వ్యవస్థలో ఒక వర్గం మరొక వర్గం పై దాడి, దౌర్జన్యం, మోసం, అన్యాయం చేయడం జరుగుతూ ఉంటాయి. శ్రామికులు కర్షకులూ కలమటించి పోవడం కూడు, గుడ్డ, గూడు కరువవడం సామాజిక వాస్తవిక చిత్రణ. భారతదేశంలో కర్మ సిద్ధాంతాన్ని వ్యాప్తిలోకి తెచ్చి ఈ బాధలు ఇంతే నన్న భావనను ధనిక వర్గం చాటించింది. కులం, మతం కంచు కోటలు గా, అభివృద్ధి నిరోధక శక్తులుగా ఒక సామాజిక వ్యవస్థను నిర్మించింది. అలాంటి దుర్గాలను కూలగొట్టి ఆర్థిక సమానత్వాన్ని తీసుకు రావాలని అభ్యుదయ కవిత్వం భావించింది. ఏ దేశ చరిత్ర చూసినా వర్గ సంఘర్షణే మనకు కన్పిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా వర్గ నిర్మూలన జాతీయ- అంతర్జాతీయంగా జరగాలని విశాల దృక్పథాన్ని అభ్యుదయ కవిత్వం ఏర్పరచుకుంది.

# 6.1 సామాజిక వ్యవస్థ వాస్తవిక చిత్రణ: తెలుగు

## 6.1.1 పరిచయం:

శ్రమ వర్గ సమాజంలో పెట్టుబడిదారీ వర్గం చేతుల్లో శ్రామిక వర్గం నలిగి, నశించి, కృశించి పోతుంది. ఈ వర్గ వ్యవస్థలో యజమానులు పెట్టుబడి పెట్టి కర్మాగారాలను నిర్మిస్తారు. ఉత్పత్తి సంబంధాలను పెంచుకుంటారు. కాని ఉత్పత్తులు పెంచరు. సామాన్య ప్రజలు కార్మికులుగా చేరి, రాత్రింబవళ్ళు కష్టపడి ఉత్పత్తులను పెంచుతారు. యాజమాన్యం ఆ ఉత్పత్తి సరుకుల మీద ఎంతో లాభం పొందుతుంది. కాని కార్మికుల శ్రమను గుర్తించదు. అంటే శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వడం లేదు. యాజమాన్యం కార్మికుల శ్రమను దోపిడి చేస్తుంది. శ్రమ దోపిడికి వ్యతిరేకంగా అభ్యుదయ కవిత్వం పోరాడుతుంది.

## 6.1.2 కవితానుశీలన:

'ధనిక స్వామికి దాస్యం చేసే
యంత్ర భూతముల కోరలు తోమే
కార్మిక ధీరుల కన్నుల నిండా
కణకణ మండే
గలగల తొణికే
విలాపాగ్నులకు, విషాదాశ్రులకు
ఖరీదు కట్టే షరాబు లేడోయ్!' [మహాప్రస్థానం-ప్రతిజ్ఞ]

తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీల పేరు చరిత్రకు ఎకరువుల్లుగా శ్రామికులు దోపిడికి గురై, భార్యా బిడ్డలకు

అండి పెట్టలేక వారి కళ్ళల్లో నీళ్ళు అరుసు ఉంటాయి. ఈ వ్యవస్థను ఎదిరించే శక్తి ఎవరికీ లేదనీ, శ్రమైక జీవన సౌందర్యానికి ఖరీదు కట్టే నాథుడు లేడని శ్రీశ్రీ పై కవితలో మార్క్సిస్టు దృక్పథంతో చిత్రించారు.

'పేక ముక్కలు భవిష్యత్తుని
పొదిగేందుకు ప్రయత్నిస్తాయి
గుర్రాలు కార్మికుల పొట్ట బత్తెం
మీద బలుస్తాయి! ______ [అహమేవాహమ్ - ఉపనదులు]

కంపెనీని కాపాడుకుంటే మేము బతుకు తామని కార్మికులు విరామం లేకుండా శ్రమించి ఉత్పత్తిని రెండింతలుగా చేసి భవిష్యత్తును చూసుకుంటారు. పెట్టుబడిదారులు కార్మికుల్ని పెత్తనం చేసి, శ్రమను దోపిడి చేసి లాభాలు ఆర్జిస్తారు. గుర్రాలు యజమానులకు ప్రతీకగా గ్రహించి కార్మికులను బలిపశువులుగా చేస్తున్నారని శివుడు పై కవితలో చిత్రించారు.

'నెత్తురు కక్కుతూ యున్న
ఊళ్ళు పక్క మాపిరి అత్తుల వెనె
నల్లని పొగ చిమ్ముతూ ఉంది చిమ్నీ'! [వజ్రాయుధం - ఫ్యాక్టరీ]

కర్మాగారంలో కార్మికులు ఉత్పత్తులను పెంచాలన్నా, [illegible]ానికి సరి. అయినప్పటికీ, వారి గుండె ఆగి పోయినప్పటికీ ఉత్పత్తి మాత్రం ఆపకూడదని యజమానులు భావిస్తారు. ఆ విధంగానే ఫ్యాక్టరీ గొట్టం నిరాటంకంగా నల్లని పొగను చిమ్ముతోంది. ఆ నల్లని పొగ

ఎంత దర్పంగా చూస్తున్నదో! ఉత్పత్తులు ఎంత వేగంగా పెరుగుతాయని భావం. కాని కార్మికుల ఊపిరి తిత్తులు తూట్లు పడి నెత్తురు కక్కుతున్నా శ్రమకు విలువ లేదని రామసుందర్ పై కవితలో చిత్రించారు.

'ఏ రోజు కారోజు రాజుగాని కొలువులో
వెట్టి చేసే వాడు
ఏ పూట కాపూట నిండని కడుపును
నింపుకునే వాడు' —— [తెలంగాణా - ప్రజోద్యమం]

దాస్య శృంఖలాలు తెంచుకోలేక, బానిసలు ఎదురు తిరుగలేక, కాలే కడుపుతో బాధను అనుభవిస్తూ, మా బతుకులు ఇంతేనని భ్రమపడుతూ, తమను తామే నిందించుకుంటూ, కార్మిక నాయకులు చెప్పిన విధంగా, సిక్కోలు ఉంటే ఉన్నాయని తెలియని వారిగా కుందుర్తి పై కవితలో వారి వాస్తవ జ్ఞానాన్ని చిత్రించారు.

'అమ్మా ——
శాస్త్రీ గ్రంథాలలో
నిత్యం కాసేదు నెత్తురు
ఊసి ఊసి కృశించి
నే శిస్తూ ఉసిస్తున్నా!
నిరంతరం మృత్యువు గ్రోలుతూ
నిత్యం ప్రమాదం పై పయనిస్తూ
ఇక చాలా కాలం మనలేను
నేను కోరే దరిద్రుల
దండయాత్ర చూడలేను
నేను కోరే దరిద్రుల
దండుతో చనిపోలేను' [ఉదయిని - విలాపపాటు]

పెట్టుబడి దారి వర్గ సమాజంలో కార్మికులు దినమంతా కంపెనీలో పని చేస్తూ, చస్తూ బతుకుతున్న శ్రామిక జీవి నెత్తురును

మెదడుతో మొదటగా విద్యుత్తును ఉత్పత్తి చేసి తీగలాంటి నరాల ద్వారా ప్రసారం చేసి కంపెనీని నడుపుతారు. అయినప్పటికీ భార్యాపిల్లల్ని పోషించుకోలేక పోతున్నారు. జీవితం పైన విసిగెత్తి దరిద్రులతో కలిసి ఉద్యమాలెందుకు అనని కార్మికుని మనోవ్యధను గంగినేని పై కవితలా చక్కగా చిత్రించారు.

'మిల్లు మూసేశారు
కళ్లు తోసేశారు
'తాకా' పొట్టల్లోకి ---
ఇగ కాసు ఏదు — [సర్వయాగం - ఆంధ్రరాష్ట్ర వైతాళికులు]

కార్మికునికి మిల్లు తన ప్రాణం కంటే మిన్నయైనది. ఆ మిల్లు మూత పడిందంటే కార్మికుడు తన ఇంటికి తాళం పడ్డంత మానసిక క్షోభకు గురవుతాడు. కనీసం హోటల్‌కు కూడ వెళ్లలేని దీన స్థితిలో ఉంటాడు. మిల్లును మూసేస్తే కార్మికుడు తన రెండు కళ్ళు మూసేసినట్లు భావిస్తాడని రెంటాల పై కవితలో భావగర్భితంగా చెప్పారు.

మిల్లు నడిపి, కోట్లు డబ్బు
కొల్లగ లాభం తెచ్చు
కొలాటనిధి కాదు మిల్లు
మిల్ మ్యాగ్నెట్లాక్క సిరులు [రక్తధార - రణభూ సంగ్రామం]

• కార్మికులు తిరుగుబాటు వల్ల కంటికి కునుకు లేకుండ మిల్లును నడిపి కోట్లుకొలది లాభాలు సంపాదించి పెడతారు. అయినా యజమాని నీడ కింద బతుకుతుంది. మానవత్వం లేని యజమానులు కార్మికుల బాగోగులు పట్టించుకోరు. కార్మికులు, వారి భార్యాపిల్లలు ఉపవాసాలతో

అలమటిస్తారని దాశరథి పై కవితలో అభిప్రాయపడి యున్నారు

'ఇంజనులా భాగ్గీయకు
ఇరుసు మెద నమలాయకు
ఆ శాంతిపై నా ఖడ్గ మోయకు
ఆ సంస్కృతిని రాము కొరకు' [ఉదయిని - మాలపాట]

కార్మికులు చైతన్య వంతులై యమ శ్రమను దోపిడి చేస్తున్న పెట్టుబడి దారి వర్గాలకు లాభాలు మనం ఎందుకు అందించాలి. అందిస్తే కష్టానికి ఫలితం కన్నీరా! అలా బాధపడుతూ ఉపవాసాలతో నిద్రపట్టని రాత్రులు ఎందుకు గడపాలి. మనం ఆవేదనతో, అసంతృప్తితో కాలం గడపవద్దు. పని చేయడం మానేసి, కార్మిక హక్కుల కోసం పోరాటం చేయాలని గంగినేని పై కవిత ద్వారా చైతన్యం నింపాలని చేశారు.

కార్మికులు, కర్షకులు, కూలీలు అదాగారిన శ్రామిక జీవులు. వాళ్ళు మేలైన మేడలు కట్టుతారు. ఫైవ్ స్టార్ హోటళ్ళలో రుచికరమైన వంటల రుచి చూడలేరు. అటువంటి వారి శ్రమను సమానమైనది చూడాలి. శ్రమను మించిన విలువైన వస్తువు లేనేలేదని భావం.

'అందరం కలసి చేసిన ఈ
అందమైన వస్తు సముదాయం అంతా
ఎక్కడో ఒకడే వచ్చి
ఎత్తుకు పోతూ ఉంటే చూచి,
"అన్యాయం, అన్యాయం!" అని మొత్తుకుంటే —
"అనుభవించాలి మీ కర్మం" అన్నాడు' [మహాప్రస్థానం - వాడు]

గత చరిత్రను పరిశీలించి నట్లయితే కొన్ని వందల

ఎకరాలు పెద్దపు భూములను స్వాధీన పరచుకొన్నారు. వారు భూస్వాములు
అయ్యారు. ఆ భూములను రైతులకు కౌలు కింద ఇవ్వజెప్పుతారు. విత్త-
నాలు, పంటలకు అవసరమగు మందులు, ఇంకా అప్పులు ఇచ్చి రైతు పండి-
చిన పంటనంతా భూస్వామి స్వాధీనం చేసుకుంటాడు. ఏడుకాలం కష్టపడి
ఆహారపు గింజలు పండించిన రైతుకు దొరకదం లేదు. భూస్వాములు
రైతులకు తగ్గ ఫలం ఇవ్వనందుకు ముద్దకు కరువయ్యారు. ఉన్నత
వర్గాల వారు మోసం చేస్తుంటే వారికి కర్మ, ఆచారం, సాంప్రదాయం
లేదా మూఢ సిద్ధాంతాలను తమకు రక్షణ కవచాలుగా కాపాడుకుంటు-
న్నారు. కర్షకుల ఘోరమైన జీవితాన్ని, భూస్వాముల విధానాల్ని,
వ్యవసాయిక వాస్తవ జగత్తును ప్రజా కవి వైకవితలా చిత్రించారు.

శ్రమ రైతు పొలం పాలు యిల్లు చేరుకునా సరికే
షావుకారు దొర వారి ఘనమైన సేవకులు వచ్చి
పెత్తనం మెత్తగా పుస్తెలు కాజేసిరి
సాలు పంట మొత్తం కొల్లగొట్టినా చాల్లేదు పన్నులు! [తెలంగాణా-[illegible]]

రైతు పేదవాడు. భూమిని సేద్యం చేయడం కోసం
పంటలకు అవసరమగు మందులకోసం, ఇంకా ఇతర ఖర్చులకోసం
అప్పు చేస్తాడు. పంట చేతికి వచ్చే లోపల వడ్డీ - చక్రవడ్డీ
లెక్కలు కట్టి పండించిన పంటనంతా భూస్వామి ఇంటికి చేర్చు-
కుంటాడు. అయినా బాకీ తీరలేదని పవిత్ర బంధాన్ని తెంచే విధంగా
లేని భార్య మెడలోని పుస్తెను కూడా లాక్కుని పోతాడు. భూస్వామ్య

వ్యవస్థలో రైతులు కొన్నాళ్ళకు కూలీలుగా మారి ఉపవాసం చేక-పోతారని పై కవితలో కుందుర్తి చెప్పారు.

'సేద్యం చేసే రైతుకు
భూమి లేదు, పుట్టు లేదు
రైతుల రక్తం త్రాగే
జమీందార్లకే ఎస్టేట్లు' [అగ్నిధార - అనంత సంగ్రామం]

భూమిని నమ్ముకొని బతికే రైతుకు భూమి ఉండదు. పేద రైతు భూమిని కౌలుకు తీసుకొని సేద్యం చేస్తాడు. భూస్వాములు నగరాలలో ఎస్టేట్లు కట్టించుకొని బయటికి వెళ్ళకుండ సుఖిస్తారు. వారికి వందల కొలది ఎకరాల భూములు ఉంటాయి. ఇదెక్కడి న్యాయం? 'దున్నేవానికే భూమి కావాలి' అని మార్క్సిజం సంఘర్షిస్తుంది. ఈ నేపథ్యంలోనే దాశరథి పై కవితలో భూస్వామికి, రైతుకు మధ్య వ్యత్యాసాన్ని చిత్రించారు.

'భూ కామాంధుల కాముకుల హయాములో
మలుందా మోసిన బాడిగ మారిన సుక్షేత్రం
విజాని పంటల కోసం గాసిల్లిన సుక్షేత్రం
పీడిత జన శృంఖల విచ్ఛేదానికి కాలుగించిన ఉద్రేకం!'
[వజ్రాయుధం - మలయమారుతాలు]

వందల ఎకరాల సారవంతమైన భూములు భూస్వాముల చేతి కింద ఉన్నాయి. కాని సేద్యం చేయడం లేదు. బీడుగా మారాయి. దాని వల్ల ప్రయోజనం లేదు. అటువంటి భూములపై దున్నేవానికే సర్వ హక్కులు కల్పించాలని సోమసుందర్ పై కవిత ద్వారా ఉద్బోధించారు.

'కర్షక వీరుల కాయం నిండా
కాలువ కట్టే ఘర్మ జలానికి,
ఘర్మ జలానికి
ధర్మ జలానికి,
ఘర్మ జలానికి ఖరీదు లేదోయ్! [మహాప్రస్థానం - ప్రతిజ్ఞ]

ఎండనక, వాననక, నెత్తురు ధారపోసి చెమట కార్చే వ్యవసాయ కార్మికుల చెమట చుక్కలకు విలువ లేదు. ఆఫీసులలో గాలి మరల కింద కూర్చుని ఉద్యోగి కొంటూ వాళ్ల నష్టపు కార్చే చెమట చుక్కలకేమో విలువ ఉంటుందా! ఉద్యోగి చెమట చుక్కల కన్నా, శ్రామిక చెమట చుక్కలే విలువైనవి. ఘర్మ జలానికీ, ధర్మ జలానికీ ఉన్న భేదాన్ని శ్రీశ్రీ పై కవిత ద్వారా చాలా స్పష్టంగా చెప్పారు.

## 6.1 సామాజిక వ్యవస్థ వాస్తవిక చిత్రణ: హిందీ

6.1.1 **కవితానుశీలన**: తెలుగులో లాగానే వస్తు విభజనను హిందీలో కూడా వర్గీకరించవచ్చు.

'काँटों पर नंगा सोया है
छिटक गया मैं नंगा देखकर
रूप और रंग वाला के करतल।
जो तो बन्द है, बदन अड़िगा था
दर्शक पैसे फेंक रहे हैं
खेल है तिकड़म का नाता
जय हे भिक्षुक, जय हे दाता
पियो संत दुर्गति का पानी
पैसा सच है दुनिया फानी।' [प्यासी पथराई आँखें]

ఈ సామాజిక సమస్యలను పరిశీలిస్తే కొందరు ధనాఢ్యులు ఉంటారు. పేదల చెమట రక్తాలతో ప్రజల్ని శోషించి ధనం పెంచు

గడుపు కుంటారు. ఈ ధనాఢ్యుల మత చేష్ట. బుద్ధి భక్తితో, శ్రద్ధాసక్తులతో సాంప్రదాయాలు కానుకలు సమర్పించు కుంటారు. ఇలాంటి సంఘ వ్యవస్థ ద్వారా శాఖలని ప్రోత్సహిస్తూ నిరక్షరాస్యులు తమ జ్ఞానాన్ని ప్రదర్శిస్తారు ఈ విధమైన మోసపూరిత సామాజిక వ్యవస్థను నాగార్జున్ పై కవిత లో యథార్థంగా చిత్రించారు.

'चार रोज़ जूठी पत्तल के कारण अकड़ कर सब हुए
और ठीकेदार लोग को उनसे कुछ भी है अब तक कुछ ।' [परिमल]

వివిధ వైరుధ్యాలతో కూడిన ఈ వ్యవస్థతో ఎవరూ సుఖంగా లేరు. ఎందుకంటే ఘోరాతి ఘోరమైన పాపిష్టి, అధికారం మూలంగా మనుషులు కుక్కల కంటే హీనమైన దుర్భరమైన జీవితాన్ని అనుభవించవలసి వస్తుంది. ఇది ఎంతో లజ్జాకరమైన, హేయమైన విషయం. ఈ భావాన్ని యథార్థంగా పై కవితలో నిరూపించి చిత్రించారు.

'वे नृशंस हैं वे जन के श्रमबल से पोषित
दुहरे धनी, जोंक जग के, भू जिन से शोषित' [युगवाणी]

వర్గ సంఘర్షణ లో కప్పబడి వస్తు సముదాయాన్ని దోచుకొని యజమానిని లాభంగా ఆర్జిస్తున్నారు. ఈ యజమాని పెట్టుబడి దారుని గా, భూస్వామి గా అభివృద్ధి చెందుతున్నారు. ఇదే వాస్తవాన్ని పై కవిత ద్వారా సుమిత్రానందన్ పంత్ నిరూపించారు.

'किन्तु झोंपड़ी नहीं रहती है
जहाँ ईंट लता नहीं – लगी है
भरी गरीबी भरी पड़ी है

वही धुँआ है
वही भूखा है
वही कर्ज़ है
वही सूद है
वही जमीन्दारों का दल है
मानव से मानव शोषित है।' [किन्तु झोंपड़ी वही खड़ी है]

వర్గ సమాజంలో బలవంతులు బలహీనులను పీక్కు తింటున్నారు. నిరుపేదలు ఆకలి, దారిద్ర్యం, రోగాలతో తల్లడిల్లుతు-న్నారు. జమీందారులు శ్రామికులను పీడించుకు తింటున్నారని కేదార్-నాథ్ అగ్రవాల్ పై కవితలో వర్ణించారు.

'मिट्टी से भी मटमैले तन,
अधफटे, कुचैले, जीर्ण वसन,
ज्यों मिट्टी के हों बने हुए
ये गँवई लड़के भू के धन' [गाँव]

మానవుడు మట్టిలో పుట్టి, పెరిగి, అందులోనే కలుస్తాడు. పుట్టుక చావుల మధ్య కాలమే జీవితం. భూములు ఆక్రమించు-కొని ధనవిగా భావిస్తాడు. ఆ భూమిని తనలో కలుపుకోవాలి. కాని మానవుని శవాలు మొత్తంగా భూమిలో కలిసి పోతాడు. భూస్వామి కూడ ఒకటేనని సుమిత్రానందన్ పంత్ పై కవితలో శాస్త్రీయ దృక్పథం తో వర్ణించారు.

'हाय मृत्यु का ऐसा अमर, अपार्थिव पूजन
जब विषण्ण, निर्जीव पड़ा हो जग का जीवन'
[युगान्त - युगपथ]

ప్రస్తుతం జీవిస్తున్న ఈ సమాజాన్ని రక్షించు కోవాలి.

శ్రామిక వర్గం ఆకలి బాధ, పీడన, దోపిడీలతో సతమతమవు-తుందని సుమిత్రానందన్ పంత్ పై కవితలో చిత్రించారు.

సామాజిక వ్యవస్థ వాస్తవిక చిత్రణాలను తాత్వికంగా పరిశీలించి నట్లయితే శత్రు వర్గ సమాజంలో కార్మికులకు - పెట్టుబడి-దారులకు మధ్య, భూస్వాములకు - రైతులకు మధ్య సంఘర్షణా వైవిధ్యం తెలుగు, హిందీ అభ్యుదయ కవిత్వాలలో సమాన స్థాయిలో కన్పిస్తున్నాయి.

## 6.2 ఆర్థిక - సాంఘిక సమానత్వం : తెలుగు

### 6.2.1 పరిచయం :

శత్రు వర్గ సమాజంలో ఒక వర్గం ఆర్థికంగా సాంఘికంగా అసమానతలు ఎదుర్కొంటుంది. వర్గ నిర్మూలనయే ధ్యేయంగా ఆర్థిక, సాంఘిక సమానత్వం స్థాపించాలనీ, పరిస్థితిగతులను మార్చాలనీ, శ్రామికుల జీవన స్రవంతిని అధ్యయనం చేసి, అభ్యుదయ రచనలు చేయాలని వారు భావించారు

### 6.2.2 కవితానుశీలన :

'ఈ సాయంత్రం ——
ఇటు చూస్తే అప్పుల వాళ్ళూ
అటు చూస్తే బిడ్డల ఆకలి!
ఉరి పోసుకు చావనులేకా,
సముద్రమున పడిపోలేకా —
సమస్యగా ఘనీభవించిన
ఒక సంసారికి!' —— [మహాప్రస్థానం-సంధ్యా సమస్యలు]

దారిద్ర్యం, మోసం, అన్యాయం, అక్రమం గల

సమాజంలో ఆర్థిక అసమానతలు ప్రజల్ని ఎలా పిప్పి చేస్తున్నాయో! అప్పుల వాళ్ళు బాకీ కింద విలువైన వస్తువులను, ఆస్తులను అక్రమంగా తమ సొంతం చేసుకుంటారు. ఇంట్లో పిల్లలు, పెద్దలు ఉపవాసాలు పాటించడం భరించలేక ఆ సంసారి ఆత్మహత్యలు చేసుకోవడమో! లేక ఇంటి నుండి పారిపోవడమో! జరుగుతుంది. ఈ పరిస్థితులను అధ్యయనం చేసిన శ్రీశ్రీ పై కవితలో చెప్పారు.

'ఆకలి వేస్తోంది మావా!
అన్నం పెట్టు మావా!!
స్వర్గాలూ
సస్య శ్యామల మగు
ఈ జగత్తుని, దరిద్రమున
ఆకలితో చావనేను!' [వజ్రాయుధం – [illegible]]

మన దేశంలో నేటికీ, సారవంతమైన భూమికి కొదవ లేదు. వ్యవసాయిక ప్రాంతంలో ప్రజలు ఆకలితో బాధపడకూడదు. కాని ఒక వర్గం అన్ని సౌకర్యాలు అనుభవిస్తున్నది. మరొక వర్గం దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నదని పై కవితలో సోమసుందర్ యథాతథంగా చెప్పారు.

'దారిద్ర్యపు ఒడిలో నిద్రించావా బిడ్డా! ఎవరు నీ తల్లిదండ్రులు?
పుట్టేవు దుఃఖంలో పూసిన ఏ వెన్నెల ఎందుకు ఈ దుర్గతి?
ఆకలి కాల్చి చంపుతూన్న పాలమనస్సు తమ్ములారా! విముక్తి లేదా?
కష్టాల ఎడారి కనలే మానవులారా!! వసంతమే ఎరుగరా?'
[ఉదయిని – [illegible]]

పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆర్థిక అసమానతలతో తలమునకలౌతూ ఉన్నారు. అటువంటి వారికి నిత్యం కష్టాలు తప్ప వారి

జీవితాలలో సౌఖ్యాలను అనుభవించ లేకపోతున్నారా? అని గాంగేయని వారి మానసిక క్షోభను హైకవితలా చిత్రించారు.

'లోకం మీపై భీకర వృకముల నీడల్ని
నాలుక సాచి వెక్కిరిస్తోంది!
మరింకా నిరస్తులు, మీ బస్తీకి మారుపేరు
మీ స్థానం చీకటి ప్రస్థానం!' [సంఘర్షణ - జీవనసత్యాలు]

ధనిక జగత్తు పేద వారిపై నీచపు దృష్టి కలిగి ఉంటుంది. మీగా స్థిర, చరాస్తులు లేవని, నిరస్తులుగా గుర్తింపు పొందారని, ప్రకాశమాన-మైన ఈ సమాజంలో మధ్యయుగాల చీకటి మయం అని, ఆ చీకటి లోనే కాంతిని వెలిగించాలని రెంటాల హైకవితలా అక్షరమయ కవిత్వ లక్ష్యంగా చెప్పారు.

'ఈ తరాల దరిద్రాల
బరువులతో విసిగితే
నిరుపేద! విరిగి పోయింది నా మెడ-
విరిగి పోయింది నా గుండెలో దడ' [శైలధార - నిరుపేదా!]

శ్రామిక వర్గం తరతరాల నుండి కొండలు పగుల గొట్టి, బండలను పిండి చేసి, తమ రక్తాన్ని నీరుగా మార్చి పంటలు పండించి నప్పటికీ, కనీసం తిండి కూడ దొరకని స్థితిలో జీవిస్తుంది. కష్టజీవుల ఆందోళన కరమైన జీవితాన్ని దాశరథి హైకవితలా చిత్రించారు.

'ఒక రాజు మొగాన్ని ప్రొద్దు పొడిచిందా? పెనంలా
ప్రజారాజు కలలకి గుండెలో
మిగిలిన ఓ ధర దెబ్బ టూ మోసంలా
పరిపాలన సాగింది ———
స్వర్ణం కట్టిన గులక రాళ్ళ మంటన జలంబంగా
సామాన్యుల బ్రతుకు మాలు కొక లంబంగా

ప్రజా జలధి కడదాటే కాంక్షలతో
ప్రజా నియుక్తం ప్రభుత్వ మా ఆంక్షలతో
పరిపాలన సాగింది ——— [తెలంగాణ - ప్రస్తావన]

ఎన్ని ప్రభుత్వాలను మార్చినా! సామాన్య ప్రజలకు పాలనా ఫలాలు లభించడం లేదు. బలమైన వారు, చదువుకున్న వారు, డబ్బున్నవారు మాత్రమే పాలనా ఫలాలను అందుకుంటున్నారు. ఈ క్రమంలో అసమర్థ పాలకుల పాలనంలో అవినీతి పరుల సంఖ్య పెరుగుతున్న స్థితి సామాన్యుల జీవన ఆంక్షలలోని వ్యథ భావకలను యథార్థంగా కొండదుర్తి పై కవితలా చిత్రించారు.

'విశాల లోకం సరసన లోయల
విద్య ప్రభుత్వ దానాల
భ్రాంతి మరచి
పిల్లి మొగ్గలు వెయ్యదు
అధికారపు అయస్కాంత క్షేత్రంలో
విజ్ఞానం గడియారం లా తిరుగదు.
పైనున్న సమస్య పరిష్కారం చెయ్యదు
గణితం ఆకాశానికి వ్యాప్తి చెయ్యదు
ఎర్ర చేపల చాటి కొలను లో
సౌభాగ్యం మొలకెత్తదు
కొత్త మొక్కల ష్టీదరు సువాస్తా ఇంట్లో
రాళ్లో పచ్చడి నలగదు
కిరాణా కొట్లో పాడుతారు
అవి వియ్యదా
చిరంజీవి మానవుడా!
ఇది విశ్వరూపం' — [భూమి వాదన - ఉపనదులు]

భిన్న వర్గాల మధ్య సమన్వయం కుదరక ప్రజాస్వామిక విద్య, ఉద్యోగం సాధ్యపడదు. నిరుద్యోగ, అవిద్యా వంటి సమస్యలకు

అధికారులు పరిష్కార మార్గాలు చూపుతారు. సాంఘిక సమస్యలకు పైనున్న సమాధానం చెప్పడం కష్టం. అధిక ఆహార ఉత్పత్తులను కర్షకులు చేయగలరు. కాని గణిత శాస్త్రానికి ఆయన సాధ్యపడదు. కాలజ్ఞానానికి లభించబోయే స్వాతంత్ర్యం మానవత్వ స్వల్ప నాయకత్వం దానికి రానివ్వరు. శ్రేణుల్లు, ఉపమానాల సమస్యలకు కొన్ని పరిష్కారాన్ని ఇవ్వరు. ధనికుడు బీదవానికి ధర చూరనాయుని వాడు శిక్షక- సాంఘిక స్థితి గతులను, విద్యా విజ్ఞానాన్ని బానిసలా బంధించి అనుభవిస్తాడు. వీటికి అన్నింటికి సామ్యవాదం పరిష్కారం చూపగలదన్న గాఢ విశ్వాసాన్ని ఆరుద్ర పై కవిత ద్వారా వ్యక్తపరిచారు.

'వస్తాను వస్తాను
వ్యాస సంతతి వాణ్ణి
పెళ్ళి మానిన కోటి కోళ్ళ జాతుల విడిచి
కుళ్ళి మాసే నోటి కోళ్ళ జాతుల కొరకు
వాల్మీ వచ్చే కోటి కోళ్ళ జాతుల కొరకు' [రగిల్చినా-
వస్తాను వస్తాను]

ప్రాచీన యుగం నుండి ఆధునిక యుగం వరకు ఉన్నత వర్గాల చేతుల్లో బలైపోయి కుమిలి పోతున్న నా జాతుల కొరకు, రాబోయే మానవుల కొరకు నూతన వ్యవస్థను ఆవిష్కరించడానికి వస్తున్నా నా నా వస్తాననీ, ఆర్థిక సమానత్వం తెస్తానని ~~ఆరుద్ర~~ ఆరుద్ర ఈ పై కవిత లో వివరించారు.

'పుడమి తల్లికి
పురుటి నొప్పులు
కొత్త సృష్టిని స్ఫురింపించాయి' [మహాప్రస్థానం - అవతారం]

తరతరాల దాస్య శృంఖలాలకు, వేదనకు వ్యతిరే-
కంగా పోరాటాలు, ఉద్యమాలు ఆయుధాలుగా పోల్గొని పరిష్కార మార్గాన్ని
కనుగొంటున్నారు. ఆ వెలుగే విశ్వమంతా వ్యాపించింది. ఈ ఉద్యమా-
లు ఫలితంగా పుడమి తల్లి నూతన సామాజిక శిశువును సృష్టిం-
చింది. అక్రమాలు, అన్యాయాలు లేని ఆర్థిక- సాంఘిక సమానత్వం
సమాజం ఆవిర్భవించబోతుందని శ్రీశ్రీ పై కవితలో చెప్పారు.

'పొరలు విడిచి కళ్ళు తెరిచి
ఉషస్సు పరిచిన సూర్యుడవై
గతమంతా పాదాన పడి
కాలం ప్రసవించిన
నూతన శిశువై, దిగంతమ్ముల
కథ వయస్సై నీ రావా!' [అగ్నివీణ - తరతరాల కల-
నిజం]

శిష్ట వర్ణాల సంఘర్షణలో గతమంతా పాదన
పడి, కాలానుగుణంగా చైతన్యవంతుడై, పరిణామ క్రమంలో విప్లవాన్ని
స్థాపించి, నూతన యుగానికి అధిపతి అయిన మార్గదర్శకం రావాలని
వేనిశెట్టి పై కవితలో చెప్పారు.

'నేలని సజీవంగా పట్టిపెట్టిన వారికి
పెద్ద బహుమానం ప్రకటించాయి' [తెలంగాణా - మాన్యకర]

ఆర్థిక, సాంఘిక, రాజకీయ, వైజ్ఞానిక రంగాలు అభివృద్ధి
మయం. అభివృద్ధి కొరకు పాటుపడిన సమాజంలో నేలని

స్థాపించాలనీ, నిజాయితీగా జీవించాలని, అందరూ కలిసి సోదర భావంతో ఉండాలనీ, అదే ఒక పెద్ద బహుమానంగా కుందుర్తి పై కవితలో చెప్పారు.

'గదులు గదులుగా గిరులుగా పగిలి పడిన
బ్రతుకు విలువలు నశియించి పోయి పడిన
నేటి స్వార్థ ప్రపంచము నిండ నిప్పు
వాస్తుల మహోను చూపే నూతన్న మొనరించు' [ఉగ్రధార – అంత్యభాగము]

ఉన్నత వర్గాలు, స్వార్థపరులు ఆస్తికి హద్దు లేని విధంగా స్థిర పరచుకుంటున్నారు. భూములను, కంపెనీలను, ధనాన్ని పెంచుకోవ-డానికి తెగబడిన అవినీతి, అన్యాయాలను నేరుగా చేసుకుంటున్నారు. ఈ ప్రపంచంలో వాటిని మడిచి పెట్టడం కొరకు విప్లవం తప్పదు అని దాశరథి పై కవితలో తెలియ పర్చారు.

'దుర్భర మానవ జీవిత
గర్భంలో దాగిన వ్యథ
నిశ్శబ్దం చెరుచుకుంది:
నవ శైలవన్య స్థాపిత
యువ హృదయం,
యుగ కంఠం పలుకుతోంది;
అంతిమ విజయం మనదే;
అఖండ మహా ఘన విజయం.' [సంపూర్ణ – యుగవాణి]

అవిద్యకు, అజ్ఞానానికి అంతం పలికే నేటి యువ-తరం శైలవన్య స్ఫూర్తితో గళం విప్పింది. అంతిమంగా సామ్యవాదం స్థాపించడంలో అఖండ విజయం మనదేనని ముందు చూపుతో రెంటాల పై కవిత ద్వారా తెలియపరుస్తున్నారు.

'నిస్సారం కాదు బ్రతుకు, నిరాశ కాదు ఆశ
నిష్ఫలం కాదు జీవితం, వినాశం కాదు లోకం
ముందు ముందు మృత్యువు రాదు,
ముందు ముందు దాస్యం లేదు
పోరాటం తప్పదు కాని, ఓటమి లేదింక మనకు!'

[ఉదయిని - మాదిరెడ్డిబ్రాలు]

రాచరికపు వ్యవస్థలో సామాన్యుని జీవనం అర్థం లేకుండా పోయింది. భవిష్యత్తులో సామాన్యుడు సంపూర్ణమైన జీవితాన్ని పొందగలడు. నిరాశ, నిస్పృహలతో బతుక వలసిన అవసరం లేదు. శ్రామిక సమాజానికి ఆత్మహత్యలు చేసుకోవడం, పారిపోవడం, బాని-సలుగా మారడం అనేవి జరుగవు. బానిస బతుకును అంతమొందించే పోరాటానికి ఓటమి లేదు. సామూహిక ఉద్యమం ద్వారా సామ్యవాదం నిర్మించు-కోవడంలో విజయం మనదేనని నిర్భయంతో ముందుకు సాగుదామని గంగినేని పై కవిత ద్వారా ప్రబోధిస్తున్నారు.

'ధనిక స్వాములు కోరలు పెరికి
నిరంకుశులను కూలగ ద్రోసి
రాజూ పేదను సమముగ జేసి
మానవులందరు ఒకటై బతుకను
ఉదయగా! ఎర్రని ప్రభాతం!' [సర్పయాగం - ఎర్రని ప్రభాతం]

ఆర్థికంగా, రాజకీయంగా, సాంఘికంగా, వైజ్ఞానికంగా మానవులందరు సమానులు కావాలన్నది సామ్యవాద దృక్పథం. అది సాధ్యపడే రోజుందని రెంటాల అభిప్రాయపడ్డారు.

## 6.2 ఆర్థిక - సాంఘిక సమానత్వం: హిందీ

**6.2.1 పరిచయం:** తెలుగులో లాగానే హిందీలో కూడా ఆర్థిక-సాంఘిక సమానత్వాన్ని నిర్మించాలనే భావన ఒక వస్తువుగా గ్రహించి ప్రగతి-వాద కవులు కవితా సృజన చేశారు.

'గ్రామాలు భారత దేశానికి వెన్నెముక. కాని ఆ గ్రామాల స్థితి దయనీయంగా మారింది. అక్కడి ప్రజలు ఉదయం-సాయంత్రం విప్పపువ్వు సారాయి, తాటికల్లు, గంజాయి తాగి ఆనందంతో ఉంటారు. పండితులు, పురోహితులు, గ్రామ పెద్దలు, సాధువులు-భక్తులు, స్వర్గం-నరకం గురించి చెప్తుతూ దోపిడి మార్గాలను సుగమం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. దారిద్ర్యం, దుఃఖపు పంకిలంలో పురుగుల్లా పడి ఉన్నారు. శోక రోగాలు, శాపాలకు గురియై సర్వ బుద్ధులు కరువై ఎక్కిరలు ఉదాసీనులై రామ రాజ్యం కలలు కంటున్నారని సుమిత్రా నందన్ పంత్ అన్నారు. సామాజిక వ్యవస్థలోని అసమానతలను అధ్యయనం చేసి

---

"भारत गाँवों का देश है। पर उनकी स्थिति गिरी हुई है। वहाँ के लोग सबेरे-शाम महुआ, ताड़ी, गाँजा पीकर मस्त पड़े रहते हैं। पंडित, पाण्डे, ओझा, मुखिया और साधु-संत स्वर्ग-अपवर्ग की बातें बतलाकर शोषण के मार्ग को सुगम बनाने के प्रयत्न में लगे हुए हैं। दारिद्र्य, दुःख के कर्दम में कृमि सदृश पड़े हुए हैं। रोग-शोक-पीड़ित, विद्या, बल, बुद्धि से हीन हो, अत्यन्त उदासीन होकर रामराज्य का सपना देखते हैं।" [सु.पं. ग्राम्या : 1985 : 139]

ఆర్థికంగా, సాంఘిక సమానత్వాన్ని సాధించాలని ఆయన కోరారు.

## 2.2 కవితానుశీలన :

"यह तो मानव-लोक नहीं रे, यह है नरक अपरिचित
यह है भारत का ग्राम सभ्यता, संस्कृति से निर्वासित
झाड़-फूस के विवर, यही क्या जीवन-शिल्पी घर?
कीड़े से रेंगते कौन ये? बुद्धि प्राण नारी-नर?"
[ग्राम्या]

ఆర్థిక - సాంఘిక సమానత్వాన్ని కాంక్షించిన సామాజిక అనుబంధ రంగాలలోని అసమానతలను సుమిత్రా నందన్ పంత్ పై కవితలా చెప్పారు.

"फूल दलों में महकती जिन्दगी है
स्वर्ण मुद्रा के गहों में
श्याम छवि की प्रतनुधारियाँ नाचती हैं
स्वप्न के शृंगार जीवन के विनाशी
ओठ में मुस्कान लेकर
वेणु-वादन की सुधा पी
चाँदनी की काव्य-कलियाँ चूमती हैं।" [अस्त और उदय]

మానవత్వం లేని అమానుష మానవ వ్యవస్థను, భాగ-భాగ్యాలను నిరసిస్తూ, అసమానతలను దృష్టిలో పెట్టుకొని మానవుల కంటే మానవేతర ప్రాణులు నయమని కేదార్‌నాథ్ అగ్రవాల్ పై కవితలా సరసగర్భితంగా చెప్పారు.

'उड़ रहा ढोल धाधिं, धातिन
औ हुड़का घुड़कता डिम डिम डिम
मंजीर खनकते खिन खिन खिन
मद मस्त रजक होली का दिन' [ग्राम्या]

భారత దేశంలో ప్రాథమికంగా కుల వ్యవస్థ, తరువాతనే వివిధ వృత్తులలో పరిశీలిస్తేనే వర్ణ వ్యవస్థ స్ఫురిస్తుంది. ఇవి రెండు బలంగానే ఉన్నాయి. క్షత్రియులు, బ్రాహ్మణులు, వైశ్యులు, శూద్రులు గా కులాలను 'మనుధర్మ శాస్త్రం' విభజించింది. కుల వర్గీకరణ లో శూద్రుల బతుకు దయనీయమైంది. అగ్ర కులాల వారు వివిధ తీరాల నుంచి పీడిస్తారు. కనీస అవసరాలు తీరక, కష్టాలు పడలేక, శ్రమను మరచి పోవడానికి తాగుబోతుగా మారటాన్ని సుమిత్రానందన్ పంత్ పై కవితలో చారిత్రక అంశాన్ని చెప్పారు.

'उठ रहे चरणों में नव सूक्ष्म
युग युग का विषम जनित विषाद
गुंजित कर दिया गगन जग का
भर तुमने आत्मा का निनाद' [युगान्त - युगपथ]

జీవన పోరాటంలో ద్వంద్వ వైఖరి అవలంబించి అమాయకులను మోసం చేసే వారు విశ్వ వ్యాపితం అయింది. తరతరాల నుండి సంక్రమిస్తున్న విషాద ఘట్టమని సుమిత్రానందన్ పంత్ పై కవితలో సామాజిక స్పృహతో వైఖరిని చెప్పారు.

'चाहता हूँ हमेशा कर देना विषमता की कहानी
हो सुलभ सबको जगत में वस्त्र भोजन, अन्न पानी।
नव-भवन निर्माण हित में जर्जरित प्राचीनता का
गढ़ ढहाता जा रहा हूँ
पर तुम्हें भूला नहीं हूँ।' [विश्वास बढ़ता ही गया]

సమాజంలో ఉన్న ఆర్థిక, సాంఘిక అసమానతలను నిర్మూలించి, అస్తవ్యస్తమైన పురాతన వ్యవస్థ స్థానంలో కొత్త నూతన ప్రపంచాన్ని స్థాపించాలని ఈ కవితలో శివమంగళ్ సింహ్ సుమన్ భావించారు.

'वर्ग भेद शोषक शोषित के फिर न पड़ेंगे देख।
आगे के कवि को न पड़ेगा लिखना ऐसा लेख।' [प्रलय सृजन]

వర్గ సమాజం నిర్మూలించబడిన తర్వాత రాబోయే కవి మళ్ళీ వర్గ సంఘర్షణను ప్రస్తావించే కవిత్వం రాయబోడని శివమంగళ్ సింహ్ సుమన్ ఈ కవితలో చెప్పారు.

ప్రస్తుత సామాజిక వ్యవస్థలో ఆర్థిక, సాంఘిక అసమానతలను తెలుగు, హిందీల ఉభయ కవులు యదార్థంగానే చిత్రించారు. భవిష్యత్తులో సమానత్వం సాధ్యమవుతుందని సందేశాత్మకంగా వారు ప్రకటించారు. భావ వ్యక్తీకరణలో వారి కవితలు చాలా వరకు సాఫల్యాన్ని కలిగి ఉన్నాయి. రచనా దృక్పథం, రూపం, శైలి రెండు భాషలలోను సరళంగా ఉన్నాయి.

## 6.3 జాతీయ - అంతర్జాతీయ భావన : తెలుగు

**6.3.1 పరిచయం:** అభ్యుదయ కవిత్వోద్యమం జాతీయోద్యమ కాలం లోనే మొదలయింది. కాని జాతీయోద్యమ కవిత్వం కన్నా భిన్నంగా అభ్యుదయ కవిత్వానికి బలమైన మార్క్సిస్టు సిద్ధాంత నేపథ్యం ఉంది. అసమానతలతో నిండి ఉన్న ఈ ప్రపంచాన్ని సమానమైనదిగా మార్చాలని మార్క్సిజం ప్రధాన లక్ష్యంగా పెట్టుకొంది. ఒక రాష్ట్రమో, ఒక దేశమో సామ్యవాదమైనదిగా మారితే సరిపోదు. ప్రపంచమే మారాలని జాతీయంగాను, అంతర్జాతీయంగాను తమ సిద్ధాంతాన్ని వ్యాపింప జేస్తున్నారు. ఇది విప్లవకారుల పరిపాలనలో సాధ్యమవుతుంది. అభ్యుదయ కవులలో ఉన్న జాతీయ భావనను వికసింప జేయాలని, దానికనుగుణంగా సంస్కృతి, సంప్రదాయం, ఆచారాలను నెలకొల్పాలని వారు తమ హృదయాలలో జాతీయ భావనను ప్రతిష్ఠించారు. అంతే కాకుండ అంతర్జాతీయ భావనకు కూడ సమాదరణ ఉండాలని భావించారు.

అభ్యుదయ కవిత్వానికి జాతీయ - అంతర్జాతీయ భావాలతో పరిపూర్ణతను కల్పించింది శ్రీశ్రీ. "కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ, ప్రపంచపు బాధ అంతా శ్రీశ్రీ బాధ" అని చలం మహాప్రస్థానం యోగ్యతాపత్రంలో అన్నారు. శ్రీశ్రీ విశాలమైన సిద్ధాంత దృక్పథాన్ని ఆయన ప్రకటించారు. ప్రపంచ కార్మికుల బాధలను తన బాధలుగా తపస్విలా అనుభవించి రచనలలో పలికించారు. "ఆయన తెలుగు సాహిత్యంలో సాధించిన భావ

విప్లవాలలా ముఖ్యమైంది అంతర్జాతీయత" [ఏటుకూరి ప్రసాద్: 1985:146]

అని డాక్టర్ కే. కే. రంగనాథాచార్యులు అన్నారు. పరజాతి జాతీయ

దృక్పథాన్ని నిర్వచించి అంతర్జాతీయ తత్వాన్ని శ్రీశ్రీ నిర్వచించాడు.

6.3.2 కవితానుశీలన :

'నేను సైతం
ప్రపంచాబ్జపు
తెల్ల రేకై పల్లవిస్తాను
నేను సైతం
విశ్వవీణకు
తంత్రినై మూర్ఛనలు పోతాను
నేను సైతం
భువన భవనపు
బావుటానై పైకి లేస్తాను' [మహాప్రస్థానం - జయభేరి]

మానవప్రపంచంలోని మానవులు సుఖ-సంతో-షాలతో జీవించాలని, వర్గ సమాజం పోయి మానవ వర్గం మాత్రమే ఉండాలని పై కవితల శ్రీశ్రీ ఆకాంక్షించారు. ఆయన ప్రయోగించిన అంతర్జాతీయ భావాన్ని స్ఫురింపజేసే ప్రతీకలు 'ప్రపంచాగ్ని', 'ప్రపంచాబ్జం', 'విశ్వవీణ' మొదలైనవి 1933 లోనే ప్రకటించారు.

'గర్జించు రష్యా!
గాండ్రించు రష్యా!
పర్జన్య శంఖం పూరించు రష్యా!
దుర్జన రాజ్యం ధ్వంసించు రష్యా!' [మహాప్రస్థానం - గర్జించు రష్యా]

ఫాసిస్టు మనస్తత్వమైన జర్మనీ, జపాన్, ఇటలీ లు ప్రపంచాన్ని తమ గుప్పిట్లో పెట్టుకోవాలని తలచి రెండవ ప్రపంచ యుద్ధాన్ని

సృష్టించాయి. దేశాలను, ఖండాలను, సమస్త భూగోళాన్ని యుద్ధోన్మాదంలో రగిల్చి, సోషలిస్టు దేశమైన 'సోవియట్ యూనియన్' ను సర్వనాశనం చేయాలని దాడి చేయగా 1941 జూన్ లో వాయు సేనలు రంగంలోకి దిగి శాసిస్తూ సైన్యాన్ని సాహసోపేతంగా ఆనాడు విమానాలెగురుతున్న దృశ్యాన్ని శ్రీశ్రీ ఈ కవితలో చిత్రించారు.

'ఏనాడో చికాగోలో - మాస్కోలో
ఏనాడో పారిస్ లో - బెర్లిన్ లో
ఏనాడో మీరట్ లో - కాన్పూర్ లో
కదిలిన శ్రామిక విప్లవ మహానదులు నేడు
నీ నాడులలో, నరాలలో ప్రవహిస్తున్నవి మలయా!'
[వలాయుధం - మలయా ప్రభుజన్య]

ప్రపంచ వ్యాప్తంగా 'శ్రామిక విప్లవం' వ్యాపించింది. చికాగో, మాస్కో, పారిస్, బెర్లిన్, మీరట్, కాన్పూర్ మొదలైన ప్రధాన నగరాలలో శ్రామిక విప్లవం జరుగుతుంది. భారత దేశంలోని శ్రామికులారా! మీ నరాలలోను, నాడులలోను శ్రామిక విప్లవం జ్వలించుగాక భావాలని సోమసుందర్ ఈ కవితలో చిత్రించారు.

'పసిఫిక్ రంగంలో / బర్మా అడవుల్లో / మాస్కో గల్లీల్లో
పారిస్ వీధుల్లో / లండన్ లో / వాషింగ్టన్ లో
ఇటలీలో / చైనా లోయల్లో / పృథ్వీ గర్భంలో
ప్రతి రోజూ / ప్రసవించిన / యుద్ధాగ్నులు
ఎవరికోసం! / ఎవరికోసం!' [నయాగరా — ఏల్చూరి]

విశాల ప్రపంచం నిండా ఏవో కొన్ని వర్గాల మధ్య సంఘర్షణ జరుగుతూనే ఉంది. ఇలా అనేక దేశాలలో నగరాలలో జరుగుతున్న

యుద్ధాలను బెల్లంకొండ రామదాసు పై కవితలా చిత్రించారు

'పోరు జరుగుతున్న భారతంలో
కుంగుతున్న భరతావని
కుసుమించిన రక్తారుణ కుసుమం!
అఖండ భరతావని
ఆరక వెలిగే మణిదీపం [నయాగరా – ఠాకూర్ చంద్రసింగ్]

బ్రిటీషు కబంధ హస్తాలలో నలిగిపోతున్న భారత దేశాన్ని రక్షించుకోవాలనీ, స్వాతంత్ర్యం సంపాదించుకోవాలని ఎంతోమంది దేశభక్తులు చివరి శ్వాసల దాకా పోరాడారు. చివరకు ప్రాణాలను కూడ అర్పించారు. అటువంటి వారిలో ఠాకూర్ చంద్రసింగ్ ఒకరు. ఆయనను కీర్తించి ఎల్లూరి సుబ్రహ్మణ్యం పై కవితలా చెప్పారు.

'ఢిల్లీలో భరతాంబ చేతులకు వే
కీల్ వేసి బంధించిన తాళ్
ఢిల్లీ పై విష వంప్పు లాళ్ శిరకట్లాల్
గెలుంచు జెండా పటం
బల్లల్లాడ ప్రభుత్వమునక్ జరుపునా
పోరంగ జోఖుంచెద నా
ఢిల్లీ మీద శివాజీ కేతనమయి లా
గింపంగ పోదమ్మ వా' [అగ్నిధార - ఇందుపుర దుర్గం]

ఫిరంగ తెల్లోళ్ళు దేశాలను జయిస్తూ ప్రభుత్వాలను ఏర్పరచుకుంటూ వస్తున్నారు. అట్టి వారి మీద కోపంతో నా దేశం మీద శివాజీ కేతనం ఎగుర వేయవలెనని దాశరథి పై కవితలా చిత్రించారు.

'అయ్యో! మన బెంగాల్ ప్రజ
ఆకలితో నశిస్తున్నది
కన్నులున్న కరుణ ఉన్న
అన్నలార మేలుకొండి' [అగ్నిధార - అయ్యో మన బెంగాల్ ప్రజ]

1905-6 లో వందేమాతరం ఉద్యమం జరిగింది. బెంగాల్ విభజన కూడ అప్పుడే జరిగింది. ఆ ఉద్యమ కాలంలో బెంగాల్ ప్రజలు ఎంతో మంది బలులు అయ్యారని అనిసెట్టి పై కవితలో చెప్పారు.

## 6.3 జాతీయ - అంతర్జాతీయ భావన: హిందీ

**6.3.1 పరిచయం:** తెలుగులో జాతీయ - అంతర్జాతీయ దృక్పథం ఉన్నట్లుగానే హిందీలో కూడ ప్రగతివాద కవిత్వంలో ఈ దృక్పథాన్ని గుర్తించవచ్చు.

'ప్రగతి వాదుల జాతీయత సాధారణంగా దక్షిణ పక్షం జాతీయతకు భిన్నమైంది. పరాధీనతను నిర్మూలించడం కాంతి ప్రజలకు సంబంధించి ప్రగతి వాదుల దక్షిణ పక్షీయుల లక్ష్యం ఒకటే. అయితే వారి విధి విధానంలో భేదం ఉంది. వారిది పూర్తిగా విప్లవ పంథా. దాని ఆధారంగానే విశాలమైంది. భౌతికమైంది. అది అహింస మొదలైన ఆదర్శమయ సాధనాల్ని గౌరవించదు. వారికి ఉదనంగా ప్రగతివాదంలో జాతి కేవలం శ్రామిక వర్గానికి ప్రతీక. ఇతర వర్గాల మీద సానుభూతి కాదు. అందువల్ల జాతీయవాదం శ్రామిక వర్గవాదం, కాదా జనవాదానికి

పర్యాయమని,(1) డా॥ నాగేంద్ర అన్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం ప్రగతి వాదం మానవ సమాజ కళ్యాణాన్ని కోరుతుంది. ఇతర వర్గాలకు వ్యతిరేకం కాదని, పీడించు వారికి వ్యతిరేకమైనా అందరికీ సంపూర్ణ వికాసం కలగాలని ప్రగతి వాదులు అభిలషిస్తున్నారు. సామర్థ్యం, అహింస మొదలైన వాటి సాధన కొరకు సంఘర్షణ అనివార్యమని మార్క్స్ వాద, విప్లవ వాద శక్తుల ప్రయత్నను ప్రగతి వాదులు నిలబెట్టారు.

---

(1) 'प्रगतिवादियों की राष्ट्रीयता साधारण दक्षिण-पक्षीय राष्ट्रीयता से भिन्न है। पराधीनता के उन्मूलन आदि प्रश्नों पर प्रगतिवादी शक्तियों का लक्ष्य भी वही है, जो दक्षिण-पक्षीय शक्तियों का है, परन्तु उनकी विधि में अन्तर है। इनकी विधि पूर्णतः क्रान्ति की विधि है, जिसका आधार एकान्त भौतिक है। वह अहिंसा आदि आदर्शमय साधनों को कोई मान्यता नहीं देती। इसके अतिरिक्त प्रगतिवाद में राष्ट्र केवल सर्वहारा वर्ग का प्रतीक है। अन्य वर्गों के प्रति उसे सहानुभूति नहीं है। अतएव राष्ट्रवाद सर्वहारावाद अथवा जनवाद का ही पर्याय है' [रा.म. २०१२४: 1985:145]

'కాశీ ప్రగతి వాద రచయితల సంఘం' ప్రకటన పత్రంలో రచయితల సంఘం గురించి ఇలా చెప్పింది. 'దేశం వర్తమాన పరాధీన శాపం నుంచి విముక్తి కావించి స్వాతంత్ర్య భారతాన్ని స్థాపించే ప్రయత్నం చేయడం రచయితలందరి కర్తవ్యం. రాజకీయ, సామాజిక, ఆర్థిక, మత, దార్శనిక రంగాలలో భిన్న అభిప్రాయాలు ఉన్నప్పటికీ తమ సాహిత్యంలో దేశ స్వాతంత్ర్య సముపార్జనను ఏక లక్ష్యంగా ఉపయోగించే రచయితలందరికీ స్వాగతం.'[1] దీని బట్టి ప్రగతి వాదులకు దేశభక్తి, జాతీయత ఉందని, దానికి భిన్నమైన వారు కారని అర్థమవుతుంది.

'ప్రగతి వాదులు జాతి వ్యతిరేకులుగా ఒప్పుకోరు. దేశ స్వాతంత్ర్యం కోసం ఇతర భారతీయుల లాగే కలలు కంటున్నారు.

---

[1] 'राष्ट्रीय लेखकों का संगठन है। यह उन सभी लेखकों का संगठन है जो देश की वर्तमान पराधीनता के अभिशाप से मुक्त करा के स्वतंत्र भारत की स्थापना के लिए प्रयत्नशील है। राजनीति, समाजनीति, अर्थनीति, धर्म एवं दर्शन के क्षेत्रों में भिन्न मान्यताएं रखते हुए भी जो राष्ट्रीयमना साहित्य अपनी लेखनी का प्रयोग देश की स्वतंत्रता प्राप्ति के शस्त्र के रूप में करना चाहते हैं, संघ उन सभी का स्वागत करता है।' [राम. रंगय्या : 1985 : 146]

వారి ప్రాధాన్యానికి తెల్పనకు ఈ దరిద్ర పరాధీన భారత దేశమే జన్మస్థలం. వారి రచనలు కూడా భారత యువర్థ భూములలో ఎదురుకొనిన సాధువులు, శనగల పంటపొలాలు, గంగ, యమున, రావి లాంటి రచనలను ప్రాంతాల రచనలని కాపాడించడం పల్లె ప్రజలతో కూడుకొన్నది. ఈ విధమైన రచనల వైపు అభియోగం మోపడం కాదని మళ్లీ ప్రవర్తనమే సుమిత్రా సుమిత్రా నందన్ పంత్ రాసిన 'గ్రామ్యా' లో ప్రగతిశీల కవిత్వాన్ని అ-జాతీయత అని ఎవరు అంటారని[1] ప్రకాశ్ సక్సేనా అన్నారు. ప్రగతి వాద కవులలో దేశభక్తి, దేశరక్షణ, స్వాతంత్ర్య సముపార్జన, శిక్షణ, సాంఘిక సమానత్వం మొదలైనవి ఉన్నాయని కూడా అన్నారు.

---

(1) प्रगतिवाद राष्ट्रीयता का विरोधी न कभी था और न अब है। अपने देश की स्वाधीनता के लिए प्रगतिवादी अधिकांश भारतीयों से आगे है। उनकी प्रेरणा और कल्पना का उद्गम भी यह दरिद्र और पराधीन भारत ही है। उनकी रचनाएँ भी भारत के जटिल मैदानों में, गेहूँ, चने के खेतों में, गंगा, जमुना और रावी की लहरों में, गांव के धूल भरे खण्डहरों में, मजदूरों के दड़बों में ही उपजती है। ऐसी रचनाओं पर अराष्ट्रीय होने का अभियोग लगाना सरासर अनहोनी बात है। श्री सुमित्रानन्दन पंत की 'ग्राम्या' की प्रगतिशील कविताओं को कौन अराष्ट्रीय कह सकता है।' [राम. रंगय्या : 1985 : 146]

## 5.3.2 కవితానుశీలన :

'धूल रही जर्जर अब तनमनी
यह गौतम, गांधी धरणी
बने विश्व संकट - तमहरणी
अर्चना अब नव प्रकाशी' [अणिमा]

స్వార్థపరుల దౌర్జన్యం, పీడిత-తాడిత దళిత వ్యక్తుల వైపు ప్రగతివాదుల దృష్టి పడింది. గాంధీ, గౌతం లు భూమి మీద ఉన్నప్పటికీ ప్రపంచం అల్లకల్లోలం చేస్తుంది. ఆపదలో ఉన్నవారిని కాపాడటం మన కర్తవ్యమని సుమిత్రానందన్ పంత్ పై కవితలో అభిప్రాయపడ్డారు.

'मेरे जीवन का रग-रग प्रण
मातृभूमि के लिए समर्पण' [मेरा समर्पण - प्रगति]

సేవయే జీవిత లక్ష్యంగా పెట్టుకొని వారు దేశం కోసం, దేశ ప్రజల కోసం ఏమైనా చేయగలరు. ప్రగతివాదులు ఎలాంటి త్యాగబుద్ధి గలవారని కేదార్‌నాథ్ అగ్రవాల్ పై కవితలో వ్యక్తం చేశారు.

'मार-पीट है, लूटपाट है, तहस-नहस बरबादी है
जोर जुलुम है, जेल-सेल है, वाह खूब आजादी है'
[अब न मिलना]

పరాధీన దేశంలో దోపిడీ, హింస, దౌర్జన్యం, ఆపద వంటివి అనుభవించక తప్పదంటాడు. ఇవన్నింటిని తొలగించుకోవాలంటే దేశానికి స్వాతంత్ర్యం సంపాదించుకోవాలని నాగార్జున్ పై కవితలో అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

'કુછ મસ્તક કામ પડ઼તે હોંગે
જબ મહાકાલ કી માલા મેં
માઁ માંગ રહી હોગી આહુતિ
જબ સ્વતંત્રતા કી જ્વાલા મેં
પલ ભર ભી પડ઼ અસમંજસ મેં
પથ ભૂલ ન જાના પાથિક કહીં' [પથ ભૂલ ન જાના કહીં]

స్వాతంత్ర్య పోరాట సముపార్జన సమయంలో దేశ-నాయకులు, యువ నాయకులుగా ఎదిగినారు. ఆ పరిస్థితిలలో దేశానికి స్వాతంత్ర్యం లభించడమే నన్న సంకల్పంతో లక్ష్యం నెరవేరే వరకు పట్టు వీడ-కూడదని శివ మంగళ్ సింహ్ సుమన్ పై కవితలో భారతీయులను ప్రోత్సాహం చేశారు.

'ચલી જાલ સેના લહરાતી
લાલ રંગ કી ધારા
કૌન લડ઼ેગા? કૌન બઢ઼ેગા?
કૌન આકરી સૂર હૈ?
દમ ઘુટતે દમ આલમ ગાયે
માસ્કો અબ ભી દૂર હૈ' [પ્રલય-સૃજન]

భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్రను పోషించింది మాస్కో పట్నం. వారు స్వాతంత్ర్య ధ్యేయంతో పోరాడినారు. ఆ సమయంలో ఎవరు గెలుస్తారో ఎవరు ఓడిపోతారో ఊహించలేం. హిట్లర్ మాస్కోను ఆక్రమించడానికి జర్మన్ ఎన్నో ప్రయత్నాలు చేసింది. కాని సాధ్యపడలేదు. ఆ కారణంగా భారతీయులకు సహాయం చేయలేక మాస్కో ఇంకా దూరంగా ఉందని శివ మంగళ్ సింహ్ సుమన్ పై కవితలో చెప్పారు.

'કહાં ગિરેંગે એટમ યા કિ હાઇડ્રોજન બમ?
શાન્ત નિરીહ નગર ગ્રામોં પર
ખેતોં ખલિહાનોં - બાલિકાઓં પર
સુન્દર સુમન સુરુચિ રચને મેં વ્યસ્ત બેકામ હજારોં દસ્તકાર પર
દેશ સહસ્ર વર્ષોં કી અર્જિત સુષમા-સમ્પદ કે કલાત્મક ઉપલબ્ધ
શિલ્પ કે લલિત અમોલક ચમત્કાર।' [શાન્તિ કામોર્યા]

శాస్త్ర విజ్ఞానాలని పెట్టుబడి దారులు, భూస్వాములు, యజమానులు వారి స్వత్వను కాపాడుకోవడానికి యుద్ధానికైనా వెనుకాడ-డం లేదు. ఈ యుద్ధంలో ఆటంబాంబులు, ప్రాణనష్టం, సామాన్యులు బలి అయిపోవడం, ప్రకృతి ధ్వంసం కావడం వంటి పరిణామాలను దృష్టిలో పెట్టుకొని నాగార్జున్ పై కవితలో ఆవేదనను వ్యక్తం చేశారు.

'કહીં ન રાજ હો માનવ અભી પરસ્પર,
માનવતા નિર્માણ કરે જગ મેં લોકોત્તર?
જીવન કા પ્રાસાદ ઉઠે, ભૂ પર ગૌરવમય
માનવ કા આત્મજય બને, માનવ હિત નિશ્ચય'
[યુગવાણી]

ప్రపంచిక దృక్పథం మారడానికి, దాని అనుబంధమైన సాహిత్యానికి మార్పులు ఉండాలని చెప్పారు. ప్రతి మనిషి కష్టం-సుఖం సమంగా అనుభవించాలని కోరుకుంటుంది. మేధాశక్తి గల మానవజాతి-లో రాక్షసత్వం ఉండకూడదని సుమిత్రానందన్ పంత్ పై కవితలో అభిప్రాయపడ్డారు.

'కోఈనా મુહતાજ
કોનો આઘ્ર
કોઈના દેશ માં આમ્ર રહોંગો
રોગ શૂન્ય કે
કો પૈદોં કે
કો ફૂલોં આમ્ર શી લે કો' [મેરી આવાજ]

వర్గ సంఘర్షణలతో పాటు మత ఘర్షణలు కూడ పోవాలని, అన్ని మతాల వారు సోదర భావం తో మెలగాలని, ఒక జాతీయ దృక్పథం ఏర్పరచుకోవాలని కేదార్‌నాథ్ అగ్రవాల్ పై కవితలా చెప్పారు.

జాతీయ - అంతర్జాతీయ భావనను మూలాధారంగా పరిశీలించి నట్లయితే ప్రాపంచిక దృక్పథం, శాంతి కాముకత, సర్వమత శాంతి, మానవాభ్యుదయం, దేశభక్తి, జాతీయత, మత ఐక్యత, సమ-సమాజ స్థాపన మొదలైన అంశాలన్నీ తెలుగు, హిందీ అభ్యుదయ కవితాసృష్టిలో సమాన పాళ్ళలో కన్పిస్తున్నాయి.

# ఏడవ అధ్యాయం

- **అభ్యుదయ కవిత్వ ప్రభావం - విభిన్న మార్పులు**
  - దిగంబర కవిత్వం
  - అకవిత ఆందోళన
  - చేతనా వర్త కవిత్వం
  - నక్సెన్ వర్గ కవిత్వం
  - విప్లవ కవిత్వం
  - జన సంస్కృతి మంచ్
  - దళిత సాహిత్యం
  - దళిత సాహిత్య
  - స్త్రీ వాద కవిత్వం
  - నారీ వాద కవిత్వం

# 7. అభ్యుదయ కవిత్వ ప్రభావం - విభిన్న మార్పులు

ఆధునిక సాహిత్య చరిత్రలో అభ్యుదయ కవిత్వం ప్రముఖ స్థానాన్ని సంపాదించుకొని సామాజిక చైతన్య దృక్పథాన్ని బలంగా ప్రచారం చేసింది. అభ్యుదయ కవిత్వ ప్రభావంతో వివిధ మార్పులు వెలిసి, కొత్త సాహిత్యాలుగా వచ్చాయి.

బ్రిటీషు ప్రభుత్వం ఉక్కు పాదాల కింద పడి నలిగి పోతున్న భారత దేశంలో మార్క్సిస్టు భావజాలం వ్యాపించి సామాజిక స్పృహను, చైతన్యాన్ని, విప్లవాన్ని, కళల్ని ప్రభావించింది. భారత స్వాతంత్ర్య పోరాటానికి సన్నద్ధం చేసింది. ఈ సిద్ధాంతానికి అనుబంధమైన అభ్యుదయ కవిత్వం బాసటగా నిలిచి ఆ పోరాటానికి ఎంతో చేయూత నిచ్చింది. ముందు భారత దేశానికి స్వాతంత్ర్యం అవసరం. తర్వాతనే ఆర్థిక సమానత్వమని ఆనాటి మార్క్సిస్టులు భావించారు. స్వాతంత్ర్యానంతరం సాహిత్యంలోని భావ వ్యక్తీకరణ తీరులో మార్పు కనిపిస్తుంది.

" పునరుద్ధరణ వాదంతో పాటు భాషలో, రూపంలో అన్నింటిలో సంప్రదాయాన్ని అనుసరించిన ఆ ఆత్మాశ్రయ ప్రధానమైన భావ కవితా ధోరణులు దృక్పథంగా గల సాహిత్యాన్ని కొంచెం వెనకకు నెట్టాయి. అంతర్జాతీయ ప్రేరణతో పాటు దేశ ఆర్థిక, సామాజిక పరిస్థితులు కూడా పునాదిగా గల అభ్యుదయ ధోరణులు తెలుగు సాహిత్యంలో ప్రారంభమైన

తరువాత మాత్రమే దృక్పథం ప్రధానంగా గల సాహిత్యం ప్రారంభ-మయిందని [రంగనాథాచార్యులు. కె.కె : 1982 : vii, viii] రంగనాథాచార్యులు అన్నారు. సాంస్కృతిక పునరుజ్జీవన ప్రభావంతో సాహిత్య ప్రపంచాలు వస్తువులలోను, రూపంలోను, భాషలోను ఆత్మాశ్రయ భావ ధోరణి ప్రతిబింబించినది. తర్వాత సాంఘిక, ఆర్థిక పరిస్థితులు భూమికగా ఆలంబనలు చేసి అభ్యుదయ కవిత్వం వెలువడింది. తెలుగులో కూడ ఈ విధమైన మార్పు వచ్చింది.

"అభ్యుదయ రచయితల ఉద్యమం తెలుగు సాహిత్యాన్ని సంపద్వంతం చేసిన ఉత్తమ కావ్యాలను సమర్పించి - యావదాంధ్ర సాహిత్య జీవుల పైన విశేష ప్రభావం కలిగించింది. రచయితల ఆలోచనా రీతులలో ప్రబలమైన మార్పులను సాధించింది. అభ్యుదయ కాల ఆలోచనా ధారను సామాన్య జాతి జీవనాడిగా మార్చింది. శాస్త్రీయ సామ్యవాదం పట్ల వారి వ్యామోహత గల మతవాద వితండవాద సాహిత్య-పరులైనా ప్రతిఘటించిన తీసుక రాగలిగిందని [సోమసుందర్ ఆవంత్స : 1987 : 41] ఆవంత్స సోమసుందర్ అన్నారు.

అభ్యుదయ కవిత్వ దృక్పథాన్ని పునికి పుచ్చుకొని వేగంగా సామాజిక మార్పును కాంక్షించిన సమాజం మును ముందుకు సాగి పోయింది. ఈ పరిణామ క్రమంలో తెలుగులో

దిగంబర కవిత్వం, చేతనా వర్గ కవిత్వం, విప్లవ కవిత్వం, దళిత-కవిత్వం, స్త్రీవాద కవిత్వం ఆవిర్భవించాయి. అదే విధంగా హిందీలో అకవిత ఆందోళన్, నక్సల్ వర్గ కవిత్వం, జన సంస్కృతి మంచ్, దళిత సాహిత్య మంచ్, నారీవాదం ఆవిర్భవించాయి.

**దిగంబర కవిత్వం:** తెలుగులో అభ్యుదయ కవిత్వానికి స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణా సాయుధ పోరాటం వస్తువులయ్యాయి. అభ్యుదయ సాహిత్యోద్యమ స్ఫూర్తితో, దేశభక్తుల త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. తెలంగాణా సాయుధ పోరాటం ఫలితంగా ఆ ప్రాంతానికి విముక్తి లభించింది. తర్వాత కవిత్వంలో స్తబ్దత ఏర్పడింది. అభ్యుదయ కవిత్వ లక్ష్యం నెరవేరింది. వీరు చెప్పినట్లు దిగంబర కవిత్వం ఆవిర్భవించింది. 1965లో మొదలైన దిగంబర కవిత్వం మూడు కవితా సంపుటాలతో ఈ కవితా మార్గం 1968లో ముగిసింది.

"దిగంబర కవిత్వం సామాజిక నిస్తబ్దత మీద సమ్మెటల దెబ్బలు వేస్తూ వచ్చింది. సమాజానికి ఒక షాక్ ట్రీట్‌మెంట్‌ను ఇచ్చింది. అయితే అది తనంత తానుగా ఎంతో కాలం నిలువ గలిగినంత తాత్విక భూమిక కలిగిన ఉద్యమం కాదు" [గంగాధర్.ఎం.: 1994: 215] అని అన్నారు. అభ్యుదయ కవిత్వ ప్రవాహం స్తబ్దతకు గురి అయినప్పుడు ఆవిర్భవించిన దిగంబర కవిత్వం అటు సమాజానికి ఇటు రచయితలకు

విస్తృతంగా కోరిన కొత్తదనాన్ని ఇచ్చింది.

"మంచికోసం, మనిషిలోని నిప్పులాంటి నిజమైన మనిషి కోసం కపటం లేని ఆశలు నిండే సమాజం కోసం, అహోరాత్రులు ఆరని జ్వాలలో నడిచిన ఆశలలాంటి పలుకులున్న గొంతుకలం" అని దిగంబర కవులు ప్రకటించుకున్నారు. [కడియాల రామమోహన-రాయ్: 1982: 322]

అదేవిధంగా "ఈ భూగోళంపై దారిద్ర్యం, ఆకలి అలముకుని ఉన్నంత వరకూ మార్క్సిజం దృక్పథాన్ని సవాల్ చేసే అధికారం ఎవరికీ లేదని" దిగంబర కవులు అంగీకరించారు. [కడియాల రామమోహన-రాయ్: 1982: 323-24]

'అలజడి మా జీవితం
ఆందోళన మా ఊపిరి
తిరుగుబాటు మా సిద్ధాంతం' [మహాప్రస్థానం: [illegible]]

అభ్యుదయ కవిత్వం లాగే అలజడి, ఆందోళన, తిరుగు-బాటు లక్షణాన్ని కూడా సాధించారు. దిగంబర కవిత్వం కూడా అటువంటి ఆవేశం నిప్పులు చిమ్ముకొంటూ వచ్చింది. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని దిగంబర కవులు అనుసరించి శ్రామిక పక్షపాతులని తెలిపారు.

'ఆకలి, కామం, కలహం, కన్నీళ్ళు
మనిషిలోని మర్మజ్ఞాన మంటలు పిక్కటి

దేనిమీద్దైపోనాం? మట్టంతా చీకటే
అమెరికామీదకెళ్లైపోనాం? జనులాల గుహలా చీకటే
చీకటి ముఖాలతో చూస్తారాం? పిచ్చి వాక్యంగా కేస్
పుటప్ చెయ్యండి
నన్నెవరూ నిర్వాండి బాను' [దిగంబరకవిత్వం: మూడవసంపుటి]

అభ్యుదయ కవిత్వ లక్ష్యాలంగా ఏర్పడిన 'వర్గసంఘర్షణ'ను ప్రతికవితలోనూ చెరబండరాజు చిత్రించారు.

**అకవిత ఆందోళన్**: తెలుగులో దిగంబర కవిత్వానికి సమాంతరంగా హిందీలో 'అకవిత ఆందోళన్' (కావ్యేతర కవిత) సాఠోత్తర సంవత్సరం ప్రముఖమైన పాత్రను పోషించింది. ఈ ఉద్యమంలో తర్కం, ధర్మం, సమాజం అన్నీ నిషేధించబడ్డాయి. ఏ దాని ఒక సిద్ధాంతాన్ని, ఒక అభిప్రాయాన్ని స్వీకరించడం అకవిత ఉద్యమ స్వరూప స్వభావాలకు విరుద్ధం.

'నైతిక' కవి సంప్రదాయ బద్ధమైన విశ్వాసాల, సంస్కారాల పట్ల అసంతృప్తిగా ఉన్నాడు. అతని కావ్య సంపాదన కూడ అతను పాతంటి సంప్రదాయాల నుంచి విముక్తి పొందింది. మారిన సౌందర్య భావాలకు అనుగుణంగా నైతిక కవి పూర్వ సాంప్ర-

- దాయాలను తిరస్కరించి నవ్య మార్గాలను అన్వేషించే దిశలో ఉన్నారు.① మరో మాటలో చెప్పాలంటే ఒకప్పటి సంపాదకులు సంప్రదాయాలను గట్టిగా వ్యతిరేకించారు. దేశంలో భ్రష్టు పట్టిన రాజకీయాల మూలానా యువతరం మానసిక ఒత్తిళ్ళకు గురి కావడం లాంటి ప్రవృత్తులు మొదలైనాయి. నాటి యువతరం, అమెరికా యువకవి 'ఎలెన్ గిన్స్‌బర్గ్' ప్రభావితులైనారు. కాని ఆ యువతరాన్ని మానసిక ఒత్తిళ్ళకు గురి చేయడం తో ఆ తరంలో మార్పులు వచ్చాయి. చైనా - పాకిస్తాన్‌ల దాడి, నెహ్రూ, శాస్త్రుల మరణం దేశాన్ని ప్రభావితం చేసిన మాట నిజమే. అయినప్పటికీ రాజకీయ రంగంలో మౌలికమైన మార్పు రాలేదు. అందుకు కారణం భ్రష్టు పట్టిన కాంగ్రెస్ పరిపాలన నలువైపుల వ్యాపించడమే.

---

"आज का कवि परम्परागत रूढ़ियों तथा संस्कारों के प्रति विमुख है और उनका काव्यात्मक संवेदन भी उसी अनुपात में परम्परा से मुक्त भी है और निरन्तर भी परिवर्तित सौन्दर्य बोध के कारण आज का कवि पिछली परम्पराओं को नकार कर अपना सम्पूर्णतया पृथक मार्ग भी खोजने में रत है" [फ्लैप पर छपा श्याम परमार का संकेत - अकविता-1]

కాంగ్రెస్ లో దీనినే శక్తియుక్తుల ప్రచ్ఛన్న పక్షాలకు తెచ్చి. కుళ్ళిన రాజకీయాల దుష్ప్రభావం సాధారణ వ్యక్తిని ఛిన్నాభిన్నం చేసింది.

'मैं गलत गर्भ से निकल कर गलत नाम लटकाए
25 साल तक भटकता रहा।

अब मैं खुद को सब कुछ जाँच पड़ताल
करके देखना चाहता हूँ
किसे शिव और किसे मलयराय चौधरी कहते हैं
भारतवर्ष किसकी बपौती है या नहीं जानना चाहता हूँ
सिर्फ अपने सिर से पैर तक भुगत कर देखना—
चाहता हूँ बरबाद होना किसे कहते हैं।' [ज्ञानोदय: महानगर-
विशेषांक – नवंबर-1966]

పుట్టరాని గర్భంలోంచి పుట్టి, ఎవరూ పెట్టకూడని పేరు పెట్టుకొని పాతికేళ్ళ నుండి వేలాడుస్తూనే ఉన్నాను. భారత దేశం ఎవరి సంపదో, దాని పుట్టు పూర్వోత్తరాలు తెలుసుకోవాలని ఆనాటి యువకుల మురుకుదనాన్ని పై కవితలో మలయ్ రాయ్ చౌదరి వ్యక్తపరిచారు.

7.3 **చేతనావర్త కవిత్వం:** తెలుగులో అభ్యుదయ కవిత్వానంతరం చేతనావర్త కవిత్వం కొత్త తరానికి స్వాగతం పలికింది. చేతనా-వర్త కవితా సంకలనాలు 1967లో ఒకటి, 1970లో మరొకటి ప్రచురించబడ్డాయి. మనిషిలోని మంచి తనానికి నీరాజనం పట్టి, వ్యక్తిపై మరో వ్యక్తికి విశ్వాసం పెంచడం, సమాజంలో ఉన్న అన్యాయాలను, అక్రమాలను, అవినీతిని ఖండించడం మొదలైనటువంటివి కవితా లక్షణాలుగా, కొత్త తరానికి మార్గదర్శకాలుగా చేతనావర్త కవులు నిలిచారు.

'మానవతను మట్టిలో పాతేసి
మంచితనాన్ని మరుభూమిలో పాతేసి
అభ్యుదయం తెస్తామనడం
ఆకసాన్ని తోస్తామనడం
ప్రజా వంచనకు మెత్తని మార్గం
వాన లేకుండా పట్టి పిడుగులు రాలడం' [చేతనావర్తం-1]

మానవ జీవన విలువల్ని దగాచేసి స్వార్థం చూసు-కుంటూ అభ్యుదయం నిర్మిస్తామనడం ఒక రకంగా సామాన్య ప్రజలను మోసం చేయడమేనని పై కవితలోని చిత్రణ.

" అభ్యుదయ కవితా యుగంలో వెలువడిన 'నయాగరా' సంకలనం వలె 'చేతనావర్తం' కూడ యువ కవులలోని నవ సామాజిక స్పృహకి ప్రతిబింబం. రెండూ వచన కవితా

సంకలనాలే. రెండూ సమకాలిక సమాజాన్ని దృష్టిలో వుంచుతున్నవే. 'నయాగరా' కవులు సమాజంలో మార్పుకు తిరుగుబాటు అవసరమని భావించగా, చేతనావర్తం కవులు మానవుడు తాను సంపాదించుకున్న విజ్ఞాన బలంతో శైలోన్నతుడై తన ఉనికిని గుర్తించి సాటి మానవునికి తోడ్పడాలని భావించారు" [కడియాల రామమోహనరాయ్: 1982: 387] అభ్యుదయ కవిత్వంలోని తొలి రచన 'నయాగరా' కవుల 'చేతనావర్తం' కవుల రచనా దృక్పథం ఒకటేననీ, కవితా రూపం కూడ ఒకటేనని కడియాల రామమోహనరాయ్ అభిప్రాయం.

4 **నకేన్ వర్గ కవిత్వం**: తెలుగులో చేతనావర్త కవుల లాగా హిందీలో నకేన్ వర్గ కవులు ఏర్పడ్డారు. వీరి మధ్య పోలికలు ఎక్కువగా ఉన్నాయి. హిందీలో నలిన్ విలోచన్ శర్మ, కేసరి కుమార్, నరేష్ ప్రముఖంగా నకేన్ వర్గ కవులుగా చెప్పుకోదగిన వారు. యూరప్ లో ఏర్పడిన బింబవాదాన్ని అనుసరిస్తూ హిందీలో నకేన్ వాదం ఆవిర్భవించిందని విమర్శకుల అభిప్రాయం. బింబవాదానికి ప్రతీకగా కేసరి కుమార్ - సాంజ్, నలిన్ విలోచన్ శర్మ - సాగర సంధ్య కవితలు ప్రతిబింబిస్తున్నాయి. ముక్త్ రేసంగ్, బాలధాన్, కంకరీట్-మిక్సర్, గీత దర్శన్, ఆషాఢ్ క ఏకాదిన్ మొదలైనవి నలిన్ విలోచన్-శర్మ కవితలు. ఫాదిస్పుక్, యుగ్ పత్థర్, ప్రాక్కథ్వ, ఆషాఢస్య-

ప్రథమ దివస్ మొదలైనవి. కేసరికుమార్ ప్రధాన కవితలు. ఆధునిక్ నర్గిస్ కా స్వాగత్, ఎగ్ ధ్వని, ఖామోశి, సుప్రియా, జిందగి, మౌన్, శ్యామ్ మొదలైనవి నరోష్ కవితలు. 'ఆధునిక్ నర్గిస్ కా స్వాగత్' అను కవిత కవికి విశిష్ట స్థానాన్ని కల్పించింది.

"ఒక సమయంలో 'నకేన్ వర్గ' కవుల ఆధిపత్యం ఉండేది. నకేన్ వాదం ....... ప్రయోగశీలత అతివాదం ...... నకేన్ వాద ప్రతిపాదనలు తర్వాత 'అకవిత ఆందోళన ఉద్యమ పుట్టుకకు మూలమైనాయి. అయితే సమాజంగానే దానిని స్వీకరించడం వల్ల అకవుల మౌలికత్వం అంతరిస్తుంది. నూతన భావాల ఆవిర్భావాన్ని వారు పొందలేరు' అని ఆచార్య నంద-దులారే వాజ్‌పేయ్ అన్నారు.

---

"एक समय नकेन और नकेन के कवियों का बोलबाला था। नकेनवाद ---- प्रयोगशीलता का एक अतिवाद था ........ प्रपत्तियाँ आगे चलकर अकविता नामक आन्दोलन की जननी बनी। यद्यपि, जैसा कि स्वाभाविक है, इसे स्वीकार करने में अकविता वालों की मौलिकता समाप्त हो जाती है और वे नई उद्भावना का श्रेय नहीं ले सकते।"

[नई कविता – 51]

నక్సల్‌వాదమే ఉత్పాదం. ఇందులో నుంచి 'ఆ కవిత ఇంపాక్ట్' ఉద్యమం చేపట్టినా అది పరిపూర్ణతను సాధించక పోవచ్చు అని నక్సల్‌వాద కవులు స్వయంగా అన్నారు. సృష్టికర్త అయిన కవి హృదయంలో మార్పు కలగడం ప్రకృతి సహజం. పాఠకుల నాడిని గ్రహించి భావ స్ఫురణకు కవి రకరకాల ప్రయోగాలు చేయవచ్చు. వివిధ ప్రతీకలు గ్రహించవచ్చు. చైతన్యావృత్తం, నక్సల్ వర్గ కవుల దృక్పథం 'అభ్యుదయం' కావడం వల్ల దాని ప్రభావం కొంతైనా చూపుతుందని అర్థమవుతుంది.

'आदमी को चाहिए पानी,
मगर वह आज भी प्यासा,
टूटने को
धरती को समेटे ढेरा बन-सा
सूरज ऊपर काला-काला
और
दिन दीवार के पार-सा मैला
मैला — मैला — मैला' [आदमी: राम प्रपद-प्रासाद]

నదీ జలం ప్రవహిస్తుంది. మనిషికైనా, చెట్టుకైనా నీరు అవసరం. సూర్యుడు ఎండిపోయి నీటిని దహిస్తున్నాడు. ఆ ప్రాణాలకు బ్రతకడం కష్టం అయింది. కాలువ మాపులు పెట్టే వారికి దాహం నివారించింది. ఏ ప్రాణికైన జీవించాలంటే ముందు సహజమైన వాతావరణం ఏర్పడాలని కే. సత్యకుమార్ ఈ కవితలో చెప్పారు.

**7.5. విప్లవ కవిత్వం:** సాహిత్యంలో మార్క్సిజాన్ని జీవింపజేసింది అభ్యుదయ కవిత్వం. ఆ వాదం ద్వారా రాజకీయ చైతన్యాన్ని కల్గింపజేసింది విప్లవ కవిత్వం. ఈ కవిత్వంలో మార్క్సిజం, లెనినిజం, మావోయిజాల తత్వం ఒక సంపుటిగా స్థానాన్ని నిలుపుకుంది. ఈ భావ సామ్యత కలవారంతా 1970 లో విప్లవ రచయితల సంఘం గా ఏర్పడ్డారు.

"ఒక ఉద్యమ ప్రభావం తదనంతరం ఉత్పన్నమయ్యే మానవ సమస్యలపై కూడా ఉంటుంది. ఉదాహరణకు విప్లవ సాహిత్యోద్యమం మానవ హక్కుల వంటి అంశాలను వెలుగులోకి తెస్తుంది. విప్లవ సాహిత్యోద్యమాలతో సంబంధం లేనివారు కూడ తర్వాత ఆ సమస్యలపై రచనలు చేయడానికి ప్రేరణ ఇస్తుంది. కాబట్టి ఉద్యమ ప్రభావం అనంతర సాహిత్యంపై కూడా ఉంటుందని చెప్పవచ్చు." [రంగనాథాచార్యులు. కె.కె 1994 : 9] భౌతిక ప్రపంచం లాంటి వస్తువులలో వచ్చిన మార్పు మానసిక ప్రపంచాన్ని సమూలంగా మార్పు చేసింది. 'ప్రాపంచిక సంబంధాలు మారిపోయాయి. విజ్ఞానం, సాంకేతిక సంబంధాలు అభివృద్ధి చెందాయి. అందువల్ల మార్పు అనివార్యం అవుతుంది.

'దీర్ఘ శ్రుతిలో, తీవ్ర ధ్వనితో
విప్లవ శంఖం వినిపిస్తారోయ్' [మహాప్రస్థానం: ప్రతిజ్ఞ]

అభ్యుదయ కవిత్వ ధ్యేయాన్ని, భవిష్య దృష్టిని విప్లవ శంఖంతో వినిపిస్తారని శ్రీశ్రీ ఎప్పుడో ప్రకటించారు. అది ఇప్పుడు విప్లవ కవిత్వంలో ప్రతిఫలించింది.

"మహాప్రస్థానం"లో నేను చూసినదంతా సామాజిక రుగ్మతను నిదానించడం మాత్రమే. ఇది మన ప్రపంచం: ఇలా ఉన్నారు. ఇక్కడి ప్రజలు అన్నాను: ఇది సరైన రోగ నిదానమే కాని ఇంతటితో ఆగిపోకూడదు. జబ్బులకు తగ్గ మందు వెదకాలి. పైపై పూతలతో ఈ జబ్బులు కుదరవు. కావలసింది శస్త్ర చికిత్స. దాన్ని "విప్లవం" అంటున్నాను. "మహాప్రస్థానం"లో అభ్యుదయ కవిత్వమూ, విప్లవ బీజాలు ఉన్నాయి. విప్లవ సాహిత్యం కాదు. "విప్లవ సాహిత్యం" అంటే ఏమిటి? సామాన్య ప్రజానీకాన్ని విప్లవాచరణ మధ్యస్థుల్ని చేసే విధంగా సాగేదే" అని — లండన్‌లో — ప్రచురించిన 'మహాప్రస్థానం' స్వదస్తూరీ లో రాసిన ముందుమాటలో శ్రీశ్రీ అన్నారు.

విప్లవ కవిత్వ ఆవిర్భావానికి మూలం అభ్యుదయ కవిత్వం. అభ్యుదయ కవిత్వం సమాజంలో ఉన్న

అసమానతలను, వివిధ సమస్యలను ఎత్తి చూపింది. దాని కొనసాగింపుగా ఆ సమస్యలకు సాయుధ విప్లవమే పరిష్కార మార్గంగా విప్లవకవిత్వం పుట్టింది. 'మహాప్రస్థానం' ద్వారా అభ్యుదయ కవిత్వాన్ని, 'మరోప్రస్థానం' ద్వారా విప్లవ కవిత్వాన్ని శ్రీశ్రీ సృజియించారు. శివసాగర్ - ఉద్యమం నెలబాలుడు; వరవరరావు - చలినెగళ్ళు, జీవనాడి, చెరబండరాజు - పల్లవి, ప్రవాహం, కె.వి. రమణారెడ్డి - అడవి, కాళోజీ - నాగొడవ, ఝంఝ (1973), ఔ (1973), విప్లవం వర్ధిల్లాలి (1975), రక్తగానం (1974) మొదలైనవి విప్లవ రచనలు.

"అభ్యుదయ రచయితల సంఘం యొక్క పరివర్తిత రూపమే విప్లవ రచయితల సంఘం. అక్కడ అభ్యుదయం: ఇక్కడ విప్లవం. అక్కడ మార్క్సిజం! ఇక్కడ దానికి తోడు లెనినిజం, మావో ఆలోచనా విధానం చేరాయి" [అను మోహనకృష్ణమయ్య: 1987: 71] అని అన్నారు.

'విప్లవం వస్తుందిరా
అదిగో నా కొడుకుందిరా నా కోడలుందిరా' (మరోప్రస్థానం : మరోప్రస్థానం)

సామాజిక ప్రగతిని వేగంగా ముందుకు తోసుక - పోవాలని విప్లవ కవిత్వం బలపడని శ్రీశ్రీ పై కవితలో చిత్రించారు.

"కొద్ది మంది తమ చేతుల్లో పెట్టుకొని ఉన్న సిరి-సంపదలు, విజ్ఞానం కోసం జన సముదాయానికి అందుబాటులో ఉండేటట్లు చేసి, సామాజిక జీవితాన్ని సుఖమయము శుభకరము చేయాలని భావాలన్ని స్వర్గంగా మార్చాలని ఈ దృక్పథం ...... వడి వడిగా ప్రజలందరినీ ముందుకు నడిపించే కవిత్వం వ్రాయాలి. సంఘాన్ని ముందుకు నడిపించడమే విప్లవ పంథా, అభ్యుదయ రీతి" [కీ. రామలింగం: 1987 : 48] అని వ్రాస్తున్నారు. వస్తుపరంగాను, రూపంలోను, అభ్యుదయ, విప్లవకవిత్వాలు వీటి దృక్పథం కంటే ఆర్థిక సమానత్వం ప్రధాన లక్ష్యంగా పెట్టుకొన్నాయి.

7.6 **జన సంస్కృతి మంచ్:** తెలుగులో విరసం లాగ హిందీలో 'జన సంస్కృతి మంచ్' ఏర్పడింది. ఎందరో మంది యువ కవులు ముందుకు వచ్చారు. సాహిత్య పరంగా 'యువకవితా ఆందోళన్' 1967 లో ఏర్పడింది. పరిణామక్రమంలో తెలుగులోని అభ్యుదయ కవులు శ్రీశ్రీ, కాళోజీ నారాయణరావు, దాశరథి కృష్ణమాచార్యులు, కె.వి రమణారెడ్డి మొదలైన వారు విప్లవ కవులుగా మారినట్లు హిందీలో బాబా నాగార్జున్, కేదార్‌నాథ్ అగ్రవాల్, త్రిలోచన్ శాస్త్రి, షేర్, ముక్తిబోధ్, నిరాలా మొదలైన — ప్రగతివాద కవులు విప్లవ సాహిత్యోద్యమంలో ప్రవేశించారు.

సర్వేశ్వర్ దయాళ్ సక్సేనా, గోరఖ్ పాండే లాంటి విప్లవ రచయితలు తమ రచనల ద్వారా సమాజంలో జరిగే వివిధ పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచారు. ప్రజల భాషలో నూతనంగా వస్తున్న ప్రజా కళా రూపాలకు సైద్ధాంతిక నేపథ్యాన్ని కల్పించి విప్లవ సాహిత్యంలో నూతన ఒరవడిని సృష్టించారు. వ్యవస్థ మార్పుకై చేస్తున్న పోరాటాలలోని వ్యత్యాసాల్ని గుర్తిస్తూ సమాజం త్వరగా మార్పు చెందాలని కాంక్షను తమ రచనల ద్వారా వినిపించారు. ఎవరైతే ఈ వ్యవస్థను వెంటనే మార్చుకోవాలని వాదిస్తారో వారిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా గోరఖ్ పాండే రాసిన కవిత 'సమాజ్‌వాది బబువా ధీరే-ధీరే ఆయీ' ఎంతో ప్రసిద్ధి పొందింది. సర్వేశ్వర్ దయాళ్ సక్సేనా రాసిన అనేక కవితలు హిందీ విప్లవ సాహిత్యంలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి. ఉగ్రవాద వామపక్షాల రాజకీయాలకు ఆలంబనగా నిలుస్తూ నవ్య వ్యవస్థ స్థాపనకై నడుం బిగించాయి. సక్సేనా రచనలు 'కువానో నదీ, జంగల్ కా దర్ద్, ఖూంటియో పర్ టంగే లోగ్, గర్మ హవాయే' మొదలైనవి ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనలు. సక్సేనా కవిత్వ నిరాడంబరం వెనుక 'ఆనాటి సామాజిక స్థితిగతులు దర్శనమిచ్చాయి.

'મેરે દોસ્તોં
મૈં ઉસ દેશ કા ક્યા કરું
જો ધીરે - ધીરે
ધીરે - ધીરે ખાલી હોતા જા રહા હૈ

મેરે દોસ્તોં
ધીરે - ધીરે કુછ નહીં હોતા
સિર્ફ મૌત હોતી હૈ
ધીરે - ધીરે ક્રાન્તિ - યાત્રા
શવ - યાત્રા મેં બદલ રહી હૈ' [ધીરે - ધીરે]

మిత్రులారా! ఈ దేశంలో ఉద్యమకారులు విప్లవ మార్గాన నడుస్తున్నారు. ఆ ఆరాటంలో ఎంతో మంది చనిపోతున్నారు. ఈ వ్యవస్థ పట్ల మార్పు కావాలని మనుష్యులు కొందరు పోతున్నారు. నేను ఏమి చేయలేక పోతున్నానని దైన్యంగా ఎక్కడైనా చెబుతాను.

యువ కవులలో సుధామా పాండే ధూమిల్ - సంసద్ సే సడక్, ప్రభాకర్, కవి సున్నా ముఖే, లోక్ జనాన్ - గోరఖ్ పాండే, జనతా కా ఆదమి, వేణుగోపాల్ - జంగల్ గాథా, అశోక్ వాజ్‌పేయి - జగుడ్ జాల్, కుమార్ వికల్ - ఏక్ ఛోటీ లడాయి మొదలైన కవితా సంకలనాలు ప్రముఖంగా చెప్పుకోదగినవి.

7.7 **దళిత సాహిత్యం:** జ్యోతిబా ఫూలే, సాహు మహారాజు, డా॥ బి. ఆర్. అంబేద్కర్, కారల్ మార్క్స్, మావో-సె-టుంగ్‌ల సిద్ధాంతాలు, నాస్తిక సాహిత్యం వంటి అనుభవాలు స్ఫూర్తితో, కుల వ్యవస్థ, ఆర్థిక అసమానతలు దళిత సాహిత్య నేపథ్యంగా భావించవచ్చు.

"మీకు నా చివరి సలహా చదువు, సంఘర్షించు, సంఘటితం చేయి, ఆత్మ విశ్వాసం పెంచు, ఎల్లప్పుడు సద్భావన కలిగి ఉండు, నేను మీ వెంట ఉంటాను. మీరంతా నా వెంట ఉండండి"(1) అని డా॥ బి. ఆర్ అంబేద్కర్ దళితులకు పిలుపునిచ్చారు.

భారతీయ సాహిత్యాలలో 'దళిత చైతన్యం', దళిత సాహిత్యం అను పదబంధాలు 1960 నుండి ప్రముఖంగా కన్పిస్తున్నాయి. 1970 లో మరాఠీ, కన్నడ భాషలలో మొదటిసారిగా నిర్దిష్ట లక్ష్యాలతో దళిత సాహిత్యం ప్రారంభమయింది. పూర్వం ఆర్థికంగా, సాంఘికంగా వెనుకబడ్డ వారి చైతన్యం ఆధునిక కవిత్వంలో ప్రస్తావించబడింది.

---

(1) "My final words of advice to you is Educate, Agitate and orgnise, have faith in your selves and never lose hope. I shall always be with you as I know you will be with me" [Dr. B.R Ambedkar Report - 'The All INDIA DEPRESSED CLASS CONFERENCE' IN NAGPUR - held on July 18, 19 and 20th 1942 P.No-51]

దానిలో శ్రామికులు, కష్టజీవులు, కార్మికులు, కర్షకులు, పేదవారు ఒకే పదజాలం వాచకంగా ఉండేది. ఆధునిక సాహిత్యంలోని వివిధ ప్రక్రియలలో దళిత స్పృహ వ్యక్తమైనప్పటికీ వర్గపోరాటాలే బలంగా వెలువడ్డాయి. అభ్యుదయ, విప్లవ సాహిత్యాలలో ఆర్థిక సంఘర్షణలతో పాటు హరిజన, గిరిజన సమస్యలకు దళితోదయానికి నాంది పలికారు. దళితులు చైతన్యవంతులై కవులుగా, ఉద్యమ నిర్మాతలుగా ఎదిగారు. ఈ కారణంగా దళితవాదం దేశ వ్యాప్తంగా విస్తరించింది. ఈ ఉద్యమ స్ఫూర్తితో దళిత కవిత్వం సృజింపబడుతుంది. ఈ విధంగా తెలుగు, హిందీ భాషలలో కూడ దళిత కవిత్వం వికసించింది.

1980-90 మధ్యలో తెలుగులో దళితసాహిత్యం, దళిత ఉద్యమం నిర్దిష్ట రూపాన్ని పొందాయి. 1968లో కృష్ణాజిల్లా కంచికచర్ల గ్రామంలో దొంగతనం చేశాడనే నెపంతో దళిత యువకుడైన కోటేసును అగ్రవర్ణాలు కాల్చి చంపడం మొదలుకొని పదిరికుప్పం, కారంచేడు, చుండూరు మొదలైన చోట్ల దళితులపై జరిగిన దౌర్జన్యాలు, 'మండల్ కమీషన్' అమలుకు వ్యతిరేకంగా అగ్రవర్ణాలు చేసిన ప్రదర్శనలు దళిత ఐక్యతకు, దళిత చైతన్యానికి నాంది పలికాయి. ఈ సందర్భంగా దళితుల విజృంభణతో వర్గపోరాటాలు సన్నగిల్లి కుల పోరాటాలు ఎక్కువ అయినట్లు చెప్పవచ్చు.

'మనుషులున్న అడవిలో
క్రూర మృగాల సందడిలో
చెట్లు పుట్టలు కనబాటై
కను మరుగు ఛాయ చూండే
క్షణం క్షణం గుబులు పుడుతుంటే
గుండె బరువై బిక్కుమన్న
దళితునికి దారేది?' [గుండెదప్పు: నిరుపేదకు నీడేది]

కులాలు, మతాలు ఏవైనా మనమంతా మానవ జాతికి చెందిన వారమే. కాని మన జాతిలో అసమానతలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ధనికులు, హోదా కలవారు ఇంకా అన్ని రంగాలలో ఆధిపత్యం కావాలని దళితులపై అహంకారంతో, స్వార్థంతో, అన్యాయాలకు, అక్రమాలకు పాల్పడుతున్నారు. చివరకు హత్యలు చేస్తున్నారు. దళితులు అన్ని శక్తుల కలవారై, అజ్ఞానులై ఊరి బయట అడవిలో చెట్టు చాటుకు, పుట్టల నడుమ, కొండగుహలలో బ్రతుకుతున్నారని మెరుగుమల్లి నరసింహా పై కవితలో చిత్రించారు.

తెలుగు సాహిత్యంలో ఇప్పటి వరకు దళిత చైతన్యం ఓ ప్రత్యేక ఉద్యమంగా నిర్వచింపబడలేదు. సామాజిక, రాజకీయ ఉద్యమాలు బలంగా ఉండటం, దళిత సమస్యలు అందులో భాగం కావడం, అభ్యుదయకవులు మానవతా వాద దృష్టిలో చూసిన, హేతువాద దృష్టితో గురజాడ అప్పారావు దళితుల సమస్యలకు పరిష్కార

మార్గాన్ని చూపారు. 1980 తర్వాత దళితోద్యమంగా రూపొందింది.

1987 అక్టోబర్ 8-10 తేదీలలో హైదరాబాద్ నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో కవుల కళల దళిత రచయితల ప్రథమ మహాసభ జరిగింది. 1992 నవంబర్ 14-15 తేదీల్లో గుంటూర్‌లో 'ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం' 11వ రాష్ట్ర మహాసభలో 'దళిత సాహిత్యం'పై సదస్సు నిర్వహించి విస్తృతమైన చర్చలు జరిపింది. దళిత మేధావులను, ఉద్యమ కారులను, రచయితలను ఎంతగానో ప్రోత్సహించింది. 1993 ఫిబ్రవరి 13-14 తేదీల్లో హైదరాబాద్‌లోని డా|| బి. ఆర్ అంబేద్కర్ భవన్‌లో 'ఆంధ్రప్రదేశ్ దళిత రచయితలు, కళాకారులు, మేధావుల ఐక్యవేదిక'గా ప్రథమ మహాసభ జరిగింది.

తెలుగులో 'దళిత మేనిఫెస్టో' (1995) కవితా సంకలనం కేశవకుమార్, త్రి. సత్యనారాయణ సంపాదకులుగా వెలువరించారు. 'నల్లనోడి హెచ్చరిక' (1995) దీర్ఘకవితను సుంకర రమేష్ ప్రచురించారు. 'పదునెక్కిన పాట' జి. లక్ష్మీ నరసయ్య కవితా సంకలనాన్ని ప్రచురించారు. పైడి తెరేష్ బాబు - 'అల్ప పీడనం' (1996) మద్దూరి నగేష్ బాబు - 'వెలివాడ' (1995) మొదలైనవి.

## దళిత సాహిత్యం

తెలుగులాగా హిందీలో కూడ

ఇంచుమించు ఆ సమయంలో దళితవాదం ఉద్భవించింది. ఈ మార్గంలో బిహారీలాల్ హరిత్ రచించిన భీమాయణ్ (1973) ప్రముఖమైన రచన. తర్వాత దళిత కవిత్వం 1980-85 మధ్యలో ఊపందుకుని శీఘ్రంగా వికసించింది. ప్రేమ్‌దాజో బాఖ్‌డే గారి భూమికను అనుసరించి 'దళిత సాహిత్య మంచ్' ఏర్పడింది. ఆ విధంగా 2 అక్టోబర్ 1984లో 'భారతీయ దళిత్ సాహిత్యమంచ్' స్థాపించబడింది. అంతకు ముందే డా॥ సోహన్‌పాల్ సుమనాక్షర్, డా॥ కుసుమ వియోగి, కర్మశీల్ భారతి, మోహన్‌రాయ్ విద్రోహి, లక్ష్మీ-నారాయణ సుధాకర్, రామదాస్ శాస్త్రి, రాజ్‌పాల్ సింగ్, రాజ్ మొదలైన హిందీ దళిత రచయితలంతా కలిసి 'కేంద్రీయ మంచ్'ను ఢిల్లీలో ఏర్పరచారు. దీని తర్వాతనే బాబు జగ్జీవన్ రామ్, సహాయకులుగా డా॥ సోహన్‌పాల్ సుమనాక్షర్ 'భారతీయ దళిత్ సాహిత్య అకాడమి'ని నెలకొల్పారు. ఈ అకాడమి దళిత సాహిత్య విస్తరణకు మూలాధారం అయింది.

"जनता के हाथों में अभी ही कमान है।
दूर फेंक दो असमानता के बाणों को॥
टूट जायेगा घेरा शोषकों की भीड़ का।
छूट जायेगा पंछी, बन्दी स्वयं नीड़ का॥
जाति शोषकों की है आड़ आ रही।

शोषितों को। तुम्हें आज़ाद करना है॥'
[निर्णय के भीम - मालिका]

తరతరాల బానిసత్వం, సామాజిక అసమానతలు, పీడించే వాళ్ళ నుండి గూడ విడిచి దళిత పక్షాలు ఎగిరిపోతున్నాయి. పీడించే వాళ్ళు రాజనాలని కళ్ళు పెట్టుకొని కాపాడి చూస్తూ వస్తారు. దళితులు వాస్తవాన్ని, భిన్న వర్గాల స్థాయిని గ్రహించి చైతన్య వంతులు అవుతున్నారని నరేష్ చంద్ర సబాన్ హైకూలలో చిత్రించారు -

హిందీలో ఓం ప్రకాశ్ వాల్మీకి - 'సొంత్: సుఖాయ్' డా॥ శ్యామ్ సింహ్ శశి - ఏకలవ్య ఔర్ అన్య కవితాయేం, అగ్నిసాగర్ కే శిక్ష్, అంబేద్కర్ కే జీవన్ ధారా, అంబేద్కర్ కే భావనాది వ్యాఖ్యా, బాలక్ అంబేద్కర్, డా॥ అంబేద్కర్ ఔర్ దళిత్ ఆందోళన్, డా॥ అంబేద్కర్ కా లోక్ ప్రకాసన్ మొదలైనవి. డా॥ సుఖ్‌వీర్ సింహ్ - బయాన్ బాహర్, సూర్యాయ్, డా॥ సోహన్‌పాల్ సుమనాక్షర్ - సింధు ఘాటీ బోల్ ఉఠీ (1990) రాందాస్ నిమేష్ - భీమ్ కథామృతము (1990) కరణ్‌సింగ్ భారతీ - కర్జ్, జాగృతి, దళిత్ చేతనా, బాబాన్ తేమ్ తా, దళిత్ మంజరి, లక్ష్మీనారాయణ్ సుధాకర్ - భీమ్‌సాగర్, అంబేద్కర్ శతక్, మాంసారాయ్ విక్రాంత్ - డా॥ నెల్సన్ మండేలా, దళిత్ సభాసా, దళిత్ మంజరి, దళిత్ దస్తావేజ్ మొదలైనవి దళిత రచనలు.

7.9 **స్త్రీవాద కవిత్వం :** స్త్రీవాదాన్ని ఆంగ్లంలో 'ఫెమినిజం' అంటారు. గత శతాబ్దిలో చారిత్రక భౌతిక వాద నేపథ్యంలో ఫెమినిస్టు దృక్పథం ఏర్పడిందని చెప్పవచ్చు. మార్క్సిస్టు, లెనినిస్టు, మావోయిస్టులుగా విడిపోయినట్లే ఫెమినిస్టులు కూడ లిబరల్ ఫెమినిస్టులుగా, మార్క్సిస్టు ఫెమినిస్టులుగా, సోషలిస్టు ఫెమినిస్టులుగా, రాడికల్ ఫెమినిస్టులుగా విడిపోయారు.

కార్మికులు, కర్షకులు, కష్టజీవులతో పాటు అన్ని వర్గాలలోని స్త్రీలను బానిసలుగా చూస్తున్నారని, విప్లవకవిత్వాలు గుర్తించాయి. స్త్రీల ఆర్థిక, సాంఘిక సమానత్వపు సమస్యలను కవిత్వాలలో లేవనెత్తారు. కాని వర్గపోరాటానికి ఇచ్చినంత ప్రాధాన్యత స్త్రీ సమస్యకు ఇవ్వలేదని చెప్పవచ్చు. అయితే వర్గసమాజ నిర్మూలనతో స్త్రీల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వారు భావించారు.

" ఆంధ్రప్రదేశ్ లో శ్రీకాకుళ విప్లవోద్యమం, తెలంగాణా జిల్లాల్లోని విప్లవోద్యమాలు సమాజ మూలాలను కదిలించే ప్రశ్నలను లేపాయి. ఈ ఉద్యమాలలో పని చేసిన స్త్రీలు అప్పటి వరకు విప్లవోద్యమాలు కూడా పట్టించుకోని పితృస్వామిక పునాదుల గురించి ప్రశ్నించటం మొదలు పెట్టారు. స్త్రీల అణచివేతను గురించిన మౌలికమైన ప్రశ్నలను లేవనెత్తారు" [అసిరెత్ : 1993 : 205]

స్త్రీవాద కవిత్వంలో మౌలికమైన అంశాలు 1. పితృస్వామిక దృక్పథం 2. లైంగిక సంబంధాలు 3. స్త్రీ శరీర స్పృహ 4 సామాజిక వాస్తవికత

'పితృస్వామిక దృక్పథం' ప్రకారం స్త్రీ అంటే వివక్షా జ్ఞానం లేని శరీరం కలది. పురుషుని ఆలోచనలకు అనుగుణంగా స్త్రీ జీవించవలసినదని భావించింది. ఈ విధంగా శరీర స్పృహ ప్రధానమైంది. పునరుత్పత్తి రాజకీయాల ప్రభావం లాగా ఇది ఏర్పడింది. స్త్రీవాద కవిత్వంలో ప్రధానంగా చర్చించబడుతున్న సమస్య 'లైంగిక సంబంధాలు' మానవ జాతిలో ప్రకృతి సహజ సిద్ధమైన స్త్రీ-పురుష భేదం ఉంటుంది. కాని పురుషాధిక్య సమాజంలో అతను అనుభవించు వస్తువుగా స్త్రీని చూడడం వంటి సంస్కృతి, స్వభావమే లైంగిక సంబంధాల చర్చగా చిత్రించబడడం వల్ల అది స్త్రీవాద విమర్శకు గురి అయింది. తరతరాల నుండి స్త్రీజాతి ఇంటి పని, వంటపనికే పరిమితమైంది. సాంకేతిక పరిజ్ఞానం పెరుగు-తున్న కొలది ఇంటి వస్తువుల రూపంలో మార్పు కల్గింది. అంటే కట్టెల పొయ్యి మొదలు కాని గ్యాస్ పొయ్యి వరకు అభివృద్ధి చెందింది. కాని స్త్రీ జాతి పని తీరులో మార్పు రాలేదు. ఇది 'సామాజిక వాస్తవికత' గా స్త్రీవాదం గుర్తించింది. ఈ కవిత్వంలో ఇటువంటి అనేక సమస్య-లు వస్తువుగా స్వీకరించబడ్డాయి. ఆవిధమైన కవితలు 'శరీరం' - వసంత కన్నాభిరన్, రాజీనామాలు- పాటిబండ్ల రజని, వంటిల్లు - విమల

గృహమే కదా స్వర్గసీమ - వసంత కన్నభిరాన్, గృహలక్ష్మి - బీనా,
ద్విసాంస్కృతి నయం - మందరపు హైమావతి మొదలైనవి.

" గ్రామీణ మహాజనంలో స్త్రీలు అధికాధికంగా ఉండటాన్ని సోషలిస్టు తత్త్వవేత్తలు ప్రకటించి ఉద్యమాలను నడి-పించినప్పుడే - లేదా పాలక వర్గపు పితృస్వామిక దృక్పథం వల్లనూ ఇటు కుటుంబాల యాజమాన్య వైఖరి వల్లనూ స్త్రీలు రెండు రకాల పీడనకు గురి అవుతున్నారని గుర్తించిన వాళ్ళున్నారు. అందువల్ల గ్రామీణ విప్లవంలో మహిళా కార్యకర్తలు మహిళల ప్రయోజనాల దృష్ట్యా ఉద్యమ స్ఫూర్తికి దోహదం చేశారు. దాని కొనసాగింపే ఒక విధంగా ఈనాటి స్త్రీవాద ఆలోచనా విధానం" [కొలవరపు రామకోటి-శాస్త్రి : 1995 : 43] మార్క్సిస్టులు, సోషలిస్టు భావాలు కలవారు, కమ్యూనిస్టులు, మానవతావాదులు 'స్త్రీవాద దృక్పథం' ముందుకు వెళ్ళడానికి ఎంతో చేయూతనిచ్చారు. 1975 లో మార్చి-8 న (UNO) ఐక్యరాజ్యసమితి 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'గా ప్రకటించింది. 1985 లో దశాబ్ది ఉత్సవాలు కూడా నిర్వహించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పురుషాధిక్య సమాజంలోని స్త్రీల స్థితిగతులను అధ్యయనం చేసి కూలంకషంగా చర్చించడం జరిగింది. అప్పటిదాకా స్త్రీ - సమస్యలకు కారణాలను అన్వేషించడానికి

విద్యావంతమైన స్త్రీలు ప్రయత్నించారు. 1991లో 'Women writting in India' అనే గ్రంథంలో క్రీ.పూ. 600ల నుండి ఆధునిక కాలం వరకు స్త్రీల రచనల సంకలనం వెలువడింది. 'కుటుంబ-వ్యవస్థ – మార్క్సిజం' వ్యాసాన్ని ఓల్గా (విరసం) రచించారు. 'స్త్రీ శక్తి సంఘటన' వారి 'మనకు తెలియని మన చరిత్ర' వ్యాసాలలో స్త్రీవాద రచయితలు పితృస్వామ్యాలలో స్త్రీల స్థానాన్ని గురించి, ఇంకా స్త్రీల ఇతర అనేక సమస్యలను లేవనెత్తారు. ఈ విధంగా అభ్యుదయ కవిత్వ ప్రభావంతో పరిణామక్రమంలో స్త్రీవాద కవిత్వం ఆవిర్భవించింది.

7.10 <u>నారీవాదం</u> : తెలుగులో లాగా హిందీలో కూడ 'స్త్రీవాదం' ఆవిర్భవించింది. దానిని హిందీలో 'నారీవాదం' అని వ్యవహరిస్తారు. 1931 నుండి 1934 మధ్యకాలంలో భారతీయ సమాజంలో స్త్రీ-శోషణ, స్త్రీ-పీడనను విశ్లేషిస్తూ 1942లో 'శృంఖలా కీ కడియాం' అనే పేరుతో ఒక రచనను మహాదేవి వర్మ వెలువరించారు.

'ఈ చైతన్యం స్త్రీ - పురుషులు - దళితులు - దళితేతరులు ఎవరికైనా — వర్గ, వర్ణ, లింగ ధర్మాలతో సంబంధం ఉండదు. ఆ అనుభూతి ఐతిహాసిక, సామాజిక, వైయక్తిక పయనంలో స్వరూపం వికసిస్తుందని'(1) మృదులా గర్గ్ అన్నారు. 1993లో 'హంస్' మాస పత్రికలో నారీవాదం పై చర్చ ఉన్నత స్థాయికి చేరింది. నాటి రచయితలు కుల, మత, వర్గ, లింగ, జాతి వాదాలతో నారీవాదాన్ని విడిగా చూడడాన్ని వ్యతిరేకించారు.

---

(1) "यह चेतना स्त्री - पुरुष - दलित - गैर दलित सब में हो सकती है. उसका संबंध वर्ग, वर्ण, धर्म या लिंग से नहीं, दृष्टि से है, जो अनुभूति की ऐतिहासिक सामाजिक और वैयक्तिक यात्रा में से विकसित होती है" [मृदुला गर्ग : 1996 : 34]

'నేటి భారత దేశంలో ప్రతి స్త్రీ పాశ్చాత్య వివాహిత స్త్రీలాగా కావాలని'① సావిత్రి దేవి అన్నారు. పాశ్చాత్య స్త్రీల లాగా భారతీయ స్త్రీలు కూడ జీవన స్వాతంత్ర్యం పొందాలని ఆమె అభిప్రాయ పడుతున్నారు.

'నారీవాద రచనలు లింగ సంబంధమైనవి కావు. స్త్రీ చైతన్యంలో భావబోధ, జీవన దృష్టి ప్రధానమైనవని'② మృదులా గర్గ్ అన్నారు. లింగ వివక్ష కాని భావ బోధన, సమన్వయ జీవనం రచనలలోను సమాజంలోను తెలకోవాలని ఆమె అభిప్రాయ పడుతున్నారు.

హిందీలో నారీవాద రచనలు ఎన్నో వెలువడ్డాయి. 'ఆధునిక్ మహిళా లేఖన్' కథా సంకలనం 1995 లో రమణికా గుప్త సంపాదకత్వం లో వెలువడింది. రమణికా గుప్త – కైసే కటేగీ బంటీ వాలా ఇతిహాస్‌కా, చంపా వైద్ – లాక్ సల్ కుంజ్, మంజు గుప్త – ముట్ఠీ కా వర్ణమాల, మణికా మోహిని – మీరా మణ్డా, కుసుమ అంసల్ – విరుపీకరణ్ మొదలైనవి.

---

① "आज कल भारत वर्ष में हमारी बहनें भी स्वतंत्र होने की इच्छा कर रही हैं. कोई-कोई बहन मेम होने से अन्तरग की स्वतंत्रता चाहती हैं" [आविति : 1996 : 51]

---

② "नारीवादी लेखन का सम्बन्ध लिंग से नहीं भावबोध, जीवन दृष्टि और चेतना से है" [मृदुला गर्ग : 1995 : 34]

# సింహావలోకనం

ఈ తులనాత్మక అధ్యయనానికి తెలుగు, హిందీ భాషలలోని అభ్యుదయ, ప్రగతివాద కవిత్వాలను గ్రహించబడింది. ఈ పరిశోధనా గ్రంథంలో ఏడు అధ్యాయాలుగా విభజింపబడ్డాయి.

మొదటి అధ్యాయంలో తులనాత్మక ప్రక్రియ ప్రాధాన్యాన్ని సూక్ష్మంగా వివరించాను. తులనాత్మక సాహిత్యం పుట్టుక దాని ఆవశ్యకతం, ప్రయోజనం దాని పరిధి, నిర్వచనాలు క్రోడీకరించాను. తెలుగు, హిందీలలో తులనాత్మక సాహిత్య అధ్యయనాన్ని పరిచయం చేశాను.

రెండవ అధ్యాయంలో అభ్యుదయ, ప్రగతివాద పదాల పుట్టు-పూర్వోత్తరాలు చర్చించి సాదృశ్యాలను తెలుగు, హిందీలలో వివరించాను. అభ్యుదయ, ప్రగతివాద కవిత్వాల పుట్టుక చారిత్రక నేపథ్యాలు రెండు భాషలలోని కవిత్వ తత్వాలను, నిర్వచనాలను క్రోడీకరించాను.

మూడవ అధ్యాయంలో అభ్యుదయ, ప్రగతివాద కవిత్వాల నేపథ్యాలను, భావ-సాదృశ్యాలను తులనాత్మకంగా పరిశీలించి పరిశోధకుల అభిప్రాయాలను పరిచయం చేశాను.

నాల్గవ అధ్యాయంలో అభ్యుదయ, ప్రగతి వాద కవిత్వాలు ప్రాచీన కవిత్వం పై తిరుగుబాటు చేసిన విధం, సాపత్యం తులనాత్మకంగా పరిశీలించాను.

ఐదవ అధ్యాయంలో అభ్యుదయ, ప్రగతి-వాద కవిత్వ లక్షణాలను పరిచయం చేస్తూ, కవిత్వానుశీలనను విశ్లేషించాను.

ఆరవ అధ్యాయంలో సామాజిక వాస్తవిక చిత్రణ, ఆర్థిక-సాంఘిక అసమానతలు, జాతీయ-అంతర్జాతీయ దృక్పథం అభ్యుదయ, ప్రగతివాద కవిత్వాల వస్తుపరంగా తులనాత్మకంగా పరిశీలించాను.

ఏడవ అధ్యాయంలో అభ్యుదయ, ప్రగతివాద కవిత్వాల ప్రభావంలో ఏర్పడిన కవిత్వోద్యమాలను సూక్ష్మంగా పరిచయం చేశాను.

# జ్ఞాపికలు

1. తులనాత్మక సాహిత్యం!

1. గుంటూరు శేషేంద్ర శర్మ : కాలరేఖ (ఈశతాబ్ది సంచిక) : 1990
2. డా॥ జి. నాగయ్య : తెలుగు సాహిత్య సమీక్ష : 1983
3. డా॥ సి. ఆనందారామం : తులనాత్మక సాహిత్యం – సమాలోచనప్రక్రియ (వ్యవస్థాగత దృక్పథం) : 1990
4. Nagendra : comparative literature, meanign scope : 1977 (comparative literature ed, Nagendra and Dr. T. N. chadhuri)
5. Naresh guna : op. cit
6. Henry H. H. Remak : comparative literature its definition and function (comparative literature ! Methoe and perspective. ed. Newton P. stallknecht and Horstfrog) : 1961

2. అభ్యుదయ పద సాదృశ్యం :

1. కె. వి. రమణారెడ్డి : అభ్యుదయ సాహిత్యోద్యమం : 1984
2. प्रेमचन्द : कुछ विचार :
3. डॉ. रामविलास शर्मा : प्रगतिशील साहित्य की समस्याएं : 1957
4. डॉ. नामवर सिंह : आधुनिक साहित्य की प्रवृत्तियाँ : 1983

5. डॉ. राम. सूरयाजु : हिन्दी और तेलुगु की आधुनिक काव्यधारा :
1986

6. डॉ. शिवकुमार शर्मा : हिन्दी साहित्य युग और प्रवृत्तियाँ : 1974

7. వెలుకూరి ప్రసాద్ : (సంపాదకుడు) యాభై ఏళ్ళ అభ్యుదయ సాహిత్యో-
ద్యమ పత్రాలు : 1988

8. నిడమర్తి ఉమా రాజేశ్వరరావు : (అనువాదం) మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంత
మూల సూత్రాలు : 1987

9. డా॥ యం. రమాంజారెడ్డి : తెలుగు కవిత్వం పై మార్క్సిజం ప్రభావం : 1984-88

0. దేవరకొండ బాల గంగాధర తిలక్ : అమృతం కురిసిన రాత్రి : 1987

1. Encyclopeadia Britanica – V

2. డా॥ సి. నారాయణరెడ్డి : ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు :
ప్రయోగములు : 1977

3. వెల్చేరు నారాయణరావు : తెలుగులో కవితా విప్లవాల స్వరూపం : 1987

14. ఆరుద్ర : సారస వ్యాసావళి : 1967

15. వెలుకూరి ప్రసాద్ : (సంపాదకుడు) సాహిత్యాభ్యుదయం : 1985

16. शिवदान सिंह चौहान : प्रगतिवाद की प्रवृत्ति - निरूपण साहित्य की
समस्याएं : : 62

17. दुर्गाप्रसाद झाला : प्रगतिशील हिन्दी कविता : 1967 :

3. అభ్యుదయ భావ సామ్యం

1. కె. కె. రంగనాథాచార్యులు : (సంపాదకుడు) ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు : 1982

2. ఏటుకూరి ప్రసాద్ : (సంపాదకుడు) యాభై ఏళ్ళ అభ్యుదయ సాహిత్యోద్యమ-పత్రాలు : 1988

3. राम. रंगय्या : समकालीन काव्य में प्रगतिवादी चेतना : 1985

4. डॉ. राम स्वरयड्डु : हिन्दी और तेलुगु की आधुनिक काव्यधारा : 1986

5. डॉ. कृष्णलाल हंस : प्रगतिवादी काव्य-साहित्य : 1971

4. అభ్యుదయ కవిత్వం – తెలుగు భాషా సామ్యం

1. ఆర్వియార్ : సాహిత్య తత్వం : 1988

2. డా॥ ఎం. గంగాధర్ ! ఆధునిక తెలుగు కవిత్వంలో విప్లవ ధోరణులు ఒక విశ్లేషణ : 1994

3. Christopher Caudwell : Illusion and Reality : 1986

4. వెల్చేరు నారాయణరావు : తెలుగులో కవితా విప్లవాల స్వరూపం : 1987

5. శ్రీరంగం నారాయణబాబు : ప్రవర (సంపూర్ణం) : 1950

6. डॉ. नामवर सिंह : आधुनिक साहित्य की प्रवृत्तियाँ : 1983

7. डॉ. चन्द्रभान रावत : दृष्टि और दिशा :

8. डॉ. राम स्वरयड्डु : हिन्दी और तेलुगु की आधुनिक काव्यधारा : 1986

## 5. అభ్యుదయ - ప్రగతివాద కవిత్వాలు - విశ్లేషణ


1. డా॥ ఎం. గంగాధర్: ఆధునిక తెలుగు కవిత్వంలో విప్లవ ధోరణులు ఒక విశ్లేషణ: 1994
2. డా॥ ఎం. రవీంద్రారెడ్డి: తెలుగు కవిత్వంపై మార్క్సిజం ప్రభావం: 1984-88
3. నిడమర్తి ఉమా రాజేశ్వరరావు: (అనువాదం) మార్క్సిస్టు - లెనినిస్టు సిద్ధాంత మూల సూత్రాలు: 1988
4. వెలుకూరి ప్రసాద్: (సంపాదకుడు) సాహిత్యాభ్యుదయం: 1985
5. Lenim: the state and Revolutiom:
6. డా॥ కె.వి. సత్యనారాయణ: తెలుగులో ఉద్యమగీతాలు: 1991
7. Encyclopedia of Social sciences vol-13
8. K. Marks and Fengles selected works vol-1
9. F. engles anti duhring: 1969
10. V.I Lenin collected works vol-9
11. రాంషా: ఆలి కూడుకు ఊ కారిక: (వజ్రాయుధం): 1986
12. కె.వి. రమణారెడ్డి: భువనఘోష: 1955
13. డా॥ సి. నారాయణరెడ్డి: ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు ప్రయోగములు: 1977
14. కె.వి. రమణారెడ్డి: అడవి:
15. శ్రీ మాదిరాజు రంగారావు: వజ్రాయుధం - ఒక సమాలోచన: (వజ్రాయుధం) 1986

16. सुमित्रानन्दन पंत : युगवाणी :

17. राम. रंगय्या : समकालीन काव्य में प्रगतिवादी चेतना : 1985

18. కె.కె. రంగనాథాచార్యులు : (సంపాదకులు) ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు : 1982

19. డా॥ ఎల్. సంగయ్య : ఆరుద్ర జీవితం – రచనలు – సమగ్ర పరిశీలన : 199

20. రాచమల్లు రామచంద్రారెడ్డి : (అనువాదం) చారిత్రక భౌతిక వాదం మార్క్సిస్టు సామాజిక సిద్ధాంతపు సూత్రాల చరిత్ర : 1979

21. Vidyabushan : Intro to sociology

22. ఇల్యా ఎహ్రెన్‌బర్గ్ : రచయితా – శిల్పమూ (అనువాదం – తుమ్మల వెంకట రామయ్య) : 1989

23. తుమ్మల వెంకట రామయ్య : (సంపాదకులు) అభ్యుదయ – విమర్శ విశేష సంచిక : 1980

24. डॉ. नगेन्द्र : आधुनिक हिन्दी कविता की मुख्य प्रवृत्तियाँ : 1979

25. ఏ.బి.ఎస్. ఆర్. సి. మెహర్ మూర్తి : సామాజిక పరిణామశాస్త్రం : 1992

26. జయధీర్ తిరుమల రావు : తెలంగాణా రైతాంగ పోరాటం (ప్రజా సాహిత్యం) : 1988

27. ఆరుద్ర : కవిహృదయం (త్వమేవాహమ్) : 1986

6. అభ్యుదయ కవిత్వంలో వస్తువు :

1. ఇల్యా ఎహ్రెన్ బర్గ్ : రచయితా – శిల్పమూ (అనువాదం - తుమ్మల వెంకట-రామయ్య) : 1989

2. కేతవరపు రామకోటి శాస్త్రి : అభ్యుదయ వాద సాహిత్య విమర్శన దృక్పథం : 1997

3. తుమ్మల వెంకట రామయ్య : (సంపాదకుడు) అభ్యుదయ విమర్శ విశేష సంచిక : 1980

4. ఆర్వియార్ : సాహిత్య తత్త్వం : 1988

5. డా॥ కె.కె. రంగనాథాచార్యులు : (సంపాదకుడు) తెలుగు సాహిత్య వికాసం (1900 – 1947 సంవత్సరాల మధ్య) : 1979

6. डा. रंगराव ! समकालीन काव्य में प्रगतिवादी चेतना : 1985

7. అభ్యుదయ కవిత్వ ప్రభావం – విభిన్న మార్పులు

1. డా॥ కె.కె. రంగనాథాచార్యులు : ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు : 1982

2. ఆవంత్స సోమసుందర్ : అభ్యుదయ కవిత్వంలో ప్రమాణాలు, - పరిణామాలు : 1987 : చూడు : అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు

3. ఎం. గంగాధర్ : ఆధునిక తెలుగు కవిత్వంలో విప్లవ ధోరణులు ఒక విశ్లేషణ : 1994

4. కడియాల రామమోహన రాయ్: తెలుగు కవితా వికాసం: 1982

5. કર્મ પર છપા શ્યામ પરમાર કા અંકન - અકવિતા-1

6. ગર્ક અકવિતા - 51

7. ఆచార్య కె.కె రంగనాథా చార్యులు: ఇండియా టుడే వార్షిక సాహిత్య సంచిక: 1994

8. ననుమాండ్ల భూమయ్య: సాహిత్య ఉద్యమాలు: 1987
చూడు: అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు

9. డి. రామలింగం: అభ్యుదయ కవిత్వం: పరిణామ దశలు: అస్తిత్వం: 1987 చూడు: అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు

10. Dr. B.R Ambedkar: 'THE All INDIA DEPRESSED CLASS CONFERENCE' Report: 1942

1. కసిరెడ్డి: సంకలన సందర్భం: 1993 చూడు: నీలి మేఘాలు

12. కేతవరపు రామకోటి శాస్త్రి: మహిళా సమాజ వాద సాహిత్య వ్యాసాలు: 1995

13. મૃદુલા ગર્ગ: સાહિત્ય મે સ્ત્રી - દૃષ્ટિ: 1995: દેખો- હંસ પત્રિકા સંપાદકિય- રાજેન્દ્ર યાદવ

14. સાવિત્રિ: 'નયી મહિલા': 1996: દેખો- હંસ પત્રિકા: સંપાદકિય - અવધેશ પાંડેય:

# ఉపయుక్త గ్రంథ సూచి

## సిద్ధాంతం - చారిత్ర గ్రంథాలు


1. అనిల్ రజిమ్వాల్ డా., 'ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం' అనువా: ఉమా రాజేశ్వరరావు, నిడమర్తి, కమ్యూనిస్టు పార్టీ ప్రచురణ, హైదరాబాద్, 1976.

2. అప్పలస్వామి నాయుడు డి.వి., 'శ్రీకాకుళం రైతాంగ సాయుధ పోరాటం' విరసం ప్రచురణ, 1985.

3. అళ్వార్ స్వామి. వట్టికోట, 'తెలంగాణా 1, 2 భాగాలు', సంకలనం దేశోద్ధారక గ్రంథ మాల, సికింద్రాబాద్, 1956.

4. ఆరుద్ర, 'ప్రజాకళలూ - ప్రగతి పాటలూ (వ్యాస సంకలనం) ప్రజాశక్తి బుక్ హౌస్, విజయవాడ-2, 1985.

5. గోర్కీ. మాక్సిమ్, సాహిత్య వ్యాసాలు అనువా- ఆర్వీయార్, రాదుగ ప్రచురణాలయం, మాస్కో, 1985

6. నారాయణరెడ్డి. రావి, 'వీర తెలంగాణా నా అనుభవాలు - జ్ఞాపకాలు', కమ్యూనిస్టు పార్టీ ప్రచురణ, విజయవాడ, 1983

7. పద్మారావు. కత్తి, 'సాంఘిక విప్లవకారులు' లోకాయత ప్రచురణలు, పొన్నూరు, 1995.

8. ప్రసాదరావు. నండూరి, 'భారత జాతీయోద్యమం: చరిత్రలో కొన్ని పుటలు' ప్రజాశక్తి బుక్ హౌస్, ఏలూరు రోడ్, విజయవాడ, 1981.

9. బసవపున్నయ్య. మాకినేని, 'తెలంగాణా సాయుధ పోరాటం వాస్తవాలు,' మార్క్సిస్టు ప్రచురణలు, విజయవాడ, 1972.

10. మార్క్స్-ఏంగెల్స్, 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం 1857-1859,' ప్రగతి ప్రచురణాలయం, మాస్కో, 1988.

11. మావో-సే-టుంగ్, 'మావో సూక్తులు' సంకలనం, నవోదయ పబ్లికేషన్స్, విజయవాడ, 1974.

12. మావో, మావో రచనలు (మొదటి సంపుటి), క్రాంతి ప్రచురణలు, 1977.

13. మావో, కళలు - సాహిత్యం (మావో సాహిత్య వ్యాసాలు), విరసం, ప్రచురణ, : 1994.

14. మొదవాల్. ఎ.ఐ, 'భారతదేశ ఆర్థిక వ్యవస్థ' అనువా- నిడమర్తి ఉమారాజేశ్వరరావు, మార్క్సిస్టు ప్రచురణలు, 1984.

15. రమణారెడ్డి. కె.వి, 'ఆధునికాంధ్ర సాహిత్యం' విరసం ప్రచురణ, 1992

16. రమణారెడ్డి. కె.వి, 'కవిత్వం లో నిబద్ధత,' సృజన ప్రచురణ, 1992.

17. రమణారెడ్డి. కె.వి, 'తెలంగాణా పోరాటం - సాహిత్యం,' విరసం ప్రచురణ

18. రమణారెడ్డి. కె.వి, 'అభ్యుదయ రచయితల సంఘానికి కాయకల్ప చికిత్స', విరసం ప్రచురణ, 1972.

19. రమణారెడ్డి. కె.వి, 'ఆధునిక సాహిత్యం: ఆత్మాభిమానం' అభ్యుదయ ప్రచురణ, 1956.

20. రమణారెడ్డి. కె.వి, సాహిత్య లేఖలు-(1955-1994), 1995

21. రామకృష్ణ. వి, 'ఆంధ్రదేశంలో సంఘ సంస్కరణోద్యమాలు 1848-1919, హైదరాబాద్ బుక్ ట్రస్ట్ హైదరాబాద్, 1986.

22. రామమోహన రావు. మహీధర, అనువా - 'ప్రపంచ కార్మికోద్యమ చరిత్ర' హైదరాబాద్ బుక్ ట్రస్ట్, హైదరాబాద్, 1984

23. రామకృష్ణ. మిరియాల, గేయ కవిత్వం, వస్తువు - సంవిధానం (1926-1947) కాకినాడ, 1977.

24. రామానుజరావు. దేవులపల్లి, 'తెలంగాణాలో జాతీయోద్యమం' రచయిత, హైదరాబాద్, 1967.

25. లియోహ్యూబర్మన్, 'పెట్టుబడిదారీ విధానం - దాని పరిణామం' అనువా- రామమోహన రావు. మహీధర, హైదరాబాద్ బుక్, ట్రస్ట్ హైదరాబాద్, 1984.

26. వరవరరావు, 'తెలంగాణా విమోచనోద్యమం-తెలుగు నవల
సమాజ సాహిత్య సంబంధాలు -ఒక విశ్లేషణ',
యువ ప్రింటర్స్, విజయవాడ, 1983.

27. వెంకటేశ్వరరావు. దేవులపల్లి, 'భారత జనతా ప్రజాతంత్ర విప్లవం'
ప్రొలిటేరియన్ లైన్ ప్రచురణలు, హైదరా-
బాద్, 1981.

28. శేషేంద్ర శర్మ. గుంటూరు, 'కవిసేన మేనిఫెస్టో', ఆంధ్రప్రదేశ్ కవి-
సేన, హైదరాబాద్, 1977.

29. సత్యనారాయణ. కంభంపాటి, 'ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు ఉద్యమ-
చరిత్ర(మొదటి భాగం) విశాలాంధ్ర పబ్లిషింగ్
హౌస్, చంద్రం బిల్డింగ్స్, విజయవాడ-4, 1984.

30. సుబ్రమణ్యం. జి.వి. డా॥, సం॥) 'సమాలోచనం ఆధునికాంధ్ర
సాహిత్య ప్రక్రియలపై సమీక్ష' ఆంధ్ర-
ప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాద్,
1980.

31. సోమసుందర్. ఆవంత్స, 'సాహిత్యంలో సంశయ కల్లోలం' కళాకేళి
ప్రచురణలు, పిఠాపురం, 1984.

32. హనుమంతరావు. మోటూరి, విప్లవ తెలంగాణా వీరుల వీరగాథలు,
1984.

## తెలుగు- కవితా సంకలనాలు


33. ఆరుద్ర, 'త్వమేవాహమ్', విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, బ్యాంక్ స్ట్రీట్ 4-1-435 విజ్ఞాన్ భవన్, హైదరాబాద్, 1986.

34. కాళోజీ, నా గొడవ, మిత్రమండలి, హనుమకొండ, 1967

35. కుందుర్తి, 'తెలంగాణ', కాగడా ప్రచురణలు, కర్నూలు, 1956

36. గోపాల కృష్ణ- రెంటాల, 'సంఘర్షణ', సాహిత్య ప్రపంచం, గాంధీనగర్, విజయవాడ, 1950.

37. గోపాల కృష్ణ- రెంటాల, 'సర్పయాగం' నవోదయ పబ్లిషర్స్, విజయవాడ-2, 1957.

38. దాశరథి, 'అగ్నిధార' సాహితీ మేఖల, 1949.

39. దిగంబర కవులు, దిగంబర కవిత్వం 3 సంపుటాలు, ఎం. శేషాచలం & కంపెనీ, మద్రాస్, 1971.

40. నగ్నముని, నిఖిలేశ్వర్, జ్వాలాముఖి, చెరబండరాజు, భైరవయ్య, మహాస్వప్న దిగంబర కవులు, ఎం. శేషాచలం & కంపెనీ, మద్రాస్, 1971.

41. నారాయణ బాబు. శ్రీరంగం, 'రుధిర జ్యోతి' నవోదయ పబ్లిషర్స్ విజయవాడ-2, 1972.

42. నీలిమేఘాలు, స్త్రీవాద కవితా సంకలనం స్వేచ్ఛా ప్రచురణలు హైదరాబాద్,- 1993.

43. రాజశేఖర్. పట్టేటి, (Ph.D) 'సందేహప్పు' దళితసాహిత్య వేదిక, డా॥ ౨౨.౯౮
సుందర్‌రాజు. నాగప్పగారి (Ph.D) అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్
సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాద్, 1995.

44. రామిరెడ్డి. పఠాణి, 'పిరికి రాగాల డజన్' వర్తమాన సమాజము,
టౌన్ హాల్, ట్రంక్ రోడ్డు, నెల్లూరు-1, 1973.

45. రామదాస్, 'నయాగరా' ఆంజనేయులు, సుబ్రమణ్యం,
ఫ్రీవర్స్ ఫ్రంట్, హైదరాబాద్, 1975.

46. వెంకటేశ్వరరావు. గంగినేని, 'ఉదయిని' వి.పి.హెచ్, ప్రథమ ముద్రణ
1989.

47. శివసాగర్, ఉద్యమ నెలబాలుడు, సృజన ప్రచురణలు, హనుమకొండ
1983.

48. శిష్ట్లా, 'నవమి చిలుక'

49. శ్రీశ్రీ, 'మహాప్రస్థానం' విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 4-1-435,
విజ్ఞాన్ భవన్, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్, 1986.

50. శ్రీశ్రీ, 'మహాప్రస్థానం' విరసం ప్రచురణ, 1980.

51. శ్రీశ్రీ, 'ఖడ్గసృష్టి' విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరు రోడ్డు,
విజయవాడ-2, 1987.

52. సోమసుందర్. ఆవంత్స, 'వజ్రాయుధం' విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
హైదరాబాద్, 1986.

# हिन्दी कवितायें

53. केदारनाथ अग्रवाल – युग की गंगा, पैतृक संपत्ति
मोर चे पर, फूल नहीं रंग बोलते हैं
जिन्दगी मौत का घूघट पहनकर
ये हे आनो ओसमन चादरों
ये जीवन
किन्तु सांपड़ी नहीं रखती हैं
अस्त और उदय
मेरा समर्पण – प्रगती
मेरी आवाज

54. जगन्नाथ प्रसाद मिलिन्द – नव संस्कृति भूमि की अनुभूति
भूमि की अनुभूति उठो विश्व के तरुण

55. त्रिलोचन शास्त्री – धरती – ~~धरती~~

0. नरेश चन्द्र सयान – निर्णायक भीम-मसिक

7. नरेन्द्र. रघु, – पंद्रह अगस्त

8. नागार्जुन – नयापथ
प्यासी पथराई आँखें
लाल भवानी
शत्रुओं की दामन गलने देंगे
जयति जयति जय सर्व मंगला
अब न बोलना
शान्ति का मोर्चा

59. निराला - कुकुरमुत्ता - जुही की कली
बेला
सेवा प्रारम्भ: अनामिका

60. भारत भूषण अग्रवाल - कवि से
छूटी है साथ

61. महेन्द्र भटनागर - साम्प्रदायिक दंगे: नर लीला युग

62. मलय राय चौधरी - क्षीणोदय महानगर विशेषांक - नवम्बर-1966

63. मुक्ति बोध - चाँद का मुँह टेढ़ा है
मध्यवित्त

64. राजीव सक्सेना - वर्ष 47
धीरे - धीरे

65. अहीर जाफ़री - जुल्म की फौज के कदमों से न जकड़ी-
कौमें - अली

66. श्याम शर्मा - हे मेरे स्वदेश

67. सुमित्रानन्दन पंत - युगान्त - युगपथ
युगवाणी - मार्क्स के प्रति
युगवाणी - नारी
ग्राम्या
अणिमा

68. सुरेन्द्र कुमार श्रीवास्तव - मजदूर

69. [illegible] – [illegible]
[illegible]
[illegible]

## BIBLIOGRAPHY OF BOOKS IN ENGLISH

70. Antonova, K. & others, 'A History of India' volume II
Progress Publishers, Moscow, 1978.

71. Avatar Sing Malhotra, What is the communist party,
communist party publications
New Delhi-1, 1970.

72. Boris, Suchkov, – 'A History of Realism' Progress
Publishers, Moscow

73. Eagleton. Terry, 'Marxism and literary criticism'
London, Metuen, 1976.

74. Gail Omvedt, Dalits and the Democratic Revolution.
New Delhi, Sage Publication, India
PVT LTD

75. Lenin, 'On Literature and art' Progress
publishers Moscow. 1982 (F.P. 1967)

76. Marx, Karl &, Engels, Fredaric 'Maxnifesto of communist Party' progress publishers, Moscow 1977. F.P. 1952 original German Edition 1848 English edion first Translated by Saamuel Moore 1888.

77. Marx Karl, 'Collected works' progress publishers Moscow

78. Marx Karl, 'On Literature and Art' progress publishers, Moscow, 1976.

79. Prasad ABK, For peace and Friendship under standing china Janas Sahithi, Vijaywada, 1974

80. Sudhipradhan, compiled & Edited Marxist cultural Movement in India - chronicles and Documents

Vol I (1936-1947) Pustak Bipani, calcutta-9 1985. (F.P 1979)

Vol II (1947-1958) Nawana P103 Prinsep Street, culcatta, 72, 1982.